64137

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ | ఎడిటర్: వీరాజీ | ముద్రాపకుడు: ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

విజయవాడ | 16-3-1990 | శక సం. 1911 ఫాల్గుణమాసం 25వ తేదీ

ఘటించిన తీరుకి ఎక్కడా పోలికలేదు! నాటి ఎన్నికలకి నేటి ఎన్నికలకి మధ్య గడచిన 13 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలలో కలిగించిన అసంతృప్తి దేశంలో వివిధ-ప్రాంతాలలో ప్రాంతీయ పార్టీల స్వర్ణయుగానికి దోహదం చేసింది! కాంగ్రెస్-యేదో అద్భుతమైన "జాతీయ దృక్పథం గల అత్యున్నత, అత్యుత్తమ పార్టీ" గనుక-ప్రాంతీయ స్థాయిలో కిందకి దిగివచ్చి సేవ చేయలేకపోయింది కానీ-'ఢిల్లీ' కోటలో మాత్రం కాంగ్రెస్ జెండా ఎగరాలి అనుకున్న వర్గాల ప్రజ కూడా 'శ్రీమతి ఇందిరా గాంధీ' విషాదాంతం తరువాత బ్రహ్మాండమైన అవకాశం యిచ్చి కాంగ్రెస్‌ని గెలిపించి-ఆనక నాలుక్కరుచుకున్నారు. మొన్నటి పార్లమెంటురీ ఎన్నికలలో కనపడ్డది కాంగ్రెస్ మీద ఆగ్రహం అయితే యివాళ్టి అసెంబ్లీ ఎన్నికలలో స్పష్టంగా ముక్కుమీద గుద్దినట్లు 'బి.జె.పి.' పార్టీ మీద ప్రజలలో కలిగిన వ్యామోహం కనబడుతున్నది.

పార్లమెంటులో 'రెండు' స్థానాలు మాత్రమే వున్న బి.జె.పి. ఒక్కసారి 88 స్థానాలు ఆక్రమించుకున్న తరువాత కూడా 'శ్రీ రాజీవ్‌గాంధీ' కానీ, అతని అనుయాయులుగానీ 'గోడమీద వ్రాత'ను యింతవరకు చదువలేకపోయారు! కనీసం యీ ఎన్నికల ప్రచారంలో వారి నినాదాలు కూడా మారలేదు. అందుచేతనే మేము 'రాజీవ్‌గాంధీ కాంగ్రెస్' అంటూ కాంగ్రెస్ (ఐ)ని యిక్కడ పదే పదే పేర్కొనవలసి వచ్చింది.

భారతీయ జనతాపార్టీగా అవతరించిన దరిమిలా-గడచిన దశాబ్దకాలంలో మాజీ జనసంఘం, మాజీ జనతాపార్టీ వర్గాలు తమ వాదానికి ఆశయాలకి అనువైన చోట గట్టి పునాదులు వేసుకుంటూ పోతూ వుంటే-కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అందుకు ప్రతిగా తమ పార్టీ లోపాలను సవరించుకొని మార్చుకొని, రంగంలోకి దూకి పోరాటం చేయకపోగా-బి.జె.పి. పార్టీ ఒక 'దేశద్రోహుల ముఠా' అయినట్టు, మత ప్రాతిపదిక మీద వున్న ఏకైక పార్టీ అయినట్టు గొంతుచించుకొని అరిచి వాస్తవానికి ఆ పార్టీకి అయాచితంగా ఎనలేని ప్రచారం చేసిపెట్టింది!

పార్టీ నడవడికలోను, పార్టీ అనుసరిస్తున్న విధానంలోను కాలానుగుణమైన మార్పులు తీసుకురాగల విజ్ఞతగానీ, అనుభవంగానీ కాంగ్రెస్ యువనాయకుడు 'శ్రీ రాజీవ్‌గాంధీ' ప్రదర్శించలేకపోవడానికి కారణం-ఆయనకు 'సముద్రమట్టం నుంచి, ఆరు మైళ్ల ఎత్తు వరకు రకరకాల మిట్టపల్లాలతో, వివిధ రకాల-అనేక భాషల, విభిన్న తత్వాల వైవిధ్యరీతులు విలసిల్లే యీ సువిశాల భారత భూమిక యొక్క "ఆత్మ సాక్షాత్కారం" కాకపోవడమే!

విమానం నుంచి మాత్రమే దేశాన్ని చూసిన 'రాజీవ్‌గాంధీ'-భారతీయ చరిత్రని స్వాతంత్ర్య సంగ్రామ గాథలను ఆకళింపు చేసుకోలేదు.

'గోపాలకృష్ణగోఖలే'గారు, మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి ఆఫ్రికా నుంచి తిరిగిరాగానే భారతదేశాన్ని కష్టాల మార్గంలో వెళ్లి దర్శించి రమ్మన్నారని-పెద్దలు చెపుతూ వుంటారు. అదే విధంగా 'మహాత్మాగాంధీకి' పట్ల సమ్మోహితుడైన 'జవహర్‌లాల్ నెహ్రూ' విస్తృతంగా భారత గ్రామీణ దర్శనం చేసుకొని "భారత దర్శన" సౌభాగ్యాన్ని పొందిన మహనీయుడు. కానీ నాటి కాంగ్రెస్ పార్టీకి నేటి కాంగ్రెస్ పార్టీకి వున్న అంతరం 'శ్రీమతి ఇందిరాగాంధీ' హయాంలో ఆమె రాజకీయ చాతుర్యం వల్లనైతేనేమి దేశ ప్రజలలో అప్పటికింకా చెక్కుచెదరకుండా వున్న 'వీరపూజా' విధానం వల్లనైతేనేమి వికటించకుండా అణగారి వుండిపోయింది!


మారిపోయిన దేశ రాజకీయ స్థితికి కారణం అరిగిపోయిన విధానాలు, కాలం చెల్లిన నినాదాలు-అని-క్రొత్తగా కోటలోపాగా వేసిన పార్టీలు గ్రహించాలి! అంతటితో సరిపోదు. తతిమ్మా విషయాలన్నీ ఎలా వున్న శ్రీ రాజీవ్‌గాంధీ దేశాన్ని 'కంప్యూటర్' యుగంలోకి తీసుకుపోయిన సంగతి ఎవ్వరూ విస్మరించకూడదు.

మౌలిక విధానాలు అతి ముఖ్యమైనవికొన్ని మనకి అవసరం. విభిన్నమతాలు, విభిన్న జాతులు వున్న యీ దేశానికి స్వాతంత్ర్య ప్రదాతలైన మహనీయులు అందించిన అట్టి వాటిని ఛిన్నాభిన్నం చేయకుండా కాలానుగుణమైన మార్పులు తీసుకురావడం అవసరం. దేశంలో యివాళ బి.జె.పి. పార్టీని విడివిడిగాను, కలివిడిగాను కలుపుకున్న 'జనతాదళ్'; అదేవిధంగా దేశంలో కొన్ని రాష్ట్రాలలో మొదటిసారి సొంతబలంతో గద్దెకెక్కిన బి.జె.పి. పార్టీ కూడా సంయమనంతో 'సెక్యులర్ భారత్' ఆవశ్యకతను గుర్తించి ప్రగతి మార్గానికి సోపానాలు నిర్మించాలని-నిండు హృదయంతో శ్రేయోభిలాషులంతా కోరుతారు.

అధిక సంఖ్యాకులు నిరక్షరకుక్షులు, నిత్యదరిద్రులు అగుగాక ప్రజలు – అయినా అయిదేళ్ళ కొకసారి లేదా యీలోగానే గద్దెదించగల శక్తి వారికే మాత్రమే వున్నదన్న సంగతి గ్రహించి రాజకీయ పార్టీలన్నీ నేలవిడిచి సాము చేయకుండా ప్రజాసేవా తత్పరతని ప్రదర్శించాలన్న గుణపాఠం యీ ఎన్నికలు అన్ని పార్టీలకు నేర్పించాయని విశ్వసిస్తూ-ప్రజాస్వామ్యానికి ఊపిరిపోసిన వోటరులకు జేజేలు చెబుతున్నాము.

[4-3-'90]

అది ఇదీ మరేదీ కాదు దాని పేరు





అల్విన్ దాని పేరు. మిగతా వాటన్నిటి కన్నా పై చేయి దీనిది.
చప్పుడు చెయ్యదు. దృఢంగా ఉంటుంది, నమ్మదగ్గది.



. అల్విన్ కంప్రెసర్ హిటాచీ టెక్నాలజీతో రూపొందించబడినది, దాని వల్ల రిఫ్రిజిరేటర్ నిశ్శబ్దంగా, ఏమాత్రం ఇబ్బంది లేకుండా పని చేస్తుంది.
అటు ఇటు ఒరగగల బాటిల్ రేక్స్ వలన సీసాలను జరుపుకొనే వీలు. . సమర్థవంతమైన, త్వరగా పని చేయగల, బాదరబందీలేని దానంతటదే నీటిని తీసివేయగల సిస్టమ్ వున్న డీఫ్రాస్ట్, దాంతో రెఫ్రిజిరేటర్ ఆటోమేటిక్‌గా మళ్ళీ స్టార్ట్ అవుతుంది. . వోల్టేజిలో విస్తృతమైన ఒడుదుడుకులను తట్టుకుంటుంది. (170 వోల్టుల నుండి 250 వోల్టుల దాకా).
. అల్విన్- భారతదేశంలో రిఫ్రిజిరేషన్ రంగంలో అగ్రగాములు. 165 లీటర్ల సింగిల్ డోర్ మరియు 165, 300 మరియు 380 లీటర్ల డబుల్ డోర్ మోడల్స్‌లో దొరుకుతుంది.
. అనేక రంగుల శ్రేణుల్లో ఏడు సంవత్సరాల వారంటీతో ఎంచుకొనేందుకు ఏడు సంవత్సరాల అదనపు ప్రొటెక్షన్ కాంట్రాక్ట్ వున్న వీలు. ISI



ALLWYN
REFRIGERATORS
QUIET · STURDY · FAITHFUL

ఆశ్చర్యమేముంది గనుక, దాని పేరు అల్విన్ అంటే

Mudra:H:HAL

మార్పు సంగతి సరే! దేనికోసం మార్పు?

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో, విదేశాలలో ఉన్న రాయబార కార్యాలయాల్లో ప్రధాన మంత్రి ఫొటోలు వ్రేలాడదీయడం ఆనవాయితీ. కానీ శ్రీ వి.పి. సింగ్ రెండు మూడుసార్లు దూరదర్శన్ యూనిట్లు, మేకప్ బృందం వెంటపడి ప్రయత్నం చేసినప్పటికీ - ఫొటో దిగడానికి యిష్టపడలేదు. దానికి కారణం ఆయన దుష్టుగావున్న చూపు తగ్గించుకొని, జన సమ్మోహనంగా చిరునవ్వు నవ్వాలని ప్రాక్టీస్ చేస్తున్నారని కొందరు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసిగానీ పెద్ద సైజు ఫొటోలు దిగి, దేశదేశా

తాజాకాలమ్


పీరాజీ

లకు పంపడం ఆయనకి యిష్టంలేదని మరికొందరు ఊహాగానాలు చేశారు. ఇక యిప్పుడు శ్రీ వి.పి. కావలసినన్ని ఫొటోలు దిగవచ్చు. ఎన్నికల ముందు కొన్ని ఒకలుకలు వచ్చినా జనతాదళ్, బి.జె.పి.ల పొత్తు ఉభయతారకంగానే రాణించింది. మహారాష్ట్రలో కాంగ్రెస్‌కి 'శివసేన-బి.జె.పి.' కలిసి కొట్టిన దెబ్బ 'శరద్‌పావర్' కనక తట్టుకున్నాడు గానీ మరొకరయితే తతిమ్మా ఆరు రాష్ట్రాల మాదిరి అక్కడకూడా కాంగ్రెస్ గల్లంతయ్యేది. 'పులి నాకి వదిలేసినట్లు'య్యింది కాంగ్రెస్ పని అక్కడ ! భలే! ముంబయీ!

బి.జె.పి. పార్టీ యీ పేరుతో సంఘటితమై గడచిన పదేళ్లలో ఒక జాతీయ పార్టీగా - తతిమ్మా అన్నిరకాల జాతీయ పార్టీల సరసన పెద్దపీట వేసుకొని కూర్చొనగలిగినా, ఒరిస్సాలో పత్తా లేకుండా పోయింది. దక్షిణాది రంగ ప్రవేశం చేయడానికి ఆ పార్టీలో కొన్ని అవసరమైన మార్పులున్నాయి. విజయోత్సాహంతో 'బాణా కఱ్ఱలు' తిప్పడం పూర్తయిన తరువాత భారతీయ జనతాపార్టీ "సేవా రథం" ఒకదానిని తయారుచేసుకొని ద్వీపకల్ప ప్రాంతంలో పర్యటించవలసి ఉంటుంది. ప్రపంచంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పులు కొంతవరకు దెబ్బతీసినా, దేశంలోని వామపక్షాలు స్థానిక సమస్యలకు అనుగుణంగా సర్దుబాట్లు చేసుకొని చావుదెబ్బ తినకుండా బయటపడడం యీ ఎన్నికలలో జరిగిన మరొక విశేషం.

ఒరిస్సాలో సంభవించిన 'చక్ర' వాతానికి ఎగిరిపోయిన కాంగ్రెస్ ఓటమికి కారణం చెబుతూ 'శ్రీ జె.బి. పట్నాయక్' పది సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన ప్రజలకు 'బోర్' కొట్టిందని, వారు మార్పు కోరుతున్నారని అన్నారు. మార్పు కోరడం సరే - వారు ఎటువంటి మార్పు కోరుతున్నారన్నదే ప్రశ్న. ఈ ప్రశ్నకి కాంగ్రెస్ పార్టీ క్షుణ్ణంగా ఆత్మశోధన చేసుకున్న తరవాత సమాధానం చెప్పుకోవాలి తప్ప వెంటనే అవాకులు చెవాకులు చెప్పటం తగదు.

ఏడు పంచవర్ష ప్రణాళికల తరువాత కూడా ప్రతీసారి నిరుద్యోగ నిర్మూలన, పేద




ఎల్.కె. అద్వానీ

రికం నిర్మూలన అంటూ ప్రణాళికలను తయారుచేసే దుస్థితి దేశాన్ని పట్టిపీడిస్తున్నది. ఉపఖండంలో వున్న అన్ని దేశాలలోను తగాదాలు, జగడాలు కొనసాగుతూనే వున్నాయి. ఉత్తర దక్షిణ భారతదేశాల మధ్య సాంస్కృతిక అవగాహన కుదరనేలేదు. రాజకీయ ప్రయోజనాలకోసం మైనారిటీలనీ, మెజారిటీ





బిజూపట్నాయక్
(ఒరిస్సా)



సుందర్‌లాల్ పట్వా
(మధ్యప్రదేశ్)



శాంతకుమార్
(హిమాచల్ ప్రదేశ్)

లనీ - దళిత, పీడిత, తాడిత వెనకబడ్డ వర్గాలనీ - అగ్ర, నిమ్న జాతులనీ విచిత్రమైన కించపరిచే మాటలను భాషలో జొప్పించి దేశంలోని అన్నివర్గాల వారినీ నొప్పించి పరోక్షంగా కుల,మత, ప్రాంతీయ విద్వేషాన్ని రెచ్చగొట్టి, వబ్బం గడుపుకొనే కుహనా సంస్కార విధానాలు యికనైనా అగ్ని సంస్కారానికి గురి కావలి!



శరద్‌పవార్
(మహారాష్ట్ర)

ఆలోచనా ధోరణిలో మార్పు తెచ్చుకొని కాంగ్రెస్ పార్టీ ఒకనాటి జాతీయ పార్టీగా భాసిల్లిన స్థితికి తిరిగి చేరుకోవాలంటే - ప్రజలు యీ ఎన్నికలలో వారిని ఓడించి యిచ్చిన అవకాశమే గొప్పదిగా భావించాలి. నాటి జాతీయ కాంగ్రెస్ నుంచి *1969*లో గెంటివేయబడ్డ 'ఇందిరాగాంధీ' 'మహంకాళి'లా బయటికి వెళ్లిపోతూ కాంగ్రెస్ (ఐ) పార్టీని తయారుచేసుకోగానే మూలపార్టీ "మూల" పడిపోయింది. అది యిప్పటికీ యింకా లేవలేదు. ఈ సంగతి కాంగ్రెస్ వాదులంతా గ్రహిస్తే తప్ప 'అరుణాచల్ ప్రదేశ్'కే ఆ పార్టీ ప్రతాపం పరిమితమైపోయే ప్రమాదం వుందని శ్రీ రాజీవ్ గాంధీ గ్రహించాలి. అన్ని రకాల కాంగ్రెస్ బలగాలు, ముసిలి, ముతక, కుర్రకారు అన్న తేడా లేకుండా ఏకమయితే తప్ప కర్మకాలి మధ్యంతర ఎన్నికలు కనుకవస్తే యిప్పుడున్న *190*


తాజా కాలమ్

చిల్లర సీట్లు కూడా తిట్టుకుంటూ పొగొట్టుకోవలసి వస్తుంది కాంగ్రెస్ [రాజీవ్‌కి].

మధ్యంతర ఎన్నికలు వస్తాయా అన్న ప్రశ్న నాదికాదు. ఉత్తరాదిలోనే చాలామంది యిట్టి ఊహాగానాలని ఎప్పుడో ప్రారంభించారు. మార్క్సిస్టులు, బి.జె.పి. వారు ఫ్రంట్ గవర్నమెంట్‌ని 'ఉయ్యాలరాజు' ఆట ఆడిస్తున్నంత కాలం శ్రీ వి.పి. సింగ్‌కి ఢోకా లేదు. నిస్సంకోచంగా ఆయన తన ఫొటోలు ఊరూర, వాడ వాడ పంపించుకోవచ్చు కానీ ప్రజలనాడి తెలుసుకొని విధానాలు రూపొందించుకోవడం అవసరం. 'మండల కమీషన్' లాంటి ఊతపదాలు 'ప్రెస్టేజ్ ఇష్యూ' చేసుకోకూడదు.

"కమ్ వాట్ మే టీమ్" సంగతి!


నేషనల్ క్రికెట్ బోర్డు 'కమ్ వాట్ మే' టీమ్ అనుకొంటూ అజ్జూ భాయ్ నాయకత్వంలో - సారీ! బిషేన్‌సింగ్ బేడీ నాయకత్వంలో న్యూజిలాండ్ పర్యటనకు పంపించిన 'పైలా పచ్చీసు' 'క్రికెట్ టీమ్' గాయాలు నాక్కుంటున్న కుక్కపిల్ల లాగా తిరిగి వచ్చేస్తోంది. పేరుకే క్యాప్టెన్ అజారుద్దీన్ అయినా



కపిల్ దేవ్

బిషేన్‌సింగ్ వేసిన 'బేడీలకి' బలయిపోయాడు! టీమ్ అంతా "తల తల పెద్దలు, దండనాయకులుగా" తయారయినట్టు అక్కడ నుండి వస్తున్న వార్తలు చెపుతున్నాయి.

టీమ్ మైదానంలో దిగంగానే నాన్‌ప్లేయింగ్ క్యాప్టెన్ల జోరు ఎక్కువైపోయిందని - యిక్కడ నుండి వెళ్లిన 'పత్రకార్'లు అంటున్నారు. నాన్‌ప్లేయింగ్ క్యాప్టెన్‌లు అంటే డ్రస్సింగ్ రూమ్‌లో 'బిషన్‌సింగే బేడీ' మైదానంలో కపిల్‌దేవ్, వెంగ్‌సర్కార్‌లు అన్నమాట. కపిల్‌దేవ్ టీమ్‌లో వుండటానికి ఎంత ఆట అవసరమో అంత ఆట మాత్రమే ప్రదర్శిస్తున్నాడుట! పట్టుకొని శిక్షించడానికి వీలులేని యీ 'సెల్ఫిష్' టెక్నిక్‌ను లోగడ 'సునీల్ మనోహర్ గవాస్కర్' కూడా అప్పుడప్పుడు 'ఇస్తే మాల్' చేస్తూ వుండేవాడని ప్రతీతి. శ్రీమాన్ వెంగ్‌సర్కార్ తనకున్న 'నిక్‌నేమ్' 'కర్నల్' అన్నదానిని సీరియస్‌గా తీసుకొని కపిల్‌దేవ్‌తో వాగ్యుద్ధం చేస్తున్నాడట. ఈ బొంబే సర్కార్ యిప్పటికే, పాకిస్తాన్ టూర్‌కు ముందులాగే "తెల్లగా" వున్న బంతిని కూడా వెతుక్కుంటూ బ్యాటింగ్ చేస్తున్నాడు. సారీ - కపిల్‌దేవ్ వెంగ్‌సర్కార్‌ల



వెంగ్‌సర్కార్

శతాధిక టెస్ట్‌పోటీల రికార్డును విస్మరించాలని కానీ, కించపరచాలని కానీ నాకు లేదు. దేశంలోని క్రికెట్ కిడ్స్ అందరిలాగే పెద్దవాళ్లం కూడా మన టీమ్ గెలవడానికి ప్రయత్నం చేయాలనే కోరుకుంటాం కదా! వెంకటపతిరాజు స్పిన్నర్‌గా 'మనోజ్ ప్రభాకర్' ఆల్‌రౌండర్‌గా మన టీమ్‌లో 'సెటిల్' అయ్యే అవకాశాలు కనపడుతున్నాయి. 'అతుల్‌వాసన్' కాలుజారి పడిపోకుండా జాగ్రత్త పడితే మున్ముందు 'కపిల్‌దేవ్'కి శ్రమ తగ్గించినవాడవుతాడు. మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా 'అజ్జూభాయ్'కి ఢోకా లేదు. ఈసారి బిషేన్‌సింగ్ బేడీని బోర్డు వారి తరపున ప్రెస్ బాక్స్‌లో కూర్చుని పేపర్లకి వార్తలు పంపించే 'ఎక్స్‌పర్ట్'గా పంపిస్తే మంచిది. మేనేజర్‌గా పంపించి క్యాప్టన్ ప్రాణాలు కడబట్టించకుండా వుంటే అదే పది వేలు. కపిల్-వెంగీలు భాయ్ భాయ్ అవాలని కోరుకుంటూ శలవ్-

[4-3-'90]

కలువ బాల

ఇంటింటి పత్రిక: "ఇంతుల" పత్రిక

ఆంధ్రపత్రిక వారి వనితా పక్ష పత్రికలో ఇంట్లోనే
చక్కగా దుస్తులు కుట్టుకోవడానికి వుపయోగపడే విధంగా
వారం, వారం వాణీ ప్రభాకరి కుట్టు శిక్షణ పాఠాలు.

నడుస్తూన్న అద్భుతమైన సీరియల్స్!

కులాల కురుక్షేత్రం మీద రావి నూతల సువర్ణాకన్నన్ దూసిన కత్తి "బల్లకట్టు"!

క్రైమ్ కథల జోరులో హోరెత్తిపోతున్న పాఠకులకు ప్రగతిబాట మార్గదర్శకం
చూపే సమాజ కథ!

ఆచంట ఉమాదేవి కలం నుండి వెలువడుతున్న "ప్రగతిపథం"!

అమెరికా వెళ్ళిన "భారతమాత" చెప్పిన నిజాలు

కె. రామ లక్ష్మి కలం చిత్రాలు అందర్నీ అతిగా ఆకర్షిస్తున్న
సీరియల్ "నన్ను వెళ్లిపోనీరా!"

త్వరలో

అబ్ నార్మల్ హ్యూమన్ సైకోలజీపై అవధానుల [illegible] అద్భుతంగా రచించిన "పొగ మేడలు" ఇటీవల కాలంలో వెలువడ్డ మొట్టమొదటి సైకోలాజికల్ నవల!
గిరగిరా తిరిగే సన్నివేశాలతో పరుగెత్తించే ప్రముఖ రచయిత్రి కె. తాయారమ్మ
సీరియల్ "బతుకు బొంగరం"

అంతేగాక శీర్షికలు!


భలే చిట్కాలు, ఇల్లాలితనం ఒక ఉద్యోగం లాంటిదా?, చిన్నారి చిలిపి పనులు, పాకశాస్త్రం, స్త్రీలకు కాలేజీల్లో సీట్ల కోటా, నేనిలా అనుకుంటున్నాను, పెళ్లికి తాళిబొట్టు అవసరమా!, మహిళా వికాసం- యిలా ఎన్నో... అతివల చేతి అద్దం
ఇది అందరికీ అద్దం యిది!

ఆంధ్రపత్రిక ప్రచురణ



సీరియల్

సూపర్ హీరో



మన్నెం శారద

విజయేంద్ర ఎంత ట్రయ్ చేసినా ఫోను కనెక్ట్ కాలేదు.

అతను అనవసరంగా పీయూషకి కోపం తెప్పించినందుకు బాధ పడ్డాడు.

లేచి మొహం కడుక్కుంటుండగా నిఖిలేశ్వరి ఇంట్లోకొచ్చింది.

"ఇన్స్పెక్షన్ అయిపోయిందామ్మా!"

"లేదు బాబూ! అదిప్పు డెక్కడవుతుంది పది రోజులు మకాం వేసి అడ్డమైన గడ్డీ కతకద్దూ!' అంటూ సోఫాలో జేరబడింది నిఖిలేశ్వరి

"అదేంటమ్మా!"

"అదంతే బాబూ! కొందరు అవకాశవాదులు తమ లొసుగుల్ని కప్పెట్టుకోవడానికి ఇన్స్పెక్షన్ పార్టీకి అడ్డమైన అలవాట్లూ చేస్తారు చివరికి ఇన్స్పెక్షన్ అంటే కతకడమే అన్న ధోరణి వచ్చేసింది మనుషుల్లో. నా దగ్గర ఆ ఆటలు సాగకపోయేసరికి లేనిపోని అభ్యంతరాలు రాస్తూ సాగదీస్తున్నారు" అంది చిరుకోపంగా

విజయేంద్ర తల్లి వైపు నిశితంగా చూశాడు.

ఆమె మొహంలో ఏనాడూ గోచరించనంత అలసట స్పష్టమవుతోంది ఈ రోజు చెవుల దగ్గర జుట్టు బాగ తల్లబడి వెండి తీగెల్లా మెరుస్తోంది.

అతను మెల్లిగా వచ్చి ఆమె పక్కన కూర్చొని భుజాలమీద చేతులేసి "అమ్మా!" అన్నాడు.

"ఏంటి బాబూ, బోర్ కొడుతోందా మా ఆఫీసు గొడవలు!" అంది చిరునవ్వుతో

అతను కాదన్నట్లు తల ఊపి "భోంచేసేవా?" అన్నాడు.

(గత సంచిక తరువాయి)

"ఆకలిగా లేదు" అంది నిఖిల.

"నాకు ఆకలిగా ఉంది!"

ఆమె వెంటనే గాభరాగా లేచి "అదేం, నువ్వు భోంచేయలేదా?" అంది

"ఊరికే ఒంటరిగా తినాలనిపించలేదు నువ్వొచ్చేసేవుగా. కలిసి భోంచేద్దాం!" అన్నాడు

నిఖిలేశ్వరి కాళ్ళూ, చేతులూ కడుక్కొని బట్టలు మార్చుకొచ్చింది

ఆమె వడ్డిస్తూ "పీయూష స్టేట్స్ నుండి వచ్చిందా?" అనడిగింది.

"వచ్చింది"

"ఫోను చేసిందా?" ఆమె క్రీగంట కొడుకుని గమనిస్తూ అడిగింది.

"ఊ"

"ఏమంటోంది? ఇంటికి రాకపోయిందా?"

విజయేంద్ర భోంచేస్తూ వెంటనే జవాబు చెప్పలేదు.

"ఇన్ని రోజులకొచ్చి మనల్ని చూడాలనిపించ లేదూ!" అంది.

"ఎందుకుండదు. వాళ్ళ నాన్నగారు నేనంటే ఇష్టపడటం లేదట"

"ఎందుచేత?" అంది నిఖిల కొడుకు వైపు నిశితంగా చూస్తూ


విజయేంద్ర మొహం ఎర్రబడింది.

"నేను సినిమాలో నటించేవాడినని చులకనగా మాట్లాడేరట!"

"మరి పీయూష ఉద్దేశ్య మేమైనా చెప్పిందా?"

"తనకి నేనంటే చాల ఇష్టం" తల దించుకు చెప్పేడు విజయేంద్ర.

ఆమెచిన్నగా నవ్వింది."మీరు చిన్న వాళ్ళయినా



ఇంతవరకూ సాగినకథ -: 8 కాంట్రాక్టరు గోపాలరావుతో వివాహమై మనస్పర్థలు కారణంగా విడిపోయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి అనతి కాలంలోనే బిడీ హీరో అయిన తన కొడుకు విజయేంద్ర విజయాలను చూసి మురిసిపోతుంటుంది. కుటుంబపోషణా భారం మీదపడి నటి అయిన దమయంతి అభిమాని సుధీర్ తనకు సినిమా ఛాన్సు యిప్పించమని అడుగుతాడు. స్టేట్స్ నుంచి వచ్చిన పీయూషను కలునుకొనేందుకు విజయేంద్ర తహతహలాడుతుంటాడు.

ఒక వ్యక్తిత్వంవచ్చిన వాళ్ళు ప్రేమ గురించి, పెళ్లి గురించి ఒక అభిప్రాయ మేర్పడిన వాళ్ళు ఒకరికొకరు కావాలనుకుంటున్నవాళ్ళు పెద్ద వాళ్ళ నుండి వ్యతిరేకత ఎర్పడినప్పుడు ఏం చేయాలన్నది కూడ మీరు యోచించుకొని కలవడం మంచిది అలా ధైర్యంలేనప్పుడు ఎవరంతట వాళ్ళు బ్రతకడం ఇంకా మంచిది! అంది సలహా ఇస్తున్న ధోరణిలో

నేను నేనెప్పుడూ వాళ్ళ దేదీ కాదంటారని అనుకోలేదమ్మా

ఇప్పుడు తెలిసిందిగా ఆయన ఎనాటికీ కన్విన్స్ కాలు కాలేరు

తల్లి మాటలకి చిత్రంగ తలతిప్పి చూశాడు విజయేంద్ర

నీకు తెలుసామ్మా!

అతని మనస్తత్వం తెలుసు!

ఎలా? ఆశ్చర్యపోయాడు విజయ్

ఆయినతో మాట్లాడవలసొచ్చింది నిన్ను

అదుపులో పెట్టుకోమని హెచ్చరించేరాయన

తల్లి మాటకి తెల్లబోయి చూశాడు విజయేంద్ర

ఇదంతా ఎప్పుడు జరిగిందమ్మా? అనడిగేడు విస్తుపోతూ

ఎప్పుడు జరిగినా నేను మిమ్మల్ని హెచ్చరించేదొకటే! మీ ఇద్దరూ వివాహం గురించి ఒక నిర్ణయానికి వస్తే నా ఆశీర్వాదం ఎప్పుడూ వుంటుంది మీకు అంది నిఖిలేశ్వరి స్థిరంగా

విజయేంద్ర సంభ్రమంగా చూశాడు తల్లి వైపు

థాంక్యూ మమ్మీ! థాంక్స్ ఏ లాట్!

ఆమె నవ్వుతూ కొడుకు తల నిమిరింది ఆప్యాయంగా

13

కాలింగ్‌బెల్ మోగగానే తలుపు తీసింది కోకిల

ఎదురుగా సుధీర్ నిలబడి వున్నాడు చేతిలో పేకెట్‌తో నిలబడి అమ్మగారున్నారా? అన్నాడు

కోకిల తల పంకించి రండి అంటూ లోని కెళ్ళింది


సుధీర్ కూర్చోగానే దమయంతి హలో అంటూ వచ్చింది నవ్వుతూ

సుదీర్ లేచి నిలబడి నమస్కారమండి మీ దయవలన నేను స్క్రీన్ టెస్ట్‌లో సెలక్టయ్యేను గణేశన్‌గారు తమ చిత్రాల్లో నన్ను బుక్ చేసుకుంటానని చెప్పేరు ఎటొచ్చీ అంటూ నసిగేడు

ఎటొచ్చీ ఏంటి అభ్యంతరం? అంది దమయంతి కూర్చుంటూ

ఎటొచ్చీ నా పక్కన నటించే నటీమణులు నేను కొత్తవాణ్ణని ఇష్టపడక అభ్యంతరం చెబుతారేమో కనుక్కొని చెబుతా నన్నారు!

ఎందుకు అభ్యంతరం? అందరం పుడుతూనే ఈ ఫీల్డ్‌లోనే పుట్టలేదుగా! మొదట అందరం కొత్తవాళ్ళమే! అయినా మీకేం హీరోగా తొందరలోనే స్థిరపడిపోతారు



థాంక్యూ! మీ అంత పెద్దమనసు అందరికీ ఉండాలిగా' అన్నాడతను వినయంగా

సరిగ్గా అప్పుడే ఫోను రింగయింది

ఒన్ మినిట్' అంటు లేచి వెళ్ళి రిసీవర్ అందుకొంది దమయంతి

హలో! నమస్కారం! నమస్కారం'

ఆ! ఆ! ఇప్పుడే అతనొచ్చి చెబుతున్నాడు చాల థాంక్సండి'

అభ్యంతరం దేనికి? అతనికేం డిపెక్కుంది?

నిజమే లెండి ఒక పని చేస్తారా' అతని కభ్యంతరం లేకపోతే నా పక్కన నటించమనండి' నాకయితే అభ్యంతరం లేదు మరి'

థాంక్స్ మీరు చెబితే ఎలా' అతను చెప్పాలి' అంటూ రిసీవర్ క్రెడిల్ చేస్తున్న దమయంతి వైపు ఆరాధనా భావంతో చూశాడు సుధీర్

ఆమె వచ్చి కూర్చుని గణేశన్ గారు అంది

అనుకున్నాను మేడమ్'

అంతా విన్నారుగా మీకేమైనా అభ్యంతరం ముందుంటే చెప్పండి' అంది కొంటెగా చూస్తూ

ఎంతమాటన్నారు' మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియడం లేదు మాడం' నాలాంటి నూతన నటుడికి ఎంతో ప్రోత్సాహమిస్తున్న మీ ఋణం తీర్చుకో లేనిది' అన్నాడు

దమయంతి నవ్వి ఇందులో కృతజ్ఞతలకి స్థానం లేదు కొన్ని రోజుల్లో నటనలో నన్ను మించిపోయి మీ పక్కన నేను నటించడానికి పనికిరాను అనకుంటే చాలు! అంది

ఎంతమాటన్నారు' అన్నాడు నొచ్చుకొంటూ

ఏమో ఏ రోజు ఎలా వుంటుందో ఎవరికి తెలుసు! ఈ సినిమా రంగం చాల చిత్రమైనది' అంది నవ్వుతూ

సూపర్ హీరో

బలేవారు మీరు చెప్పినట్లు అదృష్టం కలిసి పైకొచ్చినా మీరు చేసిన మేలు మరచిపోను వస్తాను మీ టైము వృధా చెయ్యడం నా కిష్టంలేదు అంటూ నమస్కరించి వెళ్ళిపోయేడు సుధీర్

సుధీర్ వెళ్ళగానే కోకిల వచ్చి నిలబడి అమ్మగారూ అంది మెల్లిగా

దమయంతి ఏమిటన్నట్టుగా చూసింది

నా సంగతి మరచిపోయారా?

ఏ సంగతి?' అంది దమయంతి యాదాలాపంగా

అదే నాకో చిన్న వేషం?' అంది సిగ్గుపడుతున్నట్టుగా

దమయంతి ఆ అమ్మాయివైపు జాలిగా చూసి నేనెంత చెప్పినా అర్థం చేసుకోవడంలేదు నీవు ట్రై చేసుకుంటానంటే నా కభ్యంతరం లేదు అంది విసుగ్గా

కోకిల ఏదో చెప్పబోతుండగా కాలింగ్‌బెల్ మోగింది కోకిల వెళ్ళి తలుపు తీసింది

ఎదురుగా రాయుడు నిలబడి నమస్తే అమ్మా! అన్నాడు

అతన్ని చూడగానే దమయంతి మొహం అప్రసన్నంగా మారిపోయింది

అయిష్టంగానే ప్రతి నమస్కారం చేస్తూ ఏంటిలా వచ్చేరు' అంది కొని తెచ్చుకొన్న నవ్వు నవ్వుతూ

కూర్చోమంటారా తల్లీ!' అన్నాడు

కూర్చోండి మీ అంత పెద్ద నిర్మాతని నిలబెట్టేంత ఎత్తు ఎదిగిపోలేదు నేను అంది దమయంతి

ఎంత మాట! నీ ఎత్తు నిజం తెలుస్తోంది తల్లీ! ప్రతి సినిమాలోనూ కీలకమైన పాత్రలు నీవేగా! కాల్‌షీట్లు ఎప్పుడైనా దొరుకుతాయేమోనని ఆశతో వచ్చేను అన్నాడు రాయుడు జాలిగా మొహంపెట్టి

బలేవారు! నాకింత వరకు నా కాల్‌షీట్లు చూసే ఏ ఏ లెడు నేనెలా పెద్ద నటినవుతాను బొత్తిగా గ్లామర్‌లేని నటి అన్న పేరుంది నాకు' అంది దమయంతి

రాయుడు బదులుగా నోటిమీద వేలుంచుకొని ఎన్నడో బుద్ధి తక్కువయి నేనన్న మాట నాకే తిప్పి కొడుతున్నావు! కావాలంటే క్షమాపణ చెబుతాను కాల్‌షీట్లు మాత్రం కాదనకుండా ఇచ్చి తీరాలి' అన్నాడు

దమయంతి కాస్సేపు ఆలోచించి కథ వినందే నేను నటించడానికి ఒప్పుకోవడం లేదు అంది

అలానే! మా రచయితని డైరెక్టర్ని తీసుకొస్తాను ఎలాగైనా మీరు వేసి తీరాలి లేకపోతే మీ టచప్ గర్ల్‌ని హీరోయిన్‌గా పెట్టి తీసేస్తాను అన్నాడు రాయుడు నవ్వుతూ

ఆ మాట వినగానే అక్కడే వున్న కోకిల కళ్ళలో ఆశ మెరుపులా మెరిసింది

ఆ విషయం గమనించిన దమయంతి అంత పని చేసి పుణ్యం కట్టుకోండి కోకిల కూడ నటించాలని తెగ ఆశపడుతోంది! అంది సీరియస్‌గా

మీరొప్పుకోకపోతే అంత పనీ చేసి తీరతాను వస్తాను అంటూ బయల్దేరేడు రాయుడు

ఆ రాత్రి కోకిలకి మాత్రం నిద్ర పట్టలేదు

పంచరంగుల సినిమాలో పంచకల్యాణి గుర్రం మీద పరుగులెత్తుతున్న రాజకుమారిలా కలలు కంది!

* * * * *

రజని కారు దిగి వీడియో పార్లర్‌కి వెళ్ళింది

కరుణాకర్ ఆమెను నవ్వుతూ ఆహ్వానించేడు

ఆమె తను పట్టుకెళ్ళిన కాసెట్స్ తిరిగి ఇస్తూ ఇంకేమైనా కొత్తవి వచ్చేయా? అంది

చాలా వున్నాయి మీకెలాంటివి కావాలో చెప్పండి అన్నాడు తను అలవాటైన చిరునవ్వుతో

టీనేజ్ లవ్‌స్టోరీస్

ఓ! చాల వున్నాయి పిచర్ ఫిల్మ్స్ కాకుండా వీడియో ఫిల్మ్‌కి సంబంధించినవి ఉన్నాయి ఇమ్మంటారా?

బాగుంటే ఇవ్వండి

బ్రహ్మాండంగా ఉన్నాయి మేడమ్ మీరే చూస్తారుగా' కరుణాకర్ ఒక అరడజను కాసెట్స్ తీస్తూ ఎందుకైనా మంచిది మీరుకాని మీ వయసువాళ్ళే కాని చూడండి పెద్దవాళ్ళిష్టపడరు' అన్నాడు గొంతు తగ్గించి


ఎందుకని? అయోమయంగా చూస్తూ అడిగింది రజని

పెద్దవాళ్ళు కదా తాము చేసిన వెధవపనులన్నీ పిల్లలకి తెలిసిపోతున్నాయంటే భయం మరి!

రజని నవ్వి మీరు తమాషాగా మాట్లాడుతారు అంది

థాంక్యూ ఫర్ యువర్ కాంప్లిమెంట్స్ అన్నాడు కార్డ్‌మీద మార్కు చేసి ఇస్తూ

రజని కాసెట్స్ తీసుకొని కారు ఎక్కబోతుండగా



పీయూష కారాగింది.

"రజనీ!" అంది పీయూష

"నువ్వు కూడ కాసెట్స్ కోసమేనా!" అంది రజని

"ఇచ్చేయడం కోసం నువ్వోనిముషం ఆగు నీతో పనుంది" అంది పీయూష షాపులోకి వెళ్తూ

రజని కారుదగ్గర నిలబడింది.

పీయూష తను తెచ్చిన కాసెట్స్ హేండోవర్ చేస్తుంటే "కొత్తవి కావాలా మేడమ్!" అన్నాడు కరుణాకర్

"విజయేంద్ర ఏక్ట్ చేసినవి కొత్తవేమొచ్చేయి?"

"మీరు పట్టుకెళ్ళి తెచ్చినవే లేటెస్టువి!"

"పోనీ పాతవి!"

"ఇంకెంత పాతవి వుంటాయి మేడమ్ వాడి స్క్రీన్ లైఫే అయిదేళ్ళు లేదు" అన్నాడు కరుణాకర్

"వాడు అంటున్నారు!" కళ్ళు చిట్లించి అడిగింది పీయూష

"వాడు పబ్లిక్ ఫిగర్ ఎలా అయినా పిలవొచ్చు"

"అవును అందులోనే మన సంస్కారం బయట పడేది"

"మీరు పెద్ద మాటలు వాడుతున్నారు అతని ఫానా మీరు?"

"ఏం?"

"అబ్బే! జాలేస్తుంది నాకు మిమ్మల్ని చూస్తుంటే వాడికి బట్టతల జుట్టు లేదు తెలుసా!"

"అలానా?"

"ఇంకా ఏం చెప్పమంటారు నల్లటి కారు నలుపు!"

"అయ్యో నిజంగానా?"

"ఒట్టు మేడమ్! మొహమంతా స్ఫోటకం మచ్చలు. చూస్తే వాంతి వస్తుంది!"

"ఎన్నిసార్లు వాంతి చేసుకున్నారేం?"

"వాణ్ని చూసినప్పుడల్లా!"

"మిస్టర్! ఇదేదో జబ్బే! అందంగా ఉన్నవాళ్ళు అనాకారిగా కన్పించి వాంతులవుతున్నాయంటే ఇదో రకం కేన్సరే! మీట్ ఏ డాక్టర్!" అంటూ మెట్లు దిగిపోయింది పీయూష.

ఆమె వెళ్తుంటే "ఫాస్ట్‌గర్ల్!" అంటూ భుజాలెగరేసేడు కరుణాకర్

పీయూష అదేం వినిపించుకోకుండా రజని దగ్గర కొచ్చింది

"ఇప్పుడెక్కడికి?" అంది రజని

"మా ఇంటికి!"

"అయితే పద!" అంది రజని

రెండు కార్లు రెండు నిముషాల్లో రజని ఇల్లు చేరుకున్నాయి

"నీదెప్పుడూ హడావుడే! ఏం జరిగింది?" అంది రజని తన గదిలోకి వెళ్ళగానే

"చెబుతాను తలుపెయ్యి" అంది పీయూష

రజని తలుపు మూసి "ఏం జరిగిందే?" అంది

పీయూష గట్టిగా నిట్టూర్చి "విజయ్ మద్రాసు వెళ్ళేడు" అంది

"ఎందుకు?"

"ఏదో షూటింగట! పదిహేను రోజులు అక్కడే వుంటాడు" అంది పీయూష బాధగా.

"ఉండనివ్వు" అంది రజని నిర్లక్ష్యంగా.

"యూ డెవిల్! ఎంత తేలిగ్గా అనేసేవు. వచ్చేక నేను ఆ రోజు రోడ్డు మీద షూటింగ్‌లో చూడటమే గాని కలిసి మనసారా మాట్లాడలేదు. ఎంత పిచ్చిగా వుందో తెలుసా?"

"తెలియదు" అంది మొండిగా రజని.

"అవును ఎలా తెలుస్తుంది. ప్రేమలో పడితేగా!"

"నాకా బురద అంటించుకోవటం ఇష్టం లేదు."

"అది బురద కాదే పిచ్చి మొహమా! వెన్నెల వరద! వేటూరి భాషలో చెప్పాలంటే సూర్యుడు కూడ ఒదిగి ఒదిగి జాబిల్లి వడి అడిగి అడిగి సేద తీరుతాడట. ప్రేమంత గొప్పదన్న మాట!" అంది పీయూష మంచమ్మీద బోర్లా పడుకొని చేతులు గడ్డం క్రింద పెట్టుకొని.

"పైత్యం బాగా ముదిరింది" అంది రజని నాలుక బయట పెట్టి వెక్కిరిస్తూ.

"పైత్యం కాదు ఫేక్ట్. ప్రేమలో పడితేనే నిజంగా మనిషి మనిషయ్యేది."

"లేకపోతే?"

"రాక్షసులన్న మాట!"

"అంటే....?"

"అదంతే. దాని సంగతి వదిలేసి నాకో సహాయం కావాలి!"

"ఏంటది?"

"మనం అర్జెంటుగా మద్రాసు వెళ్ళాలి"

"ఎందుకు?"

తారాపథానికి నిచ్చెనలు...

పిన్ అప్ ప్రిన్సెస్ స్థాయినుంచి నిజమైన ప్రిన్సెస్ స్థాయికి ఎదిగిన రీటా హేవర్త్



పిన్ అప్ ప్రిన్సెస్‌గా పేరు తెచ్చుకుని మోడల్ ప్రపంచాన్ని ఓ ఊపు వూపింది రీటాహేవర్త్. ఆమె అందచందాలకు ముగ్ధుడైన మహమ్మదీయ ప్రిన్స్ ఆలీఖాన్ ఆమెను వివాహం చేసుకున్నాడు వీరిద్దరి వివాహం సుఖవంతమైనది కాలేదు. రెండేళ్ళ క్రితం మరణించింది రీటాహేవర్త్

ఇటీవల రీటాహేవర్త్ 40వ జన్మదినం సందర్భంగా న్యూయార్క్ నుంచి వెలువడే "మెమొరీ" అనే పత్రిక రీటా హేవర్త్ ముఖచిత్రాన్ని ప్రచురించి ఆమెను గురించిన కవర్‌స్టోరీ ఆ పత్రికలో ప్రచురించింది ఈ కవర్‌స్టోరీని 'టైమ్' పత్రిక 'స్టీఫెన్ కాన్ఫర్' రాశారు రీటా హేవర్త్ ప్రేమ జీవితంపై త్వరలో కొన్ని పుస్తకాలు కూడా వెలువడనున్నాయి

'గిల్డా' వంటి దిగ్విజయవంతమైన చిత్రాల్లో నటించిన రీటా హేవర్త్ జాతకం ఆమె మూడవ పెళ్ళితో పూర్తిగా మారిపోయింది. కారణం పెళ్ళి కుమారుడు ఆలీఖాన్ 15 మిలియన్ల ఇస్లామిక్ మహమ్మదీయులకు నాయకుడయిన ఆగాఖాన్ పెద్ద కుమారుడు కావడమే అంటూ టైమ్ పత్రిక సంపాదకుడు కాన్ఫర్ పేర్కొన్నారు. ప్రపంచంలోని ధనవంతుల్లో ఒకడయిన ఆలీఖాన్‌తో రీటా వివాహం ఆనందమయమైనది కాలేకపోయింది. మూడేళ్ళ అనంతరం రీటాహేవర్త్ విడాకులు కోరింది. విడాకులు, కుమార్తె యాస్మిన్‌ల విషయాల్లో భార్యాభర్తలకు రెండేళ్ళపాటు కోర్టులో కేసు నడిచింది. చిట్ట చివరకు ఆలీఖాన్ విడాకులతో పాటు రీటాకు 1.5 మిలియన్ల డాలర్లు ఇవ్వడానికి అంగీకరించాడు. మరో ఏడేళ్ళలో తన 49వ ఏట ఆలీఖాన్ కారు ప్రమాదంలో మరణించాడు.

రెండు పెళ్ళిళ్ళ అనంతరం మూడవ పెళ్ళయి విడాకుల తరువాత రీటా హేవర్త్ హాలీఉడ్ తిరిగివచ్చింది ఫ్రాంక్‌సినాత్రాతో కలిసి నటించిన పాల్‌జోయ్ (1957) సెపరేట్ టేబుల్స్ దేకేమ్‌టు కార్డురా వంటి చిత్రాల్లో నటించి సూపర్ హీరోయిన్‌గా నిలబడగలిగింది

మోడల్‌గర్ల్‌గా అతి చిన్నస్థాయి నుంచి పిన్ అప్ గర్ల్‌గా కొన్ని మెట్లెక్కి నటిగా అనేక మెట్లెక్కిన రీటాహేవర్త్ అందమైన మంచి నటిగా పేరు తెచ్చుకుంది ●

చెప్పేనుగా విజయేంద్రని కలవాలి'

అమ్మో! మా నాన్న చంపేస్తారు' అంది రజని భయంగా

చంపేసేట్లు వెళతామా' మీ అక్కయ్య దగ్గరకి వెళ్దాం నేను నీతో వెళ్తానని చెబుతాను అప్పుడు మా ఇంట్లో పంపుతారు నువ్వు చాల బుద్ధిమంతురాలి వని మా వాళ్ళ నమ్మకం'

కాదా? కళ్ళెగరేస అడిగింది రజని

కాదంటే ప్రస్తుతం పని కాదు ఎలా అయినా నువ్వే నన్ను కాపాడాలి లేదంటే నాకు ఉస్మాన్ సాగరే గతి'

తాగే నీళ్ళు పాడు చెయ్యకు దగ్గరగా ఉన్న హుస్సేన్‌సాగర్ వదిలేసేవేం? అంది రజని నవ్వుతూ

అందులో రోజుకి అరడజను శవాలు తెలుతుంటాయి గుర్తింపుండదు ట్రబులిస్తేనేగా గుర్తించేది'

చాల్లే' ట్రయిచేస్తాను మరి'

ట్రయికాదు ఖచ్చితంగా వెళ్ళాలి

ఓ కే

ప్రామిస్?

ప్రామిస్' అంది రజని చెయ్యి కలుపుతూ

పీయూష వెళ్ళడానికి లేచింది

కాస్సేపు కూర్చోరాదూ' కాసెట్స్ తెచ్చేను చూడొచ్చు అంది రజని

నాకిప్పుడు దేని మీద ఇంట్రస్టు లేదు విజయ్‌ని చూడాలి' అదే నా కోరిక' నేను బట్టలు

సూపర్ హీరో

సర్దుకుంటాను నీ ఫోను కోసం ఎదురు చూస్తుంటాను బై! అంటూ బయల్దేరింది పీయూష

రజని భుజాలెగరేస నవ్వుకొని తలుపేస బట్టలు మార్చుకొంది

ఆ తర్వాత కరుణాకర్ దగ్గర్నుండి తెచ్చిన కాసెట్ వి స ఆర్‌లో వుంచి ప్లే చేసింది

అబ్బాయి - అమ్మాయి మొదటి చూపులు అల్లరి ప్రేమ- మామూలుగానే ఉంది రజని చూస్తూ ఆలోచిస్తోంది

ఎక్కడ చూసనా ప్రేమ' ప్రేమ'

ప్రేమలో ఇంత మజావుందా'

తల్లిదండ్రులు వద్దని దండించినా కొట్టినా దొంగతనంగా కలుసుకోవడం ఒకరికోసం ఒకరు ఆరాటపడటం కన్నీళ్ళు చెరసాలలు పారిపోవడాలు ఈ రెండక్షరాల పదం కోసం ఎన్నెన్ని సాహసాలు చెయ్యాలి' ఎన్ని పరుగు లెత్తాలి ఎన్ని అవమానాలు నిందలు ఎదుర్కోవాలి' చివరికి ఒకటవుతారని నమ్మకం లేదు

తనెక్కడో చదివిన గుర్తు' ప్రేమించి విడిపోవడంలోనే ఆనందముందట' పెళ్ళి ప్రేమకి నాస్తుట' అందుకే ప్రేమ కదలన్నీ విషాదాంతాలు'

క్యాసెట్ చూస్తూ ఆలోచిస్తున్న రజని ఒక్కసారి ఉలిక్కిపడింది

హీరో హీరోయిన్లు ఒంటరిగా కలుసుకుని దగ్గరవుతున్నారు

అంతవరకయితే పర్వాలేదు ఇద్దరూ ఒంటి మీద బట్టలు తీసేస రజని భరించలేక వెళ్ళి వి స ఆర్ ఆఫ్ చేసింది

వళ్ళంతా ఒకటే దడ'

చిరు చెమటలు'

భయంగా చుట్టూ చూసింది

మూసన తలుపులకి - ఊగే తెరలకి కదలని గోడలకి ప్రాణం వచ్చి తననే నిశితంగా చూస్తున్నట్లుగా సగ్గుపడి పోయింది

ఒకటి రెండూ అయిదు నిముషాలు'

తర్వాతేం జరుగుతుంది'

చూడకూడదని ఎస్తుంది

కాని ఎదో తెలుసుకోవాలన్న ఆరాటం'

భయం'

అయినా మనసులో మారుమూల ఎక్కడో ఎం జరుగుతుందో చూడాలన్న ఉత్కంఠ క్షణక్షణానికి పెరిగి బలపడి రజనిలోని భయాన్ని అసహ్యాన్ని జయించింది

రజని మెల్లిగా లేచి తలుపులన్నీ బిగించి వున్నాయో లేదో ఒక సారి తిరిగి చూసుకొని వి స ఆర్ బటన్ నొక్కింది

ఆగిపోయిన కాసెట్ తిరగడం ప్రారంభించింది

దీపాసాహి ఆకాంక్ష



పల్లవి జోషి మాదిరి వెండి తెరపై కనిపించేందుకు ప్రయత్నిస్తోంది దీపాసాహి రజనీకాంత్, జితేంద్రలతో నటించే అవకాశాలు యిప్పటికే వచ్చాయట తన భవిష్యత్తుకు పూలబాట వేసుకొనేందుకు బొంబాయికి పయన మవ్వాలన్న ఆకాంక్షలో వున్న దీపాసాహి తానేమీ సాధించ లేకపోతే ఆత్మహత్యే శరణ్యమంటోంది ఉద్రేక పూరితమైన పాత్రల్లో జీవిస్తున్న దీపాసాహి విజయాల వెనుక రహస్యం తన కుటుంబంలో సంభవించిన మరణాలే నట కాని రంగస్థలంపై తనకున్న అనుభవాలు కూడా తన విజయానికి సహాకరిస్తున్నాయంటోంది

రజని తనని చూసి తనకే సిగ్గేసినట్టు మెల్లిగా తలెత్తి స్క్రీన్ వైపు చూసింది

నగ్నంగా వున్న ఆ ఇద్దరూ ఒకర్నొకరు గాఢంగా హత్తుకు పోయి ముద్దులతో ముంచెత్తుకొంటున్నారు

రజనికి ఆశ్చర్యంగా ఉంది

ఊపిరాడనట్టుంది

అసహ్యం వేస్తోంది

ఏదో తెలుసుకోవాలన్న ఆరాటం అసహ్యాన్ని జయిస్తోంది

నిముషాలు దొర్లి పోతున్నాయి

ఏవో ఇంత వరకు తెలియని నిజాలు, రహస్యాలు బయట పడుతున్నాయి.

ఇదంతా నిజమేనా?

స్త్రీ పురుషుల మధ్య ఇలాంటి సంబంధ ముంటుందా?

అసహ్యం కాదా!

ప్రేమిస్తే ఇలా ఇలా ఛీ!

రజని ఇదమిద్ధంగా నిర్ణయించుకో లేక పోతోంది

అయినా ఆ రోజు ఆ గదిలో అలానే బందీగా మారి వి సి ఆర్‌కే అతుక్కు పోయింది

అన్ని కాసెట్స్ పూర్తయ్యేసరికి తలనొప్పి వచ్చినట్టయింది కడుపులో తిప్పి వాంతవుతుందేమో ననిపిస్తోంది

అయినా శరీరమంతా ఏదో వేడి! జ్వరం వచ్చినట్టు! నరాలన్నీ ఏదో ఉద్రేకానికి లోనవుతున్నాయి

కాసెట్స్ అన్నీ తీసుకొని తిరిగిచ్చేయాలంటే సిగ్గుగా భయంగా వుంది. ఆ కరుణాకర్ తన వైపు ఎలా చూస్తాడో!

అసలే అతని చూపులు గాలం వేసి లాగినట్టుంటాయి

ఈ కాసెట్స్ చూసి వచ్చేనంటే ఇంకెలా చూస్తాడో!

పోనీ ఇంట్లో పెట్టుకుంటే ఎవరైనా గబుక్కున ప్లే చేస్తే కొంప అంటుకు పోతుంది ఎవరి చేతనైనా పంపితే తనగుట్టు తెలిసిపోతుంది ఏది ఏమైనా తనే తెచ్చింది తెచ్చినట్టు తిరిగివ్వడం ఉత్తమం! అలా అనుకోగానే కొంత రిలీఫ్ రజనికి

వెంటనే వాష్ బేసిన్‌లో ముఖం కడుక్కొని తలదువ్వుకొని కాసెట్స్ తీసుకొని తల్లికి చెప్పి బయల్దేరింది

కారు షాపు ముందు ఆగగానే కరుణాకర్ కళ్ళు మెరిసేయి

రజని కాసెట్స్ తీసుకొని ధైర్యం తెచ్చుకొని లోనికెళ్ళింది

"అప్పుడే చూసేసారా మాడమ్! చాలా ఫాస్టు మీరు!" అన్నాడు నవ్వుతూ

రజని శరీరమంతా ముడుచుకుపోయింది

కోపం వచ్చింది కాని దాన్ని బహిర్గతం చెయ్యలేక పోయింది అదే తన బలహీనత! తనకేమనిపిస్తే అది చేయగల ధైర్యం లేదు ఎదుటి వారికి లొంగిపోతుంది లోపలున్న అయిష్టతని అసహ్యాన్ని చాటి చెప్పలేదు

'చాల అగ్లీగా ఉన్నాయి చూడలేదు' అంది హీన స్వరాన జవాబు గట్టిగా చెప్పేననుకొంటుందే కాని చేతకాదు.

అతను నవ్వేడు.

అదేంటి మేడమ్! అందరూ బాగున్నాయని తెగ ఎగబడి పోతుంటే మీరలా అంటున్నారు! మీరు పట్టుకెళ్ళేక వీటి కోసం ఎంత మంది వచ్చి వెళ్ళేరో తెలుసా! అందరూ అమ్మాయిలే!' అన్నాడు కరుణాకర్

రజని మాట్లాడలేదు

'పోనీ మీకు నచ్చేవే తీసుకోండి ఏమైనా పిక్చర్స్ ఇమ్మంటారా?" అన్నాడు కరుణాకర్ మాట మారుస్తూ

"ఇప్పుడొద్దు ఊరెళ్తున్నాను" అంది రజని

'ఊరెళ్తున్నారా! మళ్ళీ ఎప్పుడొస్తారు?" అనడిగేడు కరుణాకర్ ఆసక్తిగా

"నీకెందుకు? అందామనుకొంది రజని కాని నోరు పెగల్లేదు అసలు ఊరెళ్తున్నానని తనెందు కతనితో చెప్పాలి!

"ఊరికే అడిగేను ఏమనుకోకండి మీరు వచ్చిన రోజు మా షాపులో కసెట్స్‌కి గిరాకి ఎక్కువ అందువలన మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటాను మరో మంచి కాసెట్ వచ్చింది ఎప్పుడైనా ఇవ్వండి వచ్చిన తర్వాత.పర్వాలేదు అంటూ కాసెట్ ఆమెకి అందించేడు

వద్దని చెబుదామనుకొంటూనే కాసెట్‌ని అందుకొంది రజని

అదే ఆమె బలహీనత!

(ఇంకా వుంది)

ఎడమ కాలు వాచింది!...ఏం చేయాలి?

సరి "కొత్త" శీర్షిక

హల్లో డాక్టర్! నేనేం చెయ్యాలి?

డా. కొత్త రవీంద్రబాబు



విజయచంద్. వెంగళ రెడ్డి నగర్, రావిపాడు:–

ఏ వార్త విన్నా ఆలోచిస్తుంటాను. చేతులు వణుకుతుంటాయి.

బీటా కాప్ 40 గొట్టాలు రోజుకొకటి చొప్పున పరీక్షలయ్యేవరకు వాడండి.

శ్రీనివాస్, అనంతపురం:–

ముఖంలో తేజస్సు లేదు. బుగ్గలు లోపలకు వున్నాయి. మనిషి సన్నగా వున్నాను.

పళ్ళు పాలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోండి. ఒరబాలిన్ రోజుకోబిళ్ల చొప్పున నెలవాడండి. జెబెక్స్ రోజుకోబిళ్ల చొప్పున ఆరునెలలు వాడి చూడండి. (భోజనానంతరం).

టి. జనార్దన్, గుంటూరు:–

జుట్టు బాగా వూడుతున్నది.

భోజనం తర్వాత ఆస్కజిన్ రోజుకొక గొట్టం చొప్పున ఆరు నెలలు వాడిచూడండి.

మిత్ర, భీమవరం:–

హస్త ప్రయోగం స్వలింగ సంపర్కం అలవాటు– ఎలా పోగొట్టుకోవాలి? జుట్టు తెల్లబడి వూడిపోతుంది.

మింటాప్ రోజూ వుదయ సాయంత్రం 1 సి.సి. చొప్పున జుట్టు వూడిన చోట రాసుకోండి. వివాహం వీ సమస్యలకు పరిష్కారం కావచ్చు. ఈ లోపల మనసు నిబ్బర పరచుకుని చదువులేక వృత్తిలో నిమగ్నులవండి.

ఆర్. శ్రీదేవి, ఖమ్మం:–

ప్లాస్టిక్ సర్జరీ ఎక్కడ చేస్తారు.

హైదరాబాదులో ఉస్మానియ మెడికల్ కాలేజ లేదా గాంధి మెడికల్ కాలేజీలో ప్లాస్టిక్ సర్జరీ డిపార్ట్‌మెంట్‌లున్నాయి..

ఆర్. శ్రీను, మంగళగిరి:–

పని చేస్తే ఆయాసం, ఛాతీ నొప్పి.

డాక్టరుగారికి చూపించుకోండి. గుండె బలహీనత లేదా గుండె జబ్బు వున్నదేమో పరీక్షించుకోవడం అవసరం.

లక్ష్మి, సమిశ్రగూడెం:–

ఎప్పుడూ కడుపునొప్పిగా వుంటుంది. మందులు వాడినా తగ్గడంలేదు.

మీ వయసు, కడుపునొప్పి వివరాలు తెలియనిదే సలహా యివ్వలేను.

బి. శ్రీరామకృష్ణ:–

వయస్సు 16 సంవత్సరములు. పొడుగవాలి.

రాక్సిన్ బిళ్ళలు రోజు ఉదయం సాయంత్రం రెండు మూడు సంవత్సరాల పాటు వాడండి.

గిరిజ, ఇబ్రహీంపట్నం:–

కళ్ళు డొనేట్ చేయాలంటే ఏం చేయాలి.

సమీపంలోని మెడికల్ కాలేజీలోని కంటి డిపార్ట్‌మెంట్ వారిని సంప్రతించండి.

కె. ఉమ, పుత్తూరు:–

ఎడమ కాలు వాచింది. ఏనుగు కాలుకు సంబంధించినదా?

హెట్రజాన్ 100 మిల్లి గ్రాముల బిళ్ళలు రోజుకు మూడు భోజనానంతరం వాడండి. ఫ్లోరోసిడ్ వారానికొకటి చొప్పున ఎనిమిది యింజక్షన్లు తీసుకోండి.

బాబ్జి, హైద్రాబాదు:–

వయసు 20 సంవత్సరాలు. హెయిర్‌డై చేసుకొనుచున్నాను. అందువలన కాన్సర్ వస్తుందా?

హెయిర్‌డై వలన కాన్సర్ వచ్చే అవకాశాలు చాలాచాలా తక్కువ. మెంతులు రాయడం వలన ఆయుర్వేద తైలం వలన జుట్టు నల్లబడుతుందో లేదో నేను చెప్పలేను.

రమణ, కోనాయపాలెం:–

రతి సమయంలో అంగం మీద చర్మం వెనక్కు వెళ్ళి మళ్ళీ ముందుకు రావడం లేదు. సున్తీ వలన సెక్స్ పవర్ దెబ్బతింటుందా?

నిస్సంకోచంగా సున్తీ చేయించుకోండి. అందువలన సెక్స్ సామర్థ్యం ఏమాత్రం దెబ్బతినదు. మెరుగవవచ్చు కూడా.

ఐ. సుశీలమ్మ, నెల్లూరు:–

మా అమ్మాయి వయసు 13 సంవత్సరములు. జుట్టు నెరుస్తున్నది.

పోషక పదార్థాలున్న బలమైన ఆహారం పాలు పండ్లు విరివిగా యివ్వండి. జెబెక్స్ రోజుకోబిళ్ళ చొప్పున ఆరునెలలు వాడండి. అప్పటికీ ఫలితం లేకుంటే హెయిర్‌డై చెయ్యడం మంచిది.

రమణారావు, హైద్రాబాద్:–

ఆరునెలలుగా స్నేహితునితో కలిసివుండి అతనికి సెక్స్ సుఖం యిస్తున్నాను. సెక్స్ మార్పిడి ఆపరేషన్ చేయించుకోవచ్చా?!

హైద్రాబాద్ ఉస్మానియా లేదా గాంధీ హస్పిటల్‌లోని ప్లాస్టిక్ సర్జన్‌ను సంప్రదించండి. వాళ్ళు వీలుకాదంటే సైకియాట్రిస్ట్‌ను సంప్రదించండి.

కె. జయలలిత, వెంగలత్రు:–

వెంట్రుకలు తెల్లబడుతున్నవి. నోటి దుర్వాసన.

జింకోఫర్ రోజుకోగొట్టం భోజనం తర్వాత వేసుకోండి. ఉదయం సాయంత్రం పళ్ళు తోముకుని భోజనానంతరం డెటోలిన్ మవుత్‌వాష్‌తో పుక్కిలించి వూయండి.

ఎస్. సుధీర్‌బాబు, నెల్లూరు:–

శరీరం అంతా దురద. గోకితే ఎర్రబడుతుంది.

రోజు రాత్రి భోజనానంతరం జాడిన్ బిళ్ళ వాడండి.

కె. హనిత, కాజీపేట:–

కనురెప్పలు నల్లబడ్డాయి. ప్లాస్టిక్ సర్జరీ వలన వుపయోగం వుంటుందా?

మీకు ప్లాస్టిక్ సర్జన్‌కంటే బ్యూటీషియన్ వలన ఎక్కువ ఉపయోగం వుంటుంది.

○

మన్రో మోజంటే ఇదే!

ప్రముఖ హాలీవుడ్ నటి మార్లిన్ మన్రో స్విమ్మింగ్ డ్రస్‌ను లండన్ రికార్డు కంపెనీ ఒకటి 6,000 డాలర్లకు వేలంలో పొందుకుంది. ఎంత వేలం వెర్రి అనుకున్నా దీని వెనుకో వ్యాపార చిట్కా ఉంది. మార్లిన్ మన్రోలా ఉండే పాలిన్ బెయిలీ దీనిని ధరించి ఆ కంపెనీ వీడియో సినిమాలో కన్పిస్తుందట. ఇలా మార్లిన్ క్రేజ్‌ను వాళ్ళు కేష్ చేసుకోవాలనుకుంటున్నారు.

వీళ్ల దూరాలోచనలు ఎలా ఉన్నా ఈ సూట్‌కు వెచ్చించిన డబ్బు మాత్రం బ్రిటన్ నుండి బలవంతంగా పంపేస్తున్న వియత్నాం శరణార్థుల కోసం ఉపయోగ పడబోతోంది. శరణార్థులను బలవంతంగా పంపడాన్ని వ్యతిరేకిస్తూ రాక్ గ్రూప్‌కు చెందిన గిటారిస్ట్ స్టీవ్ హాకెట్ ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు.

మార్లిన్ మన్రో ఈ స్విమ్మింగ్ సూట్‌ను 1954లో "దేర్ ఈజ్ నో బిజినెస్ లైక్ షో బిజినెస్" అనే సినిమాలో వేసుకుందట!

పెద్దకథ

వేట



యం. రాధిక

'లోహియాని చంపెయ్యాలి' అని మరోసారి అనుకున్నాడు రాంబాబు

అతను అలా అనుకోవడం అది ఎదవసారి

లోహియా పేరు గుర్తుకు రాగానే తన ప్రమోషన్ విషయం గుర్తుకు వస్తుం దతనికి ఆ వెంటనే లోహియాని చంపెయ్యాలి అనుకోవడం పరిపాటి అయిపోయింది

లోహియా అంటే మరెవరో కాదు రాంబాబు పై అధికారి అతను నార్త్ ఇండియన్ మార్కెటింగ్ విభాగంలో అతనికి తల పండి పోయింది చాలా పెద్ద కంపెనీలలో మార్కెటింగ్ మేనేజర్‌గా పని చేశాడు అతని అనుభవం అదీ చూశాక రాంబాబు బాస్ భరద్వాజ తన కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్‌గా లోహియాని పెద్ద జీతంమీద నియమించాడు

పదేళ్ళుగా మార్కెటింగ్ శాఖలో పడి కొట్టుకుంటున్నాడు రాంబాబు ఇవాళో రేపో తనని మార్కెటింగ్ మేనేజర్‌గా ప్రమోట్ చెయకపోరు అనే దిమాతో ఉన్న రాంబాబు లోహియా రాకతో నీరుకారి పోయాడు అతను గాలిలో నిర్మించుకున్న ఊహా సౌధాలు కుప్పగా కూలిపోయాయి

లోహియా రిటైరయినా లేక మరణించినా ఆ పోస్ట్ రాంబాబుకి వస్తుంది అయితే లోహియా రిటైర్ కావడానికి ఇంకా చాలా టైముంది అందుకే అతను త్వరగా చావాలని భగవంతుడిని ప్రార్థించని రోజు లేదు

అయితే రాంబాబు ప్రార్థనల్ని ఆ దేవుడు వేరే పనులలో బిజీగా ఉండి పెడచెవిన పెట్టడంతో లోహియా నిక్షేపంగానే ఉన్నాడు పైగా పనిలో అలక్ష్యం చేసినందుకు అప్పుడప్పుడు రాంబాబుని చివాట్లు పెడుతూనే ఉన్నాడు

అందుకే లోహియాని చంపెయ్యాలని నిర్ణయించుకున్నాడు రాంబాబు

కానీ హత్య చేసిన తర్వాత పోలీసులు తనని పట్టుకుంటారేమో నన్న భయం అతనికుంది అందుకే ఏ ఆధారం దొరకకుండా ఆ హత్య చేయడానికి మార్గాలు అన్వేషిస్తున్నాడు రాంబాబు

ఉన్నట్టుండి అతనికి వేట అంటే ఇష్టమన్న సంగతి గుర్తుకు వచ్చింది రాంబాబుకి

రాంబాబు ఉంటున్న ఊరికి వంద కిలో మీటర్ల దూరంలో అనంతగిరి లోయలో దట్టమైన అడవి ఉంది ఆ అడవిలో చిరత పులులు జింకలు వగైరా జంతువులు ఉన్నాయి వాటిని వేటా డటం కోసం షికారీలు వెడుతుంటారు

లోహియా కూడా ఒక షికారియే ఆ ఊరికి వచ్చిన దగ్గర నుంచి దగ్గరలో అడవి ఉందని తెలుసుకుని వేటకు వెడదామని రాంబాబుని తెగ పోరు తున్నాడు రాంబాబు ఒకప్పుడు మంచి షికారీగానీ బరువు బాధ్యతలు నెత్తిన పడటంతో వేట అంటే ఆసక్తి నశించింది అందుకే ఎప్పటికప్పుడు ఏదో ఒక వంక చెప్పి వేటను వాయిదా వేస్తూ వస్తున్నాడు

ఇప్పుడు వేట విషయం గుర్తుకు రాగానే రాంబాబు తలలో ఒక ఆలోచన ఫ్లాష్‌లాగా మెరిసింది

వేట మిషతో లోహియాని అడవిలోకి తీసుకు వెళ్ళి చంపవేస్తే!

అడవిలోకి వేటకు వెళ్ళిన వారికి ప్రమాదాలు ఎదురవటం సహజం అలాంటి ప్రమాదమే లోహియాకి జరిగిందని తను ప్రూఫ్ చేయగలిగితే చాలు

తన చేతికి మట్టిని అంటకుండా బయటపడవచ్చు అప్పుడు లోహియా కుర్చీ తన సొంతమవుతుంది

ఆ ఆలోచన అతన్ని స్థిమితంగా కుర్చీలో కూర్చో నివ్వలేదు దాంతో ఉండబట్టలేక లోహియా కేబిన్‌లోకి నడిచాడు

డోర్ తియ్యగానే ఎ సి చల్లని గాలి శరీరాన్ని తాకింది లోపల ఏదో ఫైలును పరిశీలిస్తున్న లోహియా తల తిప్పి రాంబాబు వేపు చూస్తూ యస్ అన్నాడు గంభీరంగా

మీరు అమధ్య వేటకు వెడదామన్నారు గుర్తుందా? అన్నాడు నెమ్మదిగా

వేట అనగానే మంత్రబద్ధుడిలాగా అయిపోయాడు లోహియా అంతవరకూ సీరియస్‌గా ఉన్న అతని మొహంలో కుతూహలం చోటు చేసుకుంది

ఫైలు మూసేస్తూ అవును ఎప్పుడు వెడదాం? అనడిగాడు లోహియా

వచ్చే మంగళవారం బుధవారం మనకు హాలిడేస్ కదా సార్ అప్పుడు వెడితే

బాగుంటుందేమోనని....'' కావాలనే వాక్యాన్ని పూర్తి చేయలేదు రాంబాబు.

లోహియా క్షణంసేపు ఏదో ఆలోచించి-''వెరీ గుడ్ తప్పకుండా వెళదాం. మనిద్దరమేనా ఇంకా ఎవరైనా వస్తున్నారా?'' అడిగాడు.

ఆ మాటతో ఉత్సాహం తెచ్చుకుని-''మన జాకబ్, కిషోర్ కూడా వస్తారు సార్ వాళ్ళకి కూడా వేట అంటే ఇష్టమే'' అన్నాడు రాంబాబు.

వాళ్ళిద్దరు రాంబాబుకు జూనియర్స్.

''అలాగా. అయితే మీరు ఆ ఏర్పాట్లు చూడండి'' అని మళ్ళీ ఫైలులో తల దూర్చేశాడు లోహియా.

తృప్తిగా కాబిన్‌లోంచి బయటకు వచ్చాడు రాంబాబు.

అతని మెదడులో హత్యకు పథకం రూపు దిద్దుకోసాగింది.

* * * *

మంగళవారం ఉదయమే కిషోర్, జాకబ్‌లను తీసుకుని లోహియా ఇంటికి వచ్చేశాడు రాంబాబు.

అప్పటికే హంటింగ్ కిట్‌తో రెడీ అయి ఉన్నాడు లోహియా.

వీళ్ళని చూస్తూనే- ''ఏం రాంబాబు? బయలుదేరదామా?'' అని ప్రశ్నించాడు లోహియా

''వెళదాం సర్'' అంటూ ఆఫీసు బోయ్ యాదగిరిని పిలిచాడు రాంబాబు.

అతను రాగానే తన వెంట తెచ్చిన ఫుడ్ పాకెట్స్‌ను, హాట్ కారియర్స్‌ను, పళ్ల బుట్టను ఇతర సామగ్రిని జీప్‌లో పెట్టించాడు రాంబాబు.

వెళ్ళేది అడవిలోకి కాబట్టి తినడానికి, తాగడానికి 'భారీ'గానే ఎరేంజ్‌మెంట్స్ చేశాడతను.

మరో పావు గంట తర్వాత, వాళ్ళు ఎక్కిన జీప్ బయలుదేరింది.

అరగంట సేపు పట్నం రోడ్ల మీద ప్రయాణించి అడవికి దారితీసే ఘాట్ రోడ్డు ఎక్కింది జీపు.

డేంజరస్ ఘాట్ అది. ఒక పక్క ఎత్తయిన కొండలు, మరొక పక్క లోతయిన లోయలు మధ్యలో ఇరుకయిన రోడ్డు. డ్రైవర్స్ ఏమాత్రం ఏమరుపాటుతో ఉన్నా కొండతో ఢీకొనడమో, లోయలో పడిపోవడమో ఖాయం.

అందుకే తన దృష్టినంతా డ్రైవింగ్ మీదే కేంద్రీకరించి జీప్ నడుపుతున్నాడు డ్రైవర్

చల్లగాలి రివ్వున వీస్తూ వారి శరీరాలకు తాకుతూ గిలిగింతలు పెడుతోంది.

కబుర్లలో పడ్డారందరూ

తన వేట అనుభవాలను లోహియా పూస గుచ్చినట్లు వివరిస్తుంటే వింటున్నారు మిగతా వాళ్ళు.

కొంచెం దూరంలో దారికి అడ్డంగా కార్లు ఆగి ఉండటం గమనించి బ్రేక్ వేశాడు డ్రైవర్

కబుర్లు ఆపి ''ఏం జరిగింది?'' అని అడిగాడు లోహియా.

''ఏదో యాక్సిడెంట్ అయినట్టుంది సార్ చూసి వస్తాను''. ఇంజన్ ఆఫ్ చేసి కిందకు దిగాడు డ్రైవర్

రెండు నిమిషాలు గడిచాయి

డ్రైవర్ ఇంకా తిరిగి రాలేదు

ఆ సస్పెన్స్‌ను భరించలేక పోయాడు లోహియా

ఇంతలో జీప్ పక్క నుంచి వెడుతున్న వ్యక్తిని ఆపి- ''ఏమయిందండి?'' అని అడిగాడు

''ఎవరో షికారీ అండి పాపం! లోడ్ చేసిన గన్‌తో మంచె ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు గుండు పేలి తలలోంచి దూసుకు పోయింది ఏమి వేటగాళ్లో ఏమో! తుపాకి పట్టుకోవడం కూడా చేతకాదు'' అని ఒక చురక వేసి చక్కా పోయాడు

ఆ మాటలు వినగానే ఉండబట్టలేక-''రాంబాబూ వెళ్లి చూద్దాం పదండి'' అన్నాడు లోహియా కాలు కింద పెడుతూ

మౌనంగా అతన్ని అనుసరించారు మిగతా వాళ్ళు

కార్లని దాటుకుని కొంచెం ముందుకు వెడితే ఒక చోట జనం గుమికూడి ఉన్నారు

యాదగిరి ముందుకు వెళ్లి జనంలో దూరి దారి చేస్తూ-''రండి సార్'' అని ఆహ్వానించాడు

లోపలికి వెళ్లి శవాన్ని చూశారు ఒక్కసారిగా వాళ్ళకి కడుపులో చెయ్యి పెట్టి కెలికినట్లయ్యింది

హతుడికి నలభై ఏళ్ళుంటాయి ఎర్రగా, లావుగా ఉన్నాడు. బట్టతల, తలలోంచి గుండు దూసుకు పోవడంతో ఆ బట్టతల ముక్క చెక్కలయి మెదడు బయటికి వచ్చింది

ఎక్కువసేపు ఆ శవం వంక చూడలేక పోయారు

''బ్యాడ్ లక్. ఇటీజ్ హంటింగ్ యాక్సిడెంట్' అన్నాడు లోహియా ఇవతలికి వస్తూ

ఎవరూ మాట్లాడలేదు మౌనంగానే జీప్‌ను చేరుకుని తమ సీట్లలో సర్దుకుని కూర్చున్నారు

కాసేపటికి రోడ్ క్లియర్ కావడంతో జీప్ బయలుదేరింది

అంతకు ముందు వసంతం లాగ వాగిన లోహియా మౌనం వహించి గంభీర ముద్ర వేశాడు

బహుశా ఆ వికార మరణం అతన్ని కదిలించి వేసుంటుందనుకున్నాడు రాంబాబు

మధ్యాహ్నం వేళకి ఫారెస్ట్ చేరుకున్నారు రాంబాబు అంతకు ముందే ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో రెండు గదులు బుక్ చేసి వుండటంతో సరాసరి అక్కడికే వెళ్లారు

ప్రయాణపు బడలికను పోగొట్టుకోవడం కోసం అందరు స్నానాలు చేశారు ఈలోగా యాదగిరి కారియర్లు విప్పి భోజనం సిద్ధం చేశాడు

ఆకలిగా ఉండటంతో ఆవురావురు మంటూ భోజనాలు కానిచ్చేశారందరూ

''సర్ సాయంత్రం ఆరు గంటలకు హంటింగ్‌కు బయలుదేరదామా?' భోజనం పూర్తయిన తర్వాత నాప్‌కిన్‌తో మూతి తుడుచుకుంటూ అడిగాడు రాంబాబు

'అలాగే చేద్దాం నైట్ టైమ్‌లోనే హంటింగ్ బాగుంటుంది' అన్నాడు ఆవులిస్తూ లోహియా

అతనికి నిద్ర వస్తోందని గమనించి-''అయితే మీరు కాసేపు రెస్ట్ తీసుకోండి సర్'' అన్నాడు కిషోర్

' ఆల్‌రైట్ రాత్రంతా ఎలాగు మేలుకుని ఉండాలి కదా కాసేపు నడుం వాలుస్తాను మీరూ పడుకోండి'' అనేసి తన గదిలోకి వెళ్ళిపోయాడు లోహియా

అతను అటు వెళ్ళగానే జాకబ్ తేలిగ్గా నిట్టూర్చి ''అమ్మయ్య ముసలాడు ఇప్పటికి వదిలాడు. పొద్దున్నుంచి సిగరెట్ కాల్చుకోవాలని తెగ కోరికగా ఉంది కానీ పెద్దాయన ముందు ఎలా కాలుస్తాం అని! ఆ కోరికని బలవంతాన అణుచుకున్నాను ఇక నావల్ల కాదు'' అంటూ జేబులోంచి సిగరెట్ పాకెట్ బయటకు తీశాడు

''నా పరిస్థితి అంతే హడావిడిలో సిగరెట్లు కొనడం మరిచిపోయాను కానీ-నాకూ ఓ సిగరెట్ ...' జేబులు తడుముకుని, చెయ్యి చాపాడు కిషోర్

''డబ్బులు పెట్టి సిగరెట్ కొనుక్కొని నువ్వు ఎప్పుడు కాల్చావు కనుక ఇదిగో తీసుకో'' విసురుగా సిగరెట్ అతనికి అందించాడు జాకబ్

వాళ్ళిద్దరి సంభాషణ విని నవ్వుకున్నాడు రాంబాబు

సిగరెట్టు ముట్టించుకుని తృప్తిగా ఒక దమ్ము పీల్చి- ''అది సరేగాని, ఎటూ కాని ఈ సీజన్‌లో వేట ప్రోగ్రామ్ పెట్టావు ఏమిటీ విశేషం?'' చాలా క్యాజువల్‌గా అడిగాడు జాకబ్

కానీ అతను అడిగిన తీరుకు గతుక్కుమన్నాడు రాంబాబు అయితే చప్పున ఎక్స్‌ప్రెషన్స్ మార్చివేసి ''అబ్బే మరేం లేదు మనం వేటకు వెళ్లి చాలా కాలం అయింది కదాని ఇప్పుడు ఎరేంజ్ చేశాను అంతే' అన్నాడు రాంబాబు తడబడుతూ

ప్రాణ్ కొడుకు చిత్రం

కొన్ని సంవత్సరాల క్రితం 'ఫరిష్టా' చిత్రానికి దర్శకత్వం వహించిన మన్‌మోహన్ దేశాయ్‌కి అసిస్టెంటుగా ప్రముఖ విలన్ ప్రాణ్ కుమారుడు సునీల్‌సికంద్ పని చేశాడట. ఇతను అడుగు పెట్టిన వేళా విశేషం అది ఫ్లాప్ అయి కూర్చుంది. ఇప్పుడు మళ్ళీ కొడుకు చిత్ర నిర్మాణం చేపట్టటంతో గత అనుభవం గుర్తు కొచ్చిన ప్రాణ్ జాగ్రత్త పడి సురేష్ భగత్‌ను నిర్మాతగా ఎంచుకున్నాడట. ఇంకా పేరు పెట్టని ఈ చిత్రంలో ప్రాణ్‌తో పాటు జాకీ ష్రాఫ్, నసీరుద్దీన్‌షా, డానీ కూడా నటిస్తున్నారు.

అతని వంక వింతగా చూశాడు జాకబ్

ఇంతలో కిషోర్ అందుకుని- పోనిలెవోయ్ మెకానికల్ అయిపోయిన మన బతుకులకు ఈ హంటింగ్ ఒక రిలీఫ్ ఈ ప్రపోజల్ పెట్టి రాంబాబుసార్ మంచి పనే చేశారు అని రాంబాబుని సమర్థించాడు

మీరు మాట్లాడుతూ ఉండండి నేను లోపలికి వెళ్ళి ఒక కునుకు తీస్తాను' అవులింత నటించి వెళ్ళడానికి ఉద్యుక్తుడయ్యాడు రాంబాబు

అలాగే వెళ్ళి పడుకో నీకూ ఆ ముసలాడి లక్షణాలు బాగా వంటబడుతున్నాయిలే అన్నాడు వ్యంగ్యంగా జాకబ్

నవ్వుకుని లేచి ఇవతలికి వచ్చాడు రాంబాబు

నిజానికి జాకబ్ కిశోర్‌లు రాంబాబుకు జూనియర్స్ అయితే ఒకే ఏజ్ గ్రూప్ వారు కావడంతో జోవియల్‌గా ఉంటారు ఇద్దరిలోకి జాకబ్‌కి రాంబాబు దగ్గర చనువు ఎక్కువ.

రాంబాబు రూమ్‌లోకి వచ్చి తలుపు దగ్గరికి వేశాడు.

దూరం నుంచి వాళ్ళిద్దరి మాటలు సన్నగా వినిపిస్తున్నాయి.

మంచం మీద పడుకున్నాడు. నిజానికి అతనికి నిద్ర రావడం లేదు. కానీ జాకబ్ అసాధ్యుడు. అవులిస్తే పేగులు లెక్కపెట్టే రకం. అతనితో ఎక్కువగా మాట్లాడితే తన ప్లాన్ పసికట్టే ప్రమాదం ఉంది. అందుకేమధ్యలో లేచి వచ్చేశాడు.

అప్రయత్నంగానే రాంబాబుకి ఇందాకటి షికారీ శవం కళ్ళ ముందు కదలాడింది.

అతను నిజంగానే తుపాకీ పేలడం వల్ల మరణించాడా లేక తనలాగే ఎవరన్నా ప్లాన్ వేసి చంపారా?

ఏమో గానీ అతని సంగతి తనకెందుకు గానీ లోహియాని మాత్రం తను తెలివిగా చంపాలి.

ఆలోచనలతో ఎప్పుడు నిద్ర పట్టిందో అతనికే తెలీదు.

ఎవరో తట్టి లేపుతుంటే అతనికి చటుక్కున మెలుకువ వచ్చింది.

కళ్ళు నలుపుకుని చూశాడు.

"ఏం నాయనా. ఇక నన్ను లేస్తావా?ఇప్పుడు నిలయంలో సమయం ఆరుగంటలు. ముసలాడు నిన్ను కలవరిస్తున్నాడు" అన్నాడు జాకబ్ రాంబాబు భుజం మీద చెయ్యి వేస్తూ.

"జస్ట్ ఫైవ్ మినిట్స్" అంటూ బాత్‌రూమ్‌లోకి పరిగెత్తాడు రాంబాబు.

చకచక రెడీ అయి రూమ్‌లోంచి బయటకి వచ్చాడు. అప్పటికే హంటింగ్ సూట్స్‌తో తయారుగా ఉన్నారు.

రాంబాబును చూడగానే– "బాగా నిద్ర పోయారా?" అన్నాడు లోహియా పలకరింపుగా.

రాంబాబు సిగ్గుపడిపోయి– "లేదు సార్. పడుకోగానే అలా నిద్ర పట్టేసింది" అన్నాడు.

'నెవర్ మైండ్ ఇక బయలుదేరదామా?'

ఓ కె సార్ అన్నారు ముగ్గురు ఒకేసారి

యాదగిరి గన్స్ తెచ్చి జీపులో పెడుతుంటే ఓరకంటితో చూశాడు రాంబాబు

వేట కోసం షాట్‌గన్ ఉపయోగిస్తాడు లోహియా ఆ విషయం తెలుసుకుని తనూ షాట్‌గన్ తెచ్చాడు

జీప్ ఎక్కబోతూ ఒకసారి జేబు తడుముకున్నాడు రాంబాబు చేతికి బుల్లెట్స్ తగిలాయి

అవి పాయింట్ 12 బుల్లెట్స్

ఆ బుల్లెట్స్‌నే లోహియా ఉపయోగిస్తుంటాడు అతని వేలుతో నే అతని కన్ను పొడవడానికి ప్లాన్ వేసి ఆ బుల్లెట్స్ సంపాదించాడు రాంబాబు

అడవిలో కొంత దూరం వెళ్ళాక జీపు ఒకచోట ఆగింది

అక్కడ ఏపుగా పెరిగిన చెట్ల మధ్య నుంచి దారి చేసుకుని కొంచెం లోపలకు వెళితే రాంబాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించిన హంటింగ్ ప్లాట్ ఫారమ్స్ వస్తాయి.

జీపు ఆగగానే ఈ విషయం చెప్పాడు రాంబాబు. వెంటనే మిగతా వాళ్ళు తమ గన్స్‌ని తీసుకుని

బచ్చన్ సలహాదారులు

మంత్రులకు సలహాదారులుండటం సహజమే. కాని మన మాజీ ఎం.పి. ప్రముఖ చలన చిత్రనటుడు అమితాబ్ బచ్చన్‌కు కూడా ఇద్దరు సలహాదారులున్నారట. వాళ్లెవరో కాదు ప్రముఖ నటుడు శశికపూర్, జర్నలిస్టు వీరసంఘ్వీలు. వీళ్లిద్దరూ అమితాబ్‌కు చాలా సన్నిహితులే. పత్రికలకు నిజా నిజాలు వెల్లడించమని వాళ్లిద్దరూ బచ్చన్‌కు సలహా ఇచ్చారట. ఏ సందర్భంగా ఈ సలహా ఇచ్చారో పాఠకులు ఇట్టే ఊహించుకోవచ్చు కదూ!

కిందకు దిగారు.

రాంబాబు ముందు నడుస్తూ దారి చూపుతుంటే అతని వెనుకే నడుస్తున్నారు మిగతా వాళ్ళు.

ఎండిన ఆకుల మీద బూట్లు కాళ్ళు పడుతుండటంతో తమాషా శబ్దం వినిపిస్తోంది.

పరిసరాలను ఆసక్తితో గమనిస్తూ ముందుకు నడుస్తున్నాడు లోహియా.

జాకబ్ దగ్గర అడిగి తీసుకున్న సిగరెట్‌ను రహస్యంగా కాలుస్తూ అందరి కంటే వెనుక నడుస్తున్నాడు కిశోర్.

పది నిముషాలు అలా నడిచి ప్లాట్ ఫారమ్స్ చేరుకున్నారందరూ.

ప్లాట్ ఫారమ్స్ అంటే మరేమిటో కాదు. పొలాలలో ఏర్పాటు చేసే మంచె లాంటివి. నేలకు పది అడుగుల ఎత్తులో వీటిని నిర్మిస్తారు. వీటి పైకి ఎక్కడానికి తాళ్ళతో నిచ్చెన తయారు చేస్తారు.

కింద నుంచి జంతువులు వెళుతుంటే స్పష్టంగా కనిపించడానికి గురి తప్పకుండా కాల్చడానికి ఇలాంటి మంచెలు ఏర్పాటు చేసుకుంటారు కొందరు షికారీలు

మంచె మీద నుంచి కిందకు దిగకుండా రోజుల తరబడి జంతువుల కోసం వేచి ఉండే షికారీలూ ఉన్నారు

మంచె మీదుంటే ఎవరూ పొరపాటున కూడా సిగరెట్ తాగకూడదు సిగరెట్ కాలవడం వల్ల ఆ పొగాకు వాసనని పసికట్టి జంతువులు తమ స్థానాలు వదిలిపెట్టి బయటకు రావు

చెట్లలో కలిసిపోయేటట్టుగా ఉండే ఈ మంచెలను పసి కట్టలేక వాటి కిందకు జంతువులు వచ్చి షికారీల తుపాకీ గుళ్ళకు బలయిపోయిన సందర్భాలు అనేకం

వేటకు తన వేట'కు ఈ ప్లాట్ ఫారమ్స్ అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటాయని రెండు రోజుల ముందు వచ్చి కూలీల సాయంతో వాటిని



నిర్మించాడు రాంబాబు.

"ఇవే సార్ మన ప్లాట్ ఫారమ్స్ ఇదుగో ఇది మీది అదుగో... ఆ చెట్ల పక్కన కనిపించేది నాది జాకబ్ కిశోర్‌ల ప్లాట్‌ఫారమ్స్ కొంచెం దూరంలో ఉన్నాయి" చెప్పాడు రాంబాబు.

ఆ ప్లాట్‌ఫారంను పరిశీలించి తృప్తిగా తల పంకించి- "మార్వలెస్, వండ్రఫుల్ ఎరేంజ్‌మెంట్స్ ఈ స్పాట్ నాకు బాగా నచ్చింది సంతోషంతో చెప్పాడు లోహియా.

"ముసలాడు తెగ సంబరపడిపోతున్నాడు ఈ స్పాట్‌లోనే తన కోసం మృత్యువు పొంచి ఉందని పాపం ఇంకా తనకి తెలీదు" అని మనసులో అనుకుని పైకి మాత్రం "థాంక్యూ సర్ అని వినయం ప్రదర్శించాడు రాంబాబు.

తాడుతో చేసిన నిచ్చెన మీదుగా చకచకా మంచె పైకి ఎక్కి- 'ఓ కె జంటిల్‌మన్ నేనిక్కడ సెటిల్

ఎలుకబోనులో 'చిరుత పిల్లి'

ఉత్తర- దక్షిణ బొంబాయిలోని బొరివ్లి జాతీయ పార్క్ సిబ్బంది ఎలుకను పట్టడానికై బోను పెట్టారట. మర్నాడు ప్రొద్దున లేచి చూస్తే పార్క్ ఆఫీసు ఆవరణ బయట ఎలుకకు బదులు బోనులో ఓ చిరుతపిల్లి ఆగ్రహంతో కుప్పిగంతులు వేస్తూ బయటికి రావడానికై శతవిధాలా ప్రయత్నిస్తోందట.

పార్క్ అధికారులు వచ్చి దానిని వెంటనే వసతిగా వుండే ఒక బోనులోకి పంపించారట.

రాత్రులు సంచరించే ఈ చిరుత పిల్లి అతి ప్రమాదకరమైన జంతువు. సాధారణంగా ఇది పెంపుడు కోళ్లను, పక్షులను వేటాడి చంపుతుందిట. అందుకే దీనిని మనుష్యులు వేటాడి చంపి దీని నివాసాలను ధ్వంసం చేస్తారట. అంతేగాక దీని అందమైన చర్మం కోసం కూడా మానవులు దీనిని చంపుతారట.

ఈ క్రూర జంతువు సామాన్యంగా అరణ్యాలలోనే నివసిస్తుందట కానీ అప్పుడప్పుడు జన సంచారం మధ్య పెద్ద చెట్ల తొర్రలలో నివసిస్తుందట. ఇవి దేశవ్యాప్తంగా వున్నాయట.

అయిపోతున్నాను. పునర్దర్శనం రేపు మార్నింగ్ ఎవరి స్కోర్ ఎంతెంతో అప్పుడే తేల్చుకుందాం సీ యూ" అని చేతులు ఊపాడు లోహియా

యాదగిరి చేత బెడ్, భోజనం కారియర్, వాటర్ బాటిల్, ఫ్లాస్కు నిండా టీ పైన పెట్టించాడు రాంబాబు

తర్వాత లోహియా దగ్గర సెలవు తీసుకుని కిషోర్, జాకబ్‌లకు మంచెలు చూపించి, తన మంచె చేరుకునేసరికి గంట పట్టింది

జీప్ తీసుకుని యాదగిరి గెస్ట్ హౌస్‌కు వెళ్ళిపోయాడు తెల్లారి ఆరింటికల్లా తిరిగి రమ్మని చెప్పాడతనికి రాంబాబు

మంచెపైకి ఎక్కాడు రాంబాబు

శీతాకాలపు రాత్రి కావడంతో చలి వణికిస్తోంది ఓవర్‌కోటును ముందుకు లాక్కుంటూ లోహియా మంచె వేపు చూశాడు

చీకటికి అలవాటు పడిన అతని కళ్ళకి జంతువుల కోసం మాటు వేసుకుని కూర్చున్న లోహియా అస్పష్టంగా కనిపించాడు

అతని పెదాలపై విషపు నవ్వు వెలిసింది.

లోహియా చావుకు రేపు ముహూర్తం పెట్టాడు రాంబాబు

లోహియాను చంపింది తనే అన్న విషయం ఏమాత్రం పోలీసులకు తెలియకూడదు. అందుకే వేట గురించి పట్టించుకోవడం మానేసి ఆ విషయమే ఆలోచించసాగాడు.

అడవి అంతా నిశ్శబ్దంగా ఉంది

అర్ధరాత్రి వరకూ అలా ఆలోచిస్తూనే కూర్చున్నాడు రాంబాబు

తర్వాత నిద్రతో కళ్ళు మూరుకుపోసాగాయి

దూరంగా ఎవరో తుపాకి పేల్చిన శబ్దం

ఎవరా అని ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు రాంబాబు

తెల్లారి జీపు డ్రైవర్ మూడు సార్లు హారన్ మోగిస్తుంటే మెలుకువ వచ్చింది రాంబాబుకి

బద్ధకంగా వళ్ళు విరుచుకుని వాచీ వంక చూసుకున్నాడు

ఆరున్నర!

అడవిలో సందడి మొదలయింది దూరంగా పక్షులు శ్రవణానందకరంగా సంగీతాన్ని వినిపిస్తున్నాయి ఒక వడ్రంగి పిట్ట చెదపురుగుల కోసం లయబద్ధంగా చెట్టును కొడుతోంది.

చకచకా బెడ్‌ను చుట్టేసి భుజాన వేసుకుని కిందకు దిగాడు

వేగంగా నడిచి లోహియా మంచెను చేరుకున్నాడు. హారన్ మోత వినిపించడంతో అతనూ కిందికి దిగాడు నిద్ర లేమి వల్ల లోహియా కళ్ళు ఎర్రబారాయి.

"గుడ్‌మార్నింగ్ సర్ రాత్రివేటనన్నా షూట్ చేశారా?" అడిగాడు రాంబాబు

సరిగ్గా అప్పుడే జాకబ్, కిషోర్ అక్కడికి వచ్చారు

"ఏమీ దొరకలేదు రాంబాబు బహుశా మనం మాటు వేసి కూర్చున్నట్లు వాటికీ తెలిసిపోయినట్లుంది" నిరాశగా చెప్పాడు లోహియా

పావు గంట తర్వాత నలుగురు గెస్ట్ హౌస్‌లో ఉన్నారు

పొగలు కక్కే వేడి కాఫీ తీసుకు వచ్చి అందరికీ ఇచ్చాడు యాదగిరి

అది తాగగానే అందరికీ పోయిన ప్రాణాలు తిరిగి వచ్చినట్లయింది.

కాసేపు ఆ కబురు ఈ కబురు చెప్పిన తర్వాత స్నానాలు చేసి వస్తామని చెప్పి అక్కడి నుంచి జారుకున్నారు కిషోర్, జాకబ్

రాంబాబు అలా చేయలేక లోహియా పక్కనే కూర్చున్నాడు.

గుప్పు గుప్పుమని పైప్ పీలుస్తున్న లోహియా ఉన్నట్టుండి- "రాంబాబూ మనకు ఫోన్ వస్తే మెసేజ్ అందుకునే వాళ్ళు ఎవరైనా ఉన్నారా?" అని ప్రశ్నించాడు

ఆ హాలులో మూలగా ఉన్న ఫోన్‌ని గమనించి- "యాదగిరి, జీప్ డ్రైవర్ ఇక్కడే ఉంటున్నారు కదా సార్ వాళ్ళే రిసీవ్ చేసుకుంటారు" అన్నాడు రాంబాబు

"నో అది ఇంపార్టెంట్ కాల్ మన ఛైర్మెన్ గారి ఏ.ఎ. ప్రకాష్ నుంచి ఫోన్ రావాలి సరేలే నేను ఇవాళ వేటకి రాను మీరు వెళ్ళండి" అనేసి పైప్ నోట్లో పెట్టుకున్నాడు లోహియా

రాంబాబుకు గుండాగినంత పనయింది ఇవాళ ఒక్క రోజే తనకి చాన్స్ అది మిస్సయితే మళ్ళీ ఎప్పటికి దొరుకుతుందో? లోహియా వేటకు రాకపోతే తన ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరు లాగే వృధా అవుతాయి

అందుకే వెంటనే- "మీరెందుకు సార్ వేట మానుకోవడం? నేను ఇక్కడే ఉంటాను మీరు వెళ్ళండి" అన్నాడు

రాంబాబు మొహంలోకే చూస్తూ- "నాకు ఫోన్ వస్తే నువ్వు ఇక్కడ ఉండి ఏం చేస్తావు?" అన్నాడు లోహియా

రాంబాబు గతుక్కుమని- "అబ్బే నా వుద్దేశ్యం ఏమిటంటే మీరు వేటకు వెళదామని ఎప్పటి నుంచో అంటున్నారు. పైగా రాత్రి కూడా వేట జరగలేదు అందుకే మీరు వెడితే నేను ఇక్కడే ఉండి మెసేజ్ నోట్ చేసుకుంటాను" అన్నాడు కంగారుగా

అతని కంగారు చూసి పగలబడి నవ్వి- "సరదాగా జోక్ చేశాను లేవోయ్ కంగారు పడకు" అని "అయితే ఒక పని చేద్దాం. సాయంత్రం ఆరు గంటల వరకూ ఇక్కడే ఉంటాను. ఈ లోపు ఫోన్ వస్తే సరేసరి. తర్వాత నేను వేటకు వెళ్ళిపోతాను నువ్వు ఇక్కడే ఉండి మెసేజ్ నోట్ చెయ్యి. ఓ కె?" అన్నాడు

సరేనన్నట్టుగా తల ఊపాడు రాంబాబు

"అయితే నువ్వు వెళ్ళి రెస్ట్ తీసుకో" అనేసి తను పైప్ పీల్చడంలో నిమగ్నమయ్యాడు లోహియా.

'థాంక్ గాడ్' అనుకుంటూ లోపలికి వెళ్ళిపోయాడు రాంబాబు

సాయంత్రం ఆరింటి వరకూ అలాగే కదలకుండా కూర్చున్నాడు లోహియా మధ్యలో స్నానానికీ, భోజనానికీ మాత్రం లేచి వెళ్ళి మళ్ళీ వచ్చి అలాగే ఫోన్ పక్కనే కూర్చున్నాడు

ఆ ఫోన్‌కాల్‌కు లోహియా ఎందుకంత ప్రాధాన్యత ఇస్తున్నాడో రాంబాబుకు అర్థంకాలేదు.

కిషోర్, జాకబ్ వేటకు ఎప్పుడో వెళ్ళిపోయారు. తామిద్దరం తర్వాత వస్తామని లోహియా చెప్పడంతో వాళ్ళు మనసులో సంతోషిస్తూ వెళ్ళిపోయారు.

ఫోన్ అప్పటికి కూడా రాకపోవడంతో తనూ వేటకి వెళ్ళడానికి ఉద్యుక్తుడయ్యాడు లోహియా.

జీప్ ఎక్కబోతూ ఆగిపోయి, ఏదో సందేహిస్తున్న వాడిలాగా రెండడుగులు వెనక్కి వేసి- "రాంబాబూ నువ్వేమీ అనుకోనంటే నీ ప్లాట్‌ఫారం మీద నేను కాపు

కాస్తాను. నీకు అభ్యంతరం లేదుగా" అన్నాడు లోహియా.

అతను అలా అడిగేసరికి ఆశ్చర్య పోయాడు రాంబాబు. తన ప్లాన్ పసికట్టలేదుకదా అనే అనుమానం కూడా కలిగింది.

నిజానికి లోహియా తన మంచెమీద ఉంటే తన పని మరింత సులువు. "అడబోయిన తీర్థం ఎదురయినట్లు" లోహియా స్వయంగా అలా అడిగే సరికి ఉప్పొంగి పోయాడు రాంబాబు

సమాధానం కోసం లోహియా తనవంకే చూస్తుండటం గమనించి తన ఫీలింగ్స్ అతికష్టం మీద దాచుకుని– "ఏంలేదు సార్ మీ ఇష్టం వచ్చిన చోట ఉండవచ్చు" అన్నాడు

జీప్ కదిలింది

వెళ్లేముందు ఫోన్‌రాగానే తనకు వచ్చి చెప్పడం మరిచిపోవద్దని మరోసారి హెచ్చరించాడు లోహియా

అంతా అనుకున్నట్లుగానే జరుగుతున్నందుకు లోలోపల మురిసి పోయాడు

ఇక ఆ "పని" ఒక్కటే మిగిలిఉంది అనుకుంటూ సిగరెట్ వెలిగించాడు రాంబాబు

అతను మనిషిని ఎప్పుడూ చంపలేదు హత్య చేయడం ఇదే మొదటిసారి కావడంతో మెంటల్‌గా ప్రిపేర్ అవుతున్నాడు అందుకే అలవాటు లేకపోయినా సిగరెట్ వెలిగించాడు.

లోహియాను మంచె దగ్గర దింపేసి జీప్ వెనక్కి వచ్చేసింది కారిడార్‌లో ఉన్న మెట్లపై కూర్చుని యాదగిరితో కబుర్లకు దిగాడు డ్రైవర్.

గంట గడిచింది.

ఫోన్ రాలేదు

సిగరెట్ మీద సిగరెట్ కాలుస్తూ అలాగే కూర్చున్నాడు రాంబాబు

మరో అరగంట గడిచింది

ఇంతలో హఠాత్తుగా షాట్ గన్ పేల్చిన శబ్దం నిశ్శబ్దత అలముకున్న ఆ ప్రదేశంలో భయంకరంగా ప్రతిధ్వనించింది.

ఆ ధ్వని సమీపం నుంచే వినిపించడంతో లోహియా ఏదన్నా జంతువును కాల్చి ఉంటాడని అనుకున్నాడు.

కుర్చీలోంచి లేచి అటూ ఇటూ తిరుగుతూ వాచీ వంక చూసుకున్నాడు

లోహియా వెళ్ళి దాదాపు రెండుగంటలవుతోంది

ఫోన్ ఇంకా రాలేదు.

ఎదురు చూసి చూసి విసుగు పుట్టింది అనుకున్న సమయానికి పని పూర్తి చేయకపోతే తర్వాత కష్టం

ఏదన్నా పెద్ద జంతువును చంపి, ఆ ఆనందంతో లోహియా వేటకు స్వస్తి చెప్పి వెనక్కి తిరిగివస్తే తన పని ఇంతేసంగతులు

మళ్ళీ ఇలాంటి అవకాశం కోసం ఎదురు చూస్తూ ఈ ముసలాడికింద పని చేయాలి

అయినా చనిపోయేవాడికి ఇంకా ఫోన్‌కాల్ ఎందుకు? అనుకుని తనూ అడవిలోకి వెళ్లడానికి తయారు కాసాగాడు

జీన్స్ జాకెట్ వేసుకుని, పైన హెవీకోట్ తొడుక్కున్నాడు గ్లోవ్స్‌ని కోట్ జేబులో పెట్టుకుని, బుల్లెట్స్ భద్రంగా ఉన్నాయో లేవోనని చూశాడు

జీప్ డ్రైవర్ వస్తానని ముందుకు వస్తే అతన్ని వద్దని వారించి, యాదగిరితో "పెద్ద దొరగారికి ఫోన్ వస్తే మెసేజ్ నోట్ చేసుకో" అని చెప్పి షాట్‌గన్ తీసుకుని మట్టిరోడ్ ఎక్కాడు రాంబాబు

వాతావరణం అంతా– నిశ్శబ్దంగా ఉంది.

అతని బూటుకాళ్ళు ఎండు ఆకులమీద పడటంతో చిత్రంగా శబ్దమవుతోంది అటూ ఇటూ తిరుగుతున్న పాములు, కుందేళ్ళు ఆ శబ్దానికి భయపడి దూరంగా పారిపోతున్నాయి

ఆకాశాన్ని అంటేట్లు ఉన్న ఎత్తయిన చెట్లు ఆ చీకట్లో జుట్టు విరబోసుకున్న దయ్యాల లాగా అగుపిస్తున్నాయి.

కొండల మీద నుంచి దొర్లిన పెద్ద పెద్ద రాతిబండలు, వాటి చుట్టూ పెరిగిన ముళ్ల పొదలు, వాటిలో ఇళ్ళు కట్టుకున్న సర్పజాతి అడవిలో నడవడం తెలియని వాడి ప్రాణాలు హరించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

రాంబాబుకి ఇవన్నీ సుపరిచితాలే ఎన్నోసార్లు ఆ అడవిలో తిరిగాడు అందుకే చీకట్లో కూడా తడుముకోకుండా ముందుకు పోతున్నాడు

కాసేపటికి లోహియా ఉన్న మంచె చేరాడు

"సార్' అని పిలిచాడు

ఎక్కడా అలికిడి లేదు

"లోహియా సార్' ఈసారి కొంచెం బిగ్గరగానే పిలిచాడు

అతని పిలుపు అడవిలో ప్రతిధ్వనించింది కానీ లోహియా మాత్రం బదులు పలకలేదు

"ఎక్కడికి వెళ్లాడబ్బా అనుకుంటూ మంచె ఎక్కాడు రాంబాబు

తన కాట్ మీద వెల్లకిలా పడుకుని ఉన్నాడు లోహియా కాళ్ళు, చేతులు వెడంగా ఉన్నాయి షాట్‌గన్ పక్కనే పడుంది

అతను పడుకున్న తీరు రాంబాబుకు ఎందుకో అనుమానం రేకెత్తించింది దగ్గరకు వెళ్లాడు


అతని అనుమానమే నిజమయింది

లోహియా శాశ్వత నిద్రలో ఉన్నాడు అతన్ని హత్య చేశారు ఎవరో! అతని వెన్నులోంచి బుల్లెట్ దూసుకుపోయింది.

లోహియా శవాన్ని చూసి పైశాచికంగా నవ్వుకున్నాడు రాంబాబు

తను ఏ పద్ధతిలో అతన్ని చంపాలనుకున్నాడో సరిగ్గాఅదే విధంగా చంపారెవరో అతన్ని!"

"పీడ విరగడయింది ఈ రోజు నుంచి తను మార్కెటింగ్ మేనేజర్" కసిగా అని లోహియా శవాన్ని



కాలితో తన్నాడు

ఇంతలో అతని చెంప ఛెళ్ళుమనిపించేలాగా ఏదో విషయం గుర్తుకు వచ్చింది

లోహియా ఉన్నది తన మంచె మీద అతను ఇక్కడున్న విషయం తనకూ, జీప్ డ్రైవర్‌కూ, యాదగిరికి తప్ప మరవరికి తెలీదు

లోహియా తను ఒకే ఎత్తు, లావుతో ఉంటారు దూరం నుంచి చూస్తే ఇద్దరూ ఒకేలాగా ఉంటారు

ఒకవేళ తను అనుకుని లోహియాని హత్య చేయలేదు కదా?!

తన ఆలోచనకు తనే వణికిపోయాడు రాంబాబు

ఇంతకీ ఈ హత్య చేసింది ఎవరు?

కిషోరా? జాకబా??

తనని చంపడం వల్ల వాళ్ళకి ఏమిటి ఉపయోగం?

వాళ్ళిద్దరు తన జూనియర్స్ అన్న విషయం అప్పుడే గుర్తుకు వచ్చింది రాంబాబుకు .

అంటే ప్రమోషన్ కోసం తను లోహియాను ఎలా అడ్డు తొలగించుకోవాలనుకున్నాడో, వాళ్ళూ అలాగే తనని తుదముట్టిద్దామనుకున్నారన్న మాట!

ఎంత దారుణం?

ఎంత నమ్మకద్రోహం??

అంత బాధలో ఉన్నప్పటికీ అతనికి ఈ మాటలు అనుకునేసరికి నవ్వొచ్చింది

ఐదు నిముషాల క్రితంవరకూ తను లోహియాను వెన్నుపోటు పొడుద్దామనే ఆలోచనలోనే ఉన్నాడు

కుర్ర బిచ్చగాళ్లు

తన ఓటుతో తన కళ్లనే పొడవగా
తయారైన గుడ్డివాళ్లను
బిచ్చగాళ్లుగా చేసి
డబ్బు చేసుకుంటున్న
నేటి ప్రజాస్వామ్యం
వాటాలు కుదరక
పెంచింది మరో ముప్పైఐదు మిలియన్ల
అంధకుర్రాళ్లని
కుర్ర బిచ్చగాళ్లని!

-ఎన్. జగన్నాధరావు

వేట

కానీ తన విషయానికి వచ్చేసరికి "నమ్మక ద్రోహం లాంటి మాటలు పుట్టుకు వస్తున్నాయి

అందుకే కాబోలు 'తన దాకా వస్తేగాని తెలీదు' అని అన్నారు

ఆలోచనలు పక్కకు నెట్టి మంచె మిద నుంచి కిందకు దిగాడు రాంబాబు

లోహియా శవాన్ని గెస్ట్‌హౌస్‌కు తీసుకు వెడదామనే ఆలోచన కూడా లేకుండా వికలమైన మనసుతో వెనుతిరిగాడు

గెస్ట్ హౌస్‌కు చేరుకుని తన రూమ్‌లోకి వెళ్లబోతుండగా ఫోన్ మోగింది

అన్యమనస్కంగానే రిసీవర్ ఎత్తి "హలో" అన్నాడు.

అవతలి వైపు లైన్లో పి ఎ ప్రకాష్ ఉన్నాడు


లోహియా లేడని చెప్పగానే, అతనికొక విషయం చెప్పమని అంటూ ఆ విషయం రాంబాబుకు చెప్పాడు

లోహియాకు రిటైరైపోవాలనే కోరిక కొన్ని నెలల నుంచి ఉంది తన శేష జీవితాన్ని వేటలో గడపాలని అతని ప్లాన్ అందుకే తన బాస్ బరద్వాజకి ఈ విషయం చెప్పి, తన పోస్ట్‌లోకి రాంబాబును ప్రమోట్ చెయ్యమని రికమెండ్ చేశాడు లోహియా బరద్వాజ వెంటనే ఒప్పుకోకపోయేసరికి, తను వేటకు వెడుతున్నాననీ, తను అక్కడున్న సమయంలోనే బరద్వాజా ఏ విషయం చెప్పాలనీ కోరి తను అడవికి వచ్చేశాడు లోహియా అతని అబిమతం మేరకు రాంబాబును మార్కెటింగ్ మేనేజర్‌గా నియమించడానికి బరద్వాజ ఆ తర్వాత అంగీకరించాడు ఇదీ ప్రకాష్ ఫోన్‌లో చెప్పిన విషయం

మార్కెటింగ్ మేనేజర్‌గా ప్రమోషన్ లబించినందుకు తన అదృష్టానికి పొంగి పోవాలో లేక ఆ ప్రమోషన్ రావడానికి కారకుడయిన లోహియా మరణానికి కుంగిపోవాలో తెలియక ఎటూతోచని అచేతనావస్థలో పడి శిలా ప్రతిమలాగా నిలబడి పోయాడు రాంబాబు

○

''ముద్దు''? పూజాభట్ అభిప్రాయం



నటనపై అందమైన కలలు ముఖవర్చస్సు కలిగి, కళ్లతోనే ఎదుటివారిని ఇట్టే ఆకట్టుకొనే, ఏమాత్రం అనుభవం లేకుండానే సినీరంగంపై కాలుమోపిన వర్ధమాన నటి 'పూజాభట్'. తన తండ్రి, ప్రముఖ చిత్ర నిర్మాత మహేష్‌భట్ ప్రోత్సాహంతోనే ఈ స్థితికి ఎదిగానంటోంది. శరీరపు ఒంపుసొంపులు మాని నిజనటిగా లేని ఈ విలువలను కాంక్ష అణుమాత్రమైనా లేని ఈ పరిపోషణం విస్తృతి కళ్లాలు పట్టి పైకి రావాలన్న ఆశ లేదు. తన తండ్రి తనకు గురువని, ఫ్యాన్సుల కోసం 'ముద్దు'(లిప్) మాటలు' (తప్పు) సంపాదన కట్టుకోవాలన్న తాపత్రయం లేదని నర్మగర్భంగా చెప్పింది. సినిమారంగంలో ఆడ, మగ తేడా తెలియక ముద్దు_ సన్నివేశాలు దాక్షాయమవుతున్న ఈ రోజుల్లో అనంతనే వెగటుంటోంది పూజ.

(ప్రశ్న) : మీరు చిన్నప్పుడు ఎలా వుండేవారు? అడిగితే.

పూజాభట్ జవాబు : స్వీట్లు, చాక్లెట్లు తిని బాగా లావుగా వుండేదాన్ని.

ప్ర: ఎటువంటి దుస్తులంటే ఇష్టం?

జ : 'జీన్స్' అంటే ఇష్టం. కాని బయటకు వెళ్లేటప్పుడు చీరలు ధరిస్తాను.

ప్ర: చదువుపై మీ అభిప్రాయం?

జ : చదువును బట్టి మనిషిని అంచనా వేయకూడదన్నది నా అభిమతం.

ప్ర: ఏం చదువుతున్నారు?

జ: 12వ తరగతి ప్రైవేటుగా చదువుతున్నాను.

ప్ర: చిన్నపిల్లలంటే ఇష్టమా?

జ: చాలా ఇష్టం.

ప్ర: నటిగా ఎలా స్థిరపడ్డారు?

జ : నా తండ్రి శ్రీ మహేష్‌భట్ తాను తీసిన 'డాడీ' చిత్రంలో నాకు తొలిసారిగా అవకాశం ఇచ్చారు.

ప్ర: మీ మీద ఎవరి ప్రభావం పనిచేస్తోంది?

జ : నా తల్లిదండ్రులది. వారి ప్రోత్సాహమే నా ఈ స్థితికి కారణం.

ప్ర: బాయ్‌ఫ్రెండ్ ఎవరైనా వున్నారా?

జ : నేకరతంలో క్యాజువల్‌గా వుండే 'మిలు' నా బాయ్‌ఫ్రెండ్.

ప్ర: మీ ఇద్దరి మధ్య 'సంబంధం'?

జ: 'ఆ' సంబంధాలేవీ లేవు.

ప్ర: ఎవరితోనైనా ప్రేమలో పడ్డారా?

జ : 'మిలు'తో, నేను రోజూ ప్రేమలేఖలు వ్రాస్తుంటాను.

ప్ర: ఎటువంటి భ్రాంతిలో తేలుతుంటారు?

జ : నా 'మిలు' ప్రేమ భ్రాంతిలోనే నేను మునిగి తేలుతుంటాను.

ప్ర: ఎటువంటి వాళ్లంటే ఇష్టపడతారు?

జ : వ్యక్తిత్వం మంచిగా వుండేవాళ్లంటేనే ఇష్టం.

ప్ర: 'ముద్దు'లంటే ఇష్టమా?

జ : 'ముద్దు'(లిప్) 'మాట'లు కట్టుకోవటమంటే పరమ అసహ్యం.

ప్ర: ఏ సంగీతమంటే ఇష్టం?

జ : ఇప్పుడొచ్చే పాశ్చాత్య సంగీతం కంటే శ్రావ్యమైన సంగీతమంటేనే ఇష్టపడతాను.

ప్ర: గొప్ప నటి కావాలనుకుంటున్నారా?

జ: అనుకోవటంలేదు. తండ్రి పేరు చెప్పుకొని పైకి రావాలని అంతకంటే కోరుకోవటంలేదు.

ప్ర: జీవితంలో మీ కోరిక?

జ : నాకంటూ పేరు వచ్చేందుకు ఏదో ఒకటి చెయ్యాలన్నదే నా ఆకాంక్ష.

ప్ర: జీవితంలో ఒడిదుడుకులు?

జ: అనుభవిస్తాను.

ప్ర : ఎటువంటి జీవితం గడపాలనుకుంటున్నారు?

జ : ప్రపంచానికి దూరంగా ఏదో ఒక దీవి దగ్గరగా వుండాలని, కొత్తదనంలో పనిచేసే వ్యక్తిని పెళ్లి చేసుకొని నిత్యం కాపురముండాలని నా ఆశ. అటువంటి జీవితాన్నే నేను కోరుకుంటాను.

సినిమారంగంలో పేరు రావాలని, అందరికంటే ఎత్తుకెదగాలని ఎన్నో అడ్డమైన దారులు త్రొక్కుతున్న ఈ రోజుల్లో ఏ విధమైన అర్హతలకు తాల్యుతనంటున్న పూజాభట్ వ్యక్తిత్వం కొనియాడదగినది. చివరి వరకు అలాగే వుంటుందని ఆశిద్దాం!

-తిలక్



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

లాల్‌బహదూర్ స్టేడియం-
పేలడానికి సిద్ధంగా ఉన్న బాంబులా ఉంది.

కిక్కిరిసిన ప్రేక్షకులు ఊపిరి బిగబట్టి చూస్తున్నారు

టెన్నిస్ రాకెట్స్‌కు బాల్ తగిలి చేసే సున్నితమైన శబ్దం తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది

ఆ రోజు నేషనల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ ఫైనల్స్

ఆంధ్రప్రదేశ్ నుంచి సూర్యం- ఉత్తరప్రదేశ్ నుంచి అగర్వాల్- ఫైనల్స్‌కి చేరి- ట్రోఫీ కోసం తమ ప్రాణాలు సైతం ధారపోసి పోరాడే వీరుల్లా తలపడుతున్నారు.

అప్పటికి రెండు సెట్లు అగర్వాల్ - రెండు సెట్లు సూర్యం గెలిచారు

ఆఖరిదైన ఆ సెట్‌లో జయాపజయాలు తేలిపోతాయి

ముప్ఫైయ్యేళ్ళ అగర్వాల్‌కి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపూ పేరూ ఉన్నాయ్ అనేక టోర్నమెంట్స్ గెలిచిన అనుభవజ్ఞుడు

ఇరవై మూడేళ్ళ సూర్యం ఉత్సాహంగా కోర్టంతా తిరుగుతూ- అవతల వ్యక్తి గెలుపంత సులభం కాదని నిరూపిస్తున్నాడు

రాష్ట్రస్థాయి టోర్నమెంట్స్‌లో పేరున్న సూర్యం- ఫైనల్స్‌కి రావడమే వింతగా- అద్భుతంగా పత్రికలు- క్రీడాభిమానులూ చెప్పుకుంటున్నారు

అగర్వాల్ ముందు సూర్యం చాలా తేలిగ్గా - సులభంగా ఓడిపోతాడని ఎక్స్‌పర్ట్స్ జోస్యం చెప్పారు.

(గత సంచిక తరువాయి)

అందుకే - కనీసం అగర్వాల్ ఆటైనా చూడాలన్న ఉద్దేశంతో నిర్వాహకుల ఊహల్ని తారుమారు చేస్తూ - ప్రేక్షకులు నిండిపోయారు

రేడియోలూ- టీ వీలూ ప్రత్యక్ష ప్రసారాలు చేస్తున్నాయి

మొదటి సెట్ ఆడేటప్పుడు - సన్నగా ఇనుపచువ్వలా - ఎత్తుగా ఉన్న సూర్యాన్ని చూసి అగర్వాల్ మనసులో నే నవ్వుకున్నాడు

ఒక్క సెట్ కూడా ఇవ్వకుండా ఘోర పరాజయాన్ని అతనికివ్వగలనని అనుకున్నాడు

మొదటి బాల్ అగర్వాల్ సర్వ్ చేశాడు

ప్రేక్షకులతో పాటు రిఫ్రీ - అంతా అది ఔట్‌బాలని ఊహించారు. కానీ- ఊహించని వేగంతో వెళ్ళి దాన్ని రిసీవ్ చేసుకుని- నెట్‌కు కేవలం ఒకే ఒక అడుగుదూరంలో ప్లేస్ కట్ చేశాడు సూర్యం

ప్రత్యర్థి నుంచి అంత వేగాన్ని ఊహించని అగర్వాల్ కోర్టు మధ్య నుంచి నెట్ దగ్గర పడబోతున్న బాల్‌ని రిసీవ్ చేసుకోలేక పోయాడు

మొదటి సారిగా సూర్యానికి జనం జేజేలు పలికారు

మొదటి సెట్ సూర్యం గెలిచాడు

అగర్వాల్ అప్పుడు చూశాడు సూర్యాన్ని

అతని ముఖంలో కనిపిస్తున్న పట్టుదలను - దీక్షను-

తానూహించినంత బలహీనుడు కాదని గ్రహించాడతను అందుకే రెండో సెట్ చాలా జాగ్రత్తగా- తన అనుభవాన్నంతా పణంగా పెట్టి ఆడి - రెండో సెట్ గెలిచాడు

సూర్యం నిరుత్సాహ పడలేదు.

నిరుత్సాహం- స్పోర్ట్సమన్ ప్రథమ శత్రువు- ఆఖరి బాల్‌తో నువ్వు ఔటౌతావని తెలిసినా- నీలో ఉత్సాహం అణువంత కూడా తగ్గకుండా చూసుకో- అదే నీకు వెయ్యేనుగుల బలం

కోచ్ చెప్పిన మాటలు అతని రక్తంలో జీర్ణించుకు పోయాయి.

అగర్వాల్ అభిమానులు- సూర్యం సెట్ ఓడిపోయినప్పుడు పిల్లి కూతలు కూసి విజిల్స్ వేసి నానా రభస చేశారు

సూర్యం చెక్కు చెదరలేదు

ఓ కఠోర తపస్సు చేస్తున్న మహర్షిలా ఉన్నాడతను

మూడో సెట్ సూర్యం గెలుచుకున్నాడు

ఏదో గాలి వాటం - లేకపోతే అగర్వాల్ ఎక్కడ ఈ పిల్లకాకి ఎక్కడా?

అచ్చమైన సగటు తెలుగు వాళ్ళు చర్చించుకుంటున్నారు

గ్యాలరీలో కూర్చున్న -

నవ్య - శ్రీమతి- మీనాక్షి పట్టరాని ఉత్సాహంతో చూస్తున్నారు

మీనాక్షికి ఆట తెలీక పోయినా - అన్ని వేలమంది ప్రేక్షకులు తన తమ్ముడి ఆటను శ్రద్ధగా గమనిస్తూ చప్పట్లు కొడుతుంటే - తమ్ముడి గొప్పతనాన్ని ఆశ్చర్యంగా గమనిస్తోందామె

నాలుగో సెట్ అగర్వాల్ గెలిచాడు

ప్రేక్షకులకే కాదు - విమర్శకులకు అనుభవజ్ఞులైన క్రీడా కారులక్కూడా గేమ్ మీద ఉత్సాహం పెరిగింది

అగర్వాల్ అంతటి ఆటగాడి ముందు సరిజోడీగా నిలబడి ధీమాగా జవాబిస్తున్న ఆ ఇరవై మూడేళ్ళ యువకుడు - ప్రేక్షకుల అభిమాన పాత్రుడై - హీరోలా మారిపోయాడు

గుండెల మీద రెండు చేతులూ గట్టిగా పెట్టుకుని ఊపిరి పీల్చడం కూడా మర్చిపోయి-

"కమాన్- బీటిట్' ఫెంటాస్టిక్. అంటూ తనని తాను మర్చిపోయి- చిన్న పిల్లలా కేరింతలు కొడుతూ సూర్యాన్ని సపోర్ట్ చేస్తున్న ఇరవై ఏళ్ళ అమ్మాయిని వింతగా చూస్తోంది నవ్య

స్కోరు సమానమైంది.

ఇంతవరకూ సాగినకథ -: 7 పెళ్లయిన భార్యాభర్తలు ఆనందలోకాల్లో విహరించే మధురాతి మధురమైన తొలిరోజు అనుభవాలను చవిచూడాలనుకున్న స్వాగత్‌కు భార్య నవ్య నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురవుతుంది. ఏడాది తర్వాత విడాకులు తీసుకోవాలన్న నిర్ణయానికి కట్టుబడి వేరే కాపురం పెట్టాడు స్వాగత్. నవ్యను ఎలాగైనా దరిచేర్చుకోవాలనుకున్న స్వాగత్ ఒకనాడు నవ్య ఫ్రెండు శ్రీమతిని చీకట్లో కౌగిలించుకుంటాడు. శ్రీమతి సహాయంతో స్వాగత్‌ను పీడించాలనుకుంటుంది నవ్య.

ఒకే ఒక్క పాయింట్‌తో గెలుపెవరిదో తెలిసి పోతుంది

సూర్యం బాల్ సర్వ్ చేశాడు

నెట్-"

మళ్ళీ సర్వ్ చేశాడు

కోర్టు మధ్యలో వస్తున్న బాల్‌ని - వేగంగా వెళ్ళి కట్ కొట్టాడు అగర్వాల్-

అంతే-

ఏం జరిగిందో జనానికి తెలీలేదు

అంత వేగంగా జరిగిందా సంఘటన


పదడుగుల దూరంలో ఉన్న సూర్యం - మెరుపు వేగంతో వచ్చి బాల్ రిసీవ్ చేసుకుని అవతల వైపుకు పంపించాడు

ఆ వేగంలో -

అతను బాల్ రిసీవ్ చేసుకున్న తర్వాత నేల మీదపడి రెండు సార్లు దొర్లాడు

ఇదంతా కేవలం ఒకే ఒక్క క్షణంలో జరిగింది.

అగర్వాల్ ఆలస్యం చేయకుండా బాల్‌ని బ్యాక్ లైన్‌లో వేశాడు



అప్పుడే పడి లేచిన సూర్యం - అదే వేగంతో వెనక్కెళ్ళి - అగర్వాల్‌కు ప్లేస్ వేశాడు

ఓ మహాద్భుతాన్ని చూస్తున్నట్టు చూస్తుండిపోయారంతా టీవీలో సూర్యం బాల్ రిసీవ్ చేసుకున్న విధాన్ని రెండు సార్లు రీప్లేలో చూపెట్టి అతన్ని ఆకాశాని కెత్తేశారు

నవ్య శ్రీమతిని చూసింది

ఆమె చెంపల మీదుగా కన్నీరు కారుతోంది ఆ విషయం గమనించకుండా రెండు చేతులూ పిడికిళ్ళు బిగించి గొప్ప టెన్షన్‌తో చూస్తోంది

నవ్య నవ్వుకుంది.

సూర్యం ప్లేస్ వేశాడు

అది రిసీవ్ చేసుకోవడానికి వేగంగా ముందుకొచ్చి – బాల్‌ని మళ్ళీ బాక్‌లైన్‌కి పంపించాడు అగర్వాల్

బుల్లెట్‌లా దూసుకుపోయి- అగర్వాల్‌ను నెట్‌కి సరిగ్గా అడుగున్నర దూరంలో కట్ చేశాడు సూర్యం

బ్యాక్‌లైన్లో బాల్ వస్తుందని ఊహించిన అగర్వాల్- ఆ బాల్‌ని రిసీవ్ చేసుకోడానికి- శరవేగంతో ముందుకొచ్చాడు

జనం ఊపిరి బిగబట్టారు

భరించలేని ఉద్విగ్నతతో కొందరు కన్నీరు కారుస్తున్నారు మరికొందరు పక్కవాళ్ళ చేతుల్ని పట్టుకుని నలిపేస్తున్నారు సరిగ్గా అప్పుడు-

క్షణంలో పావు వంతు ఆలస్యమయ్యాడు అగర్వాల్.

అతను రాకెట్‌ను బాల్‌కి తాకించబోయే సమయంలో - బాల్ గ్రౌండ్‌ని తాకి- అతని మీదుగా వెనక్కి వెళ్ళింది.

దాన్ని అందుకోవాలన్న ప్రయత్నంలో విసురుగా వెనక్కి వంగిన అగర్వాల్ బాలెన్స్ తప్పి పడిపోయాడు.

ఒక్కక్షణం- ఒకే ఒక్క క్షణం నిశబ్దం-

అంతే-

బాంబు పేలినట్టు -భూమి బద్దలైనట్టు-

జనం హాహాకారాలు చేశారు.

జయ జయధ్వానాలు చేశారు

చెవులు చిల్లులు పడేలా ఆనందంతో అరిచారు.

సూర్యం-

పట్టరాని సంతోషంతో రాకెట్‌ని కోచ్ వేపు విసిరి-

నటనంటే డ్రింకు తాగటం కాదు?!

నివియా క్రీము రాసుకుంటున్నట్టు, ఫ్రూటీ డ్రింకు తాగుతున్నట్టు అడ్వర్‌టైజ్‌మెంట్లలో కనిపించే మాళవిక తివారి టి. వి ప్రేక్షకులందరికీ సుపరిచితురాలే కాని ప్రేక్షకులు గుర్తు పెట్టుకొనేంత పెద్ద తారేం కాకపోయినప్పటికీ శ్రీధర్ క్షీరసాగర్ తన తరువాత సీరియల్‌లో ఒక అవకాశం యివ్వబోతున్నాడట ఒక పడుచు పిల్లకు- వృద్ధుడికి మధ్య నడిచే కథా సంవిధానంతో ఈ సీరియల్ రూపకల్పన జరుగుతోంది. ఇన్నాళ్ళూ అడ్వర్‌టైజ్‌మెంట్లకే పరిమితమైన మాళవిక ఎన్నాళ్ళుగానో దర్శకుడి దగ్గర పని చేయాలన్న తన కోరికను ఈడేర్చుకునేందుకు ఈ ఆఫర్‌ను అంగీకరించిందట నటించటమంటే చాలా కష్టమైన పనే నంటూన్న మాళవిక ప్రేక్షకులను ఏవిధంగా మెప్పించగలదో వేచి చూడాల్సిందే!

లవ్ గేమ్

"యాహూ " అని నాలుగడుగులు పైకెగిరి- రెండు చేతులూ పైకెత్తి ప్రేక్షకుల ఆనందానికి జవాబు చెప్పాడు

అగర్వాల్ అవమానంతో చితికిపోయాడు

ఇండియాలో తానే టాప్‌సీడ్ ఆటగాడినన్న అహం అతన్ని దెబ్బతీసింది తలవంచుకుని వచ్చి- సూర్యంతో చేయి కలిపి వెళ్ళిపోయాడు. ఉవ్వెత్తున వస్తున్న అభిమానుల్ని కంట్రోల్ చేయడం పోలీసులకు సమస్యగా మారిపోయింది

పదహారేళ్ళ నుంచి- ముప్పై ఏళ్ళ వయసున్న యువకులు కూడా వెర్రి ఆవేశంతో సూర్యం వేపు దూసుకురావడం గమనించిన పోలీసులు- తమ లాఠీలకు పని చెప్పారు

నిర్వాహకులు మైక్‌లో పదే పదే శాంతంగా ఉండమని విజ్ఞప్తి చేశారు.

ఐదు నిముషాల తర్వాత-

గవర్నర్ చేతిమీదుగా నేషనల్ చాంపియన్ ట్రోఫీ అందుకున్నాడు సూర్యం. ఆ తర్వాత పోలీసు ఎస్కార్ట్ మధ్య స్టేడియం లోపలి కెళ్ళిపోయాడు.

శ్రీమతి నవ్యను కౌగలించుకుని ముద్దు పెట్టుకుంది

"అబ్బ! ఫెంటాస్టిక్- మీ తమ్ముడు ఇంతటి హీరో అని నా కెప్పుడూ చెప్పలేదేమే స్టుపిడ్!" అంది శ్రీమతి.

సూర్యం డ్రెస్ మార్చుకుని వచ్చాడు

ఆటోగ్రాఫ్‌ల కోసం- ఫోటోల కోసం విపరీతంగా ఎగబడు తున్నారు జనం టీ వీ ఇంటర్వ్యూయర్- మైక్‌తో అతని ముందు కొచ్చి అతన్ని ఇంటర్వ్యూ చేశాడు.

అంతలో -

"కంగ్రాచులేషన్స్ యంగ్‌మన్"–

అన్న స్వరం విని- పక్కకు చూశాడతను

నలుపు జీన్‌ప్యాంట్ మీద- నీలిరంగు చీజ్ కాటన్ షర్ట్ టక్‌చేసి- జీన్ జాకెట్‌తో –

అందంగా ఆకర్షణీయంగా- మనోహరంగా- ఉన్న ఆమెను చూసి అతను తనను తాను మర్చిపోయాడు.

ఏదో అద్భుతమైన శిల్పాన్ని చూస్తున్నట్టు-

గంధర్వలోకం నుంచి- పొరపాటున ఇక్కడికి దిగిన కన్యలా అతని రెండు చేతులూ పట్టుకుని బలంగా ఊపేస్తూ-

అతనే కాదు-

అక్కడున్న మరెవరూ ఊహించని విధంగా- వేగంగా- అతని చెంపమీద తన రెండు పెదవులూ అద్ది-

"జీవితంలో - మొదటిసారిగా నిన్ను ముద్దు పెట్టుకున్నాను. యస్. యూ డిజర్వ్‌డ్-" అని అందంగా నవ్వుతున్న ఆ అమ్మాయిని- కన్నార్పకుండా చూస్తున్న సూర్యాన్ని చూసి అంది నవ్య-

"శ్రీమతి- నా ఫ్రెండ్!"

"అంతేకాదు యంగ్‌మన్ . నీ "ఫ్యాన్"ని కూడా" అందామె

గవర్నర్ చేతిమీదుగా అందుకున్న ట్రోఫీని మించి అపురూపంగా అనిపించిందతనికి ఆ మాట

అతని కుడి చెంప మీద- ఆమె వెచ్చని- అధరాల స్పర్శ!!

అతని రక్తాన్ని మరిగించి- అతని గుండె వేగం

పెంచి– అతని మనస్సులో చైతన్యపు కాంతులు నింపి– అతని అణువణువులో ఏదో అద్భుతమైన అనుభూతి స్పందిస్తూ– స్పర్శిస్తూ.....

"థాంక్యూ వెరీమచ్" నెమ్మదిగా గొణిగాడతను.

"ఇంటికి రారా వెళ్దాం..." నవ్య అడిగింది.

ఈ లోకంలోకి వచ్చాడతను.

"వద్దక్కా! హోటల్లో అరేంజ్ చేశారు నాకు" అన్నాడు నవ్వుతూ.

"చంపేస్తాను వెధవా! ఇక్కడ మేమంతా ఉంటే– గతిలేని వాడిలా హోటల్లో దిగుతావా– రా ఇంటికి!" మీనాక్షి ఆవేశంగా అంది.

శ్రీమతి పకాల్న నవ్వి–

"మీ తమ్ముడు గోలీకాయలు ఆడుకునే ఆకతాయి కాదు అక్కగారూ– నేషనల్ ఛాంపియన్– మర్చిపోకండి"– అంది.

"ఎవరైతే నాకేంటమ్మా– నా తమ్ముడేగా?" మురిపెంగా అంది మీనాక్షి.

"రారా సూర్యం– తప్పకుండా రావాలి– రాకపోతే నా మీద ఒట్టే"– సీరియస్‌గా అంది నవ్య.

ఇబ్బందిగా నవ్వి అన్నాడు సూర్యం–

"కుదరదక్కా! సర్లే– మనవాళ్ళందరికీ చెప్పి– నెమ్మదిగా వస్తాను

అంటే ఓ వారం గడిచాకా" కోపంగా అంది మీనాక్షి

అబ్బ! లేదక్కా ఓ గంటలో వస్తాను సరేనా? అన్నాడు సూర్యం

ఇంతలో ఎవరో వచ్చి సూర్యాన్ని పిలిచారు

వస్తానక్కా మీరెళ్ళండి అని నాలుగడుగులు వేసి– వెనక్కి తిరిగి శ్రీమతిని చూస్తూ అన్నాడు

' థాంక్యూ మిస్– రియల్లీ– ఐ డిజర్వ్ ఇట్ –

* * * * *

ఆటో వేగంగా వెళ్తోంది

' మీ హైదరాబాద్ ఆటో వాళ్ళను టెన్నిస్ ప్లేయర్స్‌గా తయారు చేస్తే ఒక్కొక్కడు లెండిల్ మెక్రెన్రో బెకర్‌లను మించిపోతారని నా ఉద్దేశం అంది శ్రీమతి

'ఎందుకని? అంది నవ్య

"ఇంత ట్రాఫిక్ ఉన్న రోడ్లమీద ఇంత స్పీడ్‌గా వెళ్ళే వీళ్ళు - టెన్నిస్ కోర్టులో ఎంత స్పీడుగా షాట్స్ కొడతారో గదా? అంది

పకాల్న నవ్వింది నవ్య

జమానాలో నేనూ ఆడిన మేమ్‌సాబ్ - విజై అమృతరాజ్‌ని మద్రాస్‌లో పదిసార్లు ఓడించిన అన్నాడు ఆటో డ్రైవర్ వెనక్కి తిరిగి చూసి నవ్వుతూ

' అలాగా మరి ఆటో ఎందుకు నడుపుతున్నావ్? ఆశ్చర్యంగా అడిగింది శ్రీమతి కిస్మత్ మెమ్‌సాబ్– అది లేకపోతే మనం చేసేటిదేం లేదు-" అన్నా డతను దిగులుగా వెనక్కి తిరిగి

కరెక్ట్ కానీ- అలా మాటి మాటికీ వెనక్కు తిరిగితే- మా కిస్మత్ ఏమౌతుందో అంది శ్రీమతి కంగారుగా

' మీరూ ఆడేటోళ్ళా- జమన్లా? అన్నాడు

బప్పీ–వినోద్ రాజీ



భారీ తారాగణంతో 'ఖూన్ కా కర్జ్' చిత్రాన్ని నిర్మిస్తున్న బప్పీసోనీ తీవ్రనష్టాలకు గురయ్యాడు. డబ్బు కోసం వున్న యిల్లూ, వాకిలీ అమ్మేసి వేరే చోట కాపురం పెట్టాడట. ఒళ్ళు కాలి ఒకడేడుస్తుంటే... అన్న సామెతగా వున్న యిల్లూ, వాకిలీ పోయి డబ్బు కోసం బప్పీ నానాపాట్లు పడుతుంటే వినోద్‌ఖన్నా వేధిస్తున్నాడట డేట్ల కోసం. 30 లక్షలు నష్టపడ్డ బప్పీ గత్యంతరం లేక వినోద్ ప్రవర్తనపై నిర్మాతల సంఘానికి ఫిర్యాదు కూడా చేశాడట.

వినోద్‌ఖన్నాకు బప్పీకి మధ్య ఏం రాజీ కుదిరిందో తెలీదు కాని చేసిన ఫిర్యాదును ఉపసంహరించుకున్నాడట బుద్ధిగా. ఫిర్యాదు చేయనేల... ఉపసంహరించుకోనేల!

ఆశ్చర్యంగా మళ్ళీ వెనక్కి తిరిగి-

తల పట్టుకుంది శ్రీమతి

ఇంతలో ఆశ్చర్యంగా అరిచింది మీ నాక్షి

' నవ్యా ఆ కారెవరిది? మీ ఆయన్దికదూ

శ్రీమతి నవ్య ఒకేసారి మీనాక్షి చూపించిన వేపు చూశారు

అక్కడ

ఆబిడ్స్‌లో లీనా బ్యూటీ పార్లర్ ముందు-

చాక్‌లెట్ కలర్ మారుతీకారు ఆగి ఉంది

నవ్య నంబర్ చూసింది

కరెక్టే అది స్వాగత్ కారే

ఆటో ఆపు అరిచింది శ్రీమతి

ఏమైంది మేమ్‌సాబ్ విజయ అమృతరాజ్ కనిపించాడా?

సడన్‌బ్రేక్ వేసి అడిగాడు- ఆటో డ్రైవర్

'అవును బ్యూటీ పార్లర్‌లో షేవ్ చేయించుకుంటున్నాడు'

అని నవ్యతో పాటు ఆటో దిగింది శ్రీమతి

నేను రానులేవే- మీరెళ్ళిరండి- అంది మీనాక్షి

ఇద్దరూ కలిసి మెట్లెక్కి పైకెళ్ళారు

అక్కడ ఐబ్రోస్ ట్రిమ్ చేయించుకుంటున్న అమ్మాయిని చూశారిద్దరూ

తెల్లగా ఫ్రాక్ వేసుకుని ట్రిమ్ చేస్తున్న ఆంగ్లో ఇండియన్ యువతి వీరిని చూసి నవ్వుతూ అడిగింది

' యస్- వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ-'

ఆమెను పట్టించుకోకుండా- ఐబ్రోస్ చేయించుకుంటున్న యువతిని అడిగింది శ్రీమతి

కిందున్న కారు మీదేనా?"

"నేను పైకొచ్చేటప్పుడు కింద నాలుగు కార్లున్నాయి ఏ కారు విషయం అడుగుతున్నారు మీరు? అందా యువతి

నాలుగు కార్లూ మీవేనా?" విసురుగా అంది శ్రీమతి

'వాడూయూమీన్ అద్దెకు కార్లు తిప్పుకునే దానిలా కనిపిస్తున్నానా మీకు? ' కోపంగా అందా యువతి

'కాదు కార్లలో అద్దెకు తిరిగే దానిలా కనిపిస్తున్నావ్' - అంది శ్రీమతి

' ఏవిటీ?

'ఏంలేదు- చాక్‌లెట్ కలర్ మారుతీ కారు-మీదేనా? '

అవున్నాదే- ఎందుకు కొంటారా?

"కాదు మీదో కాదో తెలుసుకుందామని

'తెలుసుకుని-?'

ఏం లేదు ఆ కారు మిస్టర్ స్వాగత్‌ది కదా-

యస్- అయాం మిసెస్ స్వాగత్ అసలేం జరిగింది? ఎవరు మీరు?

విసురుగా కోపంగా అందా యువతి

నా పేరు కుమారి శ్రీమతి ఈమె శ్రీమతి కుమారి

అయాం శైలజ– సో– వాట్' అసహనంగా అరిచిందామె

నవ్య పిడికిళ్ళు బిగుసుకున్నాయి

ఆవేశంతో వణికిపోతూ-

'స్వాగత్ ఏవిధంగా భర్త నీకు? అంది

' అడగడానికి నువ్వెవరు? కోపంగా అంది శైలజ

' నేనా- నేనెవర్నంటే

చప్పున ఆమె నోరు మూసి బయటకు లాక్కొచ్చింది శ్రీమతి

కోపంతో వణికిపోతున్న నవ్యను చూసి-

కంట్రోల్ యువర్ సెల్ఫ్ యూ రాస్కెల్ ఎందుకలా ఆవేశపడిపోతావ్?

లేకపోతే- దట్ '

పటప్ తిట్టాల్సింది దీన్ని కాదు నీ మొగుణ్ణి- '

అమెరికా వెళ్ళిన పంచ రంగుల గంగ

పరమ పావన గంగాతీర వైభవాన్ని కళ్ళకు కట్టే పంచ రంగుల చాయా చిత్ర ప్రదర్శన ఇటీవల వాషింగ్టన్‌లోని ఆసియన్ ఆర్ట్ మ్యూజియంలో జరిగింది అక్కడ ఇటువంటి ప్రదర్శన జరగడం ఇదే మొదటిసారి జగద్విఖ్యాతి గాంచిన భారతీయ ఫొటో గ్రాఫర్ శ్రీ రఘుబీర్‌సింగ్ చిత్రీకరించిన 71 వర్ణ చిత్రాలు ఈ ఎగ్జిబిషన్‌లో వున్నాయి

'గంగాతీర భారతం' (ఇండియా అలాంగ్ ది గాంజెస్) పేరిట ఏర్పాటైన ఈ ప్రదర్శనలో సూర్యబింబం, సూర్యరశ్మికి మిలమిల మెరిసే గంగానదీ జలాలు, ఇంకా నీడలు, నదీ తీరాన గల భక్తుల రంగు రంగుల వస్త్రధారణ తాలూకు చాయా చిత్రాలున్నాయి

శ్రీ రఘుబీర్‌సింగ్ గంగా తీర దృశ్యాల్ని ఒక వాస్తు శిల్పి దృష్టితో దర్శించినట్లు ఎగ్జిబిషన్‌లోని చిత్రాలు స్పష్టం చేస్తాయి బవంతులను, మనోహర మైదాన దృశ్యాలను, మృగాలను, మనుషులను ప్రత్యేకించి మనుషులను ప్రక్క ప్రక్కనే చూపే శ్రీ రఘుబీర్‌సింగ్ చాయ చిత్రాలు హాస్యాన్ని, వైచిత్రిని, విషాదాన్ని... అన్నిటికీమించి సమస్త భారతాన్ని చూపుతాయి శ్రీ సింగ్ గంగాతీరం వెంబడి 1,500 మైళ్ల ప్రాంతాన్ని హిమ, శిలామయమైన 'గంగోత్రి గ్లేసియర్' నుంచి హిమాలయాల వెంబడి, ఉత్తర భారత మైదాన ప్రాంతం నుంచి కలకత్తా సమీపంలోని డెల్టా ప్రదేశం వరకు తమ చిత్రీకరణకు ఎంచుకున్నారు

జైపూర్‌లో 1942లో జన్మించిన శ్రీ సింగ్ తమకు గంగానది పట్ల అభిమానం ఏర్పడడానికి తమ తల్లి కారణమని, ఆమె గంగాతీరం వెంబడి పెక్కు పుణ్య స్థలాలకు తీర్థయాత్రలు జరిపారని చెప్పారు

శ్రీ సింగ్ తీసిన చిత్రాలలో 1986 లో తీసిన ఒక చిత్రంలో వరద పొంగు వేళలోని 'ప్రళయ గంగ' కనిపిస్తుంది ఆ చిత్రంలో గంగ పొంగులో సగం మునిగిపోయిన ఆలయాలనుంచి నీటిలోకి దుముకుతున్న ఈతగాళ్ళను చూడవచ్చు శ్రీ సింగ్ చిత్రాల ప్రదర్శనలో కలకత్తాకి చెందిన చిత్రాలకై ప్రత్యేకంగా ఒక గదిని కేటాయించారు కాగా, శ్రీ రఘుబీర్‌సింగ్ చాయా చిత్రాలపై ఎనిమిది పుస్తకాలు వెలువరించగా వాటిలో రెండు పుస్తకాలు కలకత్తా చిత్రాలకు సంబంధించినవే కావడం గమనార్హం శ్రీ సింగ్ కలకత్తా చిత్రాలలో ఒక దానిలో బారతీయ శాస్త్రీయ సంగీత విద్వాంసుల చిత్ర పటాల మధ్య కూర్చొనివున్న బెంగాలీ 'ఆరిస్టోక్రాట్' కనిపిస్తారు ఈ చిత్రాన్ని శ్రీ సింగ్ రెండేళ్ల క్రితం తీశారు

'పేవ్‌మెంట్ డ్వెల్లర్ అండ్ అడ్వర్టయిజ్‌మెంట్ ఫర్ టీ,' 'ఎ సిగరెట్ అండ్ ఎ టీ షాప్' మొదలైన కలకత్తా చిత్రాలు కూడా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి ఇక 'బహెలోస్ నియర్ లెదర్ టానరీస్' అనే చిత్రాన్ని శ్రీ సింగ్ 1988లో కాన్పూర్‌లో తీశారు

శ్రీ రఘుబీర్‌సింగ్ 1971లో ఇండియా నుంచి వలస వెళ్ళి పోయినప్పటికీ ఆయన తన చాయా చిత్రాలకు బారతీయ నేపథ్యాన్ని గ్రహించడం పట్లనే దృష్టి కేంద్రీకరిస్తారు

○

"అలా అనొద్దని చెప్పానా-" విసురుగా అంది నవ్య

"పచ్చి మొద్దూ- అతనంటే నీ కంత అసహ్యం ఉన్నప్పుడు- నీ పందెం గెలవాలని నువ్వు కోరుకుంటున్నప్పుడు- ఇంతకంటే మంచి అవకాశం-అదృష్టం ఏముంటుందిచెప్పు-" అంది

"ఎవిటీ నువ్వు మాట్లాడేది?" చిరాగ్గాఅంది నవ్య-

"చెప్పేది జాగ్రత్తగా విను "

అని- చూయింగమ్ తీసి నోట్లో వేసుకుని చెప్పసాగింది శ్రీమతి

"నేను ముందే చెప్పాను నీకు ఇంట్లో పెళ్లాం దగ్గరకు రానివ్వకపోతే- మగాడు బయట పదిమంది అమ్మాయిలతో కులకగలిగే అవకాశం - ఈ వ్యవస్థ వాడి కిచ్చింది అంచేత ఈ ఒక్క పాయింట్‌ని మనం ఎస్టాబ్లిష్ చేస- ఆయన్నుంచి డైవర్స్ తీసుకోవచ్చు-"

ఆనందంగా చూసింది నవ్య ఆమె వేపు

"నిజంగానా?" అంది

"అవును ఈ శైలజ అనే బేబీ మనకు తనకు తెలీకుండానే అద్భుతమైన క్లూ ఇచ్చింది అంచేత నువ్వీ విషయం మనసులో పెట్టుకో ఎక్కడా చివరకు మీ అక్కకు కూడా చెప్పొద్దు మనం దీనిమీద ఇన్వెస్టిగేట్ చేయాలి పద పద కిస్మత్‌వాలా హారన్ కొడుతున్నాడు-" అంది

"వాడెవడు?" మెట్లు దిగుతూ అడిగింది నవ్య

ఆటో డ్రైవర్ "

లవ్ గేమ్

ఆటో ఎక్కుతుండగా అడిగాడు ఆటో డ్రైవర్

"విజయ్ అమృతరాజ్ కనిపించాడా మేమ్‌సాబ్-"

"ఆ- కనిపించాడు "

"ఏం జేస్తున్నాడు?"

"ఆడవేషం వేసుకుని స్టెఫిగ్రాఫ్‌తో పోటీ పడాలని ఆలోచిస్తున్నాడు"

ఆటో శర వేగంతో బయల్దేరింది

ఇంటి ముందు ఆటో దిగి ముగ్గురూ లోపలి కొచ్చారు

అక్కడ హాల్లో-

పదహారేళ్ళ దుర్గ సిగ్గుపడుతూ నిల్చుని ఉంది– మన్మథరావ్ ఆమెతో ఏదో చెప్పి నవ్విస్తున్నాడు భర్తను చూసి మీనాక్షి ముఖం వెలిగి పోయింది

బావను చూడగానే నవ్య ముఖం చిట్లించింది

వాళ్ళిద్దర్నేకాక- జీన్ పాంట్ వేసుకుని ఉన్న శ్రీమతిని చూసి మన్మథరావ్ ముఖం వెయ్యి కాండిల్స్ బల్బులా వెలిగిపోయింది

"ఎప్పుడొచ్చారు?" అంది సంబరంగా మీనాక్షి

"ఓ గంటవుతోంది-" శ్రీమతిని చూస్తూ చెప్పాడతను

"అయ్యో అలాగా భోజనం చేశారా?" నొచ్చుకుంటూ అడిగింది మీనాక్షి

"ఆహా- అంతా అయిపోయింది ఏం నవ్యా- ఎలా ఉంది కొత్త కాపురం?" నవ్వుతూ అడిగాడు

"నీలాగే చాలా అందంగా ఉంది" విసురుగా లోపలి కెళ్ళిపోయింది నవ్య

శ్రీమతి అతన్ని చదివేస్తూ- చూయింగమ్‌ని కసిగా నములుతోంది

"ఈ అమ్మా యెవరు?" అడిగాడు మన్మథరావ్.

"మన నవ్య స్నేహితురాలు శ్రీమతి" అంది మీనాక్షి

"హలో" అన్నాడు మన్మథరావు చిలిపిగా నవ్వుతున్నాననుకుని వెకిలిగా నవ్వుతూ

"హాయ్"– అంది శ్రీమతి

"మీ పేరు చాలా బావుంది అన్నాడు మన్మథరావ్

"మీ పేరు కూడా అంది శ్రీమతి

"నా పేరు మీకెలా తెలుసు? ఆశ్చర్యంగా అన్నాడతను

"భలేవారే! చార్లెస్ శోభరాజ్– సత్వంత్ సింగ్– గాడ్సేల పేర్లు ఒకరు చెప్పకపోయినా వారి కీర్తి ప్రతిష్టల్నిబట్టి అందరికీ తెలుస్తాయి. ఏమంటారు? అంది శ్రీమతి.

"కరెక్ట్ కరెక్ట్ అన్నాడు ఉబ్బి తబ్బిబ్బవుతూ

వాళ్ళంతా గొప్ప శృంగారప్రియులై ఉంటారనుకున్నా డతను

"వాళ్ళు తెలుసా మీకు?' అడిగింది శ్రీమతి

"భలేవారే! నాకు ప్రాణస్నేహితులు వాళ్ళు. ఓ మాటలో చెప్పాలంటే నేను లేకపోతే నిముషం గడవదు వాళ్ళకి" అన్నాడతను గర్వంగా.

"ఐసీ . మిమ్మల్ని చూసినప్పుడే అనుకున్నాన్లెండి

మీరంతటి ఘనులని" అంది శ్రీమతి

"అప్పుడే ఏం చూశారు? కొంత కాల మాగండి. వాళ్ళను మించిన వాణ్ణి అని మీరే ఒప్పుకుంటారు"- మళ్ళీ చిలిపిగా నవ్వాలని ప్రయత్నం.

"సర్సెరే- స్నానం చేశారా? లేవండి- స్నానం చేద్దురు గానీ"- మీనాక్షి అంది.

అతనికి భార్యమీద గొంతువరకూ వచ్చింది కోపం.

అందమైన చాకులాంటి అమ్మాయితో ఆనందంగా గడుపుతుంటే- మధ్యలో దీని స్నాన మొకటి- వెధవ స్నానం-

"పాపం... స్నానం చేసినట్టే ఉన్నారు కదా?"

అతని ముఖం మీద చిరాకును గమనించి- మరో చూయింగమ్ నోట్లో వేసుకుని అంది శ్రీమతి.

ఆనందంతో అతని ముఖం వెలిగి పోయింది.

"హవునవును- హిప్పటికి రెండు సార్లు చేశాన్లేను-" అన్నాడు.

పెద్దగా నవ్వుతూ- జిడ్డు కారుతున్న ముఖాన్ని రుమాలుతో తుడుచుకుంటూ-

"మీ ముఖం చూసే గ్రహించాన్లేను" అంది శ్రీమతి.

"ఎంతయినా చదువుకుని సిటీలో ఉంటున్న అమ్మాయిల తరహానే వేరు- అరెరె- కూర్చోండి- అలా నిలబడి పోయారేం?" అంటూ తాను కూర్చున్న సోఫా మీద నుంచి కొంచెం జరిగాడతను.

శ్రీమతి వెళ్ళి అతని పక్కనే కూర్చుంది.

గుప్పున కొట్టింది చమట వాసన.

ఆమెకూ అతనికీ మధ్య ఐదంగుళాల దూరం మాత్రమే ఉంది.

మీనాక్షి వంట గదిలోకి వెళ్ళింది.

దుర్గ ఆమె ననుసరించింది.

మన్మథరావ్ ఆలోచిస్తున్నాడు.

సిటీలో అమ్మాయిల్ని వలలో వేసుకోవడం అంత కష్టం కాదని తన ఫ్రెండ్స్ అనేవారు. అది నిజమని తేలిపోయింది.

అదే పల్లెటూళ్ళో అయితే- ఇలా కూర్చోమనగానే వచ్చి కూర్చుంటారా? ఏమైనా తన జాతకం బావుంది.

నక్కను తొక్కి వచ్చాడు తను. ఎంత? ఓ గంట ఏకాంతం దొరికితే చాలు. ఆమెతో ఆనందాన్ని తేలిగ్గా పొంద గలడు తను.

"ఏమిటాలోచిస్తున్నారు?" అడిగింది శ్రీమతి.

"రాత్రి కల గురించి"- అన్నాడు.

"ఏమిటా కల?"

"నేను హైదరాబాద్ వచ్చి టాంక్‌బండ్ మీద కూర్చునుంటే ఓ అందమైన అమ్మాయొచ్చి- పరిచయం పెంచుకుని నన్ను ముద్దు పెట్టుకుందట-"

"వెరీగుడ్! చాలా అద్భుతమైన కల- ఆ తర్వాత?"

"ఆ తర్వాత ఏమయ్యేదో తెలీదు గానీ- మెలుకువ వచ్చేసింది."

"బాడ్‌లక్! ఇంతకీ ఆ అమ్మాయెవరు?"

"చెబితే మీక్కోపం రాదుగా?"

"కోపమా? అంటే ఎలా ఉంటుంది?"

త్వరలో!

"200 గుర్రాలకోసం ఈ అప్సర్సను ఉంచుకోండి"- అంటూ ఒక భర్త అపురూప అందాలరాశిని తాకట్టు పెట్టిన కథ- త్వరలో...

"వెరీగుడ్- గమ్మత్తేవిటంటే ఆ అమ్మాయి మీరే"-

పూర్తిగా అర్థమయ్యాడు మన్మథరావ్ ఆమెకు.

మరో చూయింగమ్ తీసి నమలసాగింది.

ఇంతలో -

పట్టు చీరలు గరగరలాడిస్తూ- నలుగురు స్త్రీలు వచ్చారు.

"ఎవరు కావాలండీ?" మన్మథరావు రెండు కళ్ళతో బిజీగా నలుగుర్ని చూస్తూ అడిగాడు.

"నవ్యగారు లేరా?" అడిగింది ఓ ప్రౌఢ.

"ఉంది కూర్చోండి" అంటున్నంతలో నవ్య వచ్చింది.

వాళ్ళు నలుగుర్లో ఒకావిడ నవ్యకు బొట్టుపెట్టి పేరంటానికి రమ్మని చెప్పింది.

నవ్య నవ్వుతూ అలాగేనంది.

మీనాక్షి కప్పులతో ప్రవేశించింది.

ఆమెనూ శ్రీమతినీ కూడా పిలిచి వెళ్ళిపోయారు వాళ్ళు.

ఓ అరగంట తర్వాత-

నవ్య మీనాక్షి పేరంటానికి బయల్దేరారు.

శ్రీమతిని రమ్మంటే అంది.

"మగాడి ఆయుష్షు కోసం చేసే పూజలంటే- ఐ హేటిట్- నేను రాను"

మన్మథరావు హృదయం పురివిప్పిన నెమలిలా నాట్యం చేయసాగింది. అంటే తనతో ఏకాంతం కోరి ఆమె పేరంటానికి వెళ్ళలేదన్నమాట. ఎంతయినా సిటీ ఆడపిల్లల తర్వాతే ఎవరైనా!

రోజులు బాగుంటే- తాను హైదరాబాదొచ్చి సెటిలయిపోతే- రోజుకో కొత్త అనుభవం-

"ఎంత? పదినిముషాల్లో వచ్చేస్తాం"- అంది మీనాక్షి.

"పది గంటలు తీసుకో మీనాక్షీ. తొందరేముంది? అయినా నువ్వేం దిగులుపడకు- అక్కడ మీ అమ్మానాన్నలు అంతా చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నారు. నీ ఇష్టమొచ్చినన్ని రోజులు ఇక్కడ ఉండు. ఇక నా సంగతంటావా? నువ్వు లేకపోతే నాక్కొంచెం ఇబ్బందేననుకో. అయినా నువు గమనించావో లేదో- హైదరాబాద్ వచ్చాక చాలా అందంగా తయారయ్యావే నువ్వు. నీ ఆరోగ్యం బావుంది. అంచేత నువ్వేం కంగారుపడకు- నీ ఇష్టమొచ్చినన్ని రోజులిక్కడుండు-" ఏకధాటిగా ఆనందంగా చెప్పాడు.

నవ్య మీనాక్షిలు వెళ్ళిపోయారు.

శ్రీమతి అతన్ని చూసి నవ్వి-

చూయింగ్ గమ్ కసితీరా నములుతూ అంది.

"చిరాగ్గా ఉంది. స్నానం చేసొస్తాను-"

"నాకూ అలాగే ఉంది. నేనూ చేస్తాను-"

"అంటే ఇద్దరం కలిసి చేద్దామంటారా?"

అతని గుండె ఆనందంతో ఆగిపోతుందేమోనన్న భయం కలిగిందతనికి.


"మరే- ఒంటరిగా స్నానం చేసే అలవాటు లేదు నాకు-" వెకిలిగా నవ్వుతూ అన్నాడతను.

"అయితే చేద్దాం రండి-"

"ఏదీ జంటగానే?"

"యస్... విత్ ప్లెజర్!! కమాన్" అంది లేచి ఒళ్ళు విరుచుకుంటూ.

(ఇంకా వుంది)



ప్రశ్నావళి

-కె. రామలక్ష్మి

బి.ఎస్. జగదీశ్వరరెడ్డి, మహబూబ్‌నగర్.

కె.రా.గారూ నేటి సమాజంపై మీ అభిప్రాయం ఏమిటి?

*పిరికి వాళ్లని భయపెడుతుంది. మొండి వాళ్లకి దాసోహం పడుతుంది.

నేటి చరిత్రలో స్త్రీపై జరుగుతున్న అత్యాచారాలకు కారణం ఎవరంటారు?

*చాలా మంది 'ఆమే' కారణం అంటారు! వినలేదా?! ఈ సమాజంలో- స్త్రీ శిశు పశుపక్ష్యాదులు అన్నారు- అంచేత విలువలేని ప్రాణి అందరికీ లోకువే కదా?

ఆర్.ఎస్.ఎన్. రావు, ఖర్గపూరు.

కె.రా.గారూ ప్రపంచంలో పనికిరాని వస్తువేమిటి? మగవాడు మొలత్రాడు ఎందుకు కడతాడు? జవాబులు హాస్యకరంగా వుండాలి.

*ఎలా? ఈనాటి దరిద్రపు హాస్యం, జోకులు అసభ్యపు ఆలోచనలు- నా బుర్రలో లేవే? మీరేం నన్ను ఈనాటి అద్భుత సీరియల్ నవలా రచయిత ననుకుంటున్నారా?... మీరూ బుర్రకాస్త శుభ్రంగా వుంచుకోడానికి ప్రయత్నించండి. మంచిది.

యు.యు. ఉరుకుందు, ఎమ్మిగనూరు.

తమ కళ్ల ఎదురుగా ఏదీ శాశ్వతం కాదని తెలియచేసే సంఘటనలు జరుగుతున్నా ఇంకా సంకుచిత స్వభావంతో స్వార్థంతో ప్రవర్తించే వాళ్లను ఏమనాలి?

*ఇలాంటి వాళ్లు తమ ముక్కుదాటి చూడరని మీరు గ్రహించలేదా?!

వి. మధుసూధనరెడ్డి, రాజంపేట.

అల్లూరి సీతారామరాజుకు సీత అనే అమ్మాయితో పరిచయమే లేదని అది సినిమా వారి అభూత కల్పన అని, సీతారామరాజు విల్లు ధరించలేదని ఇటీవలే తెలిసింది. ఇది ఎంతవరకు సమంజసం?

*సినిమా వాళ్లకి- లాభసాటి అంటే- ఏదేనా సమ్మతమే! మన వాళ్లు చరిత్రనే సినిమా కథ చేసేస్తారు. అందుకే దిలాస్ట్ ఎంపరర్ లాంటివి చూసినప్పుడు- మనం ఎప్పటికేనా చరిత్రని చరిత్రగా తెరమీద చూస్తామా అనిపిస్తుంది.

డి. వెంకటేశ్వరరావు, హైదరాబాద్

ఆర్థిక సూత్రాలకి అతీతంగా మన ఆర్థికరంగం పనిచేస్తూంటే మీకేమనిపిస్తోంది?

*వ్యాపారం కంటే కమిషన్ ముఖ్యం అని తెలిసిపోడం లేదా?! మాకో ఎకనామిక్సు లెక్చరర్ వుండేది. "లెజెపెయిర్ అంటే- అందరూ రాబందుల్లా పీక్కుతింటే- చివరికందరూ పావురాలై మిగులుతారని" వ్యంగ్యార్థం చెప్పేది. ఇదిగో ఇప్పుడా విడ కబుర్లే రోజూ జ్ఞాపకం వస్తున్నాయి- నాకు.

వై. రాధాకృష్ణ, ఎమ్మిగనూరు.

ప్రజాస్వామ్యంలో సామ్యంలేకపోవడంపై మీ అభిప్రాయం?

*ఏ పద్ధతి సెంట్‌పెర్సెంట్ ఫలితాలివ్వదు. గుడ్డిలో మెల్ల అన్నట్టు- ప్రజాస్వామ్యంలో సామ్యం లేదని చాలా మంది గుర్తిస్తే- కనీసం- మార్చవచ్చు కదా!

ప్రజాస్వామ్యం ఉత్తమమైనది అంటారు. దాని నుండి ప్రయోజనాలు పొందుతున్నాము. మరి లోపాలు దిద్దుకొంటున్నామా?

*మన దేశంలో ఆ అవకాశాలు తక్కువ. అవినీతి లంచగొండితనం బంధుప్రీతి, బృంద ప్రీతి- ఇవన్నీ కాక- కుల, మత తత్వాలకి మనం బానిసలం. అంచేతనే- తక్షణం గద్దె దింపకల్గి వుండీ దింపలేకుండావున్నాం. ఈ మధ్యకాలంలో జపాన్‌ని చూడండి. పూర్వం ఫ్రాన్స్‌ని చూడండి. మనకా అవకాశాలు తక్కువ.

వి. రంగస్వామి, గుత్తి.

కె.రామలక్ష్మిగారు మీరు నిర్వహిస్తున్న ఈ ప్రశ్నావళి శీర్షికను పత్రిక సంపాదకత్వం- నిలిపివేస్తే మీరెలా ఫీలవుతారు?

*ఏం చూడ్డంలేదా- అప్పుడప్పుడు ప్రశ్నావళి కనబడకుండా పోవడం?!

కె.రా.గారూ మీతో కలుసుకోడానికి వచ్చిన యువకుడు ఎవరైనా అకస్మాత్తుగా 'ఐలౌయు' అంటే మీరేమంటారు?

*అకస్మాత్తుగా ప్రేమించా ననడానికి నేనేం శ్రీదేవినా?! (అయినా థ్యాంక్యూ బోయ్, యు ఆర్ టూ లేట్! అంటా).

జి. రామచంద్రయ్య, బళ్లారి.

మనిషి కోరికలన్నీ తీరిపోతే ?

* అది జరగని పని, నిజానికి మనిషి కోరికల్లో సంగం తీరినా అతని కష్టాలు రెట్టిస్తాయి !

కలలన్నీ నిజమవుతాయా ? అవాలంటే ?


* నిజంకావు. నిజపరచకల కలలు కనే వాళ్లు మొద్దునిద్రపోరు!

ప్రపంచపు విజ్ఞాన భాండాగారాలకి కీ ఎక్కడుంది కె. రామలక్ష్మిగారూ?

*అది మీ వూహల్లోనే వుంటుంది సార్,...ప్రపంచపు వాకిళ్లు తెరిచేశక్తి మనిషి భావనలకి కాక ఇంక దేనికి వుంటుందని ?

త్యాగం అంటే మీ దృష్టిలో ఏమిటి ?

* పాజిటివ్ డ్యూటీ. కన్నీరు కార్చడం, సానుభూతి మాటలు కురిపించడం. త్యాగం కాదు. హక్కులు వదులుకోవడం, చేతకానితనం ప్రదర్శించడం కూడా త్యాగంకాదు. అవసరమైనప్పుడు- చేయవలసిన పని ఖచ్చితంగా చేయడం, కష్టనష్టాలని ఎదుర్కోవడం, స్వీయసుఖానికి, స్వార్థానికి ఆటకం ఏర్పడిందని- 'వెనకేనా' ఏడవకుండా వుండకల్గడం త్యాగం.



రాక్షసుడు



ఆ ముగ్గురు కుర్రాళ్ళ పేర్లు మధు, బాలాజీ, సోమశేఖర్. బాల్యావస్థ దాటి నూనూగు మీసాల నూత్న యౌవనములోకి ఇంకా ప్రవేశించలేదు వాళ్ళు. అద్భుతాలంటే ఎగిరిగంతేసే వయస్సు వాళ్ళది. సాహసం అంటే ప్రాణం పెట్టేంత ఉత్సాహం. తెలిసీ తెలియని తొందరపాటు. ఆ వయసే. అలాంటిది.

వాళ్ళుండే గ్రామానికానుకుని ఓ చిన్న సైజు అడవి ఉన్నది. ఓ శెలవురోజున వాళ్ళలోని ఉత్సాహం ఆ అడవివైపు దారి తీయించింది. ఇళ్ళల్లో చెప్పకుండా బయల్దేరారు. అడవి ఎలా ఉంటుందో తెలుసుకోవాలన్న వాళ్ళ కోరిక ఇన్నాళ్ళకి తీరబోతూంది.

లోపలికి వెళ్ళేకొద్దీ వాళ్ళలోని ఉత్సాహం ఉరకలు వేయసాగింది. స్కూల్లో మాస్టారు వర్ణించి చెప్పగా వినడమే తప్ప ఇంతవరకూ వాళ్ళెప్పుడూ అడవిని చూసి ఉండలేదు. ఎత్తైన రకరకాల వృక్షాలు, పూలమొక్కలు, తీగెలు, గుబురు పొదలు, బండరాళ్ళూ, చక్కని ప్రకృతి దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉన్నాయి. ఎంత చూసినా తనివి తీరడం లేదు వాళ్ళకి.

మధు ఉద్వేగంగా అడిగాడు, "పులులూ సింహాలూ ఉంటాయంటావా?"

"ఒకప్పుడెప్పుడో ఉండేవట. ఇప్పుడు లేవు" అన్నాడు సోమశేఖర్. అది విని మిగిలిన ఇద్దరి కళ్ళల్లోనూ నిరుత్సాహం తొణికిసలాడింది. స్కూల్లో తెలుగుమాస్టారు చెప్పిన ఎన్నో సాహసగాథలు ఆ

పసుపులేటి తాతారావు

క్షణాన వాళ్ళ స్మృతి పథంలో మెదిలాయి. తమకూ ఆ కథల్లోని హీరోల్లాగా ఏదైనా సాహసకృత్యం చేసే అవకాశం వస్తే ఎంత బాగుండును? అనుకున్నారు. బాలనాగమ్మ కథలో పన్నెండేళ్ళ బాలుడే నరమాంసం రుచిమరిగిన పులిని వీరోచితంగా చంపగలిగాడు. తాము అంతకంటే కొంచెం పెద్ద వాళ్ళేకదా, తాము మాత్రం ఎందుకు పోరాడలేరు?- అదీ వాళ్ళ ధీమా.

బాలాజీకి హఠాత్తుగా ఏదో గుర్తొచ్చింది.

"పులుల సంగతేమోగానీ, ఒక రాక్షసుడెవరో ఈ అడవిలో తిరుగుతున్నాడట. అందరూ అనుకుంటున్నారు" అన్నాడు.

సోమశేఖర్ విరగబడి నవ్వాడు దానికి. "ఈ కాలంలో రాక్షసులేమిటి? అంతా నీపిచ్చి" అన్నాడు.

తన మాటనలా కొట్టిపారేసినందుకు బాలాజీ కొరకొరా చూసాడు అతనివైపు. "ఎందుకలా నవ్వుతావ్? నేనేం ఊహించి చెప్పడం లేదు. చూసిన వాళ్ళు చెప్పారు" అన్నాడు ఉడుక్కుంటూ. "నిజమేరా, నేనూ విన్నాను" అంటూ సపోర్ట్ ఇచ్చాడు మధు.

"నీ మొహం, రాక్షసుడూ లేడు, భూతంలేదు. అవన్నీ పుకార్లు. కొంతమంది కావాలని పుకార్లు పుట్టిస్తుంటారు."

"రాత్రిపూట ఊళ్ళోకి అరుపులు కూడా వినిపిస్తున్నాయట. చాలామంది విన్నారు" అన్నాడు మధు.

"అదంతా బోగస్. వాళ్ళేదో అరుపులు విని రాక్షసుడనుకున్నారేమో. పూర్వం త్రేతాయుగం, ద్వాపరయుగం

రాక్షసుడు

నాటి కాలాల్లోనే రాక్షసులుండే వాళ్ళట. ఈ కాలంలో అలాంటి వాళ్ళెవ్వరూ లేరు. నాకు బాగా తెలుసు" అన్నాడు సోమశేఖర్.

ఇంక ఆ సంభాషణ అక్కడితో ఆపేసారు. బాలాజీ ఉన్నట్టుండి అన్నాడు, "చూస్తూ ఉండు, నీ కళ్ళతో నువ్వే చూస్తావు రాక్షసుణ్ణి."

సోమశేఖర్ నవ్వాడు. "సరే. చూస్తే అప్పుడు నమ్ముతాలే" అన్నాడు.

మళ్ళీ మామూలుగా అడవి ప్రదేశాన్ని చూడ్డంలో ఉన్న ఆనందాన్ని చవిచూస్తూ ముందుకు కదిలారు. వాళ్ళ ఉత్సాహం ఇంతా అంతాకాదు. కనబడిన రాయి నల్లా తీసి ఆకాశంలోకి శక్తి కొలదీ విసురుతున్నారు. చేతికందిన చెట్టు కాయల్ని తెంపి నోటితో కొరికి పారేస్తున్నారు.

"జాగ్రత్తరోయ్. అడవుల్లో కొన్ని గమ్మత్తయిన కాయలుంటాయి. తినగానే మనిషి రూపం పోయి ఏ కోతిరూపమో కొంగరూపమో వచ్చేస్తుంది" అన్నాడు మధు. "అవునవును, అదేదో కథలో... " అంటూ ఏదో చెప్పబోయాడు బాలాజీ.

"ఛ .... నోర్మూయండి, అవన్నీ కథల్లోనూ, సినిమాల్లోనూ జరిగే సంగతులు, నిజంగా అలాంటి కాయలు ఎక్కడా వుండవు." మధ్యలోనే తుంచేస్తూ చెప్పాడు సోమశేఖర్.

బాలాజీ ఉక్రోషంతో ఉడికిపోయాడు. మధుకి కూడా అతని పద్ధతి అంతగా నచ్చలేదు. తామేం చెప్పినా కాదంటున్నాడని నిరసనగా మూతి ముడిచారు. అయితే అది కాస్సేపే. చెట్ల కొమ్మల్లోంచి కోయిల కంఠం వినబడగానే అదంతా మరచిపోయారు. వాళ్ళు కూడా "కో .... " అని అరుస్తూ దాన్ని రెచ్చగొట్టసాగారు. వాళ్ళు రెచ్చగొట్టే కొద్దీ అది ఇంకా ఇంకా గట్టిగా అరుస్తోంటే అదెంతో సరదాగా అనిపించింది వాళ్ళకి.

ఏదో గుర్తొచ్చినట్టు సడన్‌గా అడిగాడు బాలాజీ. "ఒకవేళ రాక్షసుడు నిజంగా వస్తే ఏం చేద్దాం?" అని.

సోమశేఖర్ నవ్వి "ఏం చేద్దామో నువ్వే చెప్పు" అన్నాడు.

"మనం ముగ్గురుం ఉన్నాం. తలుచుకుంటే రాక్షసుణ్ణి మనం చంపలేమా?" అని అడిగాడు మధు.

"ఎందుకు చంపలేం? నేను చేతులు విరిచి పట్టుకుంటాను. నువ్వు కాళ్ళు కదలకుండా పట్టుకో. మన బాలాజీగాడు పీకపిసికి చంపేస్తాడు. సింపుల్" అన్నాడు సోమశేఖర్ వ్యంగ్యంగా.

ఆ మాటల్లో ఉన్న వ్యంగ్యాన్ని వాళ్ళిద్దరూ గమనించక పోలేదు. అయినా అదంతగా పట్టించుకోకుండా చాలా సీరియస్‌గా ఆలోచించసాగారు. చావుబతుకుల సమస్య మరి! రాక్షసుడు నిజంగా రావాలి, సోమశేఖర్‌గాడు భయంతో హడలెత్తిపోవాలి, అప్పుడు తామే ఆ రాక్షసుణ్ణి ఎలాగోలా చంపి వాడిని ప్రాణాపాయం నుంచి రక్షించాలి. అప్పుడు కానీ వాడి తిక్క కుదరదు. ఆ సమయం నిజంగా వస్తే బాగుండునని ఆలోచించసాగాడు మధు.

"రాక్షసుడికి నుదుటిమీద ఒంటికన్ను గనక ఉంటే మన పని ఈజీ అవుతుంది" అన్నాడు బాలాజీ.

"ఏం?"

"మనమూ కన్ను పీకేసామనుకో. వాడు గుడ్డివాడైపోతాడు. మనం ఎక్కడున్నామో తెలీక తచ్చాడుతుంటాడు. అప్పుడు మనం రాళ్ళతో కొట్టి చంపొచ్చు" అన్నాడు.

వాడి ఆలోచనకి ఫకాలున నవ్వాడు సోమశేఖర్. "రాక్షసుడు ఎంత ఎత్తుంటాడో తెలుసా? కన్ను పీకేస్తావ్ కానీ" అన్నాడు. మధు వెంటనే కల్పించుకొని చెప్పాడు. "ఏం ఫర్వాలేదు. నాకు గురి బాగా వచ్చు. తీసిపెట్టి కొట్టానంటే వాడి కన్నుగుడ్డు మూడు ముక్కలవ్వాలి. కావా

లంటే చూసుకోండి" అంటూ ఓ రాయి తీసి మామిడి చెట్టుపైకి గురిచూసి విసిరి కొట్టాడు, తన గురి ఏ పాటిదో నిరూపించుకొనేందుకు. అతని గురి నిజంగానే అద్భుతం చెట్టుమీది మామిడికాయ రాయి దెబ్బకి తెగి దబ్బున క్రింద పడింది అది తీసుకొని ముగ్గురూ తింటూ మరి కొంచెం దూరం ముందుకెళ్ళారు

అక్కడో లోతైన కందకం కనబడింది వాళ్ళకి చూస్తుంటే కళ్ళు తిరిగేంత లోతుగా ఉంది దాని గోడలు చాలా నిటారుగా ఉన్నాయి పొరపాటున ఎవరైనా అందులో పడితే పైకి రావడం దాదాపు అసంభవం గోడల్లోంచి మొలిచిన చిన్న చిన్న మొక్కలు తలలు పైకెత్తి చూస్తున్నట్లుంది కందకం అడుగున రెల్లుగడ్డి మొలిచి నేలని కప్పేసింది

"చూస్తుంటే ఎవరో కావాలని తవ్వినట్టు లేదూ?" బాలాజీ అడిగాడు ఉత్సాహంగా.

"అవును, చదునుగా నాలుగు పలకలుగా ఉంది" అన్నాడు మధు.

"మీకింకా తెలీదా? వీటిని కావాలనే తవ్వుతారు" అన్నాడు సోమశేఖర్.

మిత్రులిద్దరూ ఎందుకన్నట్లు చూసారతని వంక. సోమశేఖర్ వివరించసాగాడు. "వేటగాళ్ళు ఏవైనా పెద్ద జంతువుల్ని పట్టుకోవాలనుకున్నప్పుడు ఇలాంటి గోతుల్ని తవ్వి కనబడకుండా దానిమీద గడ్డి కప్పేస్తారు. ఆ జంతువు చూసుకోకుండా గడ్డిమీంచి నడిచి గోతిలో పడిపోతుంది. కొన్నాళ్ళు ఆహారం పెట్టకుండా మాడ్చి అప్పుడు పైకి తీస్తారు."

తమకు తెలీని విషయాలు సోమశేఖర్‌కి తెలిసినందుకు లోలోపలే ఉడుక్కున్నారు మిత్రులిద్దరూ

ఉన్నట్టుండి హఠాత్తుగా చప్పట్లు కొట్టసాగాడు బాలాజీ "తెలిసింది, తెలిసింది" అని అరిచాడు సంతోషంగా మిత్రులిద్దరూ "ఏం తెలిసిందా" అని ఆశ్చర్యంతో చూసారు

"రాక్షసుడొస్తే దీనిమీద గడ్డిపరిచేసి వాణ్ణి చుట్టూ తిప్పిద్దాం మనవైపు రాబోయి గోతిలో పడిపోతాడు" అన్నాడు విషమ సమస్యకు పరిష్కారం కనుక్కున్నంత సంతోషంగా

"అదిసరే అంత గడ్డి ఇప్పుడెక్కడినుంచి తీసుకొస్తాం? ఎలా పరుస్తాం?" అని అడిగాడు మధు బాలాజీ తన పొరపాటు గ్రహించి నాలుక కరుచుకున్నాడు సోమశేఖర్ వాడి తొందరపాటుతనానికి నవ్వుకున్నాడు

"ఒరేయ్, ఆ మెరుస్తున్న దేమిటంటావ్?" అంటూ కందకంలోకి చూపిస్తూ ఒక అడుగు ముందుకు వేసాడు బాలాజీ "ఏదీ" అంటూ మధు కూడా కందకం అంచు దగ్గరికి వెళ్ళి నిలబడ్డాడు బాలాజీ కాలుకింద ఉన్న కంకర జర్రున జారింది ఆ కంగారులో బాలాజీ అసంకల్పితంగా మధు చెయ్యిని పట్టుకున్నాడు

అంతే! ఊహించని విధంగా జరిగింది. సోమశేఖర్ కళ్ళముందే, అతను వారించుదామనుకున్న వ్యవధి లేనంత సమయంలోనే అంతా జరిగిపోయింది బాలాజీ కందకంలోకి "అమ్మా" అని అరుస్తూ పడిపోయాడు అతనితో పాటే మధు కూడా లోపలికి లాగబడ్డాడు

కళ్ళప్పగించి నిశ్చేష్టుడై చూస్తుండిపోయాడు సోమశేఖర్ ముందుగా బాలాజీ పడ్డాడు కింద మధు అతని శరీరం మీద పడ్డాడు బాలాజీ స్పృహ లేకుండా పడిపోయాడు మధుకి అట్టే దెబ్బలేం తగల్లేదు లేచి నిలబడి పైకి చూస్తూ గగ్గోలుగా ఏడవసాగాడు సోమశేఖర్‌కి కాళ్ళూ చేతులూ గజగజా వణికాయి చాలా సేపటి వరకూ ఏం చేయాలో నిర్ణయించుకో లేకపోయాడు. చుట్టూ చూసాడు నిర్జన ప్రదేశమది ఎప్పుడో కానీ, ఎవ్వరో కానీ రారక్కడికి

వాళ్ళిద్దర్నీ రక్షించి పైకి తీసుకురావాల్సిన బాధ్యత తనొక్కడిమీదే ఉన్నదన్న సంగతి గ్రహించాడు వెంటనే ఏదో ఒకటి చేయకపోతే బాలాజీగాడి ప్రాణాలు దక్కవన్న సంగతి కూడా గ్రహించాడు.


వేరే మార్గమేమీ తోచలేదతనికి తోచింది ఒక్కటే ఊళ్ళోకి వెళ్ళి కొంత మంది మనుషుల్ని వెంటబెట్టుకొని తాళ్ళతోకానీ, నిచ్చెనలతో కానీ రావాలి అలోచన వచ్చిందే తడవు గ్రామంవైపు పరుగు ప్రారంభించాడు

హఠాత్తుగా లోకమంతా చీకటి కమ్మినట్లయి ఆకాశం వైపు చూసాడు నల్లని దట్టమైన మేఘాలు వేగంగా కమ్ముకొస్తున్నాయి వర్షం పడబోతోందేమో అని అతను అనుకుంటుండగానే చినుకులు పడటం ప్రారంభమైంది చీకటిలో ఆ వాతావరణం, అంతకంతకీ ఎక్కువయ్యేలా ఉన్న వర్షం, తానొక్కడే ఇంత అడవిలో ఉన్నాడన్న భావం అన్నీ కలిసి అతన్ని కలవర పెట్టాయి తెలియని గాభరా ఏదో పుట్టుకొచ్చి మరింత వేగంగా పరుగుతీసాడు

తడిసి ముద్దయిపోయిన బట్టలతో, ఒగర్చుకుంటూ ఇంట్లోకి ప్రవేశించిన కొడుకుని చూసి "ఏం జరిగిందిరా" అని అడిగాడు నాగభూషణరావు కంగారు పడుతూ. ఆయాసంతో రొప్పుతూ జరిగిన సంగతంతా చెప్పాడు సోమశేఖర్. జరిగింది వినగానే కంగారెత్తిపోయి హడావుడిగా మరి కొంతమంది పెద్ద మనుషులతో కలిసి అడవిలోకి పరిగెడతాడేమో అని ఆశించాడు సోమశేఖర్ కానీ అలా జరగలేదు.

"వాళ్ళిద్దరూ చచ్చిపోయారా? బతికున్నారా?" అని అడిగాడు శాంతంగా. సోమశేఖర్ తన తండ్రి ప్రవర్తనకి ఎంతగానో ఆశ్చర్యపోయాడు.

"బాలాజీ స్పృహ తప్పిపోయాడు.



అనిల్‌కు ఎసరు?

అనిల్‌కపూర్, జాకీష్రాఫ్‌ల జంటతో వచ్చిన చిత్రాలు అనేకం విజయవంతమై యిద్దరూ టాప్‌లో వున్నారు. కాని యిప్పుడు వీళ్ళిద్దరికీ కంటి మీద కునుకుండటం లేదట. అనిల్ సోదరుడు సంజయ్ చిత్రరంగంలోకి అడుగు పెట్టటమే కారణమట. ఏదో ఒకనాడు అనిల్‌- అన్నకు ఎసరు పెడతా డేమోనని సినీ రంగ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారట. ఏదో ఒకనాడు జాకీష్రాఫ్ పరిస్థితి కూడా అంతేనంటున్నారు.

మధు అరుస్తూ ఉన్నాడు. తొందరగా వెళదాం రా నాన్నా" అంటూ తొందర చేయసాగాడు సోమశేఖర్.

"మీరు ముగ్గురూ అడవిలోకి వెళ్ళి నట్లు ఎవరికైనా తెలుసా?" అడిగాడు అతని తండ్రి.

"లేదు"

"అయితే ఈ సంగతి ఇక్కడితో మరి చిపో. ఎవరి దగ్గరా అనకు. ప్రమాదం" అన్నాడు నాగభూషణరావు.

కరెంట్‌షాక్ తగిలిన వాడిలా ఉలి క్కిపడ్డాడు సోమశేఖర్. "నాన్నా మనం వెంటనే వెళ్ళకపోతే వాళ్ళిద్దరూ చచ్చి పోతారు నాన్నా. రానాన్నా వెళ్దాం" అదుర్దాగా అన్నాడు సోమశేఖర్.

"నోర్ముయ్. ఇంక ఆ సంగతి మరి చిపోమని చెప్పానా లేదా? నోరెత్తావంటే చంపేస్తాను" కసిరాడు తండ్రి. తండ్రిని నమ్ముకుని ప్రయోజనం లేదని గ్రహించి బయటికి పరిగెత్తబోయాడు సోమశేఖర్. అతని తండ్రి అడ్డుకొని పట్టి చేతులూ కాళ్ళూ కట్టేసి గదిలోకి తోసేసాడు. ఎటూ కదల్లేని పరిస్థితి అయిపోయిందతనికి.

చాలాసేపు కట్లువిప్పుకోవడానికి విఫల ప్రయత్నం చేసాడు సోమశేఖర్. అతనికి తన మిత్రులిద్దరూ ఎలా ఉన్నారో అన్నదే ధ్యాస అయిపోయింది. వాళ్ళెంత అరిచినా వినిపించుకోడానికి అక్కడ జనమెవ్వరూ ఉండరు. ఇక్కడి నుంచి ఎవరైనా వెళ్ళి రక్షించే అవకాశం లేదు. ఎందుకంటే ఆ సంగతి తనకు తప్ప మరెవ్వరికీ తెలీదు. తన పరిస్థితేమో ఇలా ఉంది. అతనికంతా నమ్మశక్యంగాకుండా ఉన్నది. ఊహించని విధంగా కలలో జరిగినట్లు జరిగిపోయిం దంతా. తెల్లారేసరికి తన మిత్రులిద్దరూ స్వర్గానికి చేరుకుంటారేమో! ఆ భావం స్ఫురించగానే చలిజ్వరం వచ్చిన వాడిలా వణికిపోయాడు. దానికి తోడు హోరుమని వర్షం ఒకటి! అతని మనసులో ఎన్నో అలో చనలు, మరెన్నో భయాలు. చీకటి పడ్డాకా అడవి ఎంత భయంకరంగా ఉంటుందో. పాములూ, తేళ్ళూ లాంటి వేమైనా చేర తాయేమో. ఎలాగైనా వాళ్ళని రక్షించి తీరాలన్న వెర్రి పట్టుదలతో చాలాసేపు కట్లు విప్పుకోడానికి గింజుకొని గింజుకొని చివరికి నిస్త్రాణగా పడుకుండిపోయాడు.

*** *** *** ***

అక్కడ... అడవిలో కందకంలో మధు పరిస్థితి చాలా హృదయ విదారకంగా

రాక్షసుడు

ఉంది. బాలాజీకైతే పడినప్పటి నుంచీ స్పృహలేదు. మధ్యలో ఒకటి రెండు సార్లు కదిలి నీరసంగా మూలిగాడంతే. మధు తలపైకెత్తి ఒకటే అరుస్తున్నాడు- గొంతు చిల్లులు పడుతుందా అన్నంత గట్టిగా. సోమశేఖర్ వెళ్ళిపోవడం తెలుసు. ఎవరినయినా వెంటబెట్టుకు వస్తాడేమో అని వెయ్యి కళ్ళతో ఎదురు చూశాడు. సాయంత్రం అయిపోయినా ఎవరూ రాక పోవడంతో, ఇంక ఎవరూ రారేమోనన్న ఆలోచన కలిగి ఒక్కసారిగా ఒళ్ళు జల దరించిందతనికి.

అరిచే అరుపులు వర్షపు హోరులో కలి సిపోతున్నాయి. రాత్రయ్యే కొద్దీ గుబులు ఎక్కువకాసాగింది. ఉన్న కాస్త మసక వెలు తురూ మాయమై గాఢాంధకారం అలు ముకొనే సమయానికి వర్షపునీరు మోకాలి వరకూ వచ్చింది. ఎంతో నిస్సత్తువలో కూడా, బాలాజీ నీటిలో మునిగిపోకుండా ఉండేందుకు, తన రెండు చేతులతో అతన్ని లేపి నిలబెట్టి పట్టుకున్నాడు. "దేవుడా. ఈ వర్షం ఆగిపోయేలా చూడు. ఎవర యినా వచ్చి మమ్మల్ని రక్షించేలా చూడు" అంటూ వెక్కిళ్ళ మధ్య మూగగా ప్రార్థిం చాడు మధు- కనిపించని ఆ దేవుణ్ణి!

వర్షమింకా అలాగే కురిస్తే తప్పకుండా నీటిలో మునిగి ఊపిరాడక చచ్చిపోవడం ఖాయం అనుకున్న మధు భయం నిజంకా లేదు. క్రమంగా వర్షం తెరపి ఇచ్చింది. ఒక రాత్రప్పుడు ఇంక అరవడానికి గానీ ఏడవడా నికి గానీ శక్తి సన్నగిల్లిపోయాకా సొమ్మసిల్లి ఆ కందకంలోని ఒక గోడకి జారగిలబడి పడుకుండిపోయాడు- బాలాజీని పట్టుకునే!

ఉదయానికి మెలకువ వచ్చింది. ఎప్పుడు పడిపోయారో క్రింద పడుకొని ఉన్నారు ఇద్దరూ. వంటికి బురద అంటు కొని ఉంది. బాలాజీ ఇంక లేవలేదు. అతని ప్రాణాలు ఎప్పుడో అనంతవా యువుల్లో కలిసిపోయాయి. మళ్ళీ దుఃఖం వచ్చింది. భోరున ఏడ్చాడు. రాత్రి వర్షం కాబట్టి ఎవరూ రాలేదేమో అనుకున్నాడు. బాగా తెల్లారిపోయాకా కూడా ఎందుకు రావట్లేదో అతనికి ఎంత ఆలోచించినా అర్థంకాలేదు. ఒకవైపు కడుపులో పేగుల్ని మెలిచుట్టి వేస్తున్న ఆకలిని ఎలా చల్లార్చు కోవాలో తెలియక నిస్సహాయంగా రోదిం

పాముపగా?

నెల్లూరుజిల్లా విడవలూరు మండలం లోని భద్రాచలం గ్రామంలోని సంగు జయ రామయ్య అనే వృద్ధుడు పాములు, తేళ్లు కరచినవారికి మంత్రాలు వేసే వాడట. అలాంటి పాముల నర్సయ్య ఇటీవల పాము కాటుచే మరణించాడంటే పాము పగ అనుకోవాలా? ఆగ్రామస్థులంతా ఈ వార్త విని ముక్కున వేలేసుకున్నారట!

ఈ జయరామయ్య పాములు సంచ రించే ప్రాంతాలలో తను మంత్రించి యిచ్చిన యిసుక జల్లితే ఎలాంటి పాము భయం వుండదనే వాడట. అంతేగాక ఎంతటి విషనాగు కాటుకైనా తాను వేసే లింగం ప్రభావంవల్ల విషం ఎక్క దని ప్రచారం చేసుకునేవాడట. పాముల నర్సయ్యగా ప్రసిద్ధి పొందాడు. అలాంటి జయరామయ్య ఇటీవల ఓ సాయంత్రం పాలశీతలీకరణ కేంద్రానికి వెళ్లి పాలు

చాడు.

***

ఎవరో లేపినట్లయి మెలకువ వచ్చింది సోమశేఖర్‌కి. కదలబోతే చేతులకు, కాళ్ళకు కట్లు ఉండటం చూసి రాత్రి జరిగినదంతా గుర్తొచ్చిందతనికి. ఎదురుగా అతని తల్లి అన్నం కంచంతో కూర్చొని ఉన్నది.

"అమ్మా. ఈకట్లు కాస్త నువ్వయినా విప్పవే. అక్కడ వాళ్ళు చచ్చిపోతారే" అన్నాడు దీనంగా.

"అమ్మో. వద్దు. నాన్న చంపే స్తారు. దా. అన్నం తిను" అని ముద్ద కలిపి తినిపించబోయింది. ఆకలి విపరీతంగా వేస్తున్నా తినడానికి నిరాకరించాడు.

"మా బాబువి కదూ. తినమ్మా" అని బతిమాలింది.

"నేను తినను. నన్నెందుకిలా కట్టే శాడు నాన్న?" అని అడిగాడు ఏడుపు మిళితమైన స్వరంతో.

"అది నీ మంచి కోసమేరా కన్నా. రక్షించడానికి వెళ్ళే లోపులోనే వాళ్ళిద్దరూ చచ్చిపోయారనుకో. నీ మీదికి పోలీస్ కేసు వచ్చేస్తుందట. నువ్వే తోసేసావను కొని నిన్ను జైల్లో పెట్టేస్తారట. నాన్న చెప్పారు. అందుకని ఇంక అదంతా మరిచి పోమ్మా. ఎవరి దగ్గరా అనమాకు" అన్నది బుజ్జగిస్తూ.

"మరి వాళ్ళనెవరు రక్షిస్తారు?" దిగు లుగా అడిగాడు. ఆమెకి చిర్రెత్తి "ఇంకేం

పోసి వస్తుండగా పాముకాటేసిందట. ఒక ప్రక్క నోట్లోంచి నురుగులు వస్తున్నా, తనని పాము కాటేమిచేయదని, తనకి శాస్త్రీయ వైద్యం ఏమి వద్దని, వేపమండలతో మంత్రం వేసుకోసాగాడట. బంధువులు పట్టుపట్టి ఆ గ్రామంలోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి వైద్యం చేయించబోతే ఇంజక్షన్ చేయించుకోవడానికి మొండికేసాడట. ఎలాగో బలవంతాన ఇంజక్షన్ చేసినా విషం బాగా ఎక్కడంవల్ల ఆరోగ్యం క్షీణించసాగింది. అది గమనించిన అక్కడి డాక్టర్లు నెల్లూరు ఆస్పత్రికి తీసుకెళ్లమని సలహా ఇచ్చారట. నోట్లోంచి రక్తంవస్తున్నా లెక్కచేయక తన ఇంటికి వెళతానని పేచీ పెట్టాడట. ఎలాగో బంధువులు పట్టి బలవంతాన తెచ్చి నెల్లూరులోని డా. రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో చేర్పించారట.

ఒకరోజు మృత్యువుతో పోరాడి జయరామయ్య ఆ ఆస్పత్రిలోనే కన్నుమూశాడు.



మాట్లాడకుండా ముందు భోం చేయి" అని కసిరింది

సోమశేఖర్ తిననని మొరాయించాడు అయితే అలా ఎంతో కాలం తన పట్టుదలని నిలువుకోలేక పోయాడు ఆకలి తట్టుకోలేక భోం చేయక తప్పలేదు ఒ క్షణంలో మిత్రులిద్దరూ గుర్తొచ్చారతనికి. 'వాళ్ళ ఆకలి ఎలా తీరుతుంది? వాళ్ళకెవరు పెడతారు అన్నం?' బాధతో సుడులు తిరిగిందతని మనసు.

ఆ తర్వాత కట్లు విప్పినా రెండు రోజుల వరకూ గదిలోంచి బయటికి రానివ్వలేదతన్ని మూడోరోజు బయటికి వదులుతూ హెచ్చరించాడు తండ్రి, "ఆ సంగతి మాత్రం ఎక్కడా నోరు జారకు. నీకే ప్రమాదం స్కూల్లో అడిగితే జ్వరం వచ్చిందని చెప్పు"

వదిలిపెట్టిందే తడవుగా రివ్వున పరిగెత్తాడు బయటికి అడవిలోకి దారితీసి తన మిత్రులు పడిపోయిన కందకాన్ని చేరుకున్నాడు అంచుకు వెళ్ళి లోపలికి తొంగి చూసాడు ఉబ్బిపోయిన రెండు శవాలు పడి ఉండటం అతని కళ్ళబడింది కుళ్ళు వాసన గుప్పుమని ముక్కుపుటాలకి తగిలింది శవాలై పడిఉన్న తన మిత్రుల్ని చూడగానే కడుపులో దేవినట్లయిందతనికి రెండే రెండు కన్నీటి చుక్కలు నిశ్శబ్దంగా బుగ్గలపైకి జారాయి దిగులుగా వెనక్కి తిరిగాడు

తమ స్నేహం, జ్ఞాపకాలు వరసగా అతని కళ్ళముందు మెదిలాయి వాళ్ళిద్దరి తల్లిదండ్రులు గుర్తొచ్చారతనికి ఏమనుకుంటూ ఉంటారో ఎంతగా తల్లడిల్లిపోతున్నారో

ఆలోచనల్లోనే పరధ్యానంగా ఇంట్లోకి అడుగు పెడుతున్న సోమశేఖర్‌కి లోపలినుంచి తండ్రి కంఠం వినిపించి ఆగిపోయాడు

భార్యతో చెపుతున్నాడు నాగభూషణరావు "ఆ బేవకూఫ్‌గాడు, వాడి అప్పతీర్చలేదని ఇంటిమీద కొచ్చి నానా అల్లరీ చేసి వెళ్ళాడు ఇప్పుడేమైంది? వాడి కొడుకు దిక్కులేని చావుచచ్చాడు నాతో పెట్టుకుంటే ఎవరికైనా అంతే " చెప్పడం అయిపోయాకా వికృతంగా నవ్వాడు

సోమశేఖర్‌కి అప్పుడు గుర్తొచ్చింది వారంరోజుల క్రిందట మధుగాడి నాన్న తమ ఇంటికి వచ్చి బాకీ తీర్చలేదని తన తండ్రిని ఏవేవో తిట్టడం! తన తండ్రి వింత ప్రవర్తనకి అసలు కారణం అప్పుడర్థమైందతనికి. అర్థం కాగానే చిగురుటాకులా వణికిపోయాడు. పోలీస్ కేసు వస్తుందనీ కాదు ఏమీకాదు కేవలం తన శత్రువుమీద పగతీర్చుకోవడం కోసం ఎంత ధారుణం? శత్రువు మీద కక్ష ఉంటే అది అతని కొడుకుమీదా తీర్చుకోవడం? మనుషుల్లో ఉండే కిరాతకత్వం యొక్క వికృత స్వరూపాన్ని మొట్టమొదటి సారిగా చూసిన సోమశేఖర్ నిలువెల్లా వణికిపోయాడు.


నెమ్మదిగా లోపలికి ప్రవేశించి తండ్రి వైపు చూసాడు అతని కళ్ళల్లో గర్వంతో కూడిన పైశాచికానందం! చాలాసేపు అలాగే తండ్రి ముఖంలోకి భయం భయంగా చూస్తుండిపోయాడు ఆ క్షణంలో సోమశేఖర్ కళ్ళకి అతని తండ్రి మనుషుల్ని పీక్కుతినే 'రాక్షసుడి'లాగా కనిపించాడు

'చూస్తుందు నీ కళ్ళతో నువ్వే చూస్తావు రాక్షసుణ్ణి' అన్న బాలాజీ మాటలు పదేపదే అతని చెవుల్లో గింగుర్లు తిరుగుతున్నాయి.

'అవును నాకళ్ళతో నేనే చూస్తున్నాను రాక్షసుణ్ణి లేరు లేరని వాదించాను. పురాణకాలం నాటి రాక్షసులకంటే క్రూరాతి క్రూరమైన రాక్షసుణ్ణి ఈకాలంలో కూడా నా కళ్ళతో నేనే చూస్తున్నాను మా నాన్న రాక్షసుడు మా నాన్న రాక్షసుడు ' ఆలోచనల సుడిగుండంలో చిక్కుకుపోయి వ్యధతో, బాధతో మూలిగింది అతని లేత మనసు

సాహసోపేతంగా రాక్షసుడిని చంపడానికి రకరకాలుగా పథకాలు వేసి చివరికి నరరూప రాక్షసుడి విషపుకోరలకి బలైపోయిన తన మిత్రులిద్దర్ని తలచుకొని చాలా కాలం బాధపడ్డాడు సోమశేఖర్ ●

న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు



అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

వి. సువర్ణ, బెంగుళూరు.

ప్రశ్న :- హుబ్లీలో కోఆపరేటివ్ హౌసింగ్ బోర్డు ద్వారా ఒక ఇల్లు కొనుక్కున్నాము.1983లో మా వారు చనిపోగానే హుబ్లీలో మాకు ఎలాట్ చేసిన ఇంట్లోకి వెళ్ళాము. 12 సంవత్సరములలో చెల్లించ వలసిన లీజ్ మొత్తం డబ్బంతా 1983 డిశంబర్‌లో పూర్తిగా చెల్లించి వేశాను. 1984 జూన్‌లో మా ఇల్లు ఒక లాయర్‌కు నెలకు రు 300/లు అద్దెకు ఇచ్చి వెళ్ళాను. లాయర్ అప్పుడప్పుడు 11 నెలలు అద్దె రూ 3300/- చెల్లించి ఆ తర్వాత అద్దె ఇవ్వడం మానివేశాడు. అద్దె బెంగుళూరు నా పేర బ్యాంక్‌కి ఎమ్. టి. చేస్తుండేవాడు. మేము నివసించడానికి ఇల్లు కావాలని 1985లో ఇల్లు ఖాళీ చెయ్యమన్నాము. లాయర్ ఇల్లు ఖాళీ చెయ్యలేదు. 1986లో కేసు వేశాను. 1988 వరకు కేసు నడిచింది. ఆగస్టు 31 లోపల ఇల్లు ఖాళీ చేస్తాను అని టైపు చేసిన కాగితం లాయర్ తెచ్చి సంతకం పెట్టమనగా సంతకం చేశాను. కేసు కొట్టి వేశారు. ఇల్లు ఖాళీ చెయ్యలేదు. వేరే దారిలేక మళ్ళీ కొత్తగా 1988 డిశంబర్‌లో కేసు దాఖలు చేశాను. దాని మీద కోర్టు వారు అద్దె కట్టనిదే కేసు విచారించమన్నారు. లాయర్ కోర్టులో అద్దె రూ 12,700/లు డిపాజిట్ చేశాడు. అక్కడి నుంచి కోర్టులో కేసు నడుస్తున్నది. ఇన్ని సంవత్సరాలు అయినా కోర్టువారు ఎవిక్షన్ ఆర్డర్ జారీ చెయ్యలేదు. నాకు ఎప్పటికి న్యాయం చేస్తారు?

జవాబు :- మీ కేసు కోర్టులో పెండింగుగా వున్నది. కనుక సమాధానం చెప్పడానికి వీలులేదు.

అనగాని సూర్యప్రకాశరావు, గూడూరు.

ప్రశ్న :- నాకిక్కడ హవుసింగ్ సైటు వున్నది. దానిని అమ్మి ఆ పైకంతో మా అత్తవారి వూరు విశాఖపట్నంలో ఒక ఇల్లు కొనదలచితిని. అయితే ఈ జాగాని అమ్మిన పైకం నా ఇన్‌కమ్ టాక్సు ఆదాయంలో చెప్పాలా? నేను ఈ ధనముతో భార్య పేర ఇల్లు కొనవచ్చునా? నేను ప్రైవేట్ కంపెనీలో ఇన్‌కమ్‌టాక్స్ పేయర్‌ని, సంవత్సరానికి 35 వేల రూపాయలు ఆదాయం.

జవాబు : - మీరు ఇంటి స్థలమును 50 వేల రూపాయలు దాటి అమ్మినట్లయితే ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్ చూపించాలి. ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ లేనట్లయితే రిజిస్ట్రేషన్ చెయ్యరు. 50 వేల రూపాయలు లోపల వున్నట్లయితే రిజిస్ట్రేషన్ చెయ్యవలెనని గణేశ్‌రావు కేసులో 1987 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు చెప్పింది. మీరు ఇన్‌కమ్‌టాక్స్ పేయర్ గనుక ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ తీసుకొనండి. తక్కువ ధర చూపించి రిజిస్ట్రేషన్ చెయ్యించ నక్కర లేదు. ఎందుకంటే విశాఖపట్నంలో ఇల్లు కొనాలంటే లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాలి. చిన్న ఎపార్ట్‌మెంట్ 2న్నర లక్షల రూపాయలు చెప్తున్నారు. మీరు ఇల్లు కొన్నట్లయితే ఇన్‌కమ్‌టాక్స్ వారికి లెక్క చూపాలి. మీ భార్య పేరున కొన్నట్లయితే ఆమెకు ఆదాయం ఎలా వచ్చింది ఇన్‌కమ్‌టాక్స్ వారికి లెక్కలు చూపించాలి.

వెంగల ప్రసాదరెడ్డి, దుబాయి.

ప్రశ్న: నేను సుమారు 7 సంవత్సముల నుండి విదేశములలో ఉంటున్నాను. మేము ఐదుగురు అన్నదమ్ములము నేను ఇండియాలో ఉన్నప్పుడు మా తల్లి దండ్రులు ఒక ఖాలీస్థలముకొని మా పెద్ద అన్నగారి పేరున వ్రాసినారు. మా అన్నలు ఇద్దరికి వివాహము అయినది. మేము అందరము జాయింటుగా ఉంటున్నాము. రెండు సంవత్సరములలో నేను పంపిన రూపాయలు కాకుండా మా తండ్రిగారు కొంత కలిపి 2 లక్షల రూపాయలు విలువైన గృహము నిర్మించి ఉన్నారు. ఇప్పుడు మా పెద్ద అన్నగారు స్థలము నా పేరున ఉన్నది. ఇల్లునాది అంటున్నాడని లెటరు వచ్చినది, ఇది వరలో ఇల్లు కట్టాల్సినప్పుడు మా పెద్దన్నగారు ఒక లెటర్ వ్రాసి ఉన్నారు. దాని సారాంశము. ఇంటికి రెండులక్షలు ఖర్చు అయినది. దానిలో తండ్రిగారు 50 వేలు, తను వేసినవి 30 వేలు, మిగతా రూపాయలు అన్నీ నీవు దుబాయినుండి పంపినవి అని స్వహస్తముతో లెటర్ వ్రాసినాడు. ఆ లెటర్ నావద్ద జాగ్రత్తగా ఉన్నది. ఒక వేళ మా పెద్దన్న ఆ ఇల్లు నాది అని తగువు పెట్టినచో మా అన్నదమ్ములకు కోర్టు ద్వారా న్యాయము పొందుటకు వీలు ఉన్నదా? లేదా? ఒకవేళ మా అన్నగారు ఆ ఇల్లు మా వదినగారి పేరున వ్రాయవచ్చునేమో, అని అనుమానముగా ఉన్నది. కావున మేము తీసుకొనవలసిన చర్య గురించి తెలుపవలెనని కోరుచున్నాను.

జవాబు: డబ్బు అప్పు తీసుకున్నట్లు ప్రోమిసరీనోటు వ్రాయించుకున్నప్పుడు కోర్టులో దావా వెయ్యవచ్చును, లేదా ఇంటి మీద అప్పు ఇచ్చినట్లు తనఖాపత్రం వ్రాసి ఇచ్చినచో దావా వెయ్యవచ్చును. స్థలము మీ పెద్దన్న పేరున వ్రాశారు. ఇక ఇల్లు కూడా మీ పెద్దన్నయ్య పేరున వుంటుంది. మీ తండ్రి గారు వుండగా మీ డబ్బుతో మీ పెద్దన్నకు స్థలము వ్రాయించుట వలన మీ అన్నదమ్ములకు అన్యాయం జరిగింది. అయినా మీ పెద్దన్నయ్య వ్రాసిన ఉత్తరం ఆధారంగా కోర్టులో దావా వెయ్యండి. ఆ ఇంటి మీద మీకు హక్కు వున్నట్లు, మీ పెద్దన్నయ్య మీ వదిన పేరున ఇల్లు వ్రాయడానికి వీలు లేదని కోర్టులో దావా వెయ్యండి. ఇంజక్షన్ పిటిషన్ కూడా పెట్టండి. ఇక 2 లక్షల రూపాయలు ఎలా వచ్చినవి ఇన్‌కమ్‌టాక్సు వారికి తెలియపర్చుమని వ్రాయండి.

జి. బసయ్య, అనంతపురం.

ప్రశ్న: నా మీద (రాక్షస, నరరూప రాక్షస, నాగ విద్రోహ దొంగలు) దాడి జరుపు త్రిశంకు "కేసు"కు న్యాయరక్షణ ఎవరిస్తారు?

జవాబు: మీ కేసు గురించి వివరంగా తెలియ జెయ్యలేదు. మీపై దాడి జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచండి. మీకు అన్యాయం జరిగితే, తగిన సాక్ష్యాధారాలు పరిశీలించి కోర్టులు మీకు తప్పక న్యాయరక్షణ కలుగ జేస్తాయి. ○

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

నాగార్జున ఫైనాన్స్ వారి 80,000 పెట్టుబడిదార్లలో మీరు ఒకరు ఎందుకు కాకూడదు?



ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక రంగంలో అతి పెద్దదైన నాగార్జున గ్రూపులో నాగార్జున ఫైనాన్స్ ఒక బాగము

డిపాజిటుదార్ల కొరకు నెలసరి ఆదాయ పథకము ద్వారా పోస్టు డేటెడ్ మెచ్యూరిటీ వారంట్లు ప్రారంభించిన మొట్టమొదటి ఫైనాన్స్ కంపెనీ

మొట్టమొదటిసారిగా భారతదేశపు దిగుమతి లీజు అమలు చేయటమే కాక ఫైనాన్షియల్ సూపర్ మార్కెట్ అనే నూతన ప్రక్రియకు అంకురార్పణ చేసిన కంపెనీ – నాగార్జున ఫైనాన్స్ ఈ ఆలోచన ఆర్థిక రంగంలోని అన్ని విభాగాలకు సమర్థవంతమైన, అనుకూలమైన వివిధ రకాల ఆర్థిక సంబంధ వుత్పత్తులు, సేవలు అందించడంలో నాగార్జున ఫైనాన్స్ యొక్క అభిరుచిని ప్రజ్ఞా పాటవాలను బహుముఖంగా విస్తరింపచేసింది

సురక్షితం, విశ్వసనీయం, దృఢనమ్మకం, లాభదాయకం అన్నిటికీ ఒకే మారుపేరు నాగార్జున ఫైనాన్స్ అందుకే 80,000 పెట్టుబడిదారులు తమ చెక్కు చెదరని నమ్మకముతో నాగార్జున ఫైనాన్స్ ఉచితమైన ఆదాయం, సత్వర సేవలు అందించి అభివృద్ధి చెందటానికి దోహదపడుతున్నారనటంలో అతిశయోక్తి లేదు

పథకము-I	కాలము	కనిష్ఠ డిపాజిట్	వడ్డీ రేటు
నెలసరి ఆదాయ పథకము	25 నెలలు	రూ. 5,000/-	14 శాతం
	36 నెలలు	రూ. 5,000/-	14 శాతం
	48 నెలలు	రూ. 5,000/-	14 శాతం
	60 నెలలు	రూ 5,000/-	14 శాతం

● అదనపు మొత్తములు రూ 1000/ గుణకములందు అంగీకరించబడును ● 25 మాసములకు పైబడి 60 మాసములలోపు పూర్తి మాసముల కాలమునకు నెలసరి ప్రాతిపదికన కూడా డిపాజిట్లు అంగీకరించబడును ● మొదటి సంవత్సరపు వడ్డీ ప్రమాణ పత్రములు డిపాజిట్ ప్రారంభ తేదీ నుండి మార్చి మాసము వరకు ఫిక్సిడ్ డిపాజిట్ రసీదుతోపాటుగా ఇవ్వబడును ● తదుపరి ఆర్థిక సంవత్సరమునకు (ఏప్రియల్ మార్చి) పన్నెండు నెలసరి వడ్డీ ప్రమాణ పత్రములు ప్రతి ఆర్థిక సంవత్సర ప్రారంభమునందు పంపబడును

త్రైమాసిక పథకము, రికరింగ్ డిపాజిట్ పథకములు కూడా కలవు

పథకము-II	కాలము	కనిష్ఠ డిపాజిట్	కాలపూర్తి పిదప చెల్లించు మొత్తము	సంవత్సర ఆదాయం●
క్యుములేటివ్ డిపాజిట్ పథకము	25 నెలలు	రూ. 2,000/-	రూ. 2,672/-	16.13 శాతం
	36 నెలలు	రూ. 2,000/-	రూ. 3,036/-	17 27 శాతం
	48 నెలలు	రూ. 2,000/-	రూ. 3,490/-	18 62 శాతం
	60 నెలలు	రూ. 2,000/-	రూ 4,008/-	20 11 శాతం

● అదనపు మొత్తములు రూ 1 000 గుణకములందు అంగీకరించబడును ● 25 మాసములకు పైబడి 60 మాసములలోపు పూర్తి మాసముల కాలమునకు నెలసరి ప్రాతిపదికన కూడా డిపాజిట్లు అంగీకరించబడును ● 14 శాతం వడ్డీతో నెలసరి వడ్డీలకు కూడా తిరిగి పెట్టుబడి పెట్టినట్లుగా భావించితే

PARTICULARS AS PER THE NON BANKING FINANCIAL COMPANIES AND MISCELLANEOUS NON BANKING COMPANIES (ADVERTISEMENTS) RULES 1977 AS AMENDED

a **Name of the Company** NAGARJUNA FINANCE LIMITED

b **Date of Incorporation** 24th March 1982

c **Business carried on by the Company and its subsidiaries with details of branches**

Hire purchase Financing Equipment leasing Investments and Industrial financing

The Company has no subsidiaries

The Company has its branches/offices at Bombay Madras Madurai Trichy Vizag Vijayawada and Coimbatore

d **Brief particulars of the Management**

The Company is managed by the Board of Directors supported by a team of qualified and experienced professionals

e **Names addresses and occupations of the Directors**

Name & Address	Occupation
Shri R K Talwar Chairman Thiruvinai 2nd floor 13 Perumal Covil Street Pondicherry 605 001	Banker
Shri Minoo R Shroff 75 Ashoka Apartments Napean Sea Road Bombay 400 006	Financial Consultant
Shri Nimesh N Kampani 51 Persepolis Apts 100 Cuffe Parade, Colaba Bombay 400 005	Financial Consultant
Shri C D Menon Ayman 8 2 334/1/1 Road No 5 Banjara Hills Hyderabad 500 034	Consultant
Shri C Satyanarayana Plot No 1142 Jubilee Hills Hyderabad 500 084	Consultant
Shri K S Raju 6 Nagarjuna Hills Panjagutta Hyderabad 500 482	Industrialist

f **Profits and Dividends**

Period	Profit before tax Rs lacs	Profit after tax Rs lacs	Equity Dividend Amount Rs lacs	Rate
31st March 1989	234 39	197 64	85 31	35%
30th September 1987	159 42	134 27	56 06	23%
30th September 1986	143 07	133 72	56 06	23%

g **Summarised financial position of the Company as appearing in the last two audited Balance Sheets**

Liabilities	As at 31 3 89 (Rs lacs)	As at 30 9 87 (Rs lacs)
Share Capital	242 56	241 80
Reserves and Surplus	376 00	269 98
Secured Loans	2559 51	2322 71
Unsecured Loans	1319 08	953 27
Deferred Payment Credit from Suppliers		40 84
Current Liabilities & Provisions	1646 79	1820 97
TOTAL	6142 94	5652 47

Assets	As at 31 3 89 (Rs lacs)	As at 30 9 87 (Rs lacs)
Fixed Assets	1014 12	824 65
Investments	52 75	37 75
Current Assets Loans & Advances	5043 48	4731 70
Miscellaneous Expenditure Preliminary and Share Issue Exps	11 66	15 40
Fixed Deposit Expenses	4 58	18 32
Debenture Issue Expenses	16 35	24 65
TOTAL	6142 94	5652 47

Contingent Liabilities	(Rs in lakhs)	
i) Counter Guarantees in respect of Bank Guarantees	2 65	48 25
ii) Bills discounted	32 66	219 40
iii) Income tax matters	42 71	0 51

h Amount which the Company can raise by way of deposits under the Non Banking Financial Companies (Reserve Bank) Directions 1977 as amended to date — Rs 5859 70 lakhs

Aggregate deposits actually held as at 31 3 1989 — Rs 1284 45 lakhs

As on the date of this advertisement the Company has no overdue deposits other than unclaimed deposits

j The Company hereby declares

i) that the Company has complied with the provisions of the directions applicable to it

ii) that the compliance with the directions does not imply that the repayment of deposits is guaranteed by the Reserve Bank of India and

iii) that the deposits accepted by the Company are unsecured and rank pari passu with other unsecured liabilities

This advertisement is issued on the authority and in the name of the Board of Directors and the same has been approved by the Directors at their meeting held on 1 07 89

A copy of the advertisement has been filed with RBI Bangalore

Place Hyderabad
Date 3 08 1989

For & on Behalf of
NAGARJUNA FINANCE LTD
V RAMACHANDRAN
VICE PRESIDENT &
COMPANY SECRETARY

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు నాగార్జున హిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500 482 ఫోన్ 37389

ఫైనాన్స్ కంపెనీలలో అగ్రగామి

దయచేసి వివిధ పథకముల ... ఈ క్రింది చిరునామాకు పంపగ...

పేరు ______

చిరునామా ______

ఫోన్ నం ______

శాఖలు విజయవాడ వెంకటేశ్వరా కాంప్లెక్స్ కాందారి హోటల్ వద్ద బందరు రోడ్, లబ్బీపేట ఫోన్ 475440, విశాఖపట్నం 48-8-11, ...నగర్ ఫోన్ 51994 55573 కాకినాడ 7-4-19, రామారావు పేట, కాకినాడ-533 004 ఫోన్ 74167 76804

డిపాజిట్లు అంగీకరించబడును హైదరాబాదు జెఎమ్‌ఎఫ్‌ఐసిఎస్ లి 242877 242878 ★ సిఐఎఫ్‌సిఓ 234612 ★ ఇంటిగ్రేటెడ్ ఎంటర్ ప్రైజెస్ 242767 ★ ఎసెస్ ... మెంట్ కన్సల్టెంట్స్ 387 3వ అంతస్థు ఎనాయ్ ట్రేడ్ సెంటర్ సికింద్రాబాద్ 824458 240891 ★ ఆల్ఫా ఫైనాన్షియల్ కన్సల్టెన్సీ సర్వీసెస్ 236580 ★ రాటి ఇన్వెస్ట్‌మెంట్ 553837

Imageads/NFL/89

టానా-
ఆంధ్ర సచిత్రవార పత్రికల సంయుక్త సాహితీ సంబరం పోటీలో బహుమతి పొందిన మినీ కథలు!

హాస్పిటల్లో పిల్లల వార్డువైపు గాభరాపడుతూ నడుస్తున్నాడు శేఖర్. అతని మనసంతా భయం భయంగా ఆరాటంగా వుంది. 'బేబీకి బాగాలేదన్న' వార్త అతనికి చాలా ఆలశ్యంగా అందింది. ఏమై వుంటుంది ? రాత్రి తను పార్టీ అయ్యాక అర్ధరాత్రి ఇంటికి వెళ్లేసరికి గాఢనిద్రలో వుంది. ఉదయం కాన్వెంట్‌కు వెళ్లేసరికి తను హాంగోవర్‌లోనే వున్నాడు. అసలేం జరిగిందో అర్ధం కావటంలేదు. అయోమయావస్థలో ఖంగారు, ఖంగారుగా అడుగు లేస్తున్నాడు. అందరి తండ్రుల్లాగే శేఖర్‌కి తన ముద్దుల కూతురంటే ఎంతో ప్రేమ. ప్రాణం.. ఆ పిల్లకేమన్నా జరిగితే తట్టుకోగలడా అన్నట్లుంది అతని తీరు.

అంగలారుస్తూ వచ్చిన శేఖర్‌ని చూసి, పలకరింపుగా సన్నగా నవ్వాడు రోగిని పరీక్షిస్తున్న డాక్టర్ ప్రసాద్. వాళ్లిద్దరూ బార్ బ్రదర్సే. దడదడలాడుతున్న గుండెలతో కూతురు పడివున్న బెడ్ దగ్గరకు పరిగెత్తాడు శేఖర్.

ఎప్పుడూ బంతిలా త్రుళ్లిపడుతూ ముద్దులు మూటకట్టే బేబీ వడిలిపోయి, డీలాగా స్పృహ తప్పినట్లు పడివుంది. సెలైన్ ఎక్కిస్తున్నారు.

ప్రక్కనే స్టూలుమీద దిగులుపడుతూ కూర్చుని వుంది శేఖర్ భార్య. భర్తని చూడగానే 'అమ్మయ్య వచ్చేశారు' అన్న భావంతో పాటు ఆవిడ కళ్లనిండా నీరు తొణికిసలాడింది. మరి పక్కన భర్త తోడు లేకుండా, అకస్మాత్తుగా అనారోగ్యం పాలైన పసిపిల్లతో ఇంతసేపూ ఆ ఇల్లాలు పడిన వేదన - అనుభవించిన బాధ వర్ణనాతీతం. కబురు పట్టుకెళ్లిన మనిషి అతనికోసం ఊరూ వాడా వెతికి, వెతికి విషయం తెలిసి తండ్రి వచ్చేసరికి ఈవేళైంది.

కూతురి బెడ్ దగ్గర మోకాళ్లమీద కూర్చుని "అమ్మా... బేబీ...!" నీరు నిండిన కళ్లతో ఆర్ద్రంగా పిలిచాడు శేఖర్. పైకి కనపడరు కానీ, అమ్మడంటే ఎంతో ప్రేమ. అసలెంత మెత్తని మనసో... ఎందుకిల్లా తయారయ్యారో... ఇల్లాలు అమాయకంగా భర్త వంక చూస్తూ ఆలోచిస్తోంది.

"బేబీ.... ఇలా చూడమ్మా.... నాన్నని..." తల నిమురుతూ లాలనగా మృదువుగా కంపిత స్వరంతో పిలుస్తున్నాడు శేఖర్. కూతురి స్థితి అతనికి దుఃఖాన్ని కృంగదీస్తోంది. స్వభావసిద్ధమైన గంభీరత, కరుకుతనంతో పాటు వేదనతో కదిలిపోతున్నాడు.

తండ్రి స్పర్శకు పాప మెల్లిగా కళ్లు తెరిచింది. తెల్లని పువ్వుల్లా విశాలంగా, అమాయకంగా నవ్వుతుండే కళ్లు.... బరువుగా, ఎర్రగా ఉబ్బి ఉన్నాయి. నీరసంగా వాలి, లోపలికి తేలి తేలిపోతున్నాయి. నిగ్రహించుకోలేని బాధతో తండ్రి కళ్లు చెమరించాయి.



"అమ్మలూ... అమ్మా... డాలీ... బాబీ... నేనమ్మా.... నాన్నను.." అంటున్నాడు చలిత స్వరంతో గద్గదికంగా.

"ఏం..ఠి.. నానాలూ..!? మీలు... మల్లా మందుకొత్తాలా... ఏిలుత్తున్నాలు...!" నంగి నంగిగా అంది బేబి కళ్లు తెరిచి. మధురిమ లొలికే ముద్దు ముద్దు మాటలు మొద్దుబారి తూలుతున్నాయి. వాలిపోతున్న చూపులతో తండ్రి వంక ఎర్రగా చూసి.. "ఛీ... మల్లా మందు కొత్తాలన్నమాత మీలు..." కోపంగా అంది మాటలు కూడదీసుకుంటూ.

ఉద్యోగరీత్యా సిటీలో వేరు కాపురం. అదుపు ఆజ్ఞలేని మొండితనం... దురలవాట్లు.... వారించలేని ఇల్లాలు.... ఆరేళ్ల పాపకు అన్నీ తెలిసిపోతున్నాయి ఇప్పుడిప్పుడే. ఇరుగు పొరుగు తాగి వచ్చి గోలచేసే తండ్రిని గురించి అనుకొనే ఎగతాళి మాటలు... విమర్శలు... మందు కొడితే భావావేశం ఎక్కువై వీధిన పడ చిందులు తొక్కటం, ఏడవటం, అదేమంటే తల్లిని చితకబాదటం... అసం



శ్రీమతి యర్రమిల్లి విజయలక్ష్మి 'మందు' మినీ కథా రచయిత్రి. పెరిగింది తణుకులో. ఎం. ఏ. (లిటరేచర్) పట్టా పుచ్చుకుని ప్రస్తుతం పేరాలలో ఆంధ్రాబ్యాంకులో ఆఫీసరుగా పని చేస్తున్నారు. తన గురించి పరిచయం చేసుకుంటూ -

"సాహిత్యంలో చెప్పుకోదగ్గ కృషి 84 నుండి. అత్యుత్తమ కథగా 'బొరుసు', ఉత్తమ రేడియో నాటికగా 'నూరేళ్లపంట', ఉత్తమ మినీ కథగా 'బాడుగ', ఉత్తమ రేడియో కథగా 'వైకల్యం' మంచి సాహితీ సంస్థల మన్నన అందుకున్నాయి. ఆకాశవాణి, వివిధ పత్రికల ద్వారా కథలు, కొన్ని డైరెక్టు నవలలు వెలుగు చూసాయి. ఇంకా మంచి కథలు రాయాలని నా ఆశయం, టానా - ఆంధ్ర సచిత్రవారపత్రికలకు నా కృతజ్ఞతాంజలులు" అంటున్నారు.

తోషకరమైన ఇలాంటి సంఘటనలు ఆ పసిపాపకు నిత్యం ఎదురౌతున్నాయి.

కూతురు స్థితి గమనిస్తున్న శేఖర్ కనుబొమ ముడిపడింది.



“అసలేమైంది ప్రసాద్... బేబీకి...?” డాక్టర్ని అడిగాడు భయంగా... అనుమానంగా.

“ఏమైందా... మెల్లిగా అడుగుతున్నావా.. !” అన్నట్లు భర్త వంక కోపంగా... నిష్టూరంగా... నిస్సహాయంగా చూస్తోంది అతని భార్య.

పల్స్ చూస్తూ “త్రాగింది క్వార్టర్ బాటిలే అయినా... పసిపిల్ల కదా కాస్త హడావిడి చేసింది. దుకాణం నేరుగా ఇంట్లో తెరిస్తే కాస్త జాగ్రత్తగా ఉండాలి బ్రదర్...! డోంట్ వర్రీ... షి విల్ బి ఆల్‌రైట్... ఆ... ఇంతకీ రాత్రికి మన పార్టీ ఎక్కడ...?” అన్నాడు.

అతనూ మందు గురుడే...

ఈ మాటలు వింటున్న నర్సు పిల్ల కిసుక్కుమంది. శేఖరం భార్య ముఖం ఎర్రగా చేసుకుని తల తిప్పుకుంది.

“షటప్...! ఇంకెప్పుడూ పార్టీ మాటెత్తకు...” ఫ్రెండ్‌ని కోపంగా కసిరాడు శేఖర్. “నా పాపని నాకు దక్కించావు థాంక్స్” అని మొహం తిప్పుకున్నాడు. ●

కథ

దంతుర్తి చిన రామచంద్రరావు

ఓ మంచి కథ వ్రాద్దామని ఎప్పట్నించో కుతూహలం.

కాగితాలు ముందేసుకుని, కలం తీస్తే ఇహ అంత చప్పని లేవలేను. అది నాలో ఓ బలహీనత.

ఆ వేళ రాత్రి మేడమీద గదిలో కూర్చుని కథ వ్రాస్తున్నాను. కుదరడం లేదు. మనసులో ఉన్నది కాగితంమీదికి కమ్మగా దిగాలంటే కలం బలమే చాలదు. కాలం కూడా కలిసి రావాలి మరి!

ఇంతలోనే - “ఏవండీ - పదకొండు దాటింది - లేవండీ” అంటూ నస ప్రారంభించింది మా మేడమ్.

విసుగ్గా ఆమెకేసి చూసాను. ఆమెగారు కొరకొరా చూస్తోంది.

“ఏమిటే - అలా చూస్తారూ? కలం అక్కడ పారేసి లేవక!” అని ఆమెగారనలేదుగాని ఉద్దేశం అదే. నో డౌట్!

ఆడవాళ్ల మనసుకుసుమకోమలం అన్నారు.

పైగా కొత్త కాపురం. ‘శ్రీదేవి’ అంత అందగత్తె కాకపోయినా ‘భానుప్రియ’లా మెత్తని మనిషి. ఇహ ఆ ధ్యాసలో పడితే ఈ కథ నిద్రపోడం ఖాయం. నిద్రలోంచే అలా కంచికి టికెట్ తీసుకున్నా తీసుకోవచ్చు!

మళ్లీ ఏవో నాలుగు లైన్లు వ్రాసాను.

“మీ అవస్థ చూస్తూనే ఉన్నాను. అంత చేతకానివాళ్ళు అసలు వ్రాయడమెందుకో” అన్నట్టు మేడమీద మేడమ్, నా దగ్గరగావచ్చి - “ఏవండీ - పోనీ నేను వ్రాసిపెట్టనా?” అంది.

“నీ మొహం - నీతల్ల ఏమౌతుంది? పోయి పడుకో” అన్నాను.


తెల్లవారింది. షరా మామూలేగా. ‘గుడ్‌మార్నింగ్’ అన్నట్టు నుంచుంది ఎదురింటి డాబామీద డార్లింగ్. చిరునవ్వు నవ్వాను. రిసీవ్ చేసుకుంది.

మేడమీది మేడమ్‌కి తెలియకుండా, డాబామీది డార్లింగ్‌ని కలుసుకుని, కథ వ్రాసిపెట్టమని కోరాను. ఆమెగారు రచయిత్రి మరి! నాలుగైదు కథలు ఆమెవి పత్రికల్లో పడ్డాయి కూడ. పడిన ప్రతి కథా పట్టుకొచ్చి ‘చూడండీ’ అంటూ నాకు చూపించేది. నేను చూస్తుంటే “మనదంతా సీయింగ్ బ్యూటీయే గదా!” అనేది. నేనే మనగలను? నా రిక్వెస్ట్‌ని డార్లింగ్ మొదట్లో ఓ.కె. చెయ్యలేదు. కనుక ప్రాధేయపడ్డాను. అయినా ‘ఉ’ అనక ‘ఆ’ అనక, కాస్సేపు ఏడిపించి అనక ‘ఎస్’ అంది.

నెల తిరిగిందో లేదో - నేనో రోజున ఆఫీసుకి వెడుతుంటే డాబామీది డార్లింగ్ కేకేసి చెప్పింది “కథ పడిందండీ పత్రికలో” అని. తల తిరిగినంత సంతోషమయింది. ఆఫీసుకెళ్లే తొందరలో పత్రిక చూడ్డం కుదరలేదు. దార్లోనే గుళ్ళో కొబ్బరికాయ కొట్టేసాను. ఆఫీసంతా చెప్పేసాను నా కథ పడిన సంగతి.

రాత్రి డార్లింగ్ ఇంట్లో పత్రిక చూసాను. అద్భుతంగా పడింది కథ.

“కథ” మినీ కథా రచయిత శ్రీ డి. సి. హెచ్. రామచంద్రరావు తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో 1929 లో జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బి.ఎ. బి.కాం., ఎం.ఎ. పట్టా పొందారు. ప్రభుత్వ సర్వీసులో గెజిటెడ్ ఆఫీసరుగా 1987 లో పదవీ విరమణ చేశారు. విద్యార్థి దశనుంచీ సాహిత్యంలో అభిలాష, అనుభవం ఉన్నాయి. నవలలు, కథలు, వ్యాసాలు, కవితలు చాలా వ్రాశారు. రాష్ట్రంలోని ఎన్నో దిన, వారపత్రికలలో వీరి రచనలు ప్రచురింపబడ్డాయి.





రచయిత పేరు చూస్తే నాదికాదు. "శ్రీలత" అని ఉంది.

"ఏమిటీ అన్యాయం?" అన్నాను.

"అన్యాయమా? భలేవారే! కథ మీది కాదు. కథనంమీది కాదు. రచనా మీదికాదు. మరి మీపేరెలా పడుతుంది?" అంది డార్లింగ్.

తర్వాత ఓ రోజున - "కథ తాలూకు డబ్బు అందిందండీ" అంటూ రూపా యిన్నర నా చేతిలో పెట్టిం[illegible] మేడ మీది మేడమ్. "ఇది మీ కా[illegible]లూ, సోస్టేజి ఖర్చు నిమిత్తం" అ[illegible] కూడా [illegible]ంది. అయోమయంగా ఆమె[illegible] నేను చూస్తూంటే - "మిగతా ఎం.[illegible] డబ్బు మీ[illegible] డార్లింగూ, నేనూ సమానంగా పంచు కున్నాం" అంది.

"అసలు ఎం.ఓ. మేడమ్‌కి ఎలా వచ్చింది? డార్లింగ్‌కి రావాలి గదా" అను కున్నాను.

మర్నాడు డార్లింగ్ చెప్పింది - "కథ వ్రాసింది మేడమ్మే - నేను కాదు. లోగడ నా కథలు వ్రాసిందీ ఆవిడే. పెన్‌నేమ్ 'శ్రీలత'. పూర్వాశ్రమంలో మేం క్లాస్ మేట్స్. ఎందులోనైనా సరే పార్ట్‌నర్స్‌గా ఉంటాం" అంది.

మర్నాడు - "స్వంత మేడకంటే ఎదురింటి డాబా యే గొప్ప అనుకో వడం మగబుద్ధికి మామూలే" అంది మేడమీద మేడమ్ వాలు జడ నా భుజా నికేసి కొడుతూ.

మొన్న - "పారడీ వ్రాయబోతే పారడాక్స్ అవుతుంది మీలాంటివాళ్ళు వ్రాస్తేనే" అంది.

నిన్న - లోకమంతా వెన్నెల కురి సేవేళ గదిలో కూర్చుని రాస్తే కమ్మని కథలు రావు" అంది.

ఈవేళ - "చార్మింగ్ లేడీల మొగుళ్ళు చాలామంది ఎక్కడో ఆర్మీలో ఉన్నట్టుగా వుంది" అంది. జాలేసింది. కాని నిన్నా మొన్నా అన్నదానికి ఎంత ఇన్‌సల్ట్ ఫీలయ్యానో.

పౌరుషం పోటెక్కింది. ఓ కథకి ఐడియా కూడా వచ్చింది.

ఇన్‌సల్ట్ అనుకుంటే ఎలా? మేడ మ్‌ని కన్‌సల్ట్ చేసే కథ వ్రాసేసాను. అదే ఇది !! ●

టానా ఆంధ్రసచిత్ర వారపత్రికల
సంయుక్త
సాహితీసంబరం పోటీలో
బహుమతిపొందిన
కవితలు

నైజం

-'నాగముని'

ఆమె
నెవ్వరో తెలీదు
భలే...
ఎర్రగా బుర్రగా వుంది!
ఎదురుగా వెళ్ళి
ఒకసారి
వాటేసుకోవాలనుంది!

అతడెవరో
చూడు...
నా చెల్లి
వంకే చూస్తున్నాడు...
వెనుక మాటున
వెళ్ళి
'ఒకేసారి'
నరికేయాలనుంది!!



"నైజం" కవితా రచయిత శ్రీ ఎన్. కె. నాగేశ్వరరావు కథాలోకానికి పరిచితులే. సుమారు పదమూడు కలం పేర్లతో వ్రాసిన వీరి రచనలు అన్ని పత్రికలలోను చోటు చేసుకున్నాయి. వివిధ పత్రికల ద్వారా 9 సార్లు బహుమతులు గెలుచు కున్నారు. తన

దారితప్పిన జనావళి!

-అడిగోపుల వెంకటరత్నమ్

సూర్యుడు ఉదయించి కాంతి విరజిమ్ముతాడు
నగరం దైనందిన కార్యక్రమంలో దిగుతుంది
ఉన్నట్టుండి ఒక్కసారిగా
నగరం చీకటి దుప్పటి కప్పుకొంటుంది
'మైకులు' అరుస్తూ పరుగెడతాయి
మధ్య మధ్యన పాటలు వినిపిస్తాయి
ఆ మాటలూ ఈ పాటలూ అర్థం కావు
ఊరేగింపు మొదలవుతుంది
బరిశెలు, గొడ్డళ్ళు, గొలుసులు
కత్తులు, కర్రలు వూరేగింపులో కదుల్తాయి!
నశించాలి! నశించాలి!
వర్ధిల్లాలి! వర్ధిల్లాలి!
జిందాబాద్! జిందాబాద్!!
కలగా పులగపు
అరుపులు ఆకాశాన్ని అంటుతాయి
వరండాల్లోంచి, వీధి వాకిళ్ళలోంచి
కిటికీల్లోంచి, సందు చివర్లోంచి ప్రజలు చూస్తారు
సమస్య అర్థం కాదు
ఉప నదులన్నీ కలుపుకొని
ఊరేగింపు పెద్దదవుతుంది
ఎదురొచ్చిన వాహనాలు
వాటి పెట్రోలు వాటిపై పోసుకొని తగలబడతాయి!
రిక్షాలు వాటి కాళ్ళను
అవే కోసుకొని కూలబడతాయి
ఎదురొచ్చిన ప్రజలు వెనుదిరిగి పారిపోతారు
నగరం నడిబొడ్డున వూరేగింపు ఆగి
నిశ్శబ్దంగా నిలిచి చుట్టూ చూస్తుంది
దుకాణాలు తెరిచి వుంటాయి
కళకళలాడుతూ కళ్ళు చిగేలుమనిపిస్తాయి
క్షణంలో కొట్లన్నీ ఖాళీ అవుతాయి
ఏం జరిగిందో యజమాని తెల్సుకొనేలోగా
దుకాణాలు మంటల్లో నిలుస్తాయి
యజమానికి ఇల్లు గుర్తొచ్చి పరుగెడతాడు
కాలిపోతున్న ఇంటి ముందు

ఇల్లాలు పిల్లలు ఏడుస్తుంటారు
ప్రభుత్వం పోలీకాప్టరులో దిగుతుంది
ప్రకటనల్లో దుండగులను పట్టుకొంటుంది
పట్టుబడ్డ దుండగులు
ప్రభుత్వం గొంతు పట్టుకుంటారు
ప్రభుత్వం ప్రాణం కోసం గిజ గిజలాడుతుంది!



"దారి తప్పిన జనావళి" కవితా రచయిత శ్రీ అడిగోపుల వెంకటరత్నమ్ స్వస్థలం నెల్లూరు జిల్లాలోని కొత్త వంగల్లు గ్రామం. కావలి జవహర్ భారతి కళాశాలలో ప్రీ యూనివర్సిటీ కోర్సు చదివారు. ఆ తర్వాత తిరుపతి లోను మద్రాసులోను ఇంజనీరింగ్ చదివి ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీ, గుంటూరులో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. తన గురించి పరిచయం చేసుకుంటూ–

"ఇప్పటి వరకూ ఆరు కవితా సంపుటాలు, ఒక కథల సంపుటి ప్రచురించడం జరిగింది. నా కవితకు బహుమతి యిచ్చినందుకు ఆంధ్ర సచిత్ర వారపత్రికకు, టానా వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అంటున్నారు.

...కు 'టానా' – ఆంధ్ర సచిత్ర వారపత్రిక కవితల ...లో బహుమతి లభించడం "ఆస్కార్" అవార్డు ...ందినంత ఆనందంగా వుందట. తనను పరిచయం ...సుకుంటూ–

"ఉపాధ్యాయుడుగా విద్యార్థులను భావిభారత ...రులుగా తీర్చి దిద్దటంతో పాటు నా కలంద్వారా సామాజిక రుగ్మతలను ఎండగట్టడంలో కృషి చేస్తున్నాను. నేను అందరి రచనలనూ యిష్టపడతాను. కవిత్వంలో మాత్రం దేవులపల్లి, శ్రీ శ్రీ, కుందుర్తి నా ప్రాణాలు.

నవల తప్ప మినీ నవల, కథ, వ్యాసం, కవితలు, సమీక్షలు, నాటిక యిలాంటి ప్రక్రియలలో సుమారు మూడు వందల రచనలు వెలుగు చూశాయి. వయస్సు 26 దాటుతున్నాయి. పుట్టింది విశాఖపట్నంలో. జననీ జనకులు శ్రీమతి అమ్మాజీ, నమ్మి గోపాలకృష్ణలు. ఇటీవలే స్వర్గస్థులయిన నా తండ్రిగారు యదుశ్రీ కృష్ణకవి గారికి నా కవిత అంకితం చేస్తున్నాను" అంటున్నారు.

(గత సంచిక తరువాయి)

అదేమిటే! పొద్దున్న పనసపొట్టు కూర... సగ్గుబియ్యం పాయసం. ఉల్లిపాయ సాంబారు.. పెసరపప్పు టమాటో చేశానని చెప్పావు. మరి యిప్పుడు నిన్న వండిన బంగాళదుంప వేపుడు.. వట్టి చారు వేస్తున్నావేమిటి!

"ఏం చెప్పను చెప్పండి ఆ కూరలు వండితే అప్పుడెప్పుడో తన కథలు తిరిగి వచ్చాయట ఆ సంగతి తెలియక నేను ఎంతో కష్టపడి చేశాను పొద్దున్న కోడలు అవన్నీ పనిమనిషికి యిచ్చేసింది బంగాళదుంప వండినప్పుడు రచనలు అచ్చు వేస్తున్నట్టు కార్డు వస్తుందట అందుకని "

"ఏమే నాకు తెలియక అడుగుతాను నేను బ్రతకాలని ఉందా, పైకి పంపేయాలని ఉందా బంగాళాదుంప నాకు పడదని నీకు తెల్సు అయినా యిలా వండిన కూరలు పని మనుష్యులకిచ్చేస్తూ ఉంటే, మనం ఏమన్నా కుబేరులం ఏమిటే చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత అని యిదెక్కడి గొడవే ఈవిడ పేరు చెప్పి మొక్కు పేరుతో గుండు చేయించుకోమంటే చేయించుకున్నాను. యిష్టం లేకపోయినా తిరుపతి రెండుసార్లు వెళ్ళి వచ్చాను సత్యనారాయణ వ్రతం చేశాను లెక్కలేనన్ని ప్రదక్షిణలు చేశాను. ఇహ తిండి మానేయమంటే నా వల్ల కాదె ఎప్పుడికి నిన్న నేను 'టీ' తాగను మొర్రో అంటే, అదే తాగాలని పట్టుబట్టించి తాగించింది రేపు అచ్చు వచ్చిందని ఏ విషమో తాగమంటే "

"రామ రామ శుక్రవారం పూట అవేం మాటలండి! నేను సుమంగళిగా పోవాలి కాని ఇంకోలా కాదండీ!" సుబ్బలక్ష్మి లక్ష్మణరావును పట్టుకొని వలవలా ఏడ్చేస్తుంటే, లక్ష్మణరావు అన్నాడు

"ఏమే ఎందుకే ఆ ఏడ్పు మాటంటే చాలు నెత్తి మీద నీళ్ళ కుళాయి విప్పేస్తావు పెద్ద ప్రేమ వున్నట్టు ఈ ఏడుపు ఒక్కటి నిజంగా నా మీద నీకంత అభిమానం ఉంటే, అమ్మాయి మీద తిరగ బడకూడదూ".

"కృష్ణ. కృష్ణ. ఇవేం అప్రాచ్యపు మాటలండీ!మగాళ్ళు ఎవరైనా అత్తాకోడలు దెబ్బలాడుకోకూడదు అనుకుంటారు అందుకే కోడలు అ మధ్య ఓ వ్యాసం వ్రాసింది చదివారా"

"ఏం వ్రాసిందేమిటీ?"

"మగవాళ్ళూ ఆలోచించండి' అనే వ్యాసం ఎంత బాగా వ్రాసిందనుకున్నారు అసలు ఆడవాళ్ళు దెబ్బలాడుకోవడానికి కారణం మీ మగవాళ్ళేనట ఆడవాళ్ళ హృదయాలు నవనీతం అట "

"అఘోరించావ్‌లే ఆ రచనల గొడవ నా దగ్గరెత్తకు నవనీతం సింగినాదం అంటూ."

"ఇంతకీ భోజనం వడ్డించమంటారా"

"ఏమిటి ఈ భోజనమా నా వల్లకాదు ఇలా పాచికూరలు వేసుకుంటే, ఆవిడ రచనలు మాటేమో తెలియదు కాని. నా ఆరోగ్యం దెబ్బతింటుంది నేను



హాస్య నవలిక

ఇంటికి దీపం ఇల్లాలే!

— పి. కుసుమా రెడ్డి

అలా బయటకు వెళ్తొస్తాను''

బయటకు ఎందుకండి''

''ఎందుకేమిటే పిచ్చి మొహమ హోటల్‌కి''

''అయ్యో అయ్యో.. నేను ఉండగా హోటల్‌కి వెళ్ళడం ఏమిటండీ''

''ఏం వెళ్ళకూడదా అలా వెళ్ళే హక్కు కూడా లేదా నీకో విషయం చెప్పనా. యింట్లో కడుపు నిండనివారు ఏం చేస్తారే''

''అందుకని హోటల్ భోజనం తింటారా''

భార్య మాటలకి సమాధానం యివ్వకుండా.. బయటకు వెళ్ళడానికి సిద్ధం అయ్యాడు లక్ష్మణరావు



(7)

మంగళ మధుకర్ ప్రవీణ్ యింటి నుండి వచ్చేసరికి పది గంటలయింది

యింటి నిండా బయట ఒకటే జనం.

పద్మవ్యూహాన్ని ఛేదించుకొన్న అభిమన్యుడిలా కంగారుగా ముందుగా దూసుకు వెళ్ళిన మధుకర్ అక్కడ దృశ్యం చూసి అవాక్కయ్యాడు

''వచ్చావా బాబు రండి మీరెళ్ళిన కాసేపటికి 'రక్షించండి. రక్షించండి అంటూ ఒకటే కేకలు మేము దొంగ కాని పడి లోపల గొళ్ళెం వేసి ఈవిడ్ని నగా... నట్రా కోసం హింసిస్తున్నాడని భయపడి మా ఆయన వీధి తలుపులు పగులగొట్టి లోపలకెళ్ళారు ఇంకేం ఉంది. ఈవిడ ఉరి వేసుకోవడానికి రెండు బల్లలు ఎక్కి, ఈవిడ పీకకి తాడు తగిలించుకోగానే పైపేట తెగి కింద పడిపోయిందట దాంతో ఈమె కేకలు భయంతో నా ప్రాణం పోయిందనుకో బాబూ ఏదో మీ అదృష్టం బావుండి మీ అమ్మగారు మీకు దక్కారు. అయినా ఉరి ఎందుకు వేసుకొని ఉంటారంటావు బాబూ''

సుబ్బలక్ష్మి మాటలకి లక్ష్మణరావు ఇంతెత్తున ఎగిరిపడ్డాడు

''ఏవుంది కోడలు చాటు అత్తగారై వుంటుంది అయినా ఈ రోజుల్లో అత్తగార్లని గయ్యాళులుగా అనుకోవడం పరిపాటి అయిపోయింది కాని పొరపాటు అని నేనంటున్నాను కోడళ్ళు తెలియకుండా నెత్తిన చిల్లులు పొడుస్తారు తెల్సిందా''

నిజానికి లక్ష్మణరావు రచయిత్రి అయిన కోడలి ప్రవర్తనకి ఉడికిపోయి విసుగొచ్చి అలా అన్నాడు కాని మంగళ మనస్తత్వం తెలియకకాదు

కాని ఉక్రోషంతో అన్న లక్ష్మణరావు మాటలు మంగళ సున్నితమైన మనసుకి ఈటిల్లా తగిలాయి

ఆ రాత్రంతా అవమానంతో నిద్రపట్టక మధుకర్ సిగ్గుతో కుమిలిపోయాడు

మంగళ పరిస్థితి సరేసరి కొడుకుని కోడలిని నలుగురి ఎదుట ముద్దాయిల్లా నిలబెట్టాననే ఆనందంతో తృప్తిగా నిద్రపోయింది భద్రకాళి మాత్రమే

(8)

మధ్యాహ్నం పన్నెండు గంటలవుతోంది

మార్చినెల వచ్చిందేమో ఎండలు ముదురుతున్నాయి

ఎవరో తట్టడం విని తలుపు తీసింది మంగళ ఎదురుగా రచన

''రండి'' లోపలికి ఆహ్వానించింది మంగళ

''యింట్లో ఎవరూ లేరా''

''లేరండి. అత్తయ్య బయటకు ఎక్కడికో వెళ్ళారు. ఆయన..''

''ఏవుంది కాలేజీకి వెళ్ళి ఉంటారు''

''కాదు మా ఊరెళ్ళారు'

''అదేమిటి మీరు వెళ్ళలేదా''

''లేదండి ఆయన ఏదో పని ఉండి వెళ్ళారు''

ఎప్పుడు కాగితాలు పెన్నూ ముందేసుకొనే రచన రావడం చాలా ఆశ్చర్యంగా ఉంది మంగళకి

ఇద్దరూ పక్క పక్క యిళ్ళలోనే వుంటున్నా రచన ఎప్పుడూ అంత కలుపుగోలుగా మాట్లాడేది కాదు రచన తత్వం అంతుబట్టక, అత్తగారి నోటికి జడిసి మంగళ కూడా అంతంత మాత్రంగానే పలకరించేది రచన మాట్లాడక పోడానికి రచనల సెంటిమెంట్‌కి సంబంధం ఉందని మంగళకు తెలీదు

అలాంటి పరిస్థితిలోనే రచన యింట్లో పని మనుష్యులు కూడా ఎక్కువగా మారుతూ ఉంటారు

యజమానురాలు నెల నెలకి ఎందుకు మానిపిస్తుందో ఎందుకు సడన్‌గా పెట్టుకుంటుందో తెలియక తికమకపడుతు ఉంటారు పనిమనుష్యులు

అయితే రమ్మన్నప్పుడు రావడం పొమ్మన్నప్పుడు పోవడం అంటే ఈ రోజుల్లో పని మనుష్యులు దొరకరు కాని రచన అయ్యు అయితే చాలు చేతికి ఎముక లేకుండా ఎంత ఖరీదు ఏది అయినా లెక్క లేకుండా యిస్తుంది పనిమనిషి రాక ఏమాత్రం పనిచేయకపోయినా ఆ స్థానంలో మరో మనిషి గ్యారంటీగా రడీలో వుంటుంది

మంగళ మాట్లాడ్డానికి రచనకు ఇంతవరకు ఏ రకమైన అనుభవం ఎదురవలేదు కాని రచన అత్తగారు మాట్లాడితే రెండుసార్లు పనిచేసిందని పనికట్టుకొని మరీ వచ్చింది

''ఏమిటీ' నా వంక అలా చూస్తున్నారు ఓ! ఆదా అయ్యప్పస్వామి బొట్టండి అది రాత్రిళ్ళు పీడ

బొమ్మల పజిల్

వ్యాఖ్యపోటీ ఫలితాలు

పాఠకులు అసంఖ్యాకంగా ఈ పోటీలో పాల్గొన్నారు. కాని ముగ్గురే ఫోటోకు సరైన సమాధానం వ్రాశారు. అంటే పాతతరం వారెవరూ ఈ పోటీలో పాల్గొనలేదని దీన్ని బట్టి తెలుస్తోంది. సరైన సమాధానం వ్రాసిన వారి వ్యాఖ్యలను యిక్కడ వేస్తున్నాము.

నటులు: ఎన్.టి.ఆర్., చలం

చిత్రం: సారంగధర

బహుమతి పొందిన వ్యాఖ్య

సారంగధర: "మిత్రమా! నా పావురం మా పిన్నిగారైన చిత్రాంగి మేడ మీదవాలిందయ్యా! ఎలాగా?"

-వి.జె. ప్రసాద్ (విశాఖపట్నం)

"తిరుగుబాటు చేద్దాం సోదరా!"

-వై.జగన్నాథం (విజయవాడ)

కలలు వచ్చి వొంట్లో నలతగా ఉంటుందని మా అత్తగారు పెట్టారు కాస్త పెద్దది పెట్టారనుకొంటాను. ఏమిటో నండి నాకు చిన్న బొట్టు నచ్చదు"

పెద్ద బొట్టు పెట్టుకుంటే కలిసిరాదని (రచనలు) చెప్పలేక, అబద్ధాల్ని అందంగా అతికించి చెబుతుంది.

"అవునా! మీరు రచనలు చేస్తూ ఉంటారట ఎక్కువగా స్త్రీల సమస్యల గురించి బాగా వ్రాస్తారట"

"ఏమిటో నండి అంతా మీ అభిమానం అంతే! ఏదో కాలక్షేపానికని మొదట్లో కలం పట్టుకున్నాను అది అలవాటయి కూర్చుంది"

"మంచి వ్యాపకమే కదా! మేం వ్రాయాలంటే వ్రాయగలమా? ఆ శక్తి మీకు ఉంది మీరు వ్రాస్తున్నారు అవునూ నవల ఏదో మొదలు పెట్టారట కదా! పూర్తయిందా?"

"లేదండి. రెండు రోజుల్లో పూర్తవుతుంది ఈ విషయాలు మీకెలా తెలుస్తాయి"

"మా అత్తగారు మా వారితో అంటుంటే విన్నాను. టైటిల్ ఏం పెట్టారండీ"

"మొదట్లో 'చీకట్లో చిందులు' అని పెట్టాను కాని.. ఇప్పుడు 'కౌగిట్లో కాళరాత్రి' అని మార్చానండి"

రచన ఏవో కబుర్లు చెబుతుండగా కాఫీ పట్టుకొచ్చిన మంగళతో చెప్పింది కాఫీ త్రాగనని

వెంటనే 'టీ' పెట్టి తీసుకొచ్చింది మంగళ

'అయ్యో అనవసరంగా శ్రమ యిచ్చానంటూనే 'టీ' అందుకొంది

కాలేజీలో ఎప్పుడూ పదిమంది స్నేహితులతో లేడిపిల్లలా చాలా చలాకీగా తిరిగేది మంగళ.

చాన్నాళ్ళకి మంచి కాలక్షేపం దొరకడంతో, అది ఇంటి పక్కనే కావడంతో ఆమె మనసు చేపపిల్లలా గంతులు వేసింది

అచ్చు వచ్చిన టైము అవడంతో వెళతానని లేచింది రచన ఎవరింటికి వెళ్ళినా పావు గంటకంటె ఎక్కువ ఉండదు. పావు గంట దాటితే ఎప్పుడో ఓసారి తిరుగు కవరు రావడంతో, అప్పటి నుండి అచ్చు వచ్చిన టైమ్ పాటిస్తుంది.

ఆ విషయం తెలియని మంగళ కూర్చోమని బలవంతం చేస్తోంది.

'అబ్బే ఇక కూర్చోనంటూ తమ పోర్షన్‌లోకి వెళ్ళిపోయింది రచన

(9)

"ఏమే ఈ విషయం నిజమేనా?"

"ఏ విషయం అత్తయ్యా?"

"నా కొడుకుని మీ యింటికి పంపించావట"

"నేను పంపించలేదు ఆయనే వెళ్ళారు

"అబ్బా! నంగనాచిలా, ఎంత అందంగా మాట్లాడుతున్నావే. ముష్టిదానిలా నువ్వు వచ్చి తింటున్నది చాలక. వాడ్ని అక్కడికి పంపిస్తావా. ఒక పూట అల్లుడికి ముద్ద పెట్టలేని గతిమాలిన వాళ్ళు

ఇంటికి శాపం ఇల్లాలే!

మీ వాళ్ళు"

భద్రకాళి ఉరివేసుకొన్న నాటి నుండి ఆమెతో మాట్లాడ్డం అంటే భయంవేసి తక్కువగా మాట్లాడుతుంది

అతి కష్టం మీద ఆత్మాభిమానాన్ని చంపుకొని అత్తగారి మాటలకి కిమ్మనలేదు

"అలా గుడ్లప్పగించి చూస్తున్నావు కాని . సమాధానం చెప్పవేం"

"ఆయన వచ్చిన తర్వాతే అడగండి"

"అబ్బా! వంగముల్లులా ఎంత వయ్యారంగా మాట్లాడుతున్నావే. నా కొడుకుకి మందుపెట్టి కానీ కట్నం లేకుండా కొంగున ముడేసుకున్నావు. యిప్పుడు నీ తమ్ముళ్ళ ఉద్యోగాల కోసం వాడ్ని అక్కడికి తరిమావు. అసలు మీ కుటుంబమే మంచిదికాదట అందుకే మీ అక్క పెళ్ళి చేసుకోకుండా, ఓ పెళ్ళయిన వాడితో సంబంధం పెట్టుకొని పైకి మాత్రం పెద్ద పతివ్రతలా నటిస్తుందట"

అంతవరకు సహనంగా ఉన్న మంగళ ఉవ్వెత్తున పడే కెరటంలా లేచింది

"నోరు ఉందని నిజానిజాలు తెలియకుండా మీ యిష్టం వచ్చినట్టు మాట్లాడకండి మీకు వయసు వచ్చిందే కాని బుద్ధి రాలేదు. అయినా నా మొగుడు సొమ్ము తింటున్నాను కాని మీ సొమ్ము తినడంలేదు. మా వాళ్ళు కట్నం యివ్వలేక పోవచ్చు మీకు పట్టుచీరలు పెట్టలేక పోవచ్చు అంతేగాని మీలా వీధి వీధి తిరిగి కాలక్షేపం చేసే చవకబారుతనం వాళ్ళకి లేదు"

"చెట్టంత మనిషిని పట్టుకొని నిందలు వేస్తావేమిటే అమ్మో అమ్మో ఇక నేను బ్రతకకూడదు ఇంత పడ్డ తర్వాత బ్రతికితే, నేను కుక్కతో సమానం"

అంటూ పెద్దగా ఏడుస్తూ శాపనార్థాలు పెడుతూ విషం తినేస్తున్నాను అంటూ బెదిరించి తలుపులు బిగించుకుంది భద్రకాళి

అత్తగారి మాటలతో మనసు గాయపడిన మంగళ కూడా ఆమె బెదిరింపులకి లొంగలేదు కాని ఆ రాత్రంతా ఏమి హడావిడి చేస్తుందోనని కంగారుపడుతూనే ఉంది


(10)

తెల్లవారుఝాము

కొబ్బరి ఆకుల్లో నుండి మంచుబిందువులు మంచి ముత్యాల్లా పడుతున్నాయి వాకింగ్ చేసి వచ్చిన లక్ష్మణరావు వీధిలో కనబడిన దృశ్యాన్ని చూసి నవ్వలేక కడుపు పట్టేసుకున్నాడు.

సుబ్బలక్ష్మి పంజాబీ డ్రస్ వేసుకుని స్కిప్పింగ్ చేస్తోంది ఆ పక్కన కుర్చీలో కూర్చున్న రచన అత్తగార్కి సూచనలు యిస్తూంది అప్పుడప్పుడు గెంతలేక ముందుకు పడిపోతూంటే, జెబ్బ పట్టుకొని 'కొత్తలో అందరూ యింతేలే అత్తయ్యా' అంటూ ఆమెలో ఉత్సాహాన్ని కలుగజేస్తుంది.

"అమ్మాయ్! నీ వరుస ఏమీ బావులేదమ్మా.



సారంగధర: "నా సవతి తల్లి వావి వరసలు కూడా మరచి మన్మథ బాణాలు వేస్తోంది. అవి నా గుండెలకు గుచ్చుకుంటే నా గతి.....?"

-ఏమారి (మద్రాసు)

అరచైలో పడుతున్న అది ఎలా గెంతగలదమ్మా. అవునూ. ఎప్పటి నుండి యిలా ప్రాక్టీస్ చేయిస్తున్నావు. అయినా రచనలు చేస్తున్నది నువ్వు. డబ్బు అందుకుంటున్నది నువ్వు. మధ్యలో మాకెందుకమ్మా ఈ శిక్ష?''

"శిక్షా, గాడిద గుడ్డూను. మీ ఉక్రోషం నాకు తెలియదనా! మీరు చక్కగా.... నాజూగ్గా ఉంటే నేను పందిలా ఊరిపోతూంటే అందరూ పడుచు మొగుడికి ముసలి పెళ్ళాం అని అంటే మీకెంత సంతోషమో!''

"అమ్మో! ఏమో అనుకున్నాను. నీకూ తెలివితేటలు వచ్చాయే సుబ్బూ''

"ఏం మీరు వేసుకోవడంలేదూ. ఎలుగుబంటిలా ఆ బూచాడి డ్రస్సు'' గెంతుతూనే దీర్ఘం తీస్తూ అంది.

"అమ్మాయ్! నువ్వు ఏమీ అనుకోనంటే ఒక మాట''

"ఏమిటి మామయ్యా?''

"నువ్వు త్వరలో మనమడ్నో... మనుమరాల్నో యిస్తే పసివాడితో ఆడుకొనే వయస్సులో దీనికి ఈ తాడు ఎందుకమ్మా. వాడే ఆడిస్తాడు దీన్ని. సుబ్బూ ఆ డ్రస్సు విప్పి... లక్షణంగా చీర కట్టుకో'' లక్ష్మణరావు మాటలకి రచన నవ్వుతూ లోపలకి వెళ్ళిపోయింది.

(11)

అత్తవారింటికి వెళ్ళిన మధుకర్ వారం రోజులయినా రాక పోవడంతో, భద్రకాళి ఏడుపులు ప్రారంభించింది మంగళ నచ్చ చెప్పింది వినలేదు సరికదా, తిట్ల వర్షం కురిపించింది.

మధ్యాహ్నం వరకు చూసి... సాయంత్రం యింటికి బయలుదేర వచ్చని నిశ్చయించుకొంది.

ఎందుకు అన్ని రోజులు ఉండి పోయాడో అర్థం కాక ఆమె మనసు చాలాసేపు తికమక పడింది.

ఎన్ని రోజులయిందో అమ్మను చూసి; పెళ్ళయ్యాక తాను అసలు వెళ్ళలేదు.

పుట్టింటి నుండి టెలిగ్రాం రావడమే తనకి చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది. అందులోనూ తన భర్తని రమ్మనడం మరింత విడ్డూరం.

మధుకర్‌ని పిలవడం యిదే మొదటిసారి.

ఆమె ఆలోచనలను చెదరగొడుతూ, వీధిలో కాలింగ్ బెల్ మోగింది.

తలుపు తీసిన మంగళ ఆనందంతో "మీరా"? అంది.

"మీరా అని ఆశ్చర్య పోతున్నావు. వారం రోజులలో నేనన్ను మర్చిపోయా వేమిటి?"

"ప్లేట్ తిరగేయకండి. నేను అనవలసిన మాట మీరంటున్నారు. యిన్ని రోజులు ఉండిపోయారు విశేషం ఏమిటీ?"

"అసలు నన్ను లోపలకు రానిస్తావా! రానియ్యవా?"

బయట నుంచే అన్ని ప్రశ్నలు అడుగుతున్న ఆమె ఆత్రుత చూసి కొంచెం సిగ్గు పడింది.

"మీ అక్కకి పెళ్ళయింది."

"నిజంగా?"

"ఆశ్చర్యపోకు. వాళ్ళ ఆఫీస్‌లో పని చేసే వ్యక్తితో నే పెళ్ళయింది రెండో పెళ్ళి భార్య ఈ మధ్యే పోయిందట ఈ విషయం మీ నాన్నగార్ని అడగటానికి అతను వస్తే, అలాంటి ఉద్దేశ్యం లేదని చెప్పారట. మీ అమ్మగారు కాస్త తెగించి ఒక అడుగు ముందుకు వేసి... ఇద్దర్ని ఒకటిగా చేశారు".

"మరి అలాగని తెలిపితే నేనే వచ్చేదాన్నిగా!"

"ఎలా వస్తావు. మీ అమ్మగారు అక్కడ ఉంటేగా"

"అదేమిటి?"

"అదేకథ మరి. ఆవిడ పెళ్ళి జరిపించిందని పుట్టింటికి తరిమేశారట. మీ చెల్లి కంగారుపడి".

"అర్థం అయిందిలెండి. మరి ఈ సంఘటన జరిగినప్పుడు మా అన్నయ్యలు లేరా?"

"మీ పెద్దన్నయ్య ఏదో ఇంటర్వ్యూ ఉందని వెళ్ళాడట. మీ చిన్నన్నయ్య ఫియాన్సితో షికారుకి వెళ్ళాడట".

"ఈ విషయాలన్నీ ఎవరు చెప్పారు మీకు?"

"ఎవరు ఏమిటోయ్, పిడుగు లాంటి మరదలుండగా చక్కగా విషయాలు చెప్పి... అన్ని సున్నగా అందించింది."

'అన్ని' అన్నపదం అతను నొక్కి పెట్టి పలుకుతున్నప్పుడు ఆమె అర్థం వేరేలా చేసుకొని ఉంటే, అతని పరిస్థితి మరోలా ఉండేది.

ఆడవాళ్ళకి పుట్టింటి కబుర్లు వింటున్నప్పుడు ఎలాంటి పెద్ద విషయాలు అయినా చాలా చిన్నగా కన్పిస్తాయి.

ఒకోసారి అతి చిన్న విషయానికే సామ్రాజ్యం పోగొట్టుకున్న మహారాణుల్లా మతి పోగొట్టు కుంటారు.

"మరి... మా అమ్మ ఎప్పుడు వచ్చింది?"

మామూలుగా అడిగింది. అడగాలనే అడిగిందో, మరోలా అడిగిందో తెలియదు కాని... గుమ్మడి కాయ ఏదంటే భుజాలు తడుముకున్నట్టు కాస్త తడ బడ్డాడు మధుకర్.

ఎంతటి తడబాటుని అయినా క్షణంలో సర్దుకొని మాట్లాడగల నేర్పరి గల వాళ్ళలో మధుకర్ కూడా ఒకడు.

"మీ అమ్మగారు నే వెళ్ళిన సాయంత్రమే తీసుకు వచ్చారోయ్. ఆ మర్నాడు మీ అమ్మగారి 'మేరేజ్ డే అట!"

అంతవరకు పైకి తేలకుండా ఎంతో తెలివిగా అడిగి.... తల్లి సాయంత్రం వచ్చిందనగానే తేలిగ్గా ఊపిరి పీల్చుకొంది మంగళ.

(12)

"ఏమిటోయ్ విశేషం, వంటింట్లో నుండి ఘుమఘుమలు వస్తున్నాయి. ఏం చేస్తున్నా రేమిటి?"

"ఏవుంది, ఛమా ఛమే స్వీట్... ఫటాఫట్ హాట్."

"విశేషం ఏమిటీ?"

"విశేషం ఏముంది? మీ కోడలు పుట్టిన రోజట!"

"పుట్టిన రోజా! యింకా నేను ఏమిటో అనుకున్నాను. అయినా కోడలికి తన పుట్టిన రోజులు చేసుకోవడమే గాని.... యింట్లో చంటి పాప పుట్టిన రోజులు జరపాలని తట్టడం లేదు?

నిరుద్యోగ పర్వం

అసలు లోకమే అంత...
ఎక్కడికి వెళ్ళినా కొడుతుంటుంది
ఎప్పుడు హాస్పిటల్ వాసన!
కడిగే వాళ్ళు కడుగుతూనే ఉంటారు
పాడుచేసే వాళ్ళు చేస్తూనే ఉంటారు
అసలే మనిషి కో రోగం
అందులో మనసు కో రోగం
చలించే గుండెకి కన్నీళ్ళ యోగం
నాకూ ఉందోయ్
అతి సామాన్యుడి రోగం
ఉందో లేదో ఉద్యోగ యోగం!

-యర్రమిల్లి జె. శేఖరం

జలగలు

నీటిలోని జలగలు
నోటికి అందినవాడి
రక్తాన్ని మాత్రమే పీలుస్తాయి!
రాజకీయ జలగలు
అందనివాడి రక్తాన్ని కూడా పీల్చి
వాణ్ణి హతమారుస్తాయి!

-పాటిబండ్ల శ్రీమన్నారాయణ

యువతా! కవితా!!

సప్తస్వరాలు

'సం'ఘం-సమస్యల వలయం,
'రి'కమండేషన్ల నిలయం
'గ'మ్యం కానని, మానవుడు
'మ'ద్యానికి అవుతున్నాడు-బానిస
'ప'చ్చినెత్తురు త్రాగే బెబ్బులి గూడా
'దం'డం పెడ్తున్నది సర్కస్ వాళ్ళకు
'ని'జం నిప్పులాంటిదైనా -నేడు-
'స'గమే కాలి ఆరిపోతున్నది అది!

-తుళ్లూరి రామమోహనరావు

యువతా! కవితా

ఈ శీర్షిక చాలా జోరు అందుకుంది. వేల సంఖ్యలో కవితలు మా కార్యాలయం చేరుతున్నాయి- ఒక నెలరోజులపాటు కొత్త కవితలు ఏమీ పంపవద్దని- మరలా ప్రకటిస్తామని మనవి

-ఎడిటర్

కలం పోటు

నేను బజారులో నడుస్తుంటే
ఓ మూతలేని కలం దొరికింది
నేనివ్వబోతే దానిని ఎవ్వరూ తీసుకోలేదు
చీకట్లో పడిపోయిన ఈ సమాజాన్ని
ఓ 'పోటు' పొడవాలని
ఓ 'దివ్య సందేశాన్ని' అందించి
ఈ సమాజాన్ని వెలుగుబాటలో నడిపించాలని
ఆ మూతలేని కలాన్ని
నా దగ్గరే వుంచుకున్నా!

– దగాని సుధ

సప్త స్వరాలు

సంసారం– సంగీతం!
రివ్వున ఎగిరితే– నినాదం!
గమ్మత్తులు చేస్తే– దరహాసం!
మమతలుపోతే– పరిహాసం!
పక్కన చేరితే– మమకారం!
దరిచేరితే– గజారోహణం!
నిప్పులుచిందితే– రిపురావం!
సర్దుకుపోతే– సన్నాయివాద్యం!

– వి. జె. ప్రసాద్

ఇంటికే శాపం ఇల్లాలే!

"పుట్టిన రోజంటే గుర్తుకు వచ్చింది. కోడలి చెల్లెలికి ఆడపిల్ల పుట్టిందట."

"కోడలు చెల్లెలికి పుట్టడం ఏమీ విశేషం కాదు. ఎందుకంటే ఆ అమ్మాయికి యిది మూడో కాన్పు.

"ఏది జరగాలన్నా ఆ శివుడి ఆజ్ఞ వుండాలండీ"

"శివుడి ఆజ్ఞ కాదు. మీ కోడలి ఆజ్ఞ ఉండాలను. అవునూ! ముడి మానేసి జడవేసుకున్నావేమిటీ?"

సుబ్బలక్ష్మి ఏదో అనబోతుండగా రచన సుడిగాలిలా వచ్చింది.

"'రండి అత్తయ్యా" అంటూ వున్న జడవిప్పేసి, పెద్ద సవరం పెట్టి... ఆమెకు జడగంటలు వేసి మల్లెపూల జడకుట్టింది.

వీళ్ళిద్దరినీ చూస్తున్న లక్ష్మణరావు కొద్దిసేపటికిగాని తేరుకోలేదు. ఆ తరువాత ఒక అనుమానం కూడా వచ్చింది. వీళ్ళిద్దరికీ పిచ్చిగాని పట్టలేదుకదా అని!"

'ఏమిటీ! రోజు రోజుకీ మరీ పిచ్చిమొద్దులా తయారవుతోంది. జడవేసుకొని అందంగా అలంకరించుకోవాల్సిన వయసులో కోడలు రోజుకో రకం ముడులు వేస్తుంది.

లక్ష్మణరావుకి అవి చూస్తున్నప్పుడల్లా నెత్తి మీద పిచ్చికల గూడో, పిడకలగూడో పెట్టుకున్నట్టు... మరొకసారి జిలేబీ చుట్టలు చుట్టుకున్నట్టు అనిపిస్తూ వుంటుంది.

తను యిలా వూరుకుంటే కాసేపటికి అచ్చు ఆరణాల ఆంధ్రపల్లెపడుచులా వుండాలని లంగా, వోణీ వేయదుగదా! లక్ష్మణరావు ఆలోచనలన్నీ కాసేపటికి నిజం చేసింది రచన.

'కొన్నాళ్ళు పోతే మిమ్మల్ని పిచ్చి ఆసుపత్రిలో నూ జాయిన్ చేయడం ఖాయం' అంటూ ఉడికిపోతూ, సుబ్బలక్ష్మి ఈ అలంకరణలో ఎవరైనా చూస్తే జడుసుకుంటారని, లోపలికి లాక్కుపోబోయాడు. లక్ష్మణరావుకి రచన దగ్గర ఆ పప్పులేమీ ఉడకలేదు.

ఏదో శీర్షికకి అత్తగారు ఫోటో పంపి వ్యాసం రాస్తుందట. ఫోటోలో ఆమెను పడుచుదానిలా మార్చడం కోసం ఈ ప్రయత్నం చేస్తుందట. అది విన్న లక్ష్మణరావుకి స్పృహ పోయినట్టయింది.

(13)

మంగళకి ఉదయం నుండీ ఒకటే తలతిరుగుతున్నట్టు వుంది. రెండు మూడు వాంతులు చేసుకోవడంతో నీరసంగా పడుకొంది.

మధ్యాహ్నం భోజనం చేయలేదు. ఆ వార్త కొడుక్కి చేరవేసింది భద్రకాళి. వినగానే ఎంతో ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తాడని, తనకు యింతవరకు ఎందుకు చెప్పలేదని పదేపదే తన పొట్ట నిమురుతాడని ఎన్నో... ఎన్నెన్నో... మధురాతి మధురమైన ఊహలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది మంగళ

కాని తన ఊహలని తారుమారు చేస్తూ, గదిలోకి వస్తూనే తీవ్ర స్వరంతో అన్న భర్త మాటలకి ఆమె కళ్ళు వరదలై పొంగాయి.

"నన్ను అడక్కుండా ఎందుకిలా చేసావ్?"

"ఏం చేసాను?"

"అదే.... మాత్రలు వాడకుండా...."

"మీరు చిన్న పిల్లలంటే చాల సరదా అని చెబుతుంటే... ఆ ముచ్చట తీరుద్దామని"

"జోకులు వెయ్యకు. నేను సీరియస్‌గా చెబుతున్నాను. నాకిప్పుడే పిల్లలు యిష్టం లేదు. అయినా పెద్ద ఏం వయసు మించిపోయిందని యింత ఆతృత పడటం"

"నేనేమీ జోకుగా మాట్లాడ్డంలేదు, నేను ఆడదాన్నండీ! నాకు తల్లిని కావాలని వుంది"

"నీకు వుంటే సరిపోతుందా? నాకు వుండక్కర్లేదా? మంగళా! నేను మంచిగా వున్నంతసేపు ప్రాణం పెడతాను. చెడ్డవచ్చిందంటే..."

"విడిచేస్తానంటారు. అంతేనా?"

"అయితే నువ్వు అన్నింటికి తెగించే ఉన్నావన్నమాట"'

"తెగించడానికి, కట్టిన తాళి అరనిమిషంలో తెంపడానికీ నేనేమీ మగాణ్ణి కాదండీ! మామూలు ఆడదాన్ని. యిన్నాళ్ళు మీలో ఒక మనిషిని మాత్రమే చూసాను. రెండవ మనిషిని యిప్పుడిప్పుడే చూస్తున్నాను సరే! మీకిష్టంలేని పని నేనెప్పుడూ

కల

కీకారణ్యంలో
వేదన ఆవేదనల
కలయికతో పరుగులు
తీస్తోంది ఓ మాతృమూర్తి!
గమ్యంలేని పరుగు అది
తైల సంస్కారం లేని
వెంట్రుకలు ఆమెవి
మాసిపోయిన
చింపిరి గుడ్డలతో
పరుగు తీస్తోంది ఆమె
కష్టం ఏమిటో
తెలుసుకుందామని అడిగినాను
"ఏమని చెప్పను! ఏమని చెప్పను!!
ఒక ప్రక్క టెర్రరిస్టులు
మరో ప్రక్క నక్సలైట్లు
ఇంకో పక్క రాజకీయ(వి)నాయకులు
చంపుతున్నారు నిత్యం
నా బిడ్డలను
ఎన్నాళ్లీ గర్భశోకం అందుకే
ఈ గడ్డవదలి పోతున్నా
ఇంతకీ నేనెవరో తెలుసా?
మీ అమ్మను!భరతమాతను!!"
అమ్మ మాటతో చెదిరింది నాకల!

-మైనాస్వామి



విలువలు!

బస్సులో....
జేబు నుండి పర్సుకొట్టేస్తే
వాడు దొంగ, సమాజశత్రువు!
పట్టండి, కొట్టండి
తన్నండి, చంపండి!
కాని... దేశమ్మీదపడి
కోట్లు కోట్లు మింగేస్తే
వాడు ప్రజానాయకుడు!
పెట్టండి దండాలు!
వెయ్యండి దండలు!
కొట్టండి చప్పట్లు!!

-సిహెచ్. జ్ఞానశేఖర్

జీవనవాహిని

కలసి వుంటె కలదుసుఖం
కలిసి జీవించాలి
ఆలుమగలు కలకాలం
నేడు ప్రతి ప్రేమజీవితం
ఓ విషాదాంతం-
మనసు మనసు కలిస్తేబంధం
సంయమిస్తే అది సంబంధం
అంతులేనిది జీవనయానం
అందుచాల్లా చిన్నది మనిషిజీవితం-
కాదేదీ ప్రేమకనర్హం
కాని-పొంగాలి మనసున అనురాగం!

-యలమంచిలి శివాజీ

నాదేశం

ఒక 'నోరు'ను రెండు చేతులు
పోషించలేని ఈ స్వతంత్ర
భారతదేశంలో-
మరో రాజకీయనోరు గద్దెక్కి
గలగల మంటే
ఈ చేతులే, తాము
కందేలా చరుస్తున్నాయి
చప్పట్లు!
ఇదీ మన వ్యవస్థ!!

-బలివాడ గణపతిరావు

చేయలేదు మీరు కూడ అలాగే అంటారని అనుకున్నాను కానీ ."

"సారీ మంగళా! నిన్ను మనస్ఫూర్తిగా ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను ఆశల పల్లకిలో నిన్ను ఓ రాణిగా చూద్దామనుకున్నాను పిల్లలు పుడితే కొన్ని బాధ్యతలు వస్తాయి పిల్లలు పుట్టేలోగా వుండటానికి ఓ యిల్లు కొద్దో గొప్పో వాళ్ళపేర్న కొంచెం డబ్బు వెనకేసి సిగ్నల్ యిద్దామనుకున్నాను నిత్యం సమస్యలు కొని తెచ్చుకోవటం నాకిష్టం వుండదు సమస్యలు రాకుండా చూసుకుంటె నిన్ను చేసుకున్నందుకు కొంతైనా సుఖపెట్టినవాడ్ని అవుతాను"

భర్త మాటలకి మారు మాట ఆడక తలవంచింది మంగళ మధుకర్ ఆటు వెళ్ళగానే కాసేపటికి ఆర్పేసిన పొయ్యిని వెలిగించటానికి వచ్చింది భద్రకాళి

"ఏమిటీ! ప్రొద్దున్నే లేవలేదు ఏమ్మా! ఒంట్లో బాగుండలేదా?"

"బానే వుంది" ముక్తసరిగా చెప్పిన మంగళ మాటలకి భద్రకాళి అందుకొంది

"అదేమిటే, అలా సిగ్గుపడతావేమిటే! కన్నతల్లిని కాక పోయినా, నేనూ ఆడదాన్నే ఏదో ఒకసారి కోపంలో అలా అంటాను కాని మనుమడ్ని యిస్తే నేను మాత్రం యిలా వుంటానా?"

ప్రపంచంలో ఏనిమిదవ వింత ఏదో జరుగుతున్నట్టు కలో నిజమో అర్థంకాని పరిస్థితిలో సందిగ్ధంలో పడింది మంగళ

అత్తగారు పెళ్ళయిన ఏడాదిలో ఏ రోజు శాంతంగా సరళంగా మాట్లాడ్డం తానెరగదు

అనుమానంతో ఒక్కసారి చెయ్యిగిల్లి చూసుకుంది నిజమే అనుమానంలేదు

"ఈ టైమ్‌లో కొన్ని తినాలనిపిస్తాయి సందేహించకు ఏదన్నా కావలిస్తే చేసి పెడతాను"

"లేదత్తయ్యా! అలాంటిదేమీ కాదు

"నువ్వూరుకో అమ్మాయ్! మీ యిద్దరి మాటలు విన్నాను ఏమిటో! మగవాడు మగవాడే ఎప్పుడు తెనెజుర్రుకున్నట్టు ఆడదాన్ని వాడుకోవాలనే చూస్తాడుగాని వాళ్ళకి కాస్త మనసు వుంటుందని గ్రహించరు"

ఎవిటి! ఉన్నట్టుండి ఈమెలో ఈ మార్పు కొంపతీసి తమని విడదీయడానికి ప్లాను సిద్ధం చేసుకోవటంలేదుకదా!"

"ఓ ఒక్కసారి దొంగతనం చేసినంత మాత్రాన అన్నిటికీ వాళ్లే చేశారు అని అనడం సమంజసంకాదేమో!

ఆమె మనసు సముద్రంలో వేసిన పూలతెప్పలా ఊగుతుంది

మంగళ ఆలోచలన్ని చేదిస్తూ భద్రకాళే అంది.

"ఈ వయసులో మీ మావగారు కూడా యిలాగే చేశారు లేకపోతే నలుగురి బిడ్డలకి తల్లయ్యే ఉండేదాన్ని అందుకే అప్పుడప్పుడు మనసు బెదిరిపోయి అలా తిక్కగా ప్రవర్తిస్తూ ఉంటాను పోనీ అలా చేసిన వ్యక్తి ఏవన్నా సంపాదించారా అంటే అదీలేదు మగాడు స్వార్థపరుడు ఆయన స్వార్థం కోసం నన్ను బలి చేశారు

"ఏమిటత్తయ్యా?"

"ఏవుంది పిల్లలు ఎక్కువ పుడితే ఉంపుడుగత్తెలకు పెట్టడానికి ఉండదని ఈ కుంటిసాకులు చెప్పేవారు"

"ఆయన అలాంటివారు కాదత్తయ్యా"

"పిచ్చిపిల్లా ఎలాంటి వారయినా, అలాంటి వాళ్ళలా కనబడరు అంతే బిడ్డ ఎప్పుడు మగాడి సుఖాలకి దూరం అవద అనుభవంతో చెబుతున్నాను నా మాట విను"

" . "

"నువ్వు మాట్లాడవని నాకు తెల్సు కాని ఒక్క విషయం ఆలోచించు ఒక బిడ్డని పోషించలేని పరిస్థితిలో వాడు ఉన్నాడా! నెలకి రెండువేల పైన సంపాదిస్తున్నాడు తనలో అంత స్వార్థం లేకపోతే ఈ కాన్పు చూసి, మరో కాన్పుకి ఎడంగా ఉండొచ్చుగా"

అత్తగారి మాటలు తేనె గుమ్మరించినట్టే ఉన్నాయి కాని ప్రస్తుతం అతను తన మాట నెగ్గాలనే ప్రయత్నంలో ఉన్నాడు.

ఏది ఏమైనా భర్త మాటలకే తల ఒగ్గింది మంగళ

(ఇంకా ఉంది)

తొలకరి చినుకుకు పులకరించిన భూదేవి మట్టివాసన వెదజల్లుతోంది.

మేఘాల మేలిముసుగు తొలగిన ఆకాశం చుక్కల్ని వమనం చేసుకుంటోంది.

ఉదయం నుండి వీచిన వడగాడ్పుకు ఉడికిపోయిన శరీరాలు చల్లని పిల్లతెమ్మెరలో సేదదీరుతున్నాయి.

ఆ గుడిసెలో -


గుడ్డి దీపం ముందు నిద్రతో కూరుకుపోతున్న కళ్లను బలవంతంగా తెరచుకొని పుస్తకాన్ని తదేక దీక్షతో చదువుతున్నాడు అనంతం.

ఆ ప్రక్కనే కర్రలతో ఏవో బొమ్మలు చేయడానికి ప్రయత్నిస్తున్నాడు నారాయణ పోలియోతో చచ్చుబడిన కాళ్లను వెనక్కి మడచి కూచొని.

ఉన్నట్టుండి గుడిసె తలుపు కిర్రుమంది.

లక్ష్మమ్మ కొంగుతో గిన్నెను కప్పుకుంటూ వచ్చింది నీరసంగా.

అనంతం



దీపం బుడ్డీ దగ్గర పుస్తకాలతో తంటాలుపడుతున్న అనంతాన్ని ఒక్క క్షణం రెప్పవాల్చకుండా చూసింది.

ఆ వాలని కనురెప్పల వెనుక తను అనంతం చుట్టూ నిర్మించుకున్న స్వప్న సౌధాలన్నీ ఒక్క క్షణం తళుక్కున మెరిసాయి.

అంతలోనే - పీక్కుపోయిన ఆ మొహం, లోతుకు పోయిన కళ్లు, రేగిపోయిన జుత్తుతో వడలిపోయిన తోటకూరకాడలా ఉన్న అనంతాన్ని చూడగానే ఆమె కడుపులో చెయ్యి పెట్టి కెలికినట్లయింది. 'తడిబట్టని పిండేస్తున్నట్లుగా' మనసు బాధతో మెలితిరిగిపోతోంది.

"బాబూ" అంటూ ప్రక్కనే కూలబడి తలను ఆప్యాయంగా నిమిరింది. రెండు కన్నీటి బొట్లు ఆ తల్లి కళ్లనుండి

పోటుబరి వెంకటరమణి

రాలి అనంతం తలలో పడి ఇంకిపోయాయి.

"అమ్మా! ఎందుకమ్మా ఇంకా ఆ కన్నీరు? మన కష్టాలన్నీ తీరిపోయే రోజు దగ్గరకొచ్చేసింది. రేపటితో నా పరీక్షలు పూర్తయిపోతాయి. నేను తప్పకుండా మంచి మార్కులతో పాసవుతాను. ఆ తరువాత మంచి ఉద్యోగం దొరుకుతుంది. మన కష్టాలన్నీ తీరిపోతాయి" అంటూ తల్లి కన్నీటిని తుడిచాడు అనంతం.

తల్లితో అన్నయ్య ఆ మాటలు అంటున్నప్పుడు ఆ ప్రక్కనే ఉన్న నారాయణ కళ్లలో ఏదో వెలుగు.

"అమ్మా! అన్నయ్యకు ఉద్యోగం వస్తే నాకాలు ఆపరేషన్ చేయిస్తాడు కదూ? అపుడు...అపుడు... మరేమో నేను కూడా అందరిలా నడవగలను కదమ్మా" అన్నాడు నారాయణ చేతిలో రూపుదిద్దుకొంటున్నా బొమ్మ కాలు సవరిస్తూ.

"అలాగే లేరా" నవ్వుతూ తను తెచ్చిన వరన్నం ముద్దలు అనంతం నోటి కందించసాగింది.

అనంతం ఊహలలో భవిష్యత్తు అందమైన గాజు బొమ్మలా రూపు దిద్దుకుంటోంది.

మరికాసేపటికి లక్ష్మమ్మ, నారాయణ ఇద్దరూ ఉదయం ఉడకేసిన అంబలితో కడుపు నింపుకొని పక్కలపై మేనులు వాల్చారు.

నీటిబుడగ పాన్పుపై కలల కౌగిలి చిట్లిపోవడం ఎంతసేపని?

అనంతం ఊహాలోకం ఛిద్రువలై- శత సహస్ర శకలాలై- కాలుతున్న పెనంపై నీటి బిందువులా- ఆవిరైపోడానికి ఎక్కువకాలం పట్టలేదు.

చదువుకున్న పాఠాలలో అందంగా ఊరించిన అవకాశాలే స్వార్థపరుల చేతుల్లో ఎంత గమత్తుగా మారిపోతాయో- తనలాంటివారి జీవితాలలో ఎలా విషాగ్ని కీలలు రగిలిస్తాయో- తను చదువుకున్న చదువుకి, ఇపుడు తను చూస్తున్న లోకానికి మధ్య ఎంత అగాధముందో తెలుసుకొనే లోగానే ఉన్న ఒక్కగానొక్క పూరిగుడిసె కూడా ఇంటర్వ్యూల స్వర్గసీమల్లో మాడి మసై పోయింది.

ఏ తల్లినైతే తన రెక్కల నీడలో అలయం కట్టి ఆ గర్భగుడిలో దేవతలా ప్రతిష్ఠించాలనుకున్నాడో- ఆ కన్నతల్లి రెక్కల ముక్కలతోనే ఇంకా తన కడుపునింపుకోవడం అనంతానికి మరీ దుర్భరవేదనను కలిగిస్తోంది.

ఏనాటికైనా అన్నయ్య మంచి ఉద్యోగంచేసి తన కాళ్ళకు ఆపరేషన్ చేయిస్తాడు అని ఊహాలోకాలు నిర్మించుకొంటున్న నారాయణని తల్చుకొంటుంటే- తన అశక్తతకి, అసమర్థతకి తనమీద తనకే అసహ్యం కలుగుతోంది.

అందుకే.... అందుకే...

ఇంకా ఆ దేవతకు భారం కాలేక-

ఆ తమ్ముని కళ్ళలోని నిరాశానీడల్ని చూడలేక- స్థిరమైన ఉద్యోగం సంపాదించుకొన్న తరువాతగాని తిరిగి యింటి ముఖం చూడకూడదని దృఢంగా నిర్ణయించుకొని గడపదాటాడు.

అప్పటినుండి మొదలైంది అనంతం జీవితంలో అనంతమైన సంగ్రామం-

పదును కత్తిమీద జీవనయానం -

అంతే -

రోజుల్ని నెలలు, నెలల్ని సంవత్సరాలు మింగేస్తున్నాయి. కానీ అనంతం ఆశ ఆశలాగానే ఉండిపోయింది.

నుదుటమీద బాధారేఖల్ని గీస్తూ గీస్తూ విసిగిపోయిన ఆ విధాత పొరపాట్న ఎక్కడో ఓ అదృష్ట రేఖనికూడా గీసేసినట్లున్నాడు.

అందుకే గామోసు ఆ అపాయింట్‌మెంట్ ఆర్డర్!

అసలిప్పటికీ తనకి ఆశ్చర్యమే - 'కేవలం అప్లికేషన్ పెట్టగానే అపాయింట్ ఆర్డర్ పంపించేసే స్థితికి దేశం ఎప్పుడు ఎదిగిపోయింది?'-అని.

లేకపోతే -

యథాలావంగా 'మేనేజరు కావలెను' అని బాక్స్ నంబర్ ప్రకటన చూడటమేమిటి? ఆ నెంబర్‌కి అప్లయ్ చెయ్యడమేమిటి? అంతకన్నా ఆశ్చర్యంగా ఏకంగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ వచ్చేయడమేమిటి... ఇదంతా కలా? నిజమా?

అదికూడా కాదు తనని ఆశ్చర్యపరిచింది. ఏ ఊరైతే తనకు జన్మనిచ్చిందో అదే ఊరు మళ్లా ఇపుడు పునర్జన్మ ఇవ్వబోతోంది.

ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాడు - అందని చందమామల కోసం ఆశగా చేతులుసాచి ఎదురుచూసేకంటే అక్కడొచ్చే ఆ కొద్దిపాటి జీతంతోనే అందరూ సర్దుకుపోవచ్చని.

"పాఠకులు 'సెక్సు' కథలు తప్ప యింకేమీ చదవరు"

ఈ ఆరోపణకి మీ సమాధానం ఏమిటి? 10

వాక్యాల్లో రాసి - దాంతోపాటు మీ 'ప్యాన్' పోర్టు సైజు ఫొటో (యిష్టమైతేనే) జతచేసి, పేరు చిరునామా రాసి పంపండి - గడువు మార్చి 30 దాకా మాత్రమే! - వ్యక్తుల సంస్థల పేర్లు వదిలిపెట్టండి - మాకందిన జవాబుల్లో కొన్నింటిని ఎంపికచేసి వీక్లీలో ప్రచురిస్తాము! —— మీ "సమాధానాలలో" ప్రచురణ కానివాటిని త్రిప్పి పంపడం అసాధ్యం - కనుక ఉత్తర ప్రత్యుత్తరాలు వద్దని మనవి.

-ఎడిటర్

ఇంక ఆలస్యం చెయ్యలేదు. ఉత్సాహంగా బయలుదేరాడు.

ఆ ఊళ్లో బస్సు దిగుతూనే చిత్రమైన అనుభూతికి లోనయ్యాడు.

ఆత్మీయుణ్ణి అకస్మాత్తుగా చూచిన ఆనందపారవశ్యంతో తబ్బిబ్బవుతూ స్వాగతిస్తున్నట్లుగా మామిడి తోపులోని చెట్లు తలలూపసాగాయి.

తన ఆగమన వార్తని ఊళ్లోకి చేరవేయడానికేమో ఓ పిల్లతెమ్మెర తనని స్పృశిస్తూ ఊరివైపుగా సాగిపోయింది.

కుశలమడిగే మిత్రునిలా రాళ్ళచెఱువు చిఱుగాలి అలలతో దరహాసం చేసింది.

ఊరి పొలిమేరలోనే తనకు ఆహ్వానం పలికింది-"జ్యోతి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్"

గేటునుండి భవనం వరకు వరుసగా రెండు ప్రక్కలా పెంచబడిన అశోక వృక్షాలు-మధ్యగా 'కంకరరోడ్డు-కాంపౌండ్ అంతటా రకరకాల క్రోటన్స్ - గూలాబి, మందార మొదలగు పూలమొక్కలతో ఎంతో ఆకర్షణీయంగా ఉంది.

అక్కడ అడుగుపెట్టగానే ఏదో ఆత్మీయతాభావం అనంతాన్ని ఉక్కిరిబిక్కిరి చేయసాగింది.

నెమ్మదిగా డాబాలోనికి వెళ్ళాడు. అక్కడ ఓ గదిలో మిషన్లపై కొందరు కర్రలను బొమ్మలుగా మలుస్తున్నారు. ఇంకో గదిలో మరికొందరు నల్లటి ఛార్టులమీద ఈనెపుల్లలతోనూ, తాటాకు రేకులతోనూ 'అందమైన ప్రకృతి దృశ్యాలు' జిగురుతో అంటిస్తున్నారు.. మరొక ప్రక్క కొందరు వాటిని తాటాకుల బుట్టల్లో కాగితాల రద్దు మధ్య జాగ్రత్తగా పేక్ చేస్తున్నారు.

అక్కడ ఒక్కో అడుగు ముందుకు వేస్తుంటే ఆనందంతో గుండె జలదరిస్తోంది. 'నిండు పున్నమినాటి సముద్ర కెరటాల్లా' ఎదలో ఆనందతరంగాలు పెల్లుబుకుతున్నాయి.

"చూడు బాబూ దీని యజమాని ఎక్కడుంటారో కాస్త చూపెడతావా ?"

అనంతం-

ఒక వర్కర్‌ని అడిగాడు.

ఆ వర్కర్ ఒక గదివైపు చూపించి తిరిగి తన పనిలో మునిగిపోయాడు.

గాలిలో తేలుతున్నట్లుగా ఆ గదిని చేరుకున్నాడు. లోనికి అడుగు వేయబోయేముందు ఎందుకో గుండె చిత్రమైన అనుభూతికి లోనయ్యింది.

ఒక్క అడుగు -

ఒకే ఒక్క అడుగు -

అవును తనిప్పుడు తన ఆశల సాఫల్యానికి, తన జీవిత గమ్యానికి ఒకే ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.

తన తల్లి తనచుట్టూ నిర్మించుకొన్న ఆశల తీరానికి-

తమ్ముడు తనపై పెంచుకునే నమ్మకమనే శిఖరానికి-

కేవలం ఒకే ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.

నెమ్మదిగా అడుగు లోనికి వేశాడు.

అంతే -

ద్వారం దగ్గర చప్పుడుకు తలతిప్పి చూసాడు యజమాని - కాదు నారాయణ -

"అన్నయ్యా" ఎన్ని యుగాల దూరాన్నో ఛేదిస్తున్నట్లుగా అరచి గబగబా వీల్‌ఛైర్‌తో అనంతం దగ్గరకు వచ్చి అమాంతంగా అల్లుకుపోయాడు నారాయణ.

* * * * * *

చందనపు అగరుబత్తి సువాసన గదంతా మెత్తగా పరుచుకుంటోంది.

ఇన్నేళ్ళ ఎడబాటు అనే అగాధాన్ని గతమనే వంతెనతో దాటడానికి ప్రయత్నిస్తున్నాడు నారాయణ.

"అన్నయ్యా! నువ్వేమో ఏదైనా ఉద్యోగం వస్తేగానీ ఇంటికిరానని పట్టుదలతో ఇల్లు విడిచి వెళ్ళిపోయావు. నీకు ఉద్యోగం దొరకలేదనే దిగులుతో సగమైన అమ్మకు నీ ఎడబాటు మరింత దిగులు కలుగజేసింది. దాంతో మంచమెక్కిపోయింది. ఇంత నీకు తెలుసుకదా నేనో అవిటివాణ్ణి... ఇల్లెలా గడుస్తుంది?

అప్పటివరకు ఊసుపోతకు నేను చేసిన బొమ్మలన్నీ ఒక రోజు పెద్ద బజారు సెంటర్లో పెట్టాను.

నా అవిటితనం చూసి జాలేపడ్డారో? మన లేమితనం చూసి మనసులే కరిగాయో? కాక నిజంగానే నా బొమ్మలు

రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కంది సూచనలని గమనించ కోరుతున్నాము

రచనలు కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్ పెన్‌తో రాయాలి కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం

రచనలు స్వంత రచనలై ఉండాలి అనువాదాలు అనుసరణలు, కాపీ రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటే పంపాలి

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి

కథల పరిశీలనకి 1-2 నెలలు, నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన కవరు జత పరచి పంపాలి లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయే వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం లేదు

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం

ఉత్తరాలు తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు

పరిశీలనకి పంపే రచనలని "సంపాదకులు ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ - 520003" అనే చిరునామాకి పంపాలి కవరు పైభాగంలో శీర్షిక పేరు రాయటం మంచిది

– సంపాదకుడు

వాళ్ళని ఆకర్షించాయో? సాయంత్రము య్యేసరికి చాలా బొమ్మలు అమ్ముడుపోయాయి.

అలా అనుకోకుండా నాకో ఆధారం దొరికింది. ఎలాగో అమ్మకి ఇంత గంజి పోయ గలుగుతున్నాను.

అదే సమయంలో ఒక రోజు.....

అవును ఆ రోజు ఇంకా నా కళ్ళముందు మెదులుతూనే ఉంది...” అంటూ చెప్పనారంభించాడు నారాయణ ఎదురుగా గోడకు వేలాడుతున్న లక్ష్మీదేవి, గణపతి పటాల మధ్యనున్న ‘సీనరీ’ వైపు చూస్తూ.

* * * * * * *

ఆ రోజు నారాయణకి తెలీదు మరి కొన్ని గంటల్లో తన జీవిత నౌక ఓ అనుకోని మలుపు తిరగబోతోందనీ, శిశిరం అంచుల్లో ఉన్న జీవితవనానికి వసంతం ఆసన్నమయిందనీను.

సూర్యోదయంతోనే పనిముట్లను ముందేసుకొని ఓ కర్రని చేతిలోకి తీసుకున్నాడు నారాయణ.

ఏ బొమ్మను మలచాలనుకున్నాడో? ఏ ఆకృతి అతని చేతిలో జీవం పోసుకోనుందో? మరి-

చేతులు పనిచేసుకుపోతున్నాయేగాని ఏ ఆకారము అతనికి సంతృప్తి నివ్వలేకపోతున్నాయి. అలా ఆచేతులు పనిచేసి చేసి అలసిపోయాయి. చేతిలో కర్ర క్రమంగా చిన్నదై పోయి అస్తిత్వం కోల్పోయింది. మరో ప్రక్క ఆ కర్ర రద్దు మాత్రం పేరుకుపోయింది.

చేతిలో పనిముట్లు ప్రక్కన పడేసి విశ్రాంతి తీసుకొంటున్నట్లుగా ఉండిపోయాడు. ఆలోచనలో మునిగిపోతూనే చేత్తో రద్దును అలా అలా పేరుస్తున్నాడు.

కొన్ని సెకన్లు నిముషాల్ని తరిమాయి. విసుగుతో ప్రక్కకు తిరగబోయిన నారాయణ కళ్ళు ఆశ్చర్యంలో వెడల్పయ్యాయి. యధాలాపంగా తను పేర్చిన అరద్దే ఓ ఆకారాన్ని సంతరించుకొంది.

అంతే-

కారు మె యిలుగప్పిన గగన సీమలో మెరిసిన శంపాలతలా తటిల్లున ఓ మెరుపు మెరిసింది నారాయణ బుర్రలో.

గబగబా పాక్కుంటూ లోనికి వెళ్ళి బొమ్మలను పేక్ చేయడానికని ఉంచిన ఓ అట్టలాంటి కాగితాన్ని, తుమ్మ జిగురును తీసుకువచ్చాడు.

ఏ జన్మలో ఎన్ని పగళ్ళు, ఎన్ని రాత్రులు ధారపోస్తే అబ్బిన కళా నైపుణ్యమో, లేకే ఏ పూర్వజన్మ సుకృతఫలమోగాని ఆనాడు ఆ చేతిలోకి అప్రయత్నంగా వచ్చి నిలిచింది.

ఆ అట్ట పై తుమ్మ జిగురుతో కర్ర రద్దును అంటించసాగాడు.

ఓ కొండపై గుడిగోపురం- దాని ముందు కళ్యాణ మండపం- దాని ముందు చిరుగంటలతో ధ్వజస్తంభం- కొండపాదాలు కడుగుతున్నట్లుగా సాగే సెలయేరు- ఆ ఏటి కల్లవతల కొండల నడుమ తొంగి చూసే సూర్యుడు- అద్భుతమైన దృశ్యం ప్రాణం పోసుకుంది.

సరిగ్గా ఈ చర్యనంతటిని గమనించాయి రెండు కళ్ళు- ఎదురుగా ఉన్న ఇంటికిటికీలో నుండి. ఆ కళ్ళు ఓ బ్యాంక్ మేనేజరు రంగనాథ్‌గారివి.

* * * * * * * *

.“...... అలా రంగనాథ్‌గారి ఆశీర్వాదంతో ప్రారంభమైన ఈ కుటీరపరిశ్రమ ఈనాడు ఈ స్థితికి చేరుకుంది.... అన్నయ్యా! ఇక్కడ ఇంత జరుగుతున్నా నీవు లేని లోటు మమ్మల్ని అనుక్షణం పీడిస్తూనే ఉంది. అమ్మ సంగతైతే మరి చెప్పనక్కర్లేదు... రోజులో ఎప్పుడు చూసినా అమ్మ నోటి వెంట నీ మాటలే విన్పిస్తాయి. కానీ నువ్వెక్కడున్నావో తెలిస్తే కదా నీకు తెలియజేయటానికి? ఎప్పుడైనా నువ్వు నాకు వీలైనప్పుడు ఎంతో కొంత డబ్బు ఎం.ఒ. చేసే వాడివి. కానీ ఏ పోస్ట్ మాస్టర్ కేరాఫ్ కో ఉండేది నీ అడ్రసు. అయినా ఆశ చావక ఆ పోస్ట్ మాస్టర్‌కి వ్రాసినా నీ చిరునామా మాత్రం తెలిసేది కాదు.

ఓ ప్రక్క వ్యాపారం పెరుగుతోంది. ఆర్డర్లు పెరుగుతున్నాయి. బ్యాంకువారి సాయంతో కొత్త మిషన్లు కూడా వచ్చి చేరాయి. ఈ పనంతా నేను చూసుకోవడం కష్టమైపోతోంది. అందుకే మన లైపు మాస్టారి సాయంతో ‘మేనేజరు కావలెను.’ అని బాక్స్ నంబర్‌తో ప్రకటన ఇచ్చాను. అలా వచ్చిన దరఖాస్తులు చూస్తుంటే నీ దరఖాస్తు కనబడింది. అది చూచి మేము ఎంత సంతోషపడ్డామో మరి చెప్పలేను. అమ్మ ఆనందానికైతే ఆ రోజు నిజంగా ఆకాశమే పట్టలేదనిపించింది. వెంటనే లైపు మాస్టారి సాయంతో ఏకంగా నీకు అపాయింట్‌మెంట్ ఆర్డరే పంపించేసాను. అలా అయినా నువ్విక్కడకు వస్తావనే ఆశతో-



దేశాధ్యక్షుడి భార్య అలక

మన ఆడపడుచులు భర్త మీద అలిగో, వేరే కారణం చేతనో పుట్టింటికి వెళ్ళటం, అది పది మందికి తెలిసి నోళ్ళు నొక్కుకోవటం మనకు ఎదురయ్యే అనుభవాలే. అవి శృతిమించితే తప్ప వార్తల్లో కెక్కవు. కాని ఒక దేశాధ్యక్షుడి భార్య అలిగిందంటే ఆ విషయం వార్తల్లో కెక్కకుండా ఎలావుంటుంది?

అర్జెంటీనా అధ్యక్షుడి సతీమణి జులేమాయొ మా భర్తపై అలిగి భవనం వదిలేసి వచ్చిందట. అధ్యక్ష భవనంలో తన ప్రతి కదలికపై నిఘా తనను విపరీతంగా బాధిస్తోందని, తన జీవితం ముళ్ళ మీద వున్నట్లుందని ఆమె వాపోయిందట. ఇవన్నీ సర్దుకుపోదామన్నా తన భర్త చేసే ‘చిలిపి’ పనులు తనను యిబ్బందికి గురిచేస్తున్నాయంటోందామె. స్త్రీ వ్యామోహంలో పడి కొట్టుమిట్టాడుతున్న భర్తతో కాపురం చేసే కంటే తప్పుకోవటమే మంచిదనుకుని అధ్యక్ష భవనం నుంచి బయటకు వచ్చేసిందట. ఇన్నాళ్ళూ గుట్టుగా సంసారం చేసుకున్న మనిషి యిప్పుడిలా బయట పడిందంటే భర్తగారి వ్యవహారం బాగా ముదిరి పోయి వుంటుంది.

వింతేమిటంటే యీమె యిలా బయటకు రావటం యిదే ప్రథమం కాదట. గతంలో రెండుసార్లు విడాకులిచ్చి పుచ్చుకున్నారట వీరిద్దరూ. మరిప్పుడు బయటకు వచ్చినామె మళ్ళీ వెళ్ళకుండా వుంటుందంటారా?

గడుగ్గాయి గడియారం

దూర ప్రయాణాలు చేసేటప్పుడు డ్రయివర్లకు ఎంత మత్తుగా వుంటుందో చెప్పలేం నిద్ర ఆపుకునేందుకుగాను అనుభవజ్ఞులయిన డ్రయివర్లు అప్పుడప్పుడూ బళ్లు ఆపుచేసి కాస్తంత విశ్రాంతి తీసుకుంటూంటారు కానీ రైల్వే డ్రయివర్లు ఈ విధంగా చేయడానికి వీలుకాదు మరి రైలు డ్రయివర్లు నిద్రమత్తును ఆపుకోడానికి ఏం చెయ్యాలి? డ్రయివర్లు కాస్త ఏమరుపాటు ప్రదర్శించినా వందలాది ప్రాణాలు ప్రమాదంలో పడతాయి కదా. మాస్కోలోని రైల్వే ఇంజినీర్ల కేంద్రం శాస్త్రజ్ఞులు యీ చిక్కు సమస్యకు చక్కని పరిష్కారం కనిపెట్టారు.

రైలు డ్రయివర్ల నిద్ర పోగొట్టే లేపే అలార్మ్ గడియారాన్ని ఈ శాస్త్రజ్ఞులు రూపొందించారు ఈ యంత్రం డ్రయివర్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే వుంటుంది. నిద్ర పోకుండా నివారిస్తూనే వుంటుంది చర్మం తాలూకు విద్యుత్ నిరోధక స్పందనల్లో వచ్చే మార్పులను నియంత్రించే యీ యంత్రం, జోగుతున్న డ్రయివరుగారి చెవిలో కుయ్యి మంటుంది నిజానికి జరిగేదిదీ– మనిషి నిద్ర పోయేటప్పుడు విద్యుత్ నిరోధక స్పందనల్లో ఎగుడు దిగుడులు మారిపోతాయి అది ఈ యంత్రం దృష్టికి రావడంతోటే అలార్మ్ మోగిస్తుంది అప్పటికీ డ్రయివరు నిద్రమత్తును వదుల్చుకోలేకపోతే ఎనిమిది సెకన్ల తర్వాత ఆటోమేటిక్ బ్రేక్ పనిచేసి బండి ఆగిపోయేలా చేస్తుందీ గడుగ్గాయి గడియారం

ఇంకొక్క విషయం.... అన్నయ్యా ఇదంతా నీదే.... ఇక నుండి నువ్వే దీనికి యజమానివి. నేను ఇక మీదట ఇక్కడ కేవలం పనివాడ్ని మాత్రమే....." ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ చెప్పకుపోతున్నాడు.

సరిగ్గా అదే సమయంలో కేరేజి తీస్కుకొని వచ్చింది లక్ష్మమ్మ.

"అమ్మా ఎవరొచ్చారో చూడు." ఆనందంతో చిన్న పిల్లాడిలా కేకవేస్తూ అన్నాడు నారాయణ.

ఒక్క క్షణం కుర్చీలో కూర్చుని ఉన్న వ్యక్తివైపు తేరిపార చూసింది.

అంతే! ఆమె మనసుపొరల నుండి ఓ ఉత్తుంగ తరంగంలా ఎగసిన వాత్సల్యపు వెల్లువ ఆమెను ఊపిరి తీసుకోనీయలేదు.

"బాబూ!" అంటూ ఝంఝామారుతంలా అనంతాన్ని చేరుకుంది.

"అనంతం... ఎన్నాళ్ళకు చూస్తున్నానురా నిన్ను. ...... ఇన్నాళ్ళకు ఈ అమ్మను చూడాలనిపించిందా? అయ్యో నా తండ్రీ ఎంతలా చిక్కిపోయా

అనంతం.

వురా. .." ఆనందార్ణవపుటల లో తేలియాడుతూ అప్యాయంగా బుగ్గలు నిమరసాగింది.

అనంతానికి కళ్ళలో సన్నిటి కన్నీటి పొర- ఎందుకో అక్కడ ఇమడలేక పోతున్నాడు. మనసులో ఏదో మూల ఏదో కదలిక. ఆత్మన్యూనతా భావంతో మనసు గొంగళి పురుగులా ముడుచుకుపోతున్న భావన...

అంతవరకు తను ముచ్చటపడిన బొమ్మలే తనని వికృతంగా వెక్కిరిస్తున్నట్లు-

జీవితంలో చాలా భాగం ధారపోసి సంపాదించుకొన్న డిగ్రీ సమ్మెటగా మారి తలపై బలంగా మోదుతున్నట్లు- అనిపించసాగింది.

ఏ నందనాన్ని వెతుక్కుంటూ ఆశల్ని కలల్ని మోసుకొని ఇంతదూరం వచ్చాడో? ఆ అనందమే అడుగుపెట్టలేని కంటక వనంలా కనిపించసాగింది.

డిగ్రీ నమ్ముకొని ఎండమావులవెంట పరుగుతీసే అనుభవం-

ఖాళీపొట్టనొకచేత, పని చూపించలేని డిగ్రీ నొకచేత పట్టుకొని అరిగిన చెప్పులతో రోడ్లు కొలిచిన నిస్సహాయత-

నారాయణ కార్యదీక్షముందు సూర్యుని ముందు వెలవెలబోయే దీపం బుడ్డిలా తెలతెలబోతోంటే-

ఇదీ అని చెప్పలేని ఓ అయోమయపు స్థితిలో ఉన్నాడు.

అది తన అశక్తతపట్ల జాలితో కూడిన నిస్పృహో లేక తన కుటుంబం తనూహించుకున్నంత దుర్భర దారిద్ర్యంలో లేనందుకు ఎగసిపడే సంతోష తరంగమో మరి.

ఇంతకాలం తరువాత కలుసుకొన్న కొడుకుపై ఆ తల్లి కురిపిస్తున్న ప్రేమామృత ధార ఒకవైపు-

తమ్ముడి హృదయంలో పెల్లుబుకుతున్న మమతల వెల్లువ ఒకవైపు-

ఆ రెంటికీ నడుమ 'గానుగలోనూనె గింజ'లా నలిగిపోతున్న మనసుతో తను

కాలమెలా గడిచిందో తెలియదు. సూర్యుడు ఆ నాటి దినచర్యలో చివరిదైను కొచ్చేశాడు.

నారాయణ వర్కర్సుతో మాట్లాడుతున్నాడు.

లక్ష్మమ్మ రాకరాక వచ్చిన కొడుక్కి ఎన్నెన్నో చేసి పెట్టాలని ఇంటికి వెళ్లింది.

అనంతం బేగ్ అందుకొని నెమ్మదిగా ముందుకు అడుగులేశాడు.

ఉదయం తను చూసిన ముచ్చటపడిన గులాబీలు, మందారాలు, క్రోటన్స్.. అన్నీ..అన్నీ...వెనక్కి వెళ్లిపోయాయి.


గేటు దగ్గర నిలబడి ఒక్కక్షణం డాబా వైపు చూశాడు. కళ్లలో గిర్రున నీరు తిరిగింది.

అంతే- జాంబవంతుని అంగలతో ఆ ప్రదేశాన్ని వదిలేశాడు.

అనంత ం మనసు ఇపుడు 'దీర్ఘకాలం పోరాటం చేసి ఓడిపోయిన రాజు'లా నిర్వేదంగా ఉంది. 'జీవన సమరంలో అలసిపోయి కొత్తగా మారిన వేదాంతి' లాగానూ ఉంది.

అతనికిపుడు హాయిగా ఉంది. కొండంత బరువును దించుకున్నట్లు తేలికగానూ ఉంది.

భుజానికి వేలాడుతున్న బేగ్‌తో నడుస్తున్నాడు అనంతం తనకే తెలియని జీవిత గమ్యం వెతుక్కుంటూ శూన్యంలోకి..... అనంతంలోకి.....




టిట్ ఫర్ టాట్ 44 ఫలితాలు

– ముద్దిస్తానంటే వద్దంటావేం?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదేతుది నిర్ణయం.

19-3-'90 తేదీలోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!



లక్కీ పేర్లు:

ఎ గోవిందరావు (పలాస), మానస (వరంగల్), కె రామకృష్ణ (తిమ్మరాజుపాలెం), కె ఎస్ కృష్ణప్రసాద్ (మానేపల్లి), ఎస్ వి పద్మ (విశాఖపట్నం), సి హెచ్ కృష్ణమోహన్ (హైదరాబాద్), కె వి శర్మ (పాదలాడ), జి శ్రీదేవి (చించువాడ), రాధారాణి (తాళ్ళపూడి) బి హెచ్ శ్రీనివాసరావు (అనకాపల్లి), శ్రీనుబాబు (పూనా), ఎం సుధాకర్ (విజయవాడ)

"ఓడిపోయినా, విమానం కావాలంటే ఎట్లాగయ్యా!"

★ రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"నార్తిండియా మీద రాళ్ళవాన కురిపిస్తా!"

– కె. వి. వేదవల్లి (మంటాడ)

★ రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"ఏనుగు చచ్చినా, బ్రతికినా వెయ్యివరాలు కదా!"

– కె. ఎస్. ఎన్. శర్మ (కాకినాడ)

మరికొన్ని వాగ్బాణాలు:

"నేనివ్వమన్నది ఎయిర్‌బస్- 320 విమానమేగా!"

– ఒ ఆర్కే రావ్ (మద్రాసు)

"ఈ రాజకీయాలకన్నా 'పైలట్' ఉద్యోగమే హాయి!"

– కె పన్నీ (అనకాపల్లి)

"మరే! గుర్రం గుడ్డిదైనా దాణాకేం తక్కువలేదుగా!"

ఎ వి ఆర్ పి (నెల్లూరు)

సీరియల్

వజ్రసంకల్పం

సాతేవాహన

(గత సంచిక తరువాయి)

ఆమె చీకట్లో కళ్ళు తెరిచి పెట్టుకుని చూస్తూనే వుంది.

చీకటి తప్ప ఆమె కళ్ళకేమీ కనిపించ డంలేదు.

చీకటి!

కళ్ళల్లో ప్రవేశించి గుండెల్లోకి పోయిగా దిగిపోతున్న చీకటి.

మనసుని కల్లోల రహితంగా ప్రశాంతంగా వుంచుతున్న చీకటి.

హఠాత్తుగా ఆమె వులిక్కిపడింది.

చటుక్కున తలపైకెత్తి భయ విహ్వలంగా చూసింది.

గాల్లో ఎగుర్తూ సన్నని - అతి సన్నని దీపాల్లా కనిపించాయా రెండూ!

మిణుగురు పురుగులు.

చెట్టపట్టా లేసుకుని ఆ చీకటి గదిలో గాల్లో నాట్యం చేస్తున్న రెండు చిన్న చిన్న నక్షత్రాలు.

వాటిని చూస్తూనే ఆమెకు గుండె ఆగి పోయినంతపనైంది.

వాటికేసే అలా కళ్ళు పెద్దవిచేసి చూస్తుం డగానే అవిరెండూ గాల్లో ఎగురుకుంటూ ఆమెకేసి రివ్వుమంటూ దూసుకొచ్చాయి.

అంతే!

రెండు చేతుల్తోనూ కళ్ళుగట్టిగా మూసు కుని ఒక్క పెట్టున కేకవేసిందామె.

గుండెలు ఝల్లుమనిపించే వికృతమైన కేక.

ఆ కేక ఆ గదిలో నాలుగు గోడలమధ్య ప్రతిధ్వనించి గది గోడలు దాటి కారిడార్లోకి వినిపించింది.

ఆమె కేకలు అలా కారిడార్లోకి నిర్విరా మంగా వినిపిస్తూనే వున్నాయి.

*** *** ***

పింకీ గొంతు సవరించుకుంటుండగానే డాక్టర్ మార్గరెట్ గది తలుపులు భళ్ళున తెరుచుకున్నాయి.

ఆ ఇద్దరూ వులిక్కిపడి అటు తిరిగి చూశారు.

గుమ్మంలో నర్సు వగరుస్తూ నిలబడి వుంది.

"ఏమిటి ఏమైంది?" డాక్టర్ మార్గ రెట్ ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"నీలిమ....నీలిమ డాక్టర్!"

పింకీ మరోసారి వులిక్కిపడింది.

"ఆ, ఏమైంది నీలిమకు?" అడిగింది డాక్టర్ మార్గరెట్.

"ఏమైందో తెలీదు డాక్టర్! ఒక్కటే పిచ్చికేకలు పెడుతోంది. ఎవరు సముదా యించినా వినడంలేదు."

ఆ మాట వింటూనే డాక్టర్ మార్గ రెట్ చివాల్న తన రివాల్వింగ్ చైర్లోంచి లేచి నిలబడింది.

"ఆల్‌రైట్! లెట్స్‌గో!"

పింకీ ఆమె వెంటే పరిగెత్తింది.

వాళ్ళు వెళ్ళేసరికి నీలిమ ఇంకా పిచ్చి కేకలు పెడుతూనే వుంది. ఇద్దరు నర్సులు ఆమెని పట్టుకుని ఎంత సముదాయించినా వినడంలేదు.

డాక్టర్ మార్గరెట్ చరచరా అక్కడి కెళ్ళింది.

"ఆమెని వదలండి", ఆజ్ఞాపించింది.

ఇద్దరు నర్సులూ ఆమెని ఒక్కసారిగా వదిలేశారు.

అయితే అప్పటికీ ఆమె అరవడం మాన లేదు.

డాక్టర్ మార్గరెట్ ఆమెనోసారి పరిశీ లనగా చూసింది.

"సిస్టర్!"

"యస్ డాక్టర్!"

"మార్థియా!"

"యస్ డాక్టర్!" నర్సు వెంటనే అక్క డ్నించి పరిగెత్తింది.

నీలిమ అరుస్తోంది. అరుస్తూనే ఏదో అంటోంది.

డాక్టర్ మార్గరెట్ ముందుకంటా వంగి ఆమె ఏం చెబుతోందో వినడానికి ప్రయత్నిం చింది. ఆమె కనుబొమ్మలు ముడివడ్డాయి.

మి...ణు ...గు...రు...పు... రు...గు... లు...

నీలిమ చెబుతున్న మాటలు క్యాచ్‌చేసి నిటా రుగా అయ్యింది.

డాక్టర్ మార్గరెట్‌కి తెలుగు మాట్లాడం రాదు. కానీ, తెలుగు అర్థం చేసుకోగలదు.

"ఏం చెబుతోంది డాక్టర్?" ఆత్రంగా అడిగింది పింకీ.

డాక్టర్ మార్గరెట్ ఏదో ఆలోచనాయేం తలో సిస్టర్ మార్థియా సిరెంజ్‌తో తిరిగొ చ్చింది. డాక్టర్ మార్గరెట్ సిరెంజ్ అందు కుని చకచకా నీలిమకు ఇంజెక్షనిచ్చి కొద్ది సేపు అలాగే చూస్తూ నిలబడిపోయింది.

చూస్తుండగానే నీలిమ క్రమంగా అర వడం మానేసి గాఢనిద్రలోకి జారిపోయింది.

"సిస్టర్!"

"యస్ డాక్టర్?"

'ఈ అమ్మాయిలా అరవడం ఇదే మొద టిసారికదూ?'"

"యస్ డాక్టర్!"

డాక్టర్ మార్గరెట్ సాలోచనగా తలూ పింది.

"ఏమైంది డాక్టర్?" జరుగుతున్నదే మిటో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ అడిగింది పింకీ.

డాక్టర్ మార్గరెట్ ఆమె వైపు తిరి గింది.

"మిణుగురు పురుగుల గురించి నీకేమైనా తెలుసా?!" అర్థం కానట్టు చూసింది పింకీ.

డాక్టర్ మార్గరెట్ తలూపింది.

"మిణుగురు పురుగులకీ ఈమెకీ ఏదో

ఇంతవరకూ సాగినకథ -: 26 విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగి లిన బీడు భూమిలో దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. వజ్రపాణిని దెబ్బతీసేందుకు విశ్వధరవర్మ ఎదురు చూస్తుం టాడు. జైలర్ సత్యం కూతురు పింకీ జూడా ద్వారా వజ్రపాణి దగ్గరున్న వజ్రం గురించి తెలుసుకొని మణిపురం కొండల్లో వున్న అతని హవేలీకి పయనమ వుతుంది. వజ్రపాణివల్ల మానసికంగా దెబ్బతిన్న నీలిమకు అతనిపై ప్రతీకారం తీర్చుకుంటానని అభయమిస్తుంది.

సంబంధం వుంది. ఈమె ఎందుకిలా అరిచిందో అర్థం చేసుకో గలిగితే మూసుకుపోయిన ఈమె మస్తిష్కపు ద్వారాల తాళం చెవి మనకు దొరికినట్లే. ఆల్ రైట్, పద! నువ్వు చెప్పదల్చుకున్న ఆ భయంకరమైన కథేమిటో విందాం," అంటూ మళ్ళీ తన గదివైపు దారితీసింది.

పింకీ విస్మయంగా చూస్తూ కాస్సేపు అక్కడే నిలబడిపోయి గాఢనిద్రలో మునిగివున్న సీరిమకేసి చూసింది.

మిణుగురు పురుగులు!

ఆమెకేమీ అర్థం కాలేదు.

ఒకసారి తల విదిలించి డాక్టర్ మార్గరెట్ ని అనుసరించింది.

మిణుగురు పురుగులు!

డాక్టర్ మార్గరెట్ గదికి వెళ్ళగానే ఆవిడ తాపీగా తన రివాల్వింగ్ ఛైర్లో కూర్చుని పింకీవైపు చూసింది.

"ఆల్ రైట్, ఇక సీరిమ కథ చెప్పు!" అంది.



16

వర్మాక్యూటిక్ జిర్కోనియా ఇండస్ట్రీస్, ప్రైవేట్ లిమిటెడ్

అత్యంత ఆధునాతనమైన ఆ మూడం తస్తుల భవనంమీద నియాన్ సైన్స్‌లో ఆ ఇంగ్లీషు అక్షరాలు దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి. పింకీ ఆ భవంతి గేటుముందు కారాపి ఓసారి ఆ నియాన్ సైన్స్ వైపు పరిశీలనగా చూసి గేట్లోంచి కారు ముందుకు పోనిచ్చింది.

గేటుకవతల సెక్యూరిటీ సెల్ ముందు ఖాకీ యూనిఫాంలో కూర్చున్న గార్డ్ ఆమె కారుని చూస్తూనే లేచి వచ్చి వినయంగా సెల్యూట్ చేశాడు. పింకీ అక్కడికి యాక్సిడెంట్లో డామేజ్ అయిన కార్లో రాలేదు. ప్రభు సమకూర్చి పెట్టిన తళతళలాడిపోయే ఫారిన్ కార్లో వచ్చింది.

"లోపలికి వెళ్ళాలంటే గేట్ పాస్ రాయించుకోవాలి మేడం," వినయంగా అన్నాడు గార్డ్.

"ఆల్ రైట్ రాయించుకురా", ఆజ్ఞాపూర్వకంగా అంది పింకీ.

"సారీ మేడం అది నాడ్యూటీ కాదు."

"ఏమిటి నీ డ్యూటీ?"

"గేటు దగ్గర కావలా కాయడం."

పింకీ అందంగా నవ్వింది.

"గుడ్. వెరీ ఎఫిషియంట్."

"థాంక్యూ మేడం", గార్డు మరోసారి సెల్యూట్ కొట్టి వెళ్ళి తన స్థానంలో కూర్చు న్నాడు.

పింకీ కారు దిగి సెక్యూరిటీ సెల్ లోకి నడిచింది.

"యస్ ప్లీజ్!" అన్నాడు సెక్యూరిటీ ఆఫీసర్.

"గేట్ పాస్ కావాలి."

"ఎవర్ని కలుసుకోవాలో చెప్పండి."

"శక్తిధర్ని!"

సెక్యూరిటీ ఆఫీసర్ ఆమెని కొంచెం ఆశ్చర్యం నిండిన కళ్ళతో చూశాడు. తమ బాస్‌ని ఎవరూ అలా పేరుపెట్టి గౌర వసూచకం లేకుండా పిలవరు. అలాంటిది అమ్మాయి.....

సెక్యూరిటీ ఆఫీసర్ అసంకల్పితంగా ఆమెని పరిశీలనగా చూశాడు.

పింకీ అట్టహాసంగా అలంకరించుకోలేదు. లేత నీలంరంగు చీరకట్టుకుని సింపుల్‌గా తయారై వచ్చింది. నుదుట సన్నని బొట్టు, కళ్ళకు నల్లనికాటుకా, మెళ్ళో ఒంటి పేట ముత్యాల హారం, చెవులకు సాదాసీదా రింగులూ వున్నాయి. వాటన్నింటినీ మించిన అలంకారం ఆమె చిరునవ్వు. సెక్యూరిటీ ఆఫీసర్ ఆ చిరునవ్వు చూసి పడిపోయాడు.

"అపాయింట్ మెంటుందా?" బయట నిలబడున్న ఫారిన్ కారుకేసి చూస్తూ అడి గాడు.

"వాట్ నాన్సెన్స్! అపాయింట్ మెం టుందో లేదో మీకనవసరం. అది మీపని కాదు. గేట్ పాసు రాసివ్వనవసరంలేదు. మర్యాద కోసం గేట్ పాస్ యిమ్మన్నాను. గేట్ పాస్ లేకుండానే తిన్నగా లోపలికెళ్ళిపోగలను" చిరుకోపం ప్రదర్శిస్తూ అంది.

వజ్రసంకల్పం

సెక్యూరిటీ ఆఫీసర్ కొంచెం తటపటా యించాడు.

ఈ అమ్మాయి అతన్ని కొద్దిగా ఇర కాటంలో పడేసింది. గేట్ పాస్ కోసం వచ్చిన వాళ్ళని అపాయింట్ మెంటుందా అని ప్రశ్నిస్తే వుందోలేదో చెప్పేస్తారు. అప్పుడు వాళ్ళని లోపలికి పంపాలో లేదో నిర్ణయిం చుకుని గేట్ పాస్ రాసిస్తాడు. ఎవరూ ఇలా ఇంతవరకూ ఎదురు తిరిగి మాట్లాడలేదు.

అయినా, ఆమె చెప్పింది కరెక్టే. అపా యింట్ మెంటుందో లేదో చూడ్డం నిజానికి తన పనికాదు. ఆ విషయం రిసెప్షనిస్టు చూసుకుంటుంది. లోపలికెవర్ని పంపాలో ఎవర్ని పంపకూడదో నిర్ణయించి గేట్ పాస్ రాసిచ్చేంతవరకే తనపని.

సక్కనే టెలిఫోనుంది. కావలిస్తే ఏ క్షణంలోనైనా రిసీవరెత్తి రిసెప్షనిస్టుని కన్స ల్టుచేసి ఈ అమ్మాయికి అపాయింట్ మెం టుందో లేదో కనుక్కోవచ్చు. కానీ, అందు వల్ల ఆ అమ్మాయిని అవమానించినట్లవు తుంది. అందులోనూ ఈవిడగారు బాస్‌తో బాగా పరిచయం వున్నదాన్లా మాట్లాడు తోంది. అయినా తనకెందుకు. ఫారిన్ కార్లో వచ్చిన అందమైన అమ్మాయికి గేట్ పాసి వ్వడంలో ఏం తప్పుంది?

సెక్యూరిటీ ఆఫీసర్ భుజాలెగరేశాడు.

"ఆల్ రైట్. ఎమిలీ! వీరికీ గేట్ పాస్ రాసివ్వు," తనపక్కనే కూర్చున్న అమ్మా యికి ఆజ్ఞ జారీచేసి తన పన్లో తనుముని గిపోయాడు.

ఆ అమ్మాయి పింకీ వివరాలు రాసు కుని గేట్ పాస్ రాసిచ్చింది.

"థాంక్స్!" కొంచెం కటువుగా అంటూ ఆమె చేతుల్లోంచి గేట్ పాస్ దాదాపు లాక్కు న్నంత పనిచేసి చరచరా తనకారువైపు నడి చింది పింకీ.

"బ్యూటిఫుల్! ఆ అమ్మాయి బాస్ గర్ల్ ఫ్రెండై వుంటుందంటారా సార్?" సెక్యూ రిటీ ఆఫీసర్ నుద్దేశించి అడిగింది ఎమిలీ.

సెక్యూరిటీ ఆఫీసర్ ఆమెని చురచురా చూశాడు. అలాంటి ప్రశ్నలు వేయకూడదన్న భావం అతని కళ్ళల్లో గోచరిస్తోంది. ఎమిలీ నవ్వుకుంటూ అప్పటిదాకా తను చదువు కుంటూ కూర్చున్న రొమాంటిక్ నవల్లోకి మళ్ళీ తలదూర్చింది.

పింకీ కారుని పార్కింగ్ స్పేస్‌లో నిల బెట్టి కిందికి దిగి హుందాగా బిల్డింగ్ లోకి నడిచింది.

"యస్, వాట్ కెనైడూ ఫర్ యూ?" రిసెప్షన్ కౌంటర్లోని అమ్మాయి తియ్యగా ప్రశ్నించింది.

"శక్తిధర్ని కలుసుకోవాలి."

"అపాయింట్ మెంటుందా?"

"నాప్‌టి అపాయింట్ మెంట్! లేదు!"

"అయితే బాస్ మిమ్మల్ని చూడకపో వచ్చు."

"చూస్తాడు."

"అయితే మీరాయన సెక్రటరీతో మాట్లా డాల్సి వుంటుంది."

"సెక్రటరీ ఎక్కడ?"

"ఆ గదిలో వుంటారు."

"తనని కలుసుకోవడాని క్కూడా అపా యింట్ కావాలా?"

"అవసరం లేదు."

"థాంక్ గాడ్," అంటూ పింకీ సెక్రటరీ గదిలోకి నడిచింది.

"యస్ప్లీజ్?" అడిగింది సెక్రటరీ.

"శక్తిధర్ని కలుసుకోవాలి."

"అపాయింట్ మెంటుందా?"

"లేదు"

"సారీ, ఆయన బిజీగా వుంటారు."

"ప్రస్తుతం ఎవరితోనైనా కాన్ఫరెన్స్‌లో వున్నాడా?"

"లేరు."

"దట్సాల్ రైట్. మీ ఇంటర్ కామ్‌లో కాంటాక్ట్‌చేసి నేనొచ్చానని చెప్పండి."

"నేను అంటే?"

"పింకీ."

సెక్రటరీ ఆమెకేసి ఒక్కక్షణం తేరిపారా చూసి ఇంటర్ కామ్ బటన్ నొక్కింది.

"యస్?" గంభీరమైన కంఠస్వరం విని పించింది.

"సర్, మిమ్మల్నెవరో చూడాలంటు న్నారు."

"ఎవరు?"

"పేరు పింకీ....!"

"పింకీయా?"

"వన్‌మినిట్," పింకీ అతి చొరవగా సెక్రటరీ ఎదురుగా వున్న ఇంటర్‌కామ్‌సెట్ తనవైపు లాక్కుంది.

"చూడండి మిస్టర్ శక్తిధర్! మిమ్మల్ని కలుసుకోవాలంటే ఇంత పెద్ద రెడ్‌టేప్ దాటాలని నాకు తెలీదు. తెలిస్తే వచ్చేదాన్ని కాదు. ఈ ఇంటర్‌కామ్‌లో మీతో మాట్లాడ గలిగాను- చాలు. ఇక తిన్నగా వెనక్కి తిరిగి ఇంటికెళ్ళిపోతాను. గుడ్‌బై!"

"అదిసరే, ఇంతకీ మీరెవరు?"

"ఉదయం మీకారు మడ్గార్డు గుర్తు లేదా?"

"ఓనువ్వా!" హఠాత్తుగా ఆ కంఠంలో ప్రసన్నత ధ్వనించింది. "ఏవిటీ సర్‌ప్రైజ్ విజిట్?"

"మీ ఇన్‌కమ్‌టాక్స్ ఎకౌంటు చెక్‌చేయడానికి మాత్రం కాదులెండి. నేను వెళ్తున్నాను."

"ఎందుకో చెప్పగూడదా?"

"మీరు మాట్లాడుతున్నది మీ సెక్రటరీ ఇంటర్‌కామ్‌లో అన్న సంగతి మర్చిపోకండి. గుడ్‌బై."

"ఆగాగు. పోనీ ఈ విషయం చెప్పు- నిన్ను కలుసుకోకపోతే నాకేమిటి నష్టం?" కొంటెగా వినిపించింది.

"లాభనష్టాల గురించి తప్ప మరోటి ఆలోచించరా మీరు?"

"ఆలోచిస్తాను. ఆలోచిస్తాను గనకనే ఉదయం నువ్వు నా కారు యాక్సిడెంట్‌చేసి పాడు చేసినా నష్టపరిహారం వసూలు చెయ్యకుండా వదిలిపెట్టేశాను."

"అలాంటప్పుడు లాభనష్టాల ప్రసక్తి తేవడం దేనికి?"

"ఆల్‌రైట్, నువ్వే గెలిచావు. తిన్నగా నా గదికి రావచ్చు. దయచేసి ఇంటర్‌కమ్ సెట్ మా సెక్రటరీకిస్తావా?"

పింకీ పెదవుల మధ్యన నవ్వు దాచుకుంటూ ఇంటర్‌కామ్‌సెట్ సెక్రటరీకి తిరిగి ఇచ్చేసింది.

"మిస్‌లతా! ఆ అమ్మాయిని లోపలికి పంపించు."

"యస్ సర్."

"నాకిప్పుడెవర్తోనైనా అపాయింట్‌మెంటుందా?"

"నోసర్. అపాయింట్‌మెంట్సన్నీ ఈరోజుకు అయిపోయాయి."

"దట్స్‌గూడ్. ఆ అమ్మాయిని పంపించు," ఇంటర్‌కామ్ డిస్కనెక్టయ్యింది.

సెక్రటరీ తన సీట్లోంచి లేచి ముందుకు నడిచింది.

"రండి ప్లీజ్!"



మాధురి బాయ్‌ఫ్రెండ్

మాధురీ దీక్షిత్ షూటింగ్‌లకు గైరుహాజరవుతోందట యిటీవల. దీనికి కారణం ఏమిటంటే బాయ్ ఫ్రెండ్‌తో చక్కర్లు కొడుతూ, షూటింగ్‌లకు ఎగనామం పెడుతోంది. రాజకీయంగా పలుకుబడి వున్న ఈ వ్యక్తి దర్శకులకు పెద్ద తలనొప్పిగా తయారయ్యాడట. బాయ్ ఫ్రెండు కబురు పెడితే చాలు షూటింగ్‌లకు టాటా చెప్పి అతని దరి చేరుతోందట.

నిర్మాతలు హోటలు బిల్లులు కట్టలేక సతమత మవుతున్నారు. కాని మాధురితో చక్కర్లు కొట్టే ఆ వ్యక్తెవరో కనిపెట్టటం కష్టమేనంటున్నారు. ఇంతకీ ఆ సుందరాంగు డెవరో?

పింకీ హుందాగా ఆమె వెంట నడిచింది.

సెక్రటరీ ఆమెని ఓ గది ముందుకు తీసుకెళ్ళి లోపలికి వెళ్ళమంది. పింకీ స్వింగ్ డోర్స్ తోసుకుంటూ లోపలి కెళ్ళింది.

విశాలమైన బల్లముందు మెత్తని రివాల్వింగ్ ఛైర్లో కూర్చునున్నాడతను. పింకీని చూస్తూనే నవ్వుతూ లేచి నిలబడ్డాడు.

"వెల్‌కమ్!"

పింకీ భావరహితంగా మొహంపెట్టి అతను చూపించిన కుర్చీలో కూర్చుని అతని కళ్ళలోకి సూటిగా చూసింది.

"అసలేమిటి మీ వుద్దేశం?"

అతనాశ్చర్యపోయినట్టుగా మొహంపెట్టాడు.

"ఉద్దేశమా?"

పింకీ తలూపింది.

"ఉద్దేశమంటే?" మరోసారి ప్రశ్నించాడు.

"మిమ్మల్ని కలుసుకోవడం కంటే ప్రైమ్ మినిస్టరాఫ్ ఇండియాని కలుసుకోవడం సులభం."

"ఓహో! ప్రైమ్‌మినిస్టరాఫిండియాని అపాయింట్‌మెంట్ లేకుండా కలుసుకోవచ్చునన్నమాట!"

"నేనన్నది ఆ సంగతి కాదు. మీరు ప్రైమ్‌మినిస్టరాఫిండియా యేం కాదన్న సంగతి గుర్తు చేస్తున్నాను. కనీసం సినిమా స్టారన్నా కారు. మీరు చేసేది వ్యాపారం. కస్టమర్స్ మిమ్మల్ని కలుసుకోదల్చుకుంటే గేట్‌పాస్ తీసుకుని, రిసెప్షనిస్టుని కలుసుకుని, అక్కడ్నించి సెక్రటరీని కలుసుకుని ఆ తర్వాత మీదగ్గరికి రావాలా? దేవుడి దర్శనానికైనా అడ్డంగా వుండేది ఒక్క పూజారే."

"ఓహో, అయితే నీవుద్దేశం అదన్నమాట! అయాంసారీ! కానీ, నేను చేసేది చిల్లరకొట్టు బిజినెస్ కాదు. నా వ్యాపారం కోట్లలో వుంటుంది- మైండిట్. అపాయింట్‌మెంట్ లేకుండా ఎవర్నైనా చూడ్డం చాలా కష్టం. అందులోనూ నెలలో కొన్నిరోజులు మాత్రమే నేనిక్కడుంటాను. మిగతా రోజుల్లో ఎక్కడెక్కడో పడి తిరుగుతుంటాను. నా టైం చాలా విలువైంది. అపాయింట్‌మెంటుంటే ఎవరైనా సరే నన్ను నేరుగా కల్సుకోవచ్చు. ఎలాంటి ఆటంకాలూ వుండవు."

"లెక్చర్ బావుంది."

"సారీ చెప్పానుగా! అయినా, అందమైన ఆడపిల్లలెవరైనా నన్ను చూడ్డానికొస్తే అడ్డు చెప్పొద్దని ఇకనించి మా స్టాఫ్ అందరికీ చెబుతాను. ఓకే?"


పింకీ మొదటిసారిగా నవ్వింది.

ఎందుకో తెలీదు- ఆమె బుగ్గలు ఆమెకు తెలీకుండానే ఎరుపెక్కాయి.

అతను కొద్దిసేపు సమ్మోహితుడిలా ఆమెవైపే చూస్తుండిపోయి అంతలోకే తేరుకున్నాడు.

"వెల్! ఏం తీసుకుంటారు? ఐస్‌క్రీం.... కోల్డ్‌డ్రింక్స్.... కోల్డ్‌కాఫీ.... హాట్‌కాఫీ?" గదిలో ఓ వైపుగా వున్న ఫ్రిజ్ వైపు నడుస్తూ అన్నాడు. అతను హోటల్ సర్వర్లా వర్సనా చదివేస్తుంటే ఆమెకు నవ్వొచ్చింది. "నో థాంక్స్. మీ ఒక్కరి టైమేకాదు- నా టైం కూడా విలువైందే! నేను వచ్చిన పనేదో చెప్పి వెళ్ళిపోతాను," అంది బింకంగా.

"అలా వీల్లేదు," ఫ్రిజ్ తెరుస్తూ అన్నాడతను. "నీకోసం నాటైం కేటాయించిన



ప్పుడు నా కోసం నీ టైం కేటాయించడం న్యాయం."

"మీకు బొత్తిగా మర్యాద తెలీదులా వుంది. నన్ను 'నువ్వు' అంటారేం?" వుడికించడానికి ప్రయత్నిస్తూ అంది.

అతను కొద్ది క్షణాలు మాట్లాడలేదు. జాగ్రత్తగా రెండు ఐస్‌క్రీంకప్స్ ఓ ట్రేలోకి సర్దుతూ ఫ్రిజ్‌దగ్గరే నిలబడ్డాడు. తర్వాత ఫ్రిజ్ మూసేసి ఆమెవేపు తిరిగాడు.

పింకీ అంతసేపూ అతన్ని పరిశీలనగా గమనిస్తూనే వుంది. ఉదయం అతన్ని చూసినప్పటికీ ఇప్పటికీ చాలా తేడావుంది. ఉదయం గ్రేకలర్ సూట్లో వున్నాడు. ఇప్పుడు డార్క్‌బ్లూ కలర్ బిజినెస్ సూట్లో మరింత ట్రిమ్‌గా మరింత ఆకర్షణీయంగా వున్నాడు. మిల్టన్‌రాసిన శాంసన్ ఇంత దృఢంగానే వుండేవాడేమో. కానీ ఖచ్చితంగా ఇంత ఆకర్షణీయంగా మాత్రం వుండివుండడు. అతని డార్క్‌బ్లూకలర్ సూట్ తన లేత నీలంరంగు చీరకు సరిగ్గా మేచ్ అవుతుందన్న విషయం ఆమె అతన్నా గదిలో చూసిన మొదటిక్షణంలోనే గుర్తించింది.

ఆమె అలా ఆలోచిస్తూండగానే అతను ఆమె వైపుగా వచ్చి ఓ ఐస్‌క్రీంకప్పు ఆమె ముందుంచాడు.

"నా ప్రశ్నకు మీరు సమాధానం చెప్పనేలేదు." అంది పింకీ.

అతను చిన్నగా నవ్వి తన రివాల్వింగ్ ఛైర్లో తిరిగివెళ్లి కూర్చున్నాడు.

"నేను నిన్ను 'నువ్వు' అని పిలవడం నీకు చిన్నతనంగా వుందా?"

"లేదనుకోండి. కానీ....."

"నేనలా పిలవడం నా అహంభావాన్ని సూచిస్తోందంటావ్. అంతేనా?" ఆమె

ప్రజాసంకల్పం

మాటకు అడ్డువస్తూ అన్నాడు.

"అవును," తడుముకోకుండా చెప్పిందామె.

అతను మరోసారి నవ్వాడు.

"నేను నీపట్ల అహంభావపూరితంగా ప్రవర్తిస్తున్నానా?"

ఆమె ఒక్కక్షణం ఆలోచించింది.

"లేదు."

అతని మొహం ఎందుకో హఠాత్తుగా గంభీరంగా మారిపోయింది.

"నా దృష్టిలో ఎవర్నైనా 'నువ్వు' అని సంబోధించడం అహంభావం కాదు. ఎవర్నైనా ఏకవచనంతో సంబోధించడం స్నేహానికీ ప్రేమకూ గుర్తు. ఎంతో దగ్గర స్నేహితుడ్ని ఏకవచనంతోనే సంబోధిస్తాం. అంతెందుకు - దేవుడ్నికూడా ఏకవచనంతోనే పిలుస్తాం. బహువచనంతో పిలుచుకోవడం టీవీలోనో రేడియోలోనో వార్తలు చదివినంత కృత్రిమంగా వుంటుంది. యామై కరెక్ట్?"

ఆమె ఏదో చెప్పబోయింది.

అతను చెప్పనివ్వలేదు.

"ఎందుకో ఆ రోజు నిన్ను చూస్తుంటే ఏకవచనంతో పిలవాలనిపిస్తోంది. ఎవర్ని చూసినా ఎప్పుడూ నాకిలా అనిపించలేదు. ఎప్పట్నుంచో నువ్వు బాగా తెలిసిందానిలా అనుపించావు. మనమధ్య గతంలో ఎప్పుడో ఎక్కడో పరిచయం వున్నట్టుగా అనిపించింది."

"మస్కా కొడుతున్నారా?" సూటిగా అడిగిందామె. అతను నివ్వెరపోయినట్టు చూశాడు.

"అలా ఎందుకనుకోవాలి?" అన్నాడు.

"మీరు చెప్పింది అచ్చం సినిమా డైలాగులావుంది."

"ఓహ్! నాటెటాల్," అన్నాడు కొంచెం డిగ్నిఫైడ్‌గా.

ఆమె హఠాత్తుగా నవ్వేసింది.

"ఊరికే మిమ్మల్ని వుడికించడానికన్నాను. సీరియస్‌గా తీసుకోకండి. ఫార్మాలిటీస్ అంటే నాకూ చెడ్డ వళ్లుమంట. ఐ లైక్ ఇన్ఫార్మల్ పీపుల్."

అతను స్నేహపూర్వకంగా నవ్వాడు.

"థాంక్స్" మనస్ఫూర్తిగా అన్నాడు.

"మిమ్మల్నో మాట అడగనా?"

"అడుగు."

"ఇంతకీ మీకు నాపట్ల కలిగింది స్నేహమా ప్రేమా?"

"అదేమిటి?" మరోసారి నివ్వెరపోయాడతను.

"అదంతే! ఏకవచనంలో సంబోధించడం స్నేహానికీ ప్రేమకీ గుర్తు అన్నారుగా. మీకు నన్ను చూస్తే కలిగింది స్నేహమా ప్రేమా అని."

"ప్రస్తుతానికి స్నేహమే అనుకో!"

"రక్షించారు. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అని లవ్‌సాంగ్ పాడేస్తారేమోనని భయపడ్డాను."

"ఏం? పాడితే తప్పా?"

"లవ్ ఎట్ ఫస్ట్ సైట్ మీద నాకు నమ్మకంలేదు."

"నాకుంది," సిన్సియర్‌గా చూశాడు.

ఆమె ఏదో అనబోయింది.

అతనడ్డుపడ్డాడు.

"బాబోయ్! ఇక ఆ విషయంలోకి నన్ను లాక్కు. వేరే ఏదైనా మాట్లాడు."

"మాట్లాడతాను. నేనూ మిమ్మల్ని 'నువ్వూ' అని పిలవొచ్చా?"

"సర్లెన్లీ! నన్ను పేరుతోనే పిలవొచ్చు."

మరోసారి ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి.

"ప్రస్తుతానికొద్దులెండి." నవ్వేసింది.

"ఐస్‌క్రీం తీస్కో"

"ఓ యస్!"

క్షణాల్లో ఐస్‌క్రీం కప్పు ఖాళీ అయిపోయింది. ఆమె తన కప్పు ఖాళీచేసే సమయానికి అతను సగంకూడా తనకప్పు ఖాళీ చెయ్యలేదు.

"నువ్వు ఐస్‌క్రీం చాలా త్వరగా లాగించేస్తావు సుమా!"

"ఐ లైక్ ఐస్‌క్రీం!"

"మరో కప్పు?"

"వద్దొద్దు."

"ఏం? లావెక్కిపోతానని భయమా?"

"కాదు, మొటిమలొస్తాయని భయం!"

"వస్తే మరీ మంచిది."

"అదేమిటి?

"కొందరమ్మాయిలు మొటిమల్లోనే చాలా అందంగా కనిపిస్తారు తెలుసా?"

"కొందరబ్బాయిలు బట్టతలతో చాలా అందంగా కనిపిస్తారు తెలుసా?"

"ఒప్పుకున్నాను."

ఇద్దరూ నవ్వేశారు.

"ఆల్‌రైట్, వచ్చినపని చెప్పు?" సగం ఖాళీచేసిన కప్పు పక్కకునెట్టేస్తూ అన్నాడతను.

"ఏం బోరుకొట్టేస్తున్నానా? అంత త్వరగా నన్ను తరిమెయ్యాలా?"

"నోనో! నువ్వంగీకరిస్తే డిన్నర్ నాతో కలిసే చేయరాదూ అనడుగుదామనుకున్నాను. నీకేమైనా అభ్యంతరమా?"

"డిన్నర్‌వరకూ అయితే ఫర్వాలేదు."

"అంటే?"

"కొందరు రోమియోలు అమ్మాయిలు కొద్దిగా చనువిస్తే-చాలు- చాలా అపార్థాలు చేసుకుంటారు."

"నేనలాంటి వాడ్నని నీ అభిప్రాయమా?" కొద్దిగా వుక్రోషంగా అన్నాడతను.

"అలాగని నేనన్నానా? మనసులో వున్న మాట సూటిగా చెప్పడం నాకలవాటు."

"వెల్! నా గురించి నువ్విలాంటి భయాలేం పెట్టుకోవాల్సిన అవసరంలేదు."

"అయితే నాకే అభ్యంతరమూ లేదు."

"థాంక్స్!"

"ఇక నేనొచ్చిన పని చెప్పేదా?"

"ఏమిటి? నా కారు పాడుచేసినందుకు నష్టపరిహారం చెల్లించడానికొచ్చావా?"

"కాదు. మీరు పోగొట్టుకున్నది తిరిగివ్వడానికొచ్చాను."

అతని కనుబొమలు ముడివడ్డాయి.

"ఏమిటది?"

ఆమె తన హ్యాండ్‌బాగ్‌లోంచి అతని పర్సు బయటికి తీసింది.

"మీ పర్సు."

"అరెరె. పొద్దున జరిగిన సందడిలో ఎవరో నా పర్సు కొట్టేసి వుంటారనుకున్నాను."

"ఏం, నేను కొట్టేసి వుండొచ్చుగా?"

"డోంట్ బీ సిల్లీ?"

"నిజం చెబుతున్నాను. మీ పర్సు నేనే కొట్టేశాను."

"ఎందుకో?"

"మీతో పరిచయం పెంచుకోవడానికి."

"చాలా సంతోషం."

"ఏం? నమ్మకంలేదా?"

"నువ్వు నాతో పరిచయం పెంచుకోడానికి నా పర్సు కొట్టేశానంటే ఆ విషయం నమ్మకపోవడంలో కంటే నమ్మడంలోనే ఆనందం వుంది."

"నిజంగా చెబుతున్నాను."

"అయితే నేను నమ్ముతున్నాను."

"నామీద కోపం రావట్లేదూ?"

"ఎందుకూ కోపం? నాడబ్బు పోలేదుగా!"

"థాంక్స్! ఆ నమ్మకం వుంచుకోవడానికి ప్రయత్నిస్తాను," సిన్సియర్‌గా అంది.

"వుంచుకోనక్కర్లేదు. నాదగ్గరున్న డబ్బంతా నువ్వు దోచేసినా నా కభ్యంతరం లేదు."

"మరీ సెంటిమెంటల్‌గా మాట్లాడుతున్నారు."

"అవును," అంగీకరించాడతను. "ఈ రోజెందుకో మనసు సెంటిమెంటల్‌గానే ఆలోచిస్తోంది."

ఆమె హృదయం పురకలు వేస్తోంది.

తను వచ్చిన పని సాధించుకోడానికిదే సమయం.

"క్యూబిక్ జిర్కోనియా అంటే ఏమిటి?" ఏమీ తెలియనట్టే ప్రశ్నించింది.

ఆ ప్రశ్న వేస్తుండగా ఆమె గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది.

(ఇంకా వుంది)

మంచివాళ్ళే కదా!

బదరీ నారాయణ బస్సు దిగి, ఆ మండు టెండలో పడి మైలు దూరం నడిచి యిల్లు చేరుకున్నాడు.

బట్టతల మీద ముత్యాలు పరిచినట్లు చెమట బిందువులు తళ తళ మెరిసి పోతున్నాయి. బనీనూ, షర్టూ పూర్తిగా తడిచిపోయి శరీరానికి అంటుకున్నాయి.

ఇంట్లో అడుగు పెట్టగానే అంతా చీకటిగా అనిపించి ఏమీ కనిపించక ఓ క్షణం అలాగే నిలబడి పోయాడు.

'అయ్యో' ఎండలో నడిచి వచ్చారా! సిటీ బస్సులో రాలేక పోయారా'' అంది వర్ధనమ్మ– ఆయన విప్పేసిన షర్టు, బనీనూ తీసుకు వెళ్ళి పెరటి తాడు మీద ఆరబెడుతూ

ఆయన సమాధానం చెప్పకుండా బాత్‌రూంకి వెళ్ళి ముఖం, కాళ్ళు చేతులు కడుక్కొని వచ్చాడు

టర్కిష్ టవల్ అందించింది వర్ధనమ్మ

దానితో బట్టతల కాస్త తుడుచుకొని, తర్వాత ఆపి "ఛీ ఛీ నీ కెన్ని సార్లు చెప్పాలి? చుట్టాలు వచ్చినప్పుడు గానీ ఈ తువ్వాలు తీయ వద్దన్నానా!" అని చిరాకు పడిపోయి భార్యకిచ్చేశాడు

వర్ధనమ్మ ఆ తువ్వాలు పట్టుకుపోయి – రంగు వెలిసిపోయి చిరుగులు పట్టి కంపు కొడుతున్న మరో తువ్వాలు తెచ్చి యిచ్చింది

దానితో తృప్తిగా తుడుచుకొని, వాలు కుర్చీలో కూర్చుని ఎదురుగా వున్న కుర్చీ మీదకు కాళ్ళు చాపుకున్నాడు బదరి – హాయిగా

వెళ్ళిన పని ఏమయిందండీ?' అడిగింది వర్ధనమ్మ ప్రక్కనే చాప మీద కూర్చుంటూ

ముఖం అంతటా చిరునవ్వు వ్యాపించగా "ఏమవుతుందే' వాళ్ళు భేషుగ్గా ఒప్పుకున్నారు! కట్నం అక్కరలేదు, పిల్ల నచ్చితే చాలు అన్నారు! వారం రోజుల్లో చూపుల కొస్తారు" అన్నాడు

'ఈ రోజుల్లో కట్నం లేని పెళ్ళా'' లాంఛనాలు దండిగా లాగుతారు కాబోలు" అంది వర్ధనమ్మ అనుమానంగా

"నీ బొంద! అదేమీ కాదు! ఆయనకు ఆదర్శాల పిచ్చి! పెద్ద కొడుక్కి కట్నం తీసుకోలేదు ఇప్పుడీ రెండో కొడుక్కీ తీసుకోడు "

"అయితే అబ్బాయి ఆరోగ్య వంతుడేనా?" మరింత అనుమానంగా అడిగింది వర్ధనమ్మ – ఆరోగ్యం అన్నమాట ఒత్తి పలుకుతూ!

'బంగారం! మేలిమి బంగారం'' తులం నాలుగు వేలు ఖరీదు చేసే మహా మేలిమి బంగారం లాంటి



వాడు ఆ కుర్రాడు! చూస్తావుగా" గొప్పగా చెప్పాడు బదరి

నాలుగు వేల జీతగాడు సీనియర్ లెక్చరర్ బదరీ నారాయణది అదో తత్వం. సైకిల్ కొనే స్తోమత ఉన్న రోజుల్లో కాలి నడకనే వెళ్ళే వాడు స్కూటర్ కొనే స్తోమత ఉన్న రోజుల్లో సైకిల్ కొన్నాడు! కాఫీ తాగాలనిపిస్తే ఆయన హోటల్‌కి వెళ్ళడు! ఫ్రెండ్స్ యింటికి వెళ్తాడు! కాలేజీలో పాఠాలు కూడా పొదుపుగానే చెబుతూ ఆరోగ్యాన్ని కాపాడు కుంటున్నాడు!

ఆయన కిద్దరే అమ్మాయిలు – శిరీష, మనీష

పెద్దమ్మాయి శిరీష ఎమ్మెస్సీ పాసై ప్రయివేటు స్కూలులో టీచర్‌గా పని చేస్తోంది జీతంలో కొంత నెలనెలా బ్యాంక్‌లో పడేస్తుంది ఇప్పుడామె అక్కౌంట్‌లో ఇరవై వేలున్నాయి కూతురు పెళ్ళికని బదరి పాతిక వేలు వేర్పాటుగా ఉంచాడు

ఇంక వేట ప్రారంభింషాడు

పీనాసి పీనుగుల కాళ్ళకే అదృష్ట తీగలు ఎదురొచ్చి చుట్టుకుంటూ ఉంటాయి! అదేవిధంగా బదరీ నారాయణకు భద్రాద్రి రామయ్య ఎదురయాడు

భద్రాద్రి రామయ్య – అంతా దైవేచ్ఛ అని నమ్మినవాడు సంపాదన నెత్తిన పెట్టుకు పోతామా అన్న వైరాగ్యంతో పెరిగిన వాడు పిల్లలు డబ్బు పిచ్చికి ఎర కాకుండా పెంచాడు ఆయన మంచి తనం వల్ల లబ్ధి పొందిన వాళ్ళు కూడా ఆయన్నొక వెర్రి బాగుల వాడిగా జమకట్టి చాటుగా నవ్వుకుంటారు

వర్ధనమ్మ పూనుకొని పెళ్ళి చూపులు ఘనంగానే ఏర్పాటు చేసింది మర్యాదలు ఖరీదుగానే జరిపించింది

"వాళ్ళు మంచి వాళ్ళేకదా! లోటు పాట్లున్నా సర్దుకు పోతారు అంత ఖర్చెందుకో? అని బదరి మొత్తుకున్నా ఆమె వినలేదు

నిజానికి ఆ మర్యాదలు చూసే ముగ్ధుడై పోయిన భద్రాద్రి వెంటనే సంబంధం ఖాయం చేసుకున్నాడు

అదిగో ఆ తర్వాతనే బదరికి యింటిలో బాధలు ప్రారంభం!

అర్ధ రూపాయికి ఆరు అంగుళాల గోచిగుడ్డ దొరకని ఈ రోజుల్లో అర్ధణాతో ఆరుగజాల చీర కొనడాన్కి ప్రయత్నించే రకం – బదరి! కట్నం లేదు కాబట్టి పెళ్ళి జారీగా చెయ్యాలని వర్ధనమ్మ తాపత్రయం "వాళ్ళు మంచి వాళ్ళేకదా! సర్దుకు పోతారని" ఎక్కడి కక్కడ ఖర్చు తగ్గించే ప్రయత్నం ఆయనది! కళ్యాణ మండపానికి అద్దె వెయ్యి రూపాయిలు! కాలేజీలోనే పెళ్ళి చేసేస్తే ఆ వెయ్యి మిగులుతుంది కదా!

కాలేజీ ఆడిటోరియంలో పెద్ద స్టేజి ఉంది. సెలవులు కాబట్టి స్టూడెంట్స్ బెడద ఉండదు వియ్యాల వారికి హాస్టల్‌లో బస ఏర్పాటు చెయ్యవచ్చు

"అక్కడ అంతా పెచ్చులూడిన గోడలు! నీళ్ళు రాని కుళాయిలు! కంపు గొట్టు లెట్రిన్స్ 'అభ్యంతరం

ప్రఫుల్లచంద్ర

చెప్పింది వర్ధనమ్మ.

"వాళ్ళు మంచి వాళ్ళే కదా! సర్దుకు పోతార్లే" అనేశాడు బదరి.

మూడు వందల మందికి డిన్నరు ఖర్చు లెక్క చెబుతుందామె. "వంద మందిని పిలుద్దాం.... ఏభై మంది వస్తారు' అంటా డీయన! రెండు కూరలు, రెండు పచ్చళ్ళు, సాంబారు, రసం అని లిస్టు రాస్తుందామె. ఒక కూర, ఒక పచ్చడి, సాంబారు వద్దు, రసం చాలు– అని కోత పెడతాడీయన

"మళ్ళీ మళ్ళీ చెయ్యడానికిది బొమ్మల పెళ్ళి కాదు! అమ్మాయి పెళ్ళి! జీవితాని కొకటే పెళ్ళి! మరుపురాని విధంగా మధురంగా, ఆర్భాటంగా చెయ్యాలి!" అంటుందామె "అమ్మాయి సుఖంగా ఉండడం ముఖ్యంగాని ఆడంబరాలెందుకో?" అంటా డీయన! ఆమె – కాదు, కూడదు – అని ఏమన్నా అంటే "వాళ్ళు మంచి వాళ్ళే కదా! మరేం ఫర్వాలేదులే" అని సర్ది చెబుతాడీయన

పెళ్ళికి అమ్మాయి డబ్బు ఖర్చు పెట్టాలా? తన డబ్బు ఖర్చు పెట్టాలా? అని తీవ్రంగా ఆలోచించాడు.

వాళ్ళు ససేమిరా కట్నం వద్దు అంటున్నారు అమ్మాయేమో తన డబ్బుతో వాళ్ళ గుమ్మం తొక్కితే – అది వాళ్ళ కెంత అవమానం! ఆదీ కాక పెళ్ళికి మరో అమ్మాయి సిద్ధంగా ఉంది ఎలాంటి వాడు దొరుకుతాడో, ఎంత కట్నం గుంజుతాడో! అందువల్ల తన డబ్బు దాచేసి, అమ్మాయి డబ్బే ఖర్చు పెట్టాలి అనుకున్నాడు.

భర్త తత్వం తెలిసిన వర్ధనమ్మ యిక వాదించలేదు శిరీష – బ్యాంక్ నుండి డబ్బు తీసి తండ్రికిచ్చేసింది ఆ డబ్బు చేతిలో పడ్డాక – అదంతా ఖర్చు పెట్టడాన్కి మనసొప్పలేదు బదరికి కొంత మిగుల్చుకోవాలని బడ్జెట్ లెక్కలూ గట్రా మళ్ళా రివైజ్ చేశాడు!

పెళ్ళి వారు తెల్లవారు ఝామున ట్రెయిన్ దిగి ఆశ్చర్య పోయారు విడిదికి తీసుకు వెళ్ళడాన్కి బాజాలు, భజంత్రీలు సన్నాహాలు ఏమీ లేవు బదరి ఒక్కడే స్టేషన్ కొచ్చి వాళ్ళని రిక్షాల్లో విడిదికి చేర్చి – యిప్పుడే వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు– రిక్షా కిరాయి అయినా యివ్వకుండా! ఇంక పెళ్ళివారి పాట్లు!

బాత్‌రూంలో గాని టాయిలెట్స్‌లో గాని నీళ్ళు రావడం లేదు ఓవర్ హెడ్ టాంక్‌లో ఒక్క చుక్క నీళ్ళులేవు దాన్ని నింపే మోటారుపని చేయడంలేదు! గోడల నిండా బూతు బొమ్మలూ, పిచ్చి రాతలూ!

కబురు మీద కబురు పంపితే – వచ్చిన బదరి వెర్రిముఖం వేసుకుని సారీ! టాంక్ నిండా నీళ్ళు పట్టమని ఒకడ్ని పెట్టానిక్కడ వాడేమో మోసం చేశాడు" అన్నాడు దీనంగా

విడిదికి రైల్వే స్టేషన్ దగ్గరే స్టేషన్ మాస్టర్ భద్రాద్రికి తెలిసిన వాడే అందుకని ఒక్కొక్కరూ వెళ్ళి వెయిటింగ్ రూమ్‌లో కాలకృత్యాలు తీర్చుకొని వచ్చారు

ఎనిమిది గంటలకు ఒక బేసిన్‌నిండా ఉప్మా, ఒక తపేళాతో టీ తీసుకొచ్చింది పెళ్ళి కూతురు చెల్లి మనీష

ఆ ఉప్మా కంపు. కంపు రోడ్డు ప్రక్క డబ్బా హోటల్లో కొన్న సరుకులాగ ఉంది ఇంట్లో చేయించింది కాదు!

మనీష చూస్తూ ఉండగానే ఉప్మా విసిరికొట్టి నలుగురూ నాలుగూ అనేశారు మనీష బెదరిపోయి కన్నీళ్లతో యింటికి పారిపోయింది


ఆత పెళ్ళివారి ఆంతర్యం ఏమిటో అర్థం కాలేదు పెళ్ళి కొడుకు హరీష్‌కి

"అర్థం కాకపోడాని కేముంది? మన మంచితనాన్ని లోకువ కట్టేశాడు మనం కూడా యాభై వేలు కట్నం గుంజి అయినదానికీ కానిదానికీ అల్లరి చేస్తే అప్పుడు అడుగులకు మడుగు లొత్తి సకల మర్యాదలూ ఘనంగా జరిపేవాడు!' కసిగా అన్నాడు అతని అన్న జగదీష్

పెళ్ళి పందిరి ఎంత శోభాయమానంగా ఉందో అదీ చూద్దామని బయలు దేరారు అన్నదమ్ములు

పెచ్చులూడిన సిమ్మెంట్ స్టేజి అది అధ్వాన్నంగా నాలుగు తోరణాలు కట్టారు అంతే కళ్యాణ మంటపం గాని, అలంకరణలుగాని, రంగుల బల్బులు గాని ఏమీ లేవు.

జీవితంలో ఒకే ఒక్కసారి జరుపుకునే అరుదైన వేడుక- పెళ్ళి. ఆ వేడుక ఒక మధుర స్మృతి లాగ మదిలో మిగిలిపోవాలి. కాని తన పెళ్ళి పీడకలలాగ వెంటాడేటట్టు ఉంది. ఈ దరిద్రగొట్టు ఏర్పాట్లు చూసి తన ఫ్రెండ్స్ ఎంత నవ్వుతారో! ఎంత అవమానం!



హరీష్ ముఖం గంభీరంగా మారిపోయింది.'

"మంచిని గౌరవించలేని చవట! మర్యాద తెలియని పీనాసి పీనుగ! ఇలాంటి వెధవలనుండి మనం మర్యాద గుంజుకోవాలి! ఎందుకు లెమ్మని మంచితనంతో మనం సర్దుకుపోతే- లోకువ అయిపోతాం! ఏయ్ మస్ట్ డిమాండ్ కర్టెసీ! నీ స్థానంలో నేనుంటే పెళ్ళి రద్దు చేసుకుని యింటికిపోయి హాయిగా ముసుగుతన్ని పడుకునే వాడిని'" అన్నాడు జగదీష్ తమ్ముడి చెయ్యి పట్టుకొని లాక్కుపోతూ

* * * * * *

విడిది నుండి గాభరాగా యింటికి పరుగెత్తుకు వచ్చిన బదరి తమ్ముడు- "వాళ్ళెవరూ భోజనాలు చేయలేదు సామాన్లు సర్దుకుంటున్నారు వెళ్ళిపోతారో, ఏమో" అన్నాడు కంగారుగా

మంచివాళ్ళని నమ్మినందుకు వాళ్ళింత ద్రోహం తలపెడతారా- అనిపించింది కాబోలు, ఉలుకూ పలుకూ లేకుండా దిగ్భ్రాంతిగా ఉండిపోయాడు బదరి. వర్ధనమ్మ కొరకొరా ఆయన బట్టతల వైపు చూసింది. నిగనిగా మెరుస్తున్న ఆ తలమీద అప్పడాల కర్రతో ఒక్కటిచ్చుకోవాలనిపించినా నిగ్రహించుకొని-

"ఇంకా కదలరేమండీ! విడిదికి వెళ్ళి బ్రతిమాలి వాళ్ళని ఆపు చేయండి" అంది రోషంగా.

బదరి కదలలేదు "వాళ్ళెంతో మంచి వాళ్ళని నమ్మి మోసపోయాం" అని గొణుక్కున్నాడు.

ఇంటిలో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. అందరూ బదరి చుట్టూ మూగారు అందరికీ ఆయనంటే అసహ్యమే!

"నీళ్ళు నమలక వెళ్ళవయ్యా! పెళ్ళి వాళ్ళ కాళ్ళా వేళ్ళా పడి సర్ది చెప్పుకో" అని కసురుకున్నాడు

అందుకు కావలసిన నైతిక బలం లేని బదరి నువ్వు వెళ్ళకూడదూ?- అని బ్రతిమాలుతున్నట్టు భార్య వైపు చూశాడు

మంచి వాళ్ళే కదా!

ఎవరూ వెళ్ళనే అక్కర లేకపోయింది ఎందుకంటే పెళ్ళి కొడుకు, అన్నతో అక్కడకే వస్తున్నాడు

తళతళలాడే పట్టు చీర, గంపెడు పూలు, కళ్యాణ తిలకం, కాటుక రేఖలూ పెళ్ళి కూతుర్ని అలంకరించాలంటే- ఒహో, ఎంత సరంజామా కావాలి! కాని శిరీషను అలంకరించడాన్కి వచ్చిన స్నేహితురాళ్ళకు అవేమీ కనిపించలేదు సాదా చీర చుట్టబెట్టి ఒక పావలా పువ్వులు జడలో పెట్టి ఐదు నిమిషాల్లోనే అలంకరణ పూర్తి చేశారు

వాళ్ళంతా బదరికి శిష్యురాళ్ళే గురువుగారి పీనాసితనం వాళ్ళకి తెలుసు కాని, కూతురి డబ్బుతో కూతురి పెళ్ళి చేస్తూ అందులోనే కొంత కమీషన్ కొట్టేసేటంత పీనాసి పీనుగు-

అనుకోలేదు వాళ్ళు! చేసె పని లేక పీనాసి జోకులు వేస్తూ కూర్చున్నారు

శిరీష తల వంచుకొని కూర్చుంది హీరోయిన్ పెళ్ళి వేడుకలు ఎన్నో సినిమాల్లో చూసి తనని అలా ఊహించుకొని ఎన్నెన్నో కలలు స్మృతిలో ఉంచుకున్న ఆమెకు తీవ్ర ఆశాభంగంగా ఉంది. హృదయం కుతకుతలాడి పోతోంది. ఫ్రెండ్స్ వేళా కోళాలతో ఆమె తల మరింత వాలిపోయింది "ఛీ, నాన్న మరీ యింత పీనాసి ఏమిటి!" అనుకుంది


"పెళ్ళి కొడుకు యిక్కడికే వస్తున్నాడు!"

అని ఎవరో అరిచారు అదీ వేళాకోళమే అనుకుని శిరీష తల ఎత్తలేదు కానీ చుట్టూ చెలరేగిన సంభ్రమం, హడావుడీ, తడబాటూ గమనించి తల ఎత్తింది.

ఎదురుగా హరీష్! ఆ వెనుకనే జగదీష్!

తత్తరపాటుగా లేచి నిల్చుని తలవంచుకుంది శిరీష

శతకోటి సూదుల పోటు లాగ ఒక నిముషం నిశ్శబ్దం



"మేం మంచి వాళ్ళం!... మంచిగా మసలు కోడాన్కి ప్రయత్నించేవాళ్ళం! కానీ మా మంచితనాన్ని అలుసుగా తీసుకొని అవమా నిస్తే మాత్రం సహించం! కట్నం తీసుకోనందుకు సంతోషించి ఏర్పాట్లు భారీగా చేస్తారనుకున్నాం. కానీ కనీస మర్యాదలు కూడా కరువయ్యాయి! . మేం వెళ్ళిపోతున్నాం" కటువుగా వినిపించింది జగదీష్ స్వరం

ఉలిక్కిపడి తల ఎత్తింది శిరీష

కళ్ళు కావవి! కన్నీటి కొలనులు! అందరికీ షాక్! ఒక్కరూ మాట్లాడలేదు

"కానీ తండ్రి చేసిన తప్పుకి తనయని శిక్షించడం మానవత్వం కాదని మాకూ తెలుసు అందుకని మీ కొక అవకాశం యిస్తున్నాం" ఈసారి సాక్షాత్తూ పెళ్ళి కొడుకే అన్నాడు

అందరూ ముందుకు తోసుకు వచ్చి ఆసక్తిగా అతని వైపు చూస్తూ ఉండిపోయారు

ఇప్పుడు జగదీష్ ముందు కొచ్చి అన్నాడు "మీ తండ్రి- కూతురు పెళ్ళి కూడా చేయలేని దరిద్రుడని నిర్ణయించుకున్నాం ఇంక ఆయనతో మాకు సంబంధంలేదు ఇప్పుడే మేము విడిది ఖాళీ చేసి లాడ్జింగ్‌కి వెళ్ళిపోతున్నాం మీకు అభ్యంతరం లేకపోతే యిదే ముహూర్తానికి వెంకటేశ్వర కల్యాణ మండపంలో మా స్వంత ఖర్చుతో ఈ పెళ్ళి జరిపిస్తాం అయితే ఒక షరతు! మేము చేసే మీ పెళ్ళికి మీ ఫ్రెండ్స్ రావచ్చు కాని మీ తలిదండ్రులు రాడాన్కి వీల్లేదు! అందుకు మీరు అంగీకరిస్తే ఒక గంటలో లాడ్జికి కబురు పంపండి మీ నుండి ఏ కబురూ రాకపోతే . ఈ సాయంకాలం బండికి మేము మా ఊరు వెళ్ళిపోతాం "

రకమని వెనక్కి తిరిగి చకచకా వెళ్ళిపోయారు అన్న, తమ్ముడు

వాళ్ళు అటు వెళ్ళగానే-

వర్ధనమ్మ భద్రకాళిలాగ భర్త మీద విరుచుకు పడింది.

"నాన్నా! నా డబ్బు నా కిచ్చెయ్! నా పెళ్ళి నేనే చేసుకుంటా" అరిచేసింది శిరీష.

బంధువులంతా సూటి పోటుల శూలాలతో ఆయన్ని పొడిచేశారు.

అందరూ పెళ్ళి కొడుకు ఔదార్యాన్ని పొగడ్తమే! అందరూ బదరిని తిట్టడమే!

పరిస్థితి ఒక్కసారిగా ఎదురు తిరిగేసరికి బదరి తల తిరిగి పోయింది అతగాడు వెంటనే బ్యాంకికి వెళ్ళి తన డబ్బు కూడా విత్‌డ్రా చేసి భార్య చేతిలో పెట్టి "ఎంత ఖర్చయినా సరే, పెళ్ళి ఘనంగా జరిపించు" అని కాళ్ళు చాపేశాడు

ముహూర్తాని కింకా పన్నెండు గంటల వ్యవధి ఉంది

ఒక రూపాయి ఖర్చు పెట్టవలసిన చోట రెండు ఖర్చుపెడితే వ్యవధి చాలదన్న సమస్యే లేదు

శిరీష ఫ్రెండ్స్ పూనుకొని పెళ్ళి పెళ్ళున జరిపించేశారు

○

ఈవారం లో మీ యోగం

16-3-1990 శుక్రవారం మొదలు
22-3-1990 గురువారం వరకు

మేషం :—కళాసాహితీ రంగాన ప్రసిద్ధులకు, వృత్తియందు సదా సతమతమయ్యే వారికి, రాజకీయ రంగాన యింతో అంతో చాకచక్యం గలవారికి, వృత్తి యందు గలవారికి అనుకూలం. స్త్రీలకు · శుభదాయకం, ఆనందధాయకం, ఆరోగ్య ప్రదం.

వృషభం :—దూర ప్రాంతాల నుండి బంధువులు, మిత్రులు రానున్నారు. వ్యాపార విషయంగా మీతో సంప్రదించ నున్నారు ఒకవేళ "జాయింటు" వ్యాపారానికి ఆస్కారం ఉండవచ్చు, మీ వృత్తి ఉద్యోగాలందు మేలు చెప్పవచ్చు స్త్రీలకు · విద్యావేత్తల సహాయం, రాజకీయ వాతావరణ మందు అనుకూలత గల సమయం, గ్రహించండి

మిధునం :—వివిధ వ్యవహారాలందు మేలున్నది సాటివారి వలన ఏదో మేలు చేకూరుట నిశ్చయం మీ ఆదాయ మందు అభివృద్ధికరమైన మార్పు కనిపింప నున్నది. సభా మర్యాద యున్నది సుప్రసిద్ధుల సహాయం లభ్యమగుటకు ఆక్షేపణలేని సమయం స్త్రీలకు శుభకరం, అనుకూలదాయకం, గ్రహించండి

కర్కాటకం :—ఆదాయమందు ఎలాంటి లోపం రాదు క్రమంగా వారమంతా మేలు చేకూరిందని గ్రహింప గలుగుతారు వృత్తియందు సర్వానుకూలతకు ఆస్కారం అబిమానించు వారున్నారు వస్తు సేకరణకు ఆస్కారమున్నది స్త్రీలకు – కళా సాహితీ రంగాన ప్రసిద్ధి, రాజకీయ రంగాన వృద్ధి

సింహం :—ఇది వృత్తియందు ఆదాయం కనిపింప చేసే సమయమే వ్యాపారంలో ఒక అడుగు ముందు వేయవలసిన కాలమే. రాజకీయ రంగాన ప్రతిభకు గుర్తింపు గల సమయమే ఎన్ని లక్షణాలున్నా శ్రమ కూడ అవసరం యోగదాయక సమయంలో ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తే అంత మేలు

కన్య :—కుటుంబానందం, శుభదాయకం నూతన వ్యక్తుల పరిచయం ఒకటి రెండు విధాల మేలే. పది మందిలో ప్రసిద్ధి యున్నది ఉద్యోగవృత్తులందు పెంపు చేకూరుట, చలన చిత్ర రంగాన ప్రసిద్ధి చేకూరుటకు ఆస్కారం రాజకీయంగా ఏదో మేలు చేకూరనున్నది, గమనించండి స్త్రీలకు:- శుభ సమయం నూతన వృత్తియందు పెంపు. ఆరోగ్య వృద్ధి.

తుల :—పది మందిలో ప్రసిద్ధి. రాజకీయంగా అనుకూలత, వృత్తియంయి అభివృద్ధి కరమైన మార్పులు రావటం, కళా సాహితీ రంగాన ప్రసిద్ధి. ఎన్ని రీతుల మేలున్నా ఏదో యిబ్బందికి గురికాక తప్పదు. స్త్రీలకు: కొందరకు నూతనోద్యోగ ప్రాప్తి. ఆదాయ మందు పెంపు.

వృశ్చికం :—'శని' అనుకూల్యత మేలే. ఆశీర్వదించ నున్నాడు 'శని' భగవానుడు. చాలా కాలంగా పెట్టిన బాధ క్రమంగా సమసి పోగలదు. దీర్ఘ రోగులు క్రమంగా కోలుకుంటారు. సుప్రసిద్ధుల పరిచయం, కళాసాహితీ రంగాన చక్కని అవకాశాలు, ఆరోగ్య వృద్ధి, వృత్తిరీత్యా పెంపు చేకూరుట నిశ్చయం. స్త్రీలకు : కార్యసాధన, అతిథిఅభ్యాగతులను ఆదరించుట.

ధనుస్సు :—దూర ప్రాంతాలకు వెళ్ళుటకు ఆస్కారం అది వ్యాపార సంబంధం కావటంతో, యోగాఢ్యం. రాజకీయ రంగాన మీ శ్రమ శుభదాయకం మి వృత్తి యందు పెంపు చేకూరుట, కళాసాహితీ రంగాన మీకు చక్కని అవకాశం లభ్యం కావటం గమనార్హం స్త్రీలకు: వస్తు సేకరణ, పది మందిలో ప్రసిద్ధి, దన వసతి

మకరం :—క్రమంగా 'శని' అనుకూలుడు కానున్నాడు. రాబోవు రోజులు అనుకూల దాయకములే సభా రంగాన ప్రసిద్ధి ఏర్పడ నున్నది వృత్తియందు వికాసం చేకూరనున్నది ముందుకు ముందు సాగుటకు ఆస్కారం ఈ వారంలో కొన్ని అభివృద్ధికరమైన మార్పులు రానున్నవి స్త్రీలకు యోగదాయక మైన వారం

కుంభం :—అనేక రీతుల బాగుండ నున్నది యోగ ప్రదమైన సమయం స్థిరాస్థి పెంపు చేసికొనుటకు, పది మందిలో ప్రసిద్ధి నందుటకు, వృత్తియందు వికాసం పొందుటకు ఆస్కారం. అభిమాను లున్నారు, ఆదాయం లేకపోలేదు గ్రహించాలి స్త్రీలకు ధన వృద్ధి, వృత్తి పెంపు, ఆరోగ్య వృద్ధి

మీనం :—యోగ దాయకం నూతన వాహనం సంపాదించు కొనుటకు ఆస్కారం. ప్రసిద్ధు లతో, విద్యా వేత్తలతో మంతనాలు సాగిస్తారు ఒకానొక వ్యవహారం శాంతంగా పరిష్కరింప యత్నించండి గాని, ఒడిదుడుకులు తెచ్చుకోకండి. స్త్రీలకు గ్రహానుకూలత, ఆదాయ మందు అభివృద్ధి.

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సీరియల్

ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ



(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగినకథ -: 31 పాండవులు జూదంలో ఓడిపోయి పన్నెండేళ్లు అరణ్యవాసము, ఒక యేడు అజ్ఞాతవాసము పూర్తిచేసి తమకు అర్ధరాజ్యం ఇవ్వవలసిందిగా కృష్ణుడిని ధృతరాష్ట్రుడి వద్దకు పంపగా సంధియత్నం విఫలమై యుద్ధం అనివార్యమవుతుంది. కౌరవ, పాండవుల మధ్య జరిగే భీకరయుద్ధంలో శిఖండిని అడ్డుపెట్టుకొని అర్జునుడు భీష్ముడిని నేలకూలుస్తాడు. పద్మవ్యూహంలో అభిమన్యుడు మరణిస్తాడు. కర్ణుడిని అర్జునుడు, దుశ్శాసనుడిని భీముడు, శకునిని సహదేవుడు సంహరిస్తారు. ఇది చూసి దుర్యోధనుడు పలాయనం చిత్తగిస్తాడు.

కృపుడూ, కృతవర్మా, అశ్వత్థామా ముగ్గురే పాండవుల బారి నుంచి తప్పించుకున్నారు. దుర్యోధనుడి కోసం వెతుకుతూ చెట్లూ, పుట్టలూ గాలిస్తుంటే ఒక చోట సన్నగా మూలుగు వినబడింది. చూస్తే ఎవరూ లేరు.

ఇంతలో 'అశ్వత్థామా!మీరు బ్రతికే వున్నారా?' అని ఆతురత ఆప్యాయత నిండిన కంఠం ఒకటి పలకరించింది.

ఆ గొంతు విని కళ్ళ నీళ్ళ పర్యంతమయ్యాడు అశ్వత్థామ.

'మీ పదకొండు అక్షౌహిణులకు గాను మేము ముగ్గురం మిగిలాం మహారాజా! భగవంతుడెందుకో మమ్మల్ని మాత్రం ప్రాణాలతో వుంచాడు' అన్నాడు అతనలా అంటున్నప్పుడు కన్నీళ్ళు రెప్పల్ని తోసుకుని బయటకు వచ్చాయి

'చక్రవర్తీ! ఇంతకీ మీ రెక్కడున్నారు?'

'ఓడినవాడు ఎక్కడుంటేనేం! కలలో కూడా వూహించని పరిణామాల్ని తట్టుకుని క్షణక్షణం చస్తూ బతకమని దేవుడు నా మొహాన రాశాడు మీ అందరి ఎదుటా పడలేక ఈ మడుగులో దాక్కున్నాను. నీళ్ళు శరీరానికి అంటకుండా స్తంభింప చేయడం చేతవు కాబట్టి నీళ్ళ అడుగునుంచే మిమ్మల్ని చూడగలిగాను' అన్నాడు దుర్యోధనుడు

ముగ్గురూ దగ్గరగా వున్న మడుగు దగ్గరికి నడిచారు. దాని పేరు ద్వైపాయనం

'మహారాజా! నీ వంటి వాడు ఇలా మొహం చాటు చేసుకోవడ మేమిటి? రా! మమ్మల్ని తోడు చేసుకుని పాండవులను జయిద్దువు గాని' అన్నాడు అశ్వత్థామ

దుర్యోధనుడు బయటకు వచ్చి 'ఇప్పుడు నా మనసూ శరీరమూ రెండూ అలసి పోయి వున్నాయి. బ్రతికి రాజ్యం ఏలడమో, చచ్చి వీరస్వర్గం పొందడమో ఏదో ఒకటి జరిగితే బాగుండని నాకూ వుంది. చూద్దాం' అన్నాడు. అతనలా నిర్లిప్తంగా మాట్లాడటం అశ్వత్థామకు బాధ కలిగించింది.

'పాండవులను చంపకుండా నేను కవచం విప్పను సరేనా!' అన్నాడు.

దుర్యోధనుడు చప్పున తలెత్తి 'అరుగో పాండవులు వస్తున్నట్టున్నారు. ముందు మీరిక్కడ నుంచి వెళ్ళండి' అన్నాడు వాళ్ళు వెళ్ళిపోయారు

ఇంతలో పాండు కుమారులూ, కృష్ణుడూ అక్కడికి వచ్చారు.

దుర్యోధనుడు మడుగు అడుగున జలదుర్గంలో దాక్కున్నాడు

'దుర్యోధనుణ్ణి వెతకమని ఒక బోయవాడితో చెప్పాను నేను వాడు మరికొందరు వేట గాళ్ళను తోడు తీసుకుని ఈ అడవంతా గాలిస్తుంటే ఈ మడుగు దగ్గరే వాళ్ళకేవో మాటలు వినిపించాయిట ఒడ్డున వున్న ముగ్గురు మనుషులూ కాక నీళ్ళ అడుగున ఇంకెవరో వున్నారంటారు వాళ్ళు అదే నిజమైతే అతను దుర్యోధనుడే అయి వుండాలి. అతని కొక్కడికే జలస్తంభనం తెలుసు' అన్నాడు ధర్మరాజు.

'సాక్షాత్తూ దేవేంద్రుడొచ్చి బ్రతిమాలినా దుర్యోదనుణ్ణి చంపకుండా వదిలి పెట్టేది లేదు అలాంటిది ఈ మడుగు రక్షిస్తుందా అతన్ని' అన్నాడు భీముడు.

'చావో గెలుపో అనుకుని లేచి రారా పిరికిపందా!మమ్మల్ని గెలిచావంటే రాజ్యం వస్తుంది. చస్తే స్వర్గం వస్తుంది. ఏది జరిగినా మంచిదే!

అంతేకాని సిగ్గులేకుండా ఇలా దాక్కుని అయిన వాళ్ళందరిలో నగుబాటు కాకు' అన్నాడు అర్జునుడు దుర్యోధనుడి పౌరుషాన్ని రెచ్చగొడుతూ.

నిజంగానే అతనికి రోషం వచ్చింది.

'మీ అయిదుగురి దగ్గరా శస్త్రాస్త్రాలు వున్నాయి. మీకు రాజుల అండదండ లున్నాయి. నేను ఎవరూ లేని ఒంటరివాణ్ణి. కనీసం నా దగ్గర ఇప్పుడు ఆయుధాలు కూడా లేవు. అయినా మీతో యుద్ధానికి సిద్ధమే. ఒక్కొక్కరే రండి. అందర్నీ వరుసగా చంపుతాను. మీరందరూ ఒక్కడి మీదకు రావడం మాత్రం ధర్మం కాదు' అన్నాడు

భీముడు పెద్దగా నవ్వి 'చింత చచ్చినా పులుపు చావలేదు' అన్నాడు

'అంటే ఏమిటి?'

'ఒక్కడవూ అందర్నీ గెలుస్తాననడం'

భీముడు హేళన చేస్తున్నాడని తెలిసి పోయింది కోపంతో మొహం అంతా వివర్ణమయింది

'యుద్ధ ధర్మం తలచి ఒక్కొక్కర్నే రమ్మన్నాను కాని నిజానికి మీకు భయపడి కాదు ఈ రోజు మిమ్మల్నందర్నీ చంపి నా కోసం సంతోషంగా

ప్రాణాలర్పించిన మహా వీరులందరి రుణం తీర్చుకుంటాను' అన్నాడు దుర్యోధనుడు.

ఆ మాటలకు ఎప్పుడూ కోపం రాని ధర్మరాజుకు కోపం వచ్చింది

'సరే అయితే' అని అస్త్ర శస్త్ర వాహనాలన్నీ 'అతని ముందుంచి 'మాలో ఎవరో ఒకణ్ణి కోరుకో చాలు. అతన్ని జయించా వంటే రాజ్యమంతా నీదే' అన్నాడు ఆవేశంగా

దుర్యోధనుడు తల వూపుతూ 'అవేం వద్దు ఇన్నాళ్ళూ రథాలూ గుర్రాలూ విల్లమ్ములూ చూసి చూసి విసుగొచ్చింది. ఈ సారి మీతో గదా యుద్ధం చేస్తాను"అన్నాడు

ఆ మాట వినగానే కృష్ణుడు కొంచెం కంగారు పడ్డాడు. ఇబ్బందిగా మొహం పెట్టాడు. ధర్మరాజు ఏం చెబుతాడా అని చూస్తున్నాడు.


ఆక్షణంలో ధర్మరాజు చేసే నిర్ణయం మీద వాళ్ళ బ్రతుకులు ఆధారపడి వున్నాయి. గదా యుద్ధానికి దుర్యోధనుడు భీముణ్ణి తప్ప ఎవరిని కోరినా ప్రమాదమే. తమ్ముడి మీద అనుగ్రహం ఎక్కువై ధర్మరాజుకు ఆలోచనా శక్తి నశించినట్టుంది. కాకపోతే ఏమిటి? ఒకరిని జయించినా రాజ్యమంతా ఇస్తాననడం అమాయకత్వం కదూ! ఆఖరికి ఇది పందెపు యుద్ధ మైంది ఇన్నాళ్ళూ ఇంత కష్టపడి శత్రువుల్ని చంపింది చివరికి పందెమాడడానికా? అసలు దుర్యోధనుడితో ఒంటరిగా పోరాడడానికి భీముణ్ణి పంపడమే మంచిది కాదు. భీముడికి 'బలమేకాని మెలుకువ తెలీదు

కృష్ణుడు ఆలోచనల్లో వున్నప్పుడే 'దానికేం గదా యుద్ధం నాకూ ఇష్టమే' అన్నాడు ధర్మరాజు.

వెంటనే కవచం తొడుక్కుని, శిరస్త్రాణం ధరించి గద భుజాన వేసుకుని మడుగు లోంచి బయటకు వచ్చాడు దుర్యోధనుడు

ఇంక చూస్తూ వూరుకుంటే పరిస్థితి చెయ్యి దాటి పోయేలా వుంది. దుర్యోధనుడు ధర్మరాజుని పడగొట్టి కక్షంతా తీరిపోయేలా తన వాళ్ళ ముందు మెడ పట్టుకుని అతన్ని బయటకు తోసెయ్యటం ఖాయమనుకున్నాడు కృష్ణుడు

'భీమా! ధృతరాష్ట్ర కుమారులు ద్రౌపదిని సభలోకి లాక్కొచ్చి నలుగు రెదుటా అవమానించి నప్పుడు నువ్వు చేసిన రెండు ప్రతిజ్ఞలలోనూ ఒకటి చెల్లించుకున్నావు. రెండోది తీర్చు కునేందుకు ఇప్పుడు అవకాశం వచ్చింది. నువ్వు దుర్యోధనుణ్ణి దెబ్బకొట్టాలి. లేవకుండా అతన్ని కూల్చెయ్యాలి. ధర్మరాజుకు పట్టాభిషేకం భీముడి వల్లనే జరిగిందన్న ఖ్యాతి నీకు రావాలి' అన్నాడు భీముడి వైపు తిరిగి.



భీముడికి జరిగిన సంఘటనలు వరసగా జ్ఞాపకం వచ్చాయి.

ధర్మరాజు ముందుకు అడుగు వేయబోతుంటే 'అన్నయ్యా' అని పెద్దగా అరిచాడు

ఆ కేకకు ధర్మరాజు ఒక్క క్షణం నిశ్చేష్టుడై ఆగిపోయాడు.

'నువ్వు వుండు ఆ దుష్టుణ్ణి నేను చంపి నీకు కీర్తి పూలమాల వేస్తాను. ఆ తరువాత నువ్వు హాయిగా రాజ్యమేలుదు గాని' అని బలంగా అడుగులు వేస్తూ దుర్యోధనుడి ఎదటకు వెళ్ళాడు. అతని కళ్ళల్లోకి చులకనగా చూశాడు. తిరస్కారంగా నవ్వాడు పురుగును చీదరించినట్టు చీదరించాడు దుర్యోధనుడు భరించలేకపోయాడది

'భీమా - ధర్మం తప్పకుండా పోరాడు' నువ్వు ప్రాణాలతో వుంటావేమో చూస్తాను' అన్నాడు.

భీముడి కనుబొమలు కోపంతో ముడిపడ్డాయి కళ్ళు జేవురించాయి

అమాంతం దుర్యోధనుడిమీదకు దూకాడు

ఇద్దరూ గదా యుద్ధం మొదలు పెట్టారు

కాసేపటికే ఇద్దరి శరీరాలూ నెత్తురుతో ఎర్రబడ్డాయి భీముడైతే రెండు సార్లు మాటా పలుకూ లేకుండా పడిపోయాడు. బలం వుండి కూడా దుర్యోధనుడి ఒడుపులకు చాలలేక పోతున్నాడు.

ధర్మ యుద్ధంలో భీమసేనుడు జయించలేడేమో నన్న అనుమానం పట్టుకుంది కృష్ణుడికి. ధర్మం తప్పినా ఫరవాలేదు. అన్యాయంగానైనా దుర్యోధనుణ్ణి చంపాలి చంపి తీరాలి - అనుకున్నాడు.

అదే సమయంలో దుర్యోధనుడు సింహంలా గర్జిస్తూ పైకి ఎగిరేసరికి గదతో అతని తొడలు విరగ్గొట్టమని కృష్ణుడు భీముడికి సైగ చేశాడు.

గదా యుద్ధంలో నాభికి దిగువ భాగాన కొట్టకూడదని తెలిసినా కృష్ణుడు చెప్పాడు కాబట్టి భీముడు కొట్టాడు.

దాంతో కొండంత మనిషి తొడలు విరిగి కింద పడ్డాడు. 'మనిషికి కొన్ని నైతిక విలువలు వుండాలిరా

ద్రౌపది

దుర్యోధన చక్రవర్తీ. కేవలం డబ్బూ అధికారమే కాదు ఈ ప్రపంచంలో వున్న వాళ్ళందరూ నీకు మల్లే అవతలివాళ్ళ బలహీనతలమీద ఆడుకుని ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ వాళ్ళ బ్రతుకుల్లో నిప్పులు కుమ్మరిస్తే ఆ మంటలు ఆర్పడానికి ఎంతమంది కృష్ణులు కావాల్సొస్తా రంటావ్? ద్రుపద రాజపుత్రిని ఎంత వేడినా ఏడ్చినా సభలోకి ఈడ్చి తెచ్చి వస్త్రాపహరణం చేసిన పాపానికి ఫలితం అనుభవించు' అని ఎడంకాలితో దుర్యోధనుడి తల తన్నాడు

సరిగ్గాఅప్పుడు కల్పించుకున్నాడు బలరాముడు.

'మనసులో ఎంత కోపం వున్నా ధర్మం తప్పి ప్రవర్తించడం మంచిదికాదు లోకులు మెచ్చే పని కాదు భీముడు చేసింది' అన్నాడు

ముఖం గంటు పెట్టుకుని రథ మెక్కబోతూ ఇంతకాలం పాండవులు ధర్మ ప్రభువులనుకున్నాను. మోసాలూ, కుట్రలూ వాళ్ళకు తెలియవనుకున్నాను. ఈ పాపపు చోటు నుంచి వెళ్ళిపోయే ముందు ఒక మాట చెబుతాను. కృష్ణా... నీ శిక్షణలో వాళ్ళు తెలివి మీరారు' అన్నాడు.

కృష్ణుడు అన్నను రథ మెక్కనివ్వకుండా చెయ్యి పట్టుకుని ఆపేశాడు.

'ఏది అధర్మం? ఎదిరించినప్పుడూ, నడిచేటప్పుడూ కాదు - దుర్యోధనుడు ఎగిరినప్పుడు కొట్టాడు భీముడు. అదేం రణనీతికి విరుద్ధం కాదు. అయినా ప్రాణం రక్షించుకోడానికి ఇవి చేస్తే ధర్మం. అది చేస్తే అధర్మం అని వుందా? తనను చంపడానికి ఎదుటివాడు ఎగురుకుంటూ వస్తుంటే నాభి కింద భాగం కొట్టకూడదనుకుంటూ ప్రాణాలు పోగొట్టుకుంటాడా భీముడు. నువు చెప్పు...' అన్నాడు.

కలతపడిన మనస్సుతో ఔనూ కాదూ అనకుండా వుండిపోయాడు బలరాముడు

దుర్యోధనుడు మాట్లాడటానికి ప్రయత్నించాడు. కాని చాలా సేపటివరకూ నోట సరిగ్గామాట రాలేదు. చేతులు నేలమీద ఆన్చి లేవడానికి ప్రయత్నం చేశాడు. లాభంలేక పోయింది. కృష్ణుణ్ణి కోపంగా చూస్తూ అతి కష్టంమీద గొంతు పెగుల్చుకుని 'నువ్వు ఏది న్యాయంగా చేశావు కనుక. శిఖండిని అడ్డు పెట్టుకుని అర్జునుడు భీష్ముణ్ణి చంపేటట్టు చేశావు. ధర్మరాజుచేత అబద్ధం ఆడించి ద్రోణుణ్ణి చంపించావు. రథ చక్రం భూమిలోకి దిగబడిపోయినప్పుడు కర్ణుణ్ణి పొట్టన పెట్టుకున్నావు. ఇప్పుడు భీముడికి సైగ చేసి నా తొడలు విరగ్గొట్టించావు. ఇన్ని చేశావు కనుకే పాండవులు గెలిచారు. అయినా ఇదీ ఒక గెలుపేనా?' అన్నాడు ఎగతాళి చేస్తున్నట్టుగా.

'నిన్నూ నీతో స్నేహం చేసిన వాళ్ళనూ అలా కాక ఎలా చంపమంటావు? శిఖండీ, ధృష్టద్యుమ్నుడూ భీష్మ ద్రోణులను చంపడానికే పుట్టారనీ, చంపక మానరనీ తెలీదా నీకు' అన్నాడు కృష్ణుడు.

ఆ మాటకు ఏమీ సమాధానం చెప్పలేకపోయాడు దుర్యోధనుడు.


కాసేపటికి తేరుకుని 'నాకేం లోటులేదు. సకల సామంతులూ కొలుస్తుండగా వైభవంగా రాజ్యం అనుభవించాను. యజ్ఞయాగాలు చేశాను యుద్ధంలో వీరమరణం పొంది స్వర్గానికి పోతున్నాను. నన్ను అధర్మంగా అమానుషంగా చంపినందుకు మీరే బ్రతికిన నాలుగురోజులూ దుఃఖంతో కుళ్ళి కుళ్ళి ఏడవండి' అన్నాడు.

అప్పటికే అతను వెల్లకిలా పడ్డాడు. తెల్లటి నురుగు కక్కాడు.

అతనూ అతనిలో విశృంఖలంగా పెరిగి పోయిన రాక్షసుడూ ఇద్దరూ తల వాల్చేశారు.

* * *

అశ్వత్థామ మనసులో తొడలు విరిగి కుప్పకూలిన ప్రభువు మెదిలాడు. మట్టిలో పడి గిజగిజ



కొట్టుకుంటున్న కురు సార్వభౌముడు కళ్ళముందు కదిలాడు.

అప్రయత్నంగానే అతని పిడికిళ్ళు బిగిశాయి. లేచినిలబడ్డాడు.

కృపాచార్యుణ్ణీ, కృతవర్మనూ తీసుకుని రథాలవైపు నడిచాడు.

పడమటి సందె ప్రొద్దుజారి ఎర్రని చీకటి పలచగా చుట్టుకుంటున్న వేళ రథాలు పోయిపోయి పాండవ శిబిరాలకు కొంచెం దూరంగా ఆగాయి.

పాండవ శిబిరాలలో నవ్వులూ కేకలూ కేరింతలూ.

కోపంతో ఒళ్ళంతా రగిలిపోయింది అశ్వత్థామకు అక్కడ వుండలేక రథాలను అడవిలోకి పోనిచ్చాడు అయినా నవ్వులు ఇంకా వినబడుతునే వున్నాయి. ముగ్గురూ నిలిచి వున్నారు ఒకరి ముఖాలొకరు చూచుకున్నారు తరవాత పక్కనేవున్న మడుగు దగ్గరికి వెళ్ళి గుర్రాలకు కాసిని నీళ్ళుపెట్టి వాళ్ళు కూడా తాగారు తరవాత ఓ మర్రి చెట్టు కింద ముగ్గురూ చేరగిలబడ్డారు కృపాచార్యుడూ, కృతవర్మా మాట్లాడుతూనే నిద్రపోయారు.

క్రమంగా చీకట్లు చిక్కనయ్యాయి అశ్వత్థామ తలెత్తి మర్రిచెట్టును చూస్తూ వుండిపోయాడు.

మర్రికొమ్మల నిండా కాకులు కాబోలు గూళ్ళు కట్టుకుని సుఖంగా నిద్రపోతున్నాయి. ఇంతలో ఎక్కడినుంచో భయంకర శబ్దం వినిపించింది.

అశ్వత్థామ అదిరిపడి చూశాడు

నిప్పుకణికల్లాంటి రెండు మిడిగ్రుడ్లతో తపతప రెక్కలు విదుల్చుకుంటూ గ్రుడ్లగూబ ఒకటి వచ్చి చెట్టు మీద వాలింది. వికారంగా వున్న ముఖాన్ని నాలుగువైపులకూ తిప్పి చూసింది. చెట్టుకొమ్మల్లో అదమరిచి నిద్రపోతున్న కాకుల్ని చూసి హఠాత్తుగా వాటిని ఆక్రమించింది. కొన్నిటికి కంఠాలు కొరికింది. కొన్నిటికి కాళ్ళు త్రుంచింది. కొన్నిటికి రెక్కలు పీకేసింది కొన్నిటికి పొట్టలు చీల్చింది. ఎగిరిపోతున్న వాటిని పట్టుకుని కళ్ళల్లో పొడిచింది అలా అన్నిటినీ తలొకరకంగా హతమార్చింది.

అదంతా కళ్ళార్పకుండా చూశాడు అశ్వత్థామ. గుట్టు చప్పుడు కాకుండా కాకుల్ని చిత్రవధ చేసిన ఉలూకానికి సన్మానం చెయ్యాలన్నంత సంబరం వేసిందతనికి

వెంటనే కృపాచార్యుణ్ణీ కృతవర్మనూ గట్టిగా తట్టి లేపాడు. ఇద్దరూ లేచి కూర్చున్నారు '... నా తండ్రిని ఒకడు అన్యాయంగా చంపాడు. వాడింకా ప్రాణాలతో వున్నాడంటే నేను తలెత్తుకుని ఎలా తిరగ గలను? వాణ్ణీ మిగిలిన శత్రువుల్నీ చంపడానికి ఒక మార్గం ఆలోచించాను ఇంక మనకు విరోధులెవరూ లేరుకదా అని ఈ రాత్రి పాండవ శిబిరాల్లో అందరూ అదమరిచి నిద్రపోతుంటారు. ఇప్పుడే వెళ్ళి వాళ్ళందర్నీ పశువుల్ని చంపినట్టు చంపాలి మనం' అన్నాడు అశ్వత్థామ ఆవేశంగా

ఆ మాటలు విన్న కృప కృతవర్మలకు నిద్రమత్తు వదిలింది

'పడినవాడు పగ తీర్చుకోవాలనుకోవడం సహజమే కాని ఇప్పుడు నువ్వు బాగా అలిసిపోయి వున్నావు. ఈ రాత్రికి హాయిగా నిద్రపో. రేపు ఆలోచిద్దాం' అన్నాడు కృపుడు

'ఆ గురుహంతకుణ్ణి చంపితేకాని నాకు 'నిద్రరాదు'

'ఆగ్రహం వద్దు, కోపం క్రౌర్యం మాని వివేకంతో ఆలోచించు. నిద్రపోయేవాళ్ళను చంపడం న్యాయంకాదు అన్నాడు కృతవర్మ మధ్యలో జోక్యం చేసుకుని.

'న్యాయం నా ఒక్కడికేకాదు– నా తండ్రిని చంపిన ఆ దుర్మార్గుడికి కూడా వుండాలి. వాడికి లేని న్యాయం నాకెందుకు? ఇప్పుడే ఈ క్షణానే వాణ్ణి చంపి నా తండ్రి ఋణం తీర్చుకుంటాను' అని అశ్వత్థామ చివాలున రథమెక్కాడు ఏమనుకున్నారో ఏమో కృపుడూ కృతవర్మా కూడా రథాలెక్కి అతని వెంట వెళ్ళారు. కాసేపటికి ముగ్గురూ పాండవ శిబిరాల ముందున్నారు అశ్వత్థామ ఒక్కడే ముందు లోపలికి వెళ్ళాడు. ముఖద్వారంలోనే పులి చర్మం కట్టుకున్న రాక్షసుడొకడు అతన్ని అడ్డగించాడు.


అశ్వత్థామ వాడిమీదకి కత్తులు, ఈటిలూ విసిరాడు అస్త్రశస్త్రాలు ప్రయోగించాడు పెద్దగా నోరు తెరిచి అన్నిటినీ ఆ రాక్షసుడు మింగి వూరుకున్నాడు.

(ఇంకా వుంది)



అవీ-ఇవీ-అన్నీ

రిఫ్రిజిరేటర్ల తయారీలో ముందంజవేసిన కెల్వినేటర్ కంపెనీ యిప్పుడు 'స్టెర్లింగ్' అనే క్రొత్తరకం రిఫ్రిజిరేటర్‌ను ఉత్పత్తి చేస్తోంది. దీనిలో చెప్పుకోదగిన విశేషమేమంటే చిల్ ట్రే లోపల డీప్ ట్రే అమర్చబడి వుంటుంది. అంతేగాక శాకాహారులకు యిబ్బందిలేకుండా గ్రుడ్లు పెట్టుకునే షెల్ఫ్‌ను తీసివేసుకోవచ్చునట. ఇటలీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారయ్యే ఈ క్రొత్తరకం రెఫ్రిజిరేటర్ త్వరలోనే మనకు అందుబాటులోకి రాగలదట.



ఇటీవల రాజమండ్రిలో జరిగిన "మన దేవతలు– ఋషులు" గ్రంథావిష్కరణ మహోత్సవంలో యువ రచయిత శ్రీ పురాణ పండ శ్రీనివాస్ ప్రసంగిస్తున్న చిత్రం. శ్రీ మల్లంపల్లి శరభేశ్వర శర్మ, శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి ప్రభృతులను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.



ఇటీవల బొంబాయి ఆంధ్ర మహాసభ వారు నిర్వహించిన నాటిక పోటీలలో ఉత్తమ ప్రదర్శనగా కె వి బలరామమూర్తి రచించిన "పగటి వేషాలు" ఎన్నుకోబడింది ఈ నాటికలో నటించిన కళాకారులు- ఎడమ నుంచి కుడికి వి టి కుమార్, సోమల రాజేశ్వరరావు, వుప్పలపాటి వెంకటకృష్ణమూర్తి, సి సోమసుందరం, ఆర్ సతీష్‌లను ఈ చిత్రంలో చూడవచ్చు

ఔరా! ఎంత మోసం?
వాడే - వీడు

ఈ విచిత్ర సంఘటన సుమారు పది సంవత్సరముల క్రిందట ఒక సబ్-జైలులో జరిగింది.

కె. అప్పారావు అనే వ్యక్తికి ఒక దొంగతనం కేసులో మూడు నెలలు జైలుశిక్ష పడింది. శిక్ష అనుభవించడానికి అతన్ని సబ్-జైలులో ఉంచారు.

ఈ అప్పారావు తమ్ముడు శంకరం కూడా అచ్చు అప్పారావులాగే ఉంటాడు. కారణం వీరిద్దరూ కవల పిల్లలు.

శంకరం జైల్లో ఉన్న అన్నను చూడటానికి అప్పుడప్పుడు వస్తుండేవాడు. అతను సాధారణంగా ఉదయం ఖైదీలను కాలకృత్యముల కు జైలు నుండి బయటికి తీసే సమయంలో వచ్చి అన్నగార్కి బట్టలు, టిఫిన్ ఇచ్చి వెళుతుండేవాడు.

భలే కవలలు

ఆ సమయంలోనే అన్నదమ్ములిద్దరు పోలీసువారి కళ్ళు గప్పి ఒకరి బదులు ఒకరు సబ్-జైల్లో ఉండేవారు. వాళ్ళేంచేసేవారంటే శంకరం అన్నను చూడ్డానికి బట్టలు, టిఫిన్ తెచ్చేవాడు. శంకరం తెలుపు లుంగీ తెలుపు బనీను వేసుకునేవాడు. అన్నకు కూడా తెలుపు లుంగీ, బనీను తెచ్చి ఇచ్చేవాడు. వాళ్ళు రెప్పపాటు కాలంలో కుడి నుండి ఎడమకు, ఎడమ నుండి కుడికి మారిపోయేవారు. అన్నను చూడ్డానికి వచ్చిన శంకరంను చూసి జాలి పడేలా జైల్లో ఉండే అప్పారావు కన్నీళ్ళు పెట్టుకుని శంకరానికి టిఫిన్ తిన్పించేవాడు. పోలీసువారు మిగిలిన ఖైదీలను కూడా చూస్తూ వీరి మోసం గమనించలేకపోయేవారు. జైల్లో వేసేటప్పుడు అప్పారావు బదులు శంకరాన్ని వేసేవారు. ఒకవారం గడిచాక అప్పారావు జైల్లో ఉన్న శంకరాన్ని చూసే నెపంతో వచ్చి ఫైవిధంగా పోలీసు వారి కళ్ళు గప్పి జైల్లో ఉండిపోయేవాడు. వారిద్దరు ఇలా ఒకరి బదులు ఒకరు ఉంటూ సబ్-జైల్లో శిక్ష పూర్తి చేసుకోబోయారు. కాని ఒకరోజు సబ్-జైల్లో ఖైదీలకు క్షవరం చేయించడంతో వారి మోసం బయటపడింది

–కె. అరవిందకిశోర్

సాహితీ పజిల్

గెల్చుకోండి రు. 200

■	1		2	■	3		4	■
■		■		■		■		■
5		■	6	7		■	8	9
	■	■	■		■	■	■	
10				■	11			
	■	■	■	12	■	■	■	
13	14	■	15		16	■	17	
■		■		■		■		■
■	18			■	19			■

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..

....పిన్ కోడ్

గళ్లనుడి కట్టు-26

ఆధారాలు

నిలువు

1. సప్తమాతృకలలో ఒకరు.
2. విష్ణుమూర్తి ఖడ్గము.
3. వీరుకోటలో వుంటారు.
4. ఏపని కలిసిరాకపోతే ఈ [illegible] అంటారు.
5. తెలుగు హాస్యానికి మాణిక్యం.
7. అరు, అడ్డంచెరిగితే వచ్చేది
9. గణపతిని సృష్టించిన రచయిత.
12. ఇది గ్రుచ్చుకుంటేచాలాబాధ.
14. ఒకటి నిలువు వంటిదే.
15. ఇందులో రోదనం నిష్ఫలం.
16. రథంలో భాగం పక్షి.
17. దీని పలుకు ముద్దుగా ఉంటుంది.

అడ్డం

1. గోపవాత.
3. నూరు గొడ్లను తిన్న--ఒక గాలివానకు రా.
5. మురిపములో సగము తగ్గినా పలుకు తగ్గదు.
6 పసికందులలో ధాన్యం
8 ఇంద్రుని భార్య.
10. వ్యాఘ్రకులమాతుల స్వామి.
11 వేయిపడగలలో పాములాటి మనిషి.
13. అటునుండి వాక్యం
15 పడమరను ఇలాకూడా అంటారు.
17 శరీరము అనిత్యము ఇది కల్పాంతస్థాయి.
18. మాతా పుత్ర విరోదం దీని మూలంగానే
19. ఏనుగు చెక్కిలి అపాయం

ఆధారాలున్నాయి. నుడికట్టు గళ్లు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి. ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు.200/-లు బహుమతి లభిస్తుంది-ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు అన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే. -ఎడిటర్

ముగింపు తేదీ: 20-3-'90

-కూర్పు: పింగళి వి. కృష్ణారావు

గళ్లనుడి కట్టు-24

ఫలితాలు-బహుమతులు

వందలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీ లో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు. అయితే సరైన సమాధానం యిద్దరు మాత్రమే పంప గలిగారు. బహుమతి మొత్తం రు. 200/- లను ఈ యిద్దరికి పంచి వేశాము. రు. 100/-ల చొప్పున వీరికి త్వరలో నగదు రూపంలో పంపే ఏర్పాట్లు జరుగు తున్నాయి. పజిల్ ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చు. కాని ఒక్క బహుమతికే అర్హులు. తెల్ల కాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు. పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి. మీరు పంపిన జవాబులు మా వద్ద గల సీలు చేసిన జవాబుకు సరిపోవాలి. - ఎడిటర్

సరైన జవాబులు పంపిన వారి పేర్లు

హరిలలితాపద్మ (ద్వారపూడి), గాయిత్రీదేవి (ద్వారపూడి).

1 క	రు	ణ	2 శ్రీ	■	3 వె	లు	ప	4 ల
వి	■	■	5 ము	వ్వ	న్నె	■	■	క్ష్మీ
త	■	■	ఖ	■	ల	■	■	ప
6 లు	7 మా	సు	■	8 హా	■	9 ప	10 డ	తి
■	రే	■	11 మ	ల	ప	■	జ	■
12 పే	డు	క	■	ము	■	13 గ	సు	14 లు
పె	■	■	15 గు	■	16 చ	■	■	బ్ధ
లు	■	■	17 మా	ళ	క్కి	■	■	కు
18 గు	డి	బం	డు	■	19 లం	కే	శు	డు

వీక్లీ పోస్ట్

విలువలు

మా(మీ) పత్రిక 16-2-90 అమల ముఖచిత్రంతో బాగుంది. కవరు పేజీ నుండి చివరి పేజీ వరకు చాలా ముఖ్యమైందిగా తీర్చిదిద్దుతున్నందులకు సంతోషం. ప్రశ్నావళికి మీరిస్తున్న ప్రాధాన్యత ప్రశంసనీయం. ముఖ్యంగా శ్రీ చల్లావారి 'లవ్ గేమ్' సీరియల్ ప్రతివారం బాగుంటోంది. సీరియల్ నడుపుతున్న తీరు ప్రశంసనీయం. 'యువతా! కవితా!' శీర్షిక ద్వారా చక్కని కవితలను అందిస్తున్నారు. థాంక్స్. టిట్ ఫర్ టాట్ & సాహితి, బొమ్మల పజిల్ పాఠకుల మెదడుకు మేత. 'తాజాకాలమ్' పేరిట మీరు వివరిస్తున్న విషయాలు విజ్ఞానదాయకంగా ఉండి నేటి (అ)సభ్య సమాజంలో సాహితి విలువలను కాపాడుకుంటూ గత 82 సం.రాలుగా ఓ పత్రిక మనగలుగుతుందంటే దీనివెనుక ఎంత కృషి ఉంటుందో ఊహించడం కష్టమే మరి. ఆ మధ్య కొన్ని ఇబ్బందులెదురైనా వీరోచితంగా ఎదుర్కొని తిరిగి బలాన్ని పుంజుకుని పాఠక లోకాన్ని ఊపగలుగుతోందంటే ఎంత సాహసం. ఉత్తమ ఉత్తరానికి బహుమతి పునరుద్ధరించమనవి.

పోలోజు వెంకటాచారి
బోడుప్పల్.

సమయానికి

'2-2-90' ఆంధ్రసచిత్ర వారపత్రిక చాలా బాగుంది. ఇప్పుడు ప్రతివారం సంచిక సమయానికి వస్తున్నందుకు సంతోషంగా ఉంది. ముఖ్యంగా ఈ వారం 'శ్రీదేవి' ముఖచిత్రంతో మమ్మల్ని ఎంతగానో అలరింపచేసింది. ప్రతివారం "యువతాకవితా!" శీర్షికలో ప్రచురించే కవితలు సూపర్బ్. 'లవ్ గేమ్', 'సూపర్ హీరో' సీరియల్స్ పోటీ పడుతూ ఇంటరెస్టింగ్ కలిగిస్తున్నాయి. ముఖ్యంగా డాక్టర్ గారి సమాధానాలు పత్రికకే హైలైట్!

బి. వెంకట్ రాజు
సుందర్ నగర్.

సూపర్ హీరో

జనవరి నెల నుండి పత్రికలో మీరు ప్రచురిస్తున్న "సూపర్ హీరో" సీరియల్ చాలా బావుంది. వాస్తవానికి ఎంతో దగ్గరగా ఉంది.

హైమవతి
తిరుపతి

సీరియల్స్

మీ (మా) ఆంధ్రపత్రికలో కథలు బాగుంటున్నాయి. టిట్ ఫర్ టాట్, ప్రశ్నావళి, దాని కవేసాటి. ప్రచురిస్తున్న సీరియల్స్ అన్ని ప్రతివారం చదవదగ్గవి.

శీలం నరసింగ రావు,
(అలమండసంత)

లవ్ గేమ్

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురితమవుతున్న సీరియల్స్ చాలా బాగుంటున్నాయి. చల్లా సుబ్రహ్మణ్యంగారి 'లవ్ గేమ్' మమ్ములను ఆకట్టుకొంది. పత్రికలో కథలు తక్కువగ వేస్తున్నారు. కనీసం నాలుగు కథలయినా వెయ్యండి. 'కథల వర్క్ షాప్' మరల వేయడం లేదేమి? కథల వర్క్ షాప్ మళ్లీ ప్రారంభించండి. ఇక ఉత్తరాలు విషయాలకు వస్తే, బహుమతి ఇవ్వటం ఆపేశారు. ఎందుకని? వీక్లీ పోస్టులో ఎక్కువమందికి అవకాశం ఇవ్వండి. 23-2-90 సంచికలో మూత్ర పిండాలగురించి తెలియజేసినందుకు మీకు నా ధన్యవాదాలు.

డి. జ్వాలానరసింహారావు
నూజివీడు

కాంతులు

23-2-90 మీ(మా) పత్రిక హిందీ తార "జూహీచావ్లా" ముఖచిత్రంతో వింత కాంతులు విరజిమ్ముతూ ముగ్ధ మనోహరంగా చూపరులను ఆకట్టుకునే విధంగా అద్భుతంగా, కడురమ్యంగా వుంది. "టిట్ ఫర్ టాట్" "బొమ్మల పజిల్" శీర్షికలు పాఠకులకు పరీక్ష పెడుతున్నాయి. "సంపాదకీయం" చాలా విజ్ఞానదాయకంగా వుండి పాఠకులకు తెలియని ఎన్నో రాజకీయ విషయాలను అందిస్తున్నందులకు ఎడిటర్ గారికి నాధన్యవాదాలు. "ప్రశ్నావళి" శీర్షిక మీ(మా) పత్రికకు ప్రత్యేక ఆకర్షణ. కె. రామలక్ష్మిగారు ముక్కుకు సూటిగా సమాధానాలు ఇస్తూ కూడా పాఠకులను ఆకర్షించుకోవటం ఆమె ప్రత్యేకత. "క్రీడారంగం క్విజ్" పాఠకులకు ఎన్నో తెలియని ప్రశ్నలను వాటి సమాధానాలను తెలియజేస్తోంది. శీర్షికలన్నీ ఆణిముత్యాలే....

మహ్మద్ రఫీ
అయితానగర్.


Editorial Adviser *S RADHAKRISHNA*, Editor *VEERAJI*,
Printed and Published by *S NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003
Phones Editorial. 75667, Business 61247, 61248

సినిమా సినిమా



సుంకర సినీ క్రియేషన్స్

మారిన ట్రెండ్‌కి అనుగుణమైన కథ ఉదయగిరి వాస్తవ్యులైన ఈ చిత్ర నిర్మాత బొంబాయిలో ప్రముఖ వాణిజ్యవేత్త అవడం వల్ల ఈ చిత్రం రికార్డింగ్ రీరికార్డింగ్ బొంబాయిలో జరపాలనుకుంటున్నాం అన్నారు పి చంద్రశేఖరరెడ్డి ఈయన దర్శకత్వంలో సుంకర అంజయ్య నాయుడు నిర్మించే సుంకర సినీ క్రియేషన్స్ చిత్రంలో డాక్టర్ రాజశేఖర్ హీరో ఇది సినిమా స్కోప్ చిత్రం



బాలకృష్ణ, శారద "నారీనారీ నడుమ మురారి"

సినిమా....

భార్గవ్ ఆర్ట్స్ 11వ చిత్రం

"రెండు దాయాదుల కుటుంబాల మధ్య కథ ప్రతి గ్రామంలోనూ మనకు కనిపించే సంఘటనలు, పాత్రలు ఇందులో ఉన్నాయి మహాభారతం కథకు పారెలల్‌గా ఉంటుంది ఆ కథ నేర్పిన దానిని గుణపాఠంగా తీసుకుని, దానిని పునరావృతం చేయవద్దనే సందేశం అంతర్లీనంగా ఉంటుంది," అన్నారు కోడి రామకృష్ణ ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో రూపొందుతూన్న భార్గవ్ ఆర్ట్స్ 11వ చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, జయంతి, నవవిలన్ నాసర్, బాలాజీ, నవనటుడు వసంత్, రావుశ్రీ, ప్రసన్న కుమార్, బ్రహ్మజీ, చిడతల అప్పారావు, టి రాంగోపాల్, బాబూమోహన్, సంగీత , అనిత, శ్రీలత, కల్పనా రాయ్ నటిస్తున్నారు సి నారాయణరెడ్డి, వెన్నెలకంటి గీతాలను కె. వి. మహాదేవన్ స్వరపరిచారు కె ఎస్ హరి ఛా శ్రీనివాసరాజు శిల్పం, రావుశ్రీ, కృష్ణప్రసాద్, అమరేశ్వరరావు సం దర్శకత్వం, తిరున వుక్కరసు ఛాగ్ర ఎం రంగారెడ్డి- ఆర్ సి ద్వారా క్షన్స్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తో ఎస్ గోపాలరెడ్డి "హైదరాబాద్‌లో ఫిబ్రవరి 1 నుండి 15 వరకు తొలిషెడ్యూల్ జరిగింది," అన్నారు

"నా పెళ్ళాం నా ఇష్టం"

మహిళలను పీడించే వరకట్న సమస్యను మా హీరో మిస్టర్ సుబ్రావ్ ఎలా పరిష్కరించాడో వినోదాత్మకంగా చూపుతున్నాం ఏప్రిల్‌లో షూటింగ్ ముగుస్తుంది అన్నారు గెద్దాడు ఆనందబాబు ఈయన రచన నిర్మాణం దర్శకత్వ బాధ్యతలు వహించే అశ్వనీ క్రియేషన్స్ నా పెళ్ళాం-నా ఇష్టం చిత్రంలో నరేష్ గిరిబాబు ప్రసాద్‌బాబు బ్రహ్మానందం గోకిన రామారావు రాళ్ళపల్లి కె కె శర్మ దమ్ విజయరేఖ విజయలలిత శ్రీలక్ష్మి అమృత శైలజ జె లలిత రామలక్ష్మి పాత్రదారులు రాజ్-కోటి
స్వరకల్పనలో వేటూరి పిక్కిలినేని జగదీశ్‌బాబు డి నారాయణవర్మ గీతాలు రాశారు సౌజన్య ఛాయ కె రామలింగేశ్వరరావు శిల్పం శివశంకర్- ప్రమీల నృత్యాలు అనిల్‌మల్నాడ్ కూర్పుతో జి రామబ్రహ్మం సమర్పించే ఈ చిత్రానికి ఇ ఎస్ రామచంద్రరావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్

"భక్త కబీర్‌దాస్" మార్చిలో

విజయచందర్, కాంతారావు, జె వి. సోమయాజులు, వేలు, రాజా, రాళ్ళపల్లి, భీమరాజు, కృష్ణమూర్తి, నానిరవి, హరనాథ్, గౌతమి, ప్రభ, శుభ, విజయ చాముండేశ్వరి, లక్ష్మి ముఖ్య భూమికలు నిర్వహించిన సాయిబాబా ఆర్ట్‌మూవీస్ "భక్త కబీర్‌దాస్" చిత్రాన్ని మార్చి చివరి వారంలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు నిర్మాత పోకల కృష్ణమూర్తి తెలిపారు కె వి మహదేవన్ స్వరకల్పనలో ఆత్రేయ, సి నారాయణరెడ్డి, వేటూరి, ముళ్ళపూడి శాస్త్రి రాసిన గీతాలు భక్తి పారవశ్యం కలిగిస్తాయి కబీర్‌లాల్ ఛాయాగ్రహకుడు, వి. వెంకటరాజు నిర్మాత

మే 28న "బ్రహ్మర్షి విశ్వామిత్ర"

ఎన్.టి ఆర్ ప్రధానపాత్ర నిర్వహిస్తూ, స్వీయ దర్శకత్వంలో సృష్టిస్తున్న ఎన్.టి ఆర్ ట్రస్ట్‌వారి "బ్రహ్మర్షి విశ్వామిత్ర" ఆయన పుట్టినరోజైన మే 28న విడుదలవుతుంది తెలుగు, హిందీ భాషల్లో తయారవుతున్న ఈ చిత్రంలో బాలకృష్ణ, మీనాక్షి శేషాద్రి, దీపిక, కనక, అరుణా ఇరానీ, మధుమిత, గుమ్మడి, అంజాద్‌ఖాన్, కుమరన్, గణేశన్, వేలు, మిక్కిలినేని, కె కె శర్మ, చలసాని కృష్ణారావు ప్రభృత నటవర్గం. నాగభైరవ కోటేశ్వరరావు మాటలు, సి. నారాయణరెడ్డి గీతాలు, రవీంద్రజైన్ సంగీతం, నందమూరి హానకృష్ణ ఛాయ, నందమూరి రమేష్ ...యుక్త దర్శకత్వం, కేతా శిల్పం తెర ...హంగులు.

విశ్వనాథ్ సృష్టి "సిరిమువ్వల సింహనాదం"

...వారిలో కొన్ని మగువ లక్షణాలు, ...కొన్ని మగ లక్షణాలు అప్పుడప్పుడు ...తొంగి చూస్తుంటాయి. బేలతనం, ...స్, జాలి- కరుణ కొందరు పురుషుల్లో ...తుంటాయి. అలాగే గుండె ధైర్యం, వీరావేశం కొందరు మగువల్లో ...ప్రతుంటాయి. దైవానుగుణంగా ...ని అర్ధనారీశ్వర తత్త్వం తెలియజేసే ...వ్యం కూడా ఇదే. ఈ చిత్రంలో ...దారిని నాయిక మహిషాసుర మర్దనం ...చేస్తూ సంహరిస్తుంది. సిరిమువ్వలు ...తమో- ఎంత రాగరంజితమో, అంత ...అని తెలియజెప్పే మనోహరమైన ...అన్నారు కళాతపస్వి కె. విశ్వనాథ్. ...థ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో యలమంచిలి నాగేశ్వరరావు నిర్మించే శ్వేత ఆర్ట్స్ థియేటర్స్ సిరిమువ్వల సింహనాదం చిత్రంలో చంద్రమోహన్ కళాకృష్ణ ఓంపురి మాధవీమాల మాణిక్యభారతి శుభ సాక్షి రంగారావు చిట్టిబాబు మిశ్రో రత్నాసాగర్ జిత్ మోహన్ మిత్ర పాత్రధారులు దివాకర్‌బాబు మాటలు సీతారామశాస్త్రి గీతాలు కె వి మహదేవన్ సంగీతం ఎం సత్తిబాబు ఛాయ, నందూరి విజయ్ సంయుక్త దర్శకత్వం జి వి లక్ష్మణరావు- టి పణిబాబు కె రవిప్రకాష్ సహకార దర్శకత్వం పి భరద్వాజ నిర్వహణ జి జి కృష్ణారావు కూర్పుతో కె రాంబాబు ప్రొడక్షన్ కంట్రోలర్ యలమంచిలి సాయిబాబు సమర్పణ

రవికిరణ్ ఆర్ట్స్ మూవీస్

చివరి షెడ్యూల్ ఏప్రిల్‌లో అన్నారు వై నాగేశ్వరరావు ఈయన దర్శకత్వంలో ద్వారంపూడి నరసారెడ్డి నిర్మాణ సారధ్యం వహిస్తున్న రవికిరణ్ ఆర్ట్స్ మూవీస్ చిత్రంలో ఊర్వశి శారద, భానుచందర్ వాణి విశ్వనాథ్, సత్యనారాయణ కిన్నెర కిట్టు, రాధాబాయి నటిస్తున్నారు ఆంజనేయ పుష్పానంద్ కథకు పరుచూరి సోదరులు స్క్రీన్‌ప్లే సంభాషణలు సమకూర్చారు చక్రవర్తి సంగీతం ఆర్ రామారావు ఛాయ, రఘురామ్ నృత్యాలు రాజు శిల్పం విక్కీ సాహసాలు కె బాపిరెడ్డి- శివాజీ సంయుక్త దర్శకత్వం నరసింహారావు కూర్పు నిర్వహిస్తున్నారు ఎం కొండలరావు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. డి జగదీశ్‌రెడ్డి నిర్మాత.




...ష్ణవి, చంద్రమోహన్ "న్యాయ పోరాటం"



రాజేంద్రప్రసాద్ "ప్రేమా జిందాబాద్"

సినిమా.....

మీనా "నవయుగం"



కృష్ణ కొత్త చిత్రాలు

మార్చి 27న "విష్ణు" సెట్సుకు వెళుతుంది. ఏప్రి 8న "మన్నెంలో రామరాజు" చిత్ర మొదలవుతుంది. లక్ష్మీనారాయణ ఎంటర్ప్రైజె పతాకంలో (సత్యచిత్ర) ఎ. సూర్యనారాయ చిత్రానికి ప్రారంభోత్సవం జరుగుతుంది. చిత్రానికి, ఎన్. రామలింగేశ్వరరావు నిర్మించే మూవీస్ చిత్రానికి కృష్ణ డైరెక్టర్ కూడా.

రాజేంద్రప్రసాద్ చిత్రావళి

రాజేంద్రప్రసాద్ ఆల్‌రౌండర్. అందుకే వెరై చిత్రాలు ఆయన్ని వరిస్తుంటాయి. ఆయన కూడ ఛాలెంజింగ్ రోల్స్ కోసం తపనపడుతూంటారు. ఏడు ప్రారంభమయ్యే కొత్త చిత్రాల గురిం ఆయన వివరించారు.

రేలంగి నరసింహారావు దర్శకత్వం వ "అత్త - మామ- అల్లుడు" చిత్రంలో దాసరి కాగా రాజేంద్రప్రసాద్ అల్లుడు. వేజెళ్ళ డైరె చిత్రం మార్చిలో మొదలవుతుంది. పినిశెట్టి దర్శకత్వంలో శ్రీ చైతన్య ఆర్ట్స్ ప్ర నిర్మించే చిత్రం ఏప్రిల్ నుంచి ఉంటుంది. జం రచన, దర్శకత్వంలో వంశీ రామరాజు చిత్రానికి మేనెలలో ప్రారంభోత్సవం. వై నిర్మించే సంగీత ప్రధాన వినోదాత్మ జంధ్యాల రచన, దర్శకత్వంలో డాక్ట నిర్మించే చిత్రం షూటింగ్ జూన్‌లో ఆ జరుగుతుంది. నందకుమార్ దర్శకత్వం "తేనెటీగ", విజయబాపినీడు దర్శక చిత్రం. సురేష్ ప్రొడక్షన్స్ చిత్రం- వీటన్ని హీరో పాత్రలు లభించడం తన అదృష్ట రాజేంద్రప్రసాద్.

"విష్ణు"

"కృష్ణ ఆంజనేయ భక్తుడు. బండోడుగా యాంటీ హీరో వ్య త. పరిస్థితులలో పరస్పరం వ్యతిరేకించడం ఏకమవడం ప్రధాన ఇతివృత్తం. ఎన్నో మ గల ఈ తమాషా కథను సిద్ధహస్తులు ఎ బాలయ్య ఎంతో రసవత్తరంగా రూపొందించా ఉగాదినాడు ప్రారంభోత్సవం", అన్నారు వి. బి. వి. ప్రసాద్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బి. లక్ష్మి నిర్మించే శ్రీ విజయలక్ష్మి సినీచిత్ర "విష చిత్రంలో కృష్ణ, నాగేంద్రబాబు, నవనాయిక సితా కె. ఆర్. విజయ, నర్రా, ఆహుతి ప్రసాద్, నరేంద్ర జుట్టు నరసింహం పాల్గొంటారు. రాజ్-కో సంగీతం, కబీర్‌లాల్ ఛాయ, సాయికుమార్ శిల్ప మురళిరామయ్య కూర్పుతో ఎం. వెంకటేశ్వరరా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

-జి.వి.జి.